# బ్రహ్మగాంధర్వము

అన్నమాచార్యులవారి అధ్యాత్మసంకీర్తనలకు
సీసపద్యానుసరణము

రచన :
ముదివర్తి కొండమాచార్యులు
సప్తగిరి సంపాదక కార్యాలయము,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

1988.

PLACED ON THE SHELF
Date 23 9 95

BRAHMAGANDHARVAMU

Adaptation of Annamacharya's Adhyatma Sankirtanalu Into Telugu 'Sisam' Verses

By

Mudivarti Kondamacharyulu

First Edition August, 1988

Copies 1000

All Rights Reserved

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
Acc No 24323
Date
TIRUPATI

Price Rs 40-00

This Book is Published with
The Financial Assistance of
THE TIRUMALA TIRUPATI
DEVASTHANAMS
Under Their Scheme
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"

Copies can be had from
M KONDAMACHARYULU
18-1-214, K T Road,
TIRUPATI - 517 501

NR44'I24'g
35M88

Printed at :
SRI VIJAYALAKSHMI POWER PRESS,
BHATNAVILLI-533 222.
Amalapuram Mandal, E. G. Dt. (A. P)
Phone 342 Amalapuram.

# విజ్ఞప్తి.

పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులవారి మున్నూరు ఆధ్యాత్మసంకీర్తనలకు తాత్పర్యసహితంగా నాతొలిసీసపద్యానుసరణం "అమృతసారం" 1988 లో అచ్చయింది.

విద్వద్గణాలు ఆపుస్తకమును మెచ్చి యిచ్చిన ప్రోత్సాహమే ఈ "బ్రహ్మగాంధర్వ" రచనకు కారణం

అన్నమయ్యసంకీర్తనలసంపుటాలు 1935 నుంచి వెలువడుతున్నా ఆ పద సాహిత్యంవిలువ ఈ 10, 15 ఏండ్లలో ప్రజలచెవి కెక్కినంతగా అంతకుమునుపు లేదనే చెప్పవలె. తిరుపతిలో అన్నమాచార్యప్రాజెక్టు నెలకొల్పినప్పటి గాయకులు దేశంనలుమూలల జరుపుతున్న కచ్చేరీలు, పండితులు నెరపుతున్న ప్రవచనాలు, రేడియోలలో ఎడతెగక సాగుతున్న సంకీర్తనప్రసారాలు. దేవస్థానం వారు అవిచ్ఛిన్నంగా కావిస్తున్న క్యాసెట్ల విడుదల, తోడుగా అన్నమయ్యజయంతి, వర్ధంతిమహోత్సవాలనిర్వహణ — ఈ వగైరా కార్యక్రమాలు అన్నమయ్యసంకీర్తనలరుచి ఆంధ్రప్రజానీకం కొంతకుకొంత గ్రహించడానికి దోహదం చేస్తున్నాయి.

ఈ దేశంలో మొదటినుంచీ పద్యరచనలకున్నవ్యాప్తి పదరచనలకు లేదనిపిస్తుంది. ఉంటే అన్నమయ్య అమూల్యసాహిత్యానికి ఈనాటింత ప్రచారం అక్కఱలేదు. ఐదువందం యేండ్లక్రితం ఆ మహానుభావుడు పద్యరచనకే ఉపక్రమించివుంటే తిక్కనకు దీటైన అసలుసిసలుతెలుగుకవి అయ్యుండేవారు. సంస్కృతప్రాయరచనలు చదువుటకు వినుటకు అలవాటుపడినమనం అతనిని కవిత్రియంవారిసరస నిల్పుట కెంతతటపటాయించినా, వాస్తవానికి అంతభావావేశం కలిగిన, అంత తెలుగుతెలిసిన మరోమహాకవి లేరంటే అత్యుక్తి కాదు.

కొత్తపికాటికమ్మనితెనుగు చవిచూడదలచినవారికి అన్నమయ్యపదాలే శరణ్యాలు. ఆయన ఆధ్యాత్మశృంగారసంకీర్తనలు దాదాపు 12, 13 వేలవరకు లభ్యమైనాయి. వాటిలో పదివేలపాటలవరకు దేవస్థానంవారు ఎంతో ఉదారభావంతో ముద్రించి పాఠకులకు అందజేశారు. మరో రెండువేలశృంగారసంకీర్తనలు అచ్చుపడితే అన్నమయ్యసమగ్రాంధ్రపదసాహిత్యం తెలుగుప్రజకు అందినట్లవుతుంది.

నేను రమారమి 2800వరకు వున్న అన్నమయ్యఆధ్యాత్మసంకీర్తనల్లో 8, 9 వందలుమాత్రమే ఎన్నికచేసి వాటికి సీసపద్యరూపం కల్పించాను పాడుకొనేవారికి పాటలు, చదువుకొనేవారికి పద్యాలు ఉపకరిస్తాయని భావించాను.

తెలుగుభాషపై నాకున్న మోజుకొద్దీ సంకీర్తనల్లో ఆ మహాకవి పొదిగిన పదాలు, పదబంధాలు యథాతథంగా పద్యాలలో పొందుపరచుటకే ప్రయత్నించాను శిల్పదృష్ట్యా కొంతమాట లెక్కచేదని ఒకటిరెండు దొర్లి ఉండవచ్చు

తి. తి. దేవస్థానంవారు ధార్మికగ్రంథముద్రణకై రచయితలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు అగ్రింథనిర్ణాయకసంఘాధ్యక్షులు- తి తి. దే ధర్మకర్తృమండలిసభ్యులు, సుప్రసిద్ధరచయితలు, అధివక్తలు పూజ్యశ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రిగారు నాకు ప్రాతస్స్మరణీయులు. వారికీ, ఆ కమిటీసభ్యులకు నా నమోవాకములు

ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు తోడ్పడుతున్న మాన్యులు డా ఎస్. బి. రఘునాథాచార్యులవారికి (ఎస్ వి యూనివర్సిటీ), డా కె సర్వోత్తమరావుగారికి (ఎస్. వి. యూనివర్సిటీ), తి తి దే పౌరసంబంధశాఖాధికారులు డా రావుల సూర్యనారాయణమూర్తిగారికి సప్తగిరిసంపాదకులు శ్రీకాట్రపాటి సుబ్బారావుగారికి, డా. కె సూర్యారావుగారికి (అకాడమీ ఆఫ్ ఫైనార్ట్స్, తిరుపతి), డా. మేడసాని మోహన్‌గారికి (అన్నమాచార్యప్రాజెక్టు) నా ధన్యవాదములు.

నాఅభిమతమునునసరించి పద్యాలకు సంగ్రహతాత్పర్యములు సమకూర్చిన చిరకాలమిత్రులు విశేషించి ఉభయకవిమిత్రులు శ్రీ కె సి జయచంద్రశాస్త్రిగారు నా అగ్రపూజ కర్హులు వారికి నా కైమోడ్పులు.

బ్రహ్మగాంధర్వముపై అమూల్యాభిప్రాయము లిచ్చి నన్ను మన్నించిన బహుభాషావిద్వాంసులు, మహోపాధ్యాయులు ఉ. వే. శ్రీమాన్ ఎస్. సి వి. నరసింహాచార్యుల వారికి, మహాకవులు శ్రీమధునాపంతుల సత్యనారాయణశాస్త్రి శ్రీగుంటూరు శేషేంద్రశర్మ, శ్రీ ఆరుద్ర ఆచార్య ఆత్రేయగారలకు, ప్రగతిగీతాప్రవక్త, కులపతి డా శ్రీమాన్ వండూరి రామకృష్ణమాచార్యులవారికిని నానమస్సుమనస్సులు

ప్రూఫులు స్వయముగ చదివి [illegible] ఇంత అందముగ అచ్చొత్తి యిచ్చిన శ్రీవిజయలక్ష్మీ పవర్ ప్రెస్ యజమానులు బ్రహ్మశ్రీ బులుసు వీరభద్రం గారికి, వారి కుమారులు శ్రీ బులుసు సూర్యనారాయణగారికి నా కృతజ్ఞతలు

గురువర్యు డన్నమయ్య [illegible] నా [illegible] నిడకుంటే అమ్మ అలమేల్మంగ తిర్పించుటకు నా [illegible]?

—[illegible] సమాచార్యులు

"పండితరాజ, సాహిత్యవిశారద, సాహిత్యశిరోమణి, విద్వాన్"
శ్రీమాన్ ఎస్. సి. వి. నరసింహాచార్యులు, M A, B O L

డైరెక్టరు, శ్రీభాగవత ప్రాజెక్టు,
తిరుమల తిరుపతి దేవస్థానముల,
తిరుపతి,
19-6-'88

# అర్ఘ్యము.

శ్రీమాన్ ముదివర్తి కొండమాచార్యులుగారు ముప్పైఅయిదుకావ్యాలు వ్రాసి వన్నె వాసి గడించిన మహాకవులు; కవిపండితలోకంలో విశిష్టస్థానం సంపాదించు కొన్న సిద్ధహస్తులు, "విశ్వప్రసిద్ధతర విప్రకులప్రసూతే ర్యజ్ఞోపవీతధరణం న హి ఖల్వపేక్ష్యమ్" అన్నట్లు పరిచయం చేయించవలసిన అక్కర లేనంతగా తెలుగునేల నాలుగుచెరగులా వరగే కీర్తి వరించిన కవివతంసులు వీరు, శ్రీ నారాయణరెడ్డిగారు, డాక్టర్ దాశరథి, కరుణశ్రీ, నరస్వతీపుత్రులు, శ్రీ విద్వాన్ విశ్వం గారు, శ్రీ గౌరిపెద్దివారు మున్నగువా రెందరివో ప్రశంసల నందుకొన్న కవుల మిన్న Ph D పట్టపుసిద్ధాంతవ్యాసానికి విషయమైన వీరికవితావైభవం విభువైంది.

అలాంటివారు నన్ను తమగ్రంథాన్ని గురించి అభిప్రాయం వ్రాయుమన్నారు. అంతటికృతముఖిల్ని గూర్చి నే నేమిటివ్రాసేది ; అయినా పరవాలేదు "పండ ఖర్జూరై రుద్వేజితస్య తింత్రిణ్యా మభిలాషః" అన్నట్లు పండితాభిప్రాయమధుర ఫలాలనడుమ నా అభిప్రాయం తింత్రిణ్యభిలాషను తీర్చగలుగుతుంది ఇక్కడ అన్నమయ్యమాటే కొండమయ్యమాటగా స్మరిస్తా— "తీపి నంజెడువేళ తేటయో పులుపింపు" (174వ పాట)

శ్రీఆచార్యులవారు ఇంతకుముందు అమృతసారం అందించారు ఇది భగవత్స్వరూపంవలె అత్యుత్తమమృతరూపమే. వీరిగ్రంథనామకరణం భావగర్భితం అమృతమంటే మోక్షం అదీ ఈ గ్రంథపారాయణంవల్ల సారంగా లభించే లబ్ధి. తరువాతిగ్రంథం బ్రహ్మగాంధర్వం లమ్మృతసారం అంటే మోక్షంలో సార భూతం ఆది ఏదంటే బ్రహ్మగాంధర్వమే వివరించుకుందాం.

ఈ గ్రంథం బ్రహ్మతో (పరమాత్మునితో) జీవునకు గాంధర్వవివాహాన్ని ప్రసాదిస్తుంది. పరమాత్మునితో జీవునకూ పతిపత్నీబంధం అనాదిసిద్ధం "పుమాన్ విష్ణురితిఖ్యాతః స్త్రీప్రాయ మితరం జగత్" అన్నమాట స్మరింపదగ్గది. కాగా కీర్తనప్రభావంతో మోక్షంపొందడం, తర్వాత బ్రహ్మతో గాంధర్వవివాహం, అంటే పరమాత్మపై మధురభక్తి ఉప్పొంగడంతో భగవదనుభవం చివ్వున చూఱగా పొందడం సిద్ధిస్తుందనే భావస్ఫురణనిచ్చే ఈ నామకరణం సాంస్కృతిబిరీనం "అహో! భావుకతా!" పైగా వీరు ఆధ్యాత్మిక సంకీర్తనలే ఎన్నుకోవడంకూడా వీరిసంస్కారపరిణత్యుదాత్తతకు తార్కాణ

సంస్కృతాత్మకాలైన గద్యకావ్యాల్ని, పద్యకావ్యాల్ని, చంపూవును, నాటకాన్నీ కవులు తెనుగులో పద్యకావ్యాలుగ వెలయించడం చూశాం. కాని తెనుగుపదసాహిత్యాన్ని తెలుగులోనే పద్యప్రబంధంగా నిబంధించడం వీరిపాలికే మిగిలింది. సాధ్యంఅయింది అన్నమయ్యగీతాల్లో నిభాపిన ఔచిత్యం, కవితాశిల్పం, పదమధురిమ, పలుకుబళ్ళతియ్యందనం వగైరా ఎంతమాత్రం చెక్కుచెదరకుండా 'సీసా'ల్లో నింపడం అద్భుతంగా, అలవోకగా నిర్వహించారు శ్రీకొండమాచార్యులుగారు. ఇది 'నాఽల్పస్య తపసః ఫలమ్'

ఆళ్వార్ల దివ్యప్రబంధాల్లోని మధుర వాత్సల్యభక్తిభావాల్ని అన్నమయ్య తన మధుమయగీతాల్లో అలపించి మన కందిస్తే, శ్రీవైష్ణవకులానికే చెందిన మన 'కవితలమాణిక్యం' కొండమయ్య, ఆ భావాల్ని సుగమతరం చేసి మనకు అనవద్య హృద్యపద్యాల్లో ప్రసాదించడం మన మహాభాగ్యం. ఇది చూస్తుంటే అన్నమాచార్యులే సీసపద్యాలుకూడా వ్రాశాదేమో అనిపిస్తోంది

"నేను ముప్పది మూప్పైదు కృతులకు కర్తనైనను, భగవన్మూర్తివరపుగు ఒక చిరుకబ్బమేని చెప్పలేకపోతినే అన్నవ్యథతో నుంటిని. అన్నమయ్య 'పదము'లాశ్రయించి నా ఇంటిదేవర ఏడుకొండలయేకిమీనికి నేడీకృతినమర్పణ గావించి హృదయభార ముడుపుకొనుచున్నాను' అని గ్రంథకర్త మనసారా పూర్వగ్రంథంలో వ్రాసుకొన్నారు. ఇది కవివాఙ్మకురంలో స్వంతస్వాంతపరితృప్యః. ఈ మాటలు శ్రీభాగవతరచనోపక్రమణప్రాక్కాలికాలైన మహాభారతకర్త శ్రీవ్యాస భగవానుని నిర్వేదపు తలపులను తలపింపజేస్తున్నాయి.

శ్రీఆచార్యులవారు పదాల్ని పద్యాలుగా మార్చడంతో నిలువకుండా తమ పద్యాలకు సంగ్రహతాత్పర్యం కూడా జోడించడం చదువరులకు చాలా మేలు చేకూర్చడం. కొన్నిటికి "మూకస్య మూకార్థః" అన్నట్లు కాకుండా అక్కరను బట్టి లఘువ్యాఖ్య రాయడం మరో సౌకర్యం. అన్నమాచార్యుల పదజాలాన్ని

అదేరూపంలో, వీరైనంతవరకూ మనకు సాక్షాత్కరింపచేయడంలో వారు తీసు కున్న మెలకువ మెచ్చతగ్గది విషయాల్ని హృదయంలో పదిలపరచుకోడానికై వేదవాక్యాలు, గీతావాక్యాలు వగైరా సంవాదార్థం చూపడం లంగారానికి తావి. 127వ పాటకు సంబంధించిన వ్యాఖ్యానంలో "అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః', 'మయా తత మిదం సర్వం జగదవ్యక్తమూర్తినా', 'న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగ మైశ్వరమ్', 'భూతానా మస్మి చేతనా' అనే వాక్యాలలో ప్రకృతాంశం సమర్థించబడం తిలకించండి

ఏదైనా అపూర్ణత తోస్తే పూరణచేసి బోధ సుగమం చేస్తారు "తలకొవి యొకకొంత ధనము గనిన వాడు వికటగర్వమ్మున విఱ్ఱవీఁగు" అనే దానికి "కొద్దిపాటి ధనం సంపాదించుకొన్నవాడు ఎంతోగర్వంతో విఱ్ఱవీగుచుండును" అని అర్థం వ్రాసి, అపైన "అమూల్యమగు నీప్రాపుగన్న మాకెంత గర్వముండ వలెను ? అయినను మేము వినీతులమై మెలగుదుము" అని కొసరు వడ్డించడం తృప్తి నందాయకం

సీసపద్యంలో నాలుగుపాదాలు వైషమ్యరహితంగా ఒకేతీరుగా నడవడం అంటే యథోపక్రమనిర్వాహం ప్రతిభాసాధ్యమై సహృదయుల్ని ఆకట్టుకుంటుంది. ఇది అందరికీ సాధ్యమయ్యేవిద్య కాదు. అది వీరికి సిద్ధించింది

"చంచలనయనాల సతుల బారికిఁ జిక్కి
చలియించె నాదుదిచ్చరి మనస్సు
కంచుకుత్తుకబోంట్ల గానంబులకుఁ జొక్కి
కంచుఁ బెంచాయెఁబో కడకు గుణము
తీపిమాటల ముద్దుకెమ్మోవల భ్రమ దరి
తీపులపాలాయెఁ దెలివియెల్లఁ
బూవవప్పుల విరిబోఁడులఁ గని కని
పూబిందెయై పొల్లువోయెఁ దపము"

'పెట్టే అమ్మ ఉన్నప్పుడే ఇంకా కొంచెం పెట్టించుకుందాం' అనే మనస్తత్త్వంతో నాలుగుమాటలు వ్రాస్తున్నా దోషాలనీ ఎత్తిచూపాలనీ ఉద్దేశం కాదు.

6వ పాట– "బుధనుతిపాత్రముల్ భూనముద్ధరణముల్ వసుదేవసూను శోభనపులలమై"– వసుదేవసూను డవగానే శ్రీకృష్ణస్మరణ కలిగినంతగా బలరామ స్మరణ కలగదు ఇక్కడ బలరాముడని చెప్పుకోడంలో విశేషం ఉందా ? వాక్యా

స్వయం కృష్ణపక్షంలో సులభతరం కాదా? అన్నమయ్య దశావతారాలలిస్టులో కృష్ణావతారం గ్రహించాడు కదా!

16 వ పాట– "అతఁ డమృతనిధి అమృతనాథుఁ డితఁడు" అని పూలం. అమృతనాథుడన్నపదానికి అర్థవిశేషం చెప్పకుండా 'అమృతనాథుడు' అని తటస్థంగా గా, అవితుంసాధారణంగా నిరూపకంగా, శ్రీవైష్ణవసాంప్రదాయికంగా ఇలా అనవచ్చేమో! 'అమృతం = అమృతవత్ భోగ్యం గుణజాతమ్' అని వ్యాఖ్యాతలు నిర్వచిస్తారు కాబట్టి అమృతనాథుడంటే సకలకల్యాణగుణైకనిధి అని అనడం బాగుంటుందేమో ఇక్కడ నాథశబ్దంవల్లా అర్థవృష్టమే సౌశీల్య, సౌలభ్యాది నిఖిలగుణాలకూ స్వయంపరపతి ఎంత ఉనే భావం స్ఫురిస్తోంది లేదా, అమృతమంటే మోక్షం దానికి ప్రభువనిగానీ, అమృతాః = నిత్యులు, నిత్య సూరులు, వారికి నాథుడని గానీ అనవచ్చుగదా! 'సదా పశ్యంతి సూరయః', 'నిత్యముక్తానుభావ్యాయ' అనే వాక్యాలు స్మరణార్హాలు

23వ పాట– అర్థం చెప్పేటప్పుడు, సుగ్రీవనృహరి = మంచి మెడగల నరసింహమూర్తి అని వ్రాయబడింది ఇది తప్పనికాదు, చాలునా అని. దానిలో విశేష మేముంది? సుగ్రీవనృసింహుడు = సుగ్రీవుని (వానరరాజు) చే ప్రతిష్ఠితుడగు (తిరుమల) నరసింహస్వామి కావచ్చు నేమో అని కొంద రూహించిరి కాని కవిభావం ఇలా ఉండవచ్చు నేమో! ఇక్కడ భగవంతుడు నరసింహుడు కంఠందాకా సింహం, ఆటుకిర్రింద నరరూపం ఆ రెండు ముక్కలూ భిన్నజంతు నందర్థాలు కాబట్టి ఆ అతుకుంటొంత ఎబ్బెట్టుగా ఉండే అవకాశం ఉంది కానీ భగవన్మహిమవల్ల ఇక్కడ మాత్రం అలా లేకుండా ఈ కలయిక అత్యంతమనోహరంగా ఉందని చెప్పడం కవితాత్పర్యం కావచ్చు.

భూషణభట్టు అర్ధనారీశ్వరరూపాన్ని వర్ణిస్తూ "దేహద్వయార్ధఘటనారచితం శరీర మేకం యయో రనుపలక్షితసంధిభేదమ్" అని అంటాడు. ఆ రూపంలో పుంస్త్రీరూపాల రెండుముక్కలూ అతికినా వికృతి లేకుండా, అతికినట్లు తెలియని విధంగా అద్భుతంగా జంట అతికివుందంటాడు ఆ తీరులోనే సుగ్రీవశబ్దార్థం చెప్పుకోవచ్చేమో!

84వ పాట– "దీనినే వైష్ణవులు చరమశ్లోకం అంటారు" అనే చోట శ్రీకృష్ణచరమశ్లోకం అంటే ఇంకా స్పష్టంగా ఉంటుంది. శ్రీరామవరాహచరమ శ్లోకాలుకూడా (శ్రీవైష్ణవలోకంలో) ప్రసిద్ధాలే కదా!

91వ పాట– "అంబరిష్మునవెల్లి నా ధ్రువునకాన మాదటఁ దొలగించె నీదునంకు"– అనేపద్యాంశానికి అర్థం వ్రాస్తూ "నీశంఖం ఎక్కడో ఆకసంలో

మిణుకుమిణుకులాడే ఆ ధ్రువుని అజ్ఞానం తొలగించినది శంఖం తెలుపగుటచే నల్లని అజ్ఞానమును రూపుమాపి వెలుగువంటి సుజ్ఞానమును ప్రసాదించిన దనుట సాభిప్రాయం" అని వ్రాశారు ఇదంతా ఎందుకు ? అసలుకథ ఇదికదా ! విమాత్రవమానితుడైన ధ్రువుడు అతి బాల్యంలోనే ఉత్తమపదప్రాప్తికై నారదమంత్రోపదేశంతో ఘోరతపం చేస్తాడు. విష్ణుడు ప్రత్యక్షమౌతాడు. మహానందంలో ఉక్కిరిబిక్కిరి అయిన ధ్రువబాలుడు భగవంతుని స్తుతించాలనుకుంటాడు శైశవదశలో అది చేయలేకపోతాడు. అదితెలిసిన శ్రీమన్నారాయణు డప్పుడు కరుణతో తన వేదాత్మకమైన శంఖాన్ని ధ్రువునికపోలానికి తాకిస్తాడు.1 కాబట్టి మన కిప్పుడు ధ్రువతారగా వెలిగే బాలధ్రువుని అజ్ఞానాన్ని శంఖం స్పర్శతో తొలగించినది" అంటే బాగుండదా ?

21వ పాట- "ఈ పద్యంలో దశావతారాలు క్రమంగా ధ్వనిరూపంగా వర్ణితమైనాయి" అన్నారు సమన్వయం చూపితే బాగుండేది

ఎంత మెలకువగా ముద్రించినా అక్కడక్కడ చెరసులు కనిపిస్తుంటాయి 4వ పాటలో 'ఉరువదంతానళహర్యక్ష ఐ' ఉన్నపద్యపదానికి 'రాక్షసు లనెడి పశుల కీహరి సింహామువంటివాడు'- అని చెప్పడం ఎలా జరిగిందో ? 11వ పాటలో కొర్తరిచ్చి అని ఉంది చిచ్చికా లిచ్చి ఇలాంటివే ఇంకా కొన్ని

ఈ తప్పులకేంగాని ఇంత పెద్దపని పైనవేసుకొని 300 కృతులను వద్య రూపాని తెచ్చి, అన్నమయ్యను మనకు సులభదావాభిరాముడిగా నొనర్చి, అనితర సాధారణమైన ఖరిలో బ్రహ్మగాంధర్వాన్ని మనకు ప్రసాదించిన కవీశాసులు భగవద్భాగవతసేవలుచేసి ధన్యులై మన న్నూ ధన్యుల్ని చేశారు వినర్గమధురరచనాధురీణులగు ఈ కవిధారాధరులు ఇలాంటి మరికొన్ని సారసుధాధారాసారాల్ని కురియింపజేస్తారని ఆశిస్తున్నా ఇతిశమ్

---

1. "సతం విశంతం మతిద్విదం హరిః, జ్ఞాత్వాఽస్య సర్వస్యచ హృద్యవస్థితః,
కృతాంజలిం బ్రహ్మమయేన కంబునా, పస్పర్శ బాలం కృపయా కపోలే"-
(భాగవతం 4-9-15)

" కృతాంజలియై స్తోత్రముచేయ స్తుతిక్రియాకరణ సమర్థుండు గాక
యున్న అంతర్యామి యైన యీశ్వరుండు అతని తలంపెఱింగి వేద
మయంబయిన తన శంఖముచేత నబ్బాలుని కపోలతలంబంటిన జీవేశ్వర
నిర్ణయజ్ఞుండగు ధ్రువుండు "
(ఆంధ్రభాగవతము 4-281)

మహాకవి

## శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు.

లలితానగర్, రాజమండ్రి-5

18-7-88

గంధర్వాంశసంజాతులు, భక్తిలోకచక్రవర్తులు నగు అన్నమయ్యగారి ఆధ్యాత్మ సంకీర్తనలు రసరాగపల్లవితమనోజ్ఞపదచ్ఛాయలలో సాగిన పద్యకృతి, త్రిశతి 'బ్రహ్మగాంధర్వము'.

కర్త శ్రీముదివర్తి కొండమాచార్యులుగారి తెలుగుపద్యప్రవాహములు సహృదయులకు క్రొత్తకాదు సంప్రదాయరమణీయము, ప్రసాదగుణోల్బణము, రసోల్లసితమునైన ముదివర్తివారి కవనశైలిని 'పూర్ణాహుతి' మున్నగు కృతులు చవిచూపించినవి

వస్తుతః, అన్నమయ్యగారి సంకీర్తనలు ఛందోఽనువర్తులు ముదివర్తి వారు ఆ భక్తగాయకునిగొంతుతో గొంతు కలిపి పద్యములు పాడి వినిపించుచున్నారు

ఇందలిసీసములు సువర్ణచ్ఛవులు చిమ్ముచున్నవి రేకులువిచ్చిన తామరవిరులుగా పరిమళించుచున్నవి పద్యభావములు నీలనీరదశ్యాముడగు శ్రీనివాసునివన్ని ధిని 'శిఖిపింఛము' పట్టుచున్నవి.

అజిహ్మస్వాంతములతో శేషాద్రినాయకుని సేవించుకొనుటకు 'బ్రహ్మగాంధర్వ' కృతిని శ్రుతిమోహనముగా నిట్లు వినిపించిన కవిమిత్రులు శ్రీముదివర్తి కొండమాచార్యులుగారి భక్తిరసార్ద్రహృదయమును పరిష్వంగమునకు తెచ్చుకొనుచున్నాను.

మహాకవి

## శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు.

గోషామహల్, హైదరాబాదు,

25-7-88

సుచారుశబ్దావళి ధవళధవళధేనువుల్లా మీ కావ్యతీరాల్లో సంచరిస్తుంటాయి. మధురార్థదుగ్ధధారాప్రభువులైన మీరు ఒకవేణువై వాటిని పాలిస్తుంటారు మీ కావ్యలరేవుల్లో దిగి ఆ స్వచ్ఛశీతల సుగంధిజలాన్ని మాలాంటి లోకోత్తరాహ్లాదపిపాసితులైన యాత్రికులు దోసిళ్ళతో త్రాగి తరిస్తారు ఇంత అనుల్లంఘనీయమహిమాన్వితకావ్యసామ్రాజ్యాన్ని నిర్మించిన మిమ్మల్నిగురించిగానీ మీ సృష్టినిగురించిగానీ వ్రాసే శక్తి నాదగ్గర ఎక్కడుంది ?

మహాకవి
శ్రీ ఆరుద్రగారు.

1 శివప్రకాశముదలివీథి,
త్యాగరాయనగర్, మద్రాసు-17

18-8-88

అనుకరణ ఉత్తమప్రశంస అంటాను అనువాదం కూడా తత్తుల్యమైన అభిమానప్రదర్శనకు నిదర్శనమే అనువాదం ఒకభాషనుండి ఇంకొకభాషకు చేసినదే కానక్కర్లేదు ఒకయుగంలోని మునిమాటలు ఇంకోయుగంలో తిరిగి ఇంకొకలాగ చెప్పడం కూడా అనువాదమే అవుతుంది ఒకప్రక్రియలో చెప్పిన కవితలను ఇంకొకప్రక్రియలో చెప్పడం కూడా తెలుగుసాహిత్యంలో కొత్త కాదు ద్విపద కావ్యాలను పద్యకావ్యాలుగా, పద్యకావ్యాలను ద్విపదలుగా మార్చివేయడం మనసాహిత్యలోకంలో ఆనవాయితే.

అన్నమయ్య అనుభవసముద్రుడు ఆయనకు అచుంబితమైన భావ మన్నది లేదు దేనినైనా ఒకవైపు ఆధ్యాత్మికంగా మరొకవైపు శృంగారభరితంగా ఎవరూ చూడలేనట్టు చూడగలడు. అందరికీ బోధపడేటట్టు పాడగలడు అతని కతడే సాటి. అతనికి అడినమాట అమృతకావ్యం, పాడినపాట పరమగానం.

శ్రీముదివర్తి కొండమాచార్యులవారికి అన్నమయ్య అంటే ఒల్లమాలిన భక్తి చెప్పలేనంత శ్రద్ధ అందుకే అన్నమయ్య అమృతసారాన్ని సీసాలలో నింపించారు. ఇప్పుడు ఆ బ్రహ్మగాంధర్వాన్ని కూడా మోజుపడి గాజుశాయల్లోకి ఎక్కించుకున్నారు.

అనువాదం కత్తిమీదసాము అన్నమయ్యవాలు ఇరుమొనలున్నది. ఎప్పైనా పదును. శ్రీకొండమాచార్యులవారి అనువాదవిధానం చూడటానికి ఒక్క ఉదాహరణ చాలు. అన్నమయ్య 'హేయమేమీ లేదు జగమింతా రుచికరమే' అన్నపల్లవిలో ఒకసత్యం చెప్పాడు (11-1-178). అనువాదంలో ఈ పల్లవి చివర వస్తుంది. మూలంలోని ఇంపులన్నీ సొంపుగానే పాదాలలోనికి వచ్చాయి అన్నమయ్య ప్రతిచరణంలో నాలుగోపాదం విలక్షణంగా పైవాటికి సమన్వయంగా చెప్తాడు. అనువాదకుడు ఆపద్ధతే అనుసరించారు

అర్థమయ్యేపాటను గణబద్ధం చేయడ మెందుకని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఎవరి రుచి వారికి సంబరం, ఎవరితృప్తి వారికి ముక్తి. ఇది యథాశక్తి.

ప్రగతిగీతాప్రవక్త, కులపతి
డా॥ నండూరి రామకృష్ణమాచార్య, ఎం.ఏ., పిహెచ్.డి.,
అధ్యక్షుడు అధికారభాషాసంఘం

బి-బ్లాకు, గది-205
సచివాలయం, హైదరాబాదు-500 022

2-9-1988

# సాహితీయజ్ఞోపవీతము.

ఈ శతాబ్దాంధ్రకవితాప్రపంచంలో పద్యవిద్యాప్రగల్భతలో సిద్ధహస్తు లయిన కవులు వేళ్లమీద లెక్కించదగినవారిలో శ్రీమాన్ మదివర్తి కొండమాచార్యులవారు ఒకరు. ధర్మదీక్ష మొదలైన కావ్యాలు ఎన్నో వ్రాసి వీరు పుష్కలంగా కీర్తిని ఆర్జించారు. అర్థమైన కేమిగాని గౌరవించదగిన వార్ధకమును చేకూర్చుకొన్నారు. సమకాలినసాహితీజగత్తులో సుప్రసిద్ధులైన కవు లందరి ప్రశంస లందుకొని అజాతశత్రువుగా పేరు పొందారు.

శ్రీకొండమాచార్యులవారి కృతులలో మాతృషేగా అద్వితసాంధ్రకవితా జగత్తులో "కూనలమ్మ"కు అద్వితీయస్థానం ఉంది. నిరుపమానసాహితీధైర్య శౌర్యసాహసాలతో ఏనాడో భవభూతిమహాకవి "ఏకో రసః కరుణ ఏవ" అన్నాడు. కూనలమ్మ చదివినప్పుడు శ్రీకొండమాచార్య "అపరభవభూతి" అనిపించారు. కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు కూనలమ్మకావ్యరచయిత సుగ్గడిత్తా వ్రాసిన పద్యం ఈ సందర్భంలో స్మర్తవ్యం.

"వృత్తము పొంతపోరి ఇతివృత్తములమ్మను లేక యింతగా
చిత్తము చూరగొన్న కృతి చెప్పిరి విప్పిరి సన్నజాజిపూ
గుత్తులపొట్లముల్, పరచుకొన్నవి నెమ్మది కూనలమ్మ ర
గ్గుత్తిక జాలియేడ్పులను గుండెలు పిండెడు కన్నమోడ్పులున్."

కొండమాచార్యులవారి ప్రతిభకు కూనలమ్మ భారమితి అని నా అభిప్రాయం. ఇంతవరకు వారు వ్రాసిన కావ్యాలన్నిటినీ మించే మహాకావ్యం వారు వ్రాయగలరు అనే నమ్మకం నాకు ఏర్పడింది. "ఇతివృత్తబలం" కూడా చేకూరితే వారు వ్రాయబోయే కావ్యం లోకోత్తరం కాగలదనే మాట భూతార్థం అని నిరూపించింది కూనలమ్మ. వారు తిరుపతిలో ఒకసారి తాము వ్రాయబోయే కావ్యాన్నిగూర్చి ఏకాంతంగా నాతో ముచ్చటించారు. ఆ కావ్యంలోని ఇతివృత్తం క్రీడాభిరామ

స్ఫోరకం ఎవ్వరికిస్ఫూర్తిగా నేను వారితో అన్నాను— "మీరు '[illegible]' కావ్యం వ్రాయండి దాని అవతరణానికి [illegible] దాంధ్యంతోపాటు నేను కూడ ఉత్కంఠతో ఉద్విగ్నతతో ఉన్నా యనుకొను" ని [illegible] అపటంటాను ఉండే శ్రీమాన్ కొండమాచార్యులవారు [illegible] ఆచార్యులవారిపై కేంద్రీకృతమైనది ఇది హేలువాదానికి అతీతమైన [illegible]

కొండమాచార్యులవారు వరుసకు [illegible] బావగారు సాహితీవాతావరణంలో పుట్టి పెరిగిన వీరితో బావమరిది [illegible] సల్లాపసౌభాగ్యవాల్లభ్యము అనుభవించే భాగ్యం నాకు తిరుపతిలో దక్కింది అంతేగాక వీరికి నాకు పరమపవిత్రమైన అనుబంధం ఇంకొకటి ఉంది [illegible] పింగళి లక్ష్మీకాంతంగారికి [illegible] నేను ప్రత్యక్షశిష్యుడను [illegible] పింగళివారి ప్రాగల్భ్యం [illegible] త్ప్రసిద్ధము "కవిత చెప్పి [illegible] మెప్పించు అరిది [illegible]" అన్నాడు అలనాడు [illegible] పింగళివారి మెప్పు [illegible] అనురాగం [illegible] మరీ అరుదు అయితే తరచు పింగళివారు పట్టుగలు శ్రీకొండమాచార్యులవారిని తలచుకొని [illegible] నాకు తెలుసు. అట్టి [illegible] "[illegible]" రచించి పీఠిక వ్రాయమని నన్ను కోరితే తిరస్కరించటం ఎట్లాగ?

ఆంధ్రవిశ్వకళాపరిషత్తులో [illegible] రామలింగారెడ్డిగారితో [illegible] తొలికావ్యం "తారాతోరణము' అను పీఠిక అనుగ్రహించరు [illegible] వారికి నేను [illegible] నమస్కారం సభాముఖంగా చేసినప్పుడు [illegible] పీఠికాప్రబంధ పరమేశ్వరుడను అవుతాను గా' అని ఆశీర్వదించారు నేను [illegible] కావ్యాల సంఖ్య పరిమితం, పీఠికల సంఖ్య [illegible] పీఠిక వ్రాయమంటే వ్రాయకపోవడం నాకు సాహిత్య [illegible]

తెలుగువారిని [illegible] తీర్చిదిద్ది [illegible] జీవన్ముక్తి ప్రసాదించగలిగింది '[illegible]' అంటాలేని చనువుంది ఆ చనువు ప్రయోగించి '[illegible]' [illegible] సహస్రాధిమానటీయమై వ్రాశారు [illegible] కవులలో ఉండే [illegible] తెలియపట్టి [illegible] తిరిగి [illegible] పెట్టటం ? [illegible] ప్రతిభ స్వతంత్రత వ్యక్తిసృష్టికి వినియోగించగలిగారు, [illegible]

పెచ్చించడమా • నైలునది సహారాయెడారిలో ప్రవహించినట్లే యోచించండి' అని హితవు చెప్పాను వారుచెప్పిన సమాధానం వారిమాటలలోనే ఉదాహరించడం మంచిది

"నీ కృప నేర్చిన నుడుగుల
నీ కథలన్ నుడువఁబోక నియమస్థుఁడనై
కాకమ్మకతలు సెప్పితి
చీకొట్టక నన్ను దరికిఁ జేర్చుకొనఁగదే ।
అని వారిప్రార్థన

ఇఁక వారిదదాత్తపరిణామగంభీరమైన వ్యక్తిత్వము నాకు కొంతమేర అర్థమైనది

దక్షిణాపథసాహిత్యచరిత్రలో ప్రథమవాగ్గేయకారుడుగా అన్నమాచార్యుడు చిరస్మరణీయుడు అయఁ వ్రాసిన పేలకొలదికీర్తనలు రాగిరేకులలో లభ్యపడినంత వరకు తిరుమలతిరుపతిదేవస్థానంవారు భద్రపరచి గ్రంథరూపమున వెలువరించారు.

కవిత అంటే తెలుగువారిదృష్టిలో ప్రాయికముగా సంస్కృతవృత్తాలు, సీసం, కందం, తేటగీతి ఆటవెలదులు మాత్రమే పదకవితలకు చేరువగా ఉండే ద్విపదకావ్యాలను సహృదయులైన కొందరు ప్రౌఢవిద్వత్కవులు పైని పేర్కొన్న ఛందస్సులలోనికి అనువదించారు ఇంతవరకు ఎందుచేతనో ఎవరూ అన్నమయ్య కీర్తనలను సంప్రదాయఛందస్సులలోనికి అనువదించలేదు. ఆ అనువాదయజ్ఞం దీక్షతో నిర్వహించిన ప్రౌఢవిద్వత్కవివరేణ్యుడు శ్రీముదివర్తి కొండమాచార్యులవారు ఒకసీసపద్యం మూడుపద్యాలతో సమానం వారింతకుమునుపే అమృతసారం' అనే పేరుతో అన్నమయ్య ఆధ్యాత్మసంకీర్తనలను మూడువందలసీసపద్యాలలోనికి తెచ్చారు ఈ బ్రహ్మగాంధర్వంలో మూడునూరు లున్నవి. రాబోవు సంపుటం 'అన్నమయ్యవిన్నపాల'లో మరి ఎన్నో।

అన్నమయ్యపై కొండమయ్య చేసినకృషి- అది కేవలకృషిగాదు ఏకాంతసాహితీతపస్సు ఒకవ్యక్తిమాత్రుడు చేయగలిగినది కాదు అన్నమయ్య భక్తుడై తదుపరి పదకవితలు వ్రాశాడు కొండమయ్య కవియైన పిదప గడిదేరిన ప్రౌఢవిద్వత్కవిగా సమకాలీనసాహితీసమాజంలో సుగృహీతనామధేయుడైన తరువాత భక్తితో అన్నమయ్యపదాలు సీసాలలోనికి అనువదించారు ఈ విధంగా అన్నమాచార్యులవారికీ, కొండమాచార్యులవారికీ అవినాభావసంబంధం ఏర్పడింది. అన్నమయ్యసంకీర్తనలరాశి ఒక సుదీర్ఘశరణాగతి, కొండమయ్య ప్రతిసీసపద్యం ఒక శీఘ్రశరణాగతి.

శ్రీకొండమాచార్యులవారు జన్మతః సాత్త్వికసాలగ్రామవ్వరూపుడు. రాజస తామసవాసనలు సోకకుండా గుండె పండించుకొన్న గొప్పపండితుడు పొడిపొడిమాటలు మట్టసంగా కుదించి మదించి శతఘ్నులవలె, తుపాకీతూటాలవలె గుండెలకు గురిచూచి కొట్టగల పాటలపోటరి ఆచార్య ఆత్రేయకవి శ్రీకొండమాచార్యులను మనసార మహర్షి అని సంబోధించి ఎంతో మురిసిపోయాడు.

కొండమాచార్యులవారు పుట్టుకచే శ్రీవైష్ణవుడు. శ్రీవైష్ణవసంప్రదాయంలోని లోతుపాతులు తెలిసిన మహానుభావుడు శ్రీవైష్ణవసంప్రదాయంలో మధురమంజుల మార్దవమనోహరమైన ఒక విచిత్రవిరోధాభాస ముంది శ్రీవైష్ణవవేదాంతంలో భగవద్భక్తి కంటె భాగవతభక్తి గొప్పది 'దాసోఽహం' అనాలి అచ్చమైన వైష్ణవుడు. అహంకారానికి ఈషణ్మాత్రం విషతుడు కానాదదు మానవసేవయే మాధవసేవ గాంధిమహాత్మునకు ప్రియమైన 'వైష్ణవజనతో' కీర్తనలో పరదుఃఖమునకు కన్నీరు కార్చేవాడే శ్రీవైష్ణవుడని చెప్పబడినది కొం.మాచార్యులవారు ఆ కోవలో బ్రతుకుసాగించుకొనుచున్నవారు. అనుష్ఠానవేదాంతి వారి రచనల్లో మధురకృతులు, మహాకావ్యాలు అని మనము పొగడి ట్టినాటిని ఆయనే కాకమ్మకతలుగా భావించి తనబ్రతుకుమలిసంజ దెంజాయలలో అన్నమయ్యసాహితీకైంకర్యం చేశారు 'కలఁడు కలం డనెడువాఁడు కలఁడో లేఁడో' అనే సంశయాత్మ కాడు ఆ జీవుడు.

"అరువదేండ్లేగినన్ బహిరంతరంగ
శత్రువుల గెల్వఁజాలని చపల నైతి
కుడుపఁ బెట్టినవానినిఁ గడుపుగొట్టు
వాని నమబుద్ధి గమఁగొను జ్ఞాన మిమ్ము"

ఇది ఆయన ఆర్తి జీవన్ముక్తికి చేరువైన ఆయనకు ఇక కావలసినదేమి?

బావగారిదృష్టి వేరు, నా దృష్టివేరు నా కింకను భగవద్భక్తి కుదురలేదు. ఒకవేళ నాకు భగవంతుడు ప్రత్యక్షమయితే ఆ విశ్వశిల్పిని నిలదీసి–

"నీవె సృజించితేని అవనీస్థలి నంతయు పాపదుఃఖ తా
పావిలమైన ఘోర నిరయప్రతిమావ మొనర్చియుందువా?"
"విశ్వశిల్పమందు వెరితి గలదు"

అని అధిక్షేపించే ధార్ష్ట్యము నాలో ఇంకా పోలేదు అయితే స్వప్నంలో అయినా నాకు త్యాగరాజుగాని అన్నమయ్యగాని సాక్షాత్కరిస్తే వారిని ఏ ప్రశ్న వేయకుండ నోరుమూసుకొని వారికాళ్లు గడిగి ఆ నీళ్ళు నెత్తిపైచల్లుకుని నా జన్మ తరించినట్లు సంతోషించగలను. త్యాగరాజు సమాజానికి– తరతరాలవారికి ఇచ్చిన

పొత్తు సంగీతసామ్రాజ్యం తాను తీసుకున్నది తిరిపెం మాత్రమే. సమాజం వారికి ఋణపడి ఉంది. సమాజానికి వారు ఋణపడలేదు. వారు వరోపజీవులు కారు, ఐశ్వర్యజీవనపరితులు కవిపేశ వైకుంఠం ఉండే అట్టివారు ఆ పరమపదానికే పోదరు వైకుంఠం అనలు పెకిపోచే వారు భూలోకంలో తీసిస్తున్నారు.

ఇది కొండమాచార్యుల వారి చివితాళిల్పంగూర్చి ఒక్కమాట చెప్పాలి ఈ యుగింల్ సంప్రదాయం యావదురితాలు దిగ్దిగంతరాళాలు విక్కటిల్లి చేస్తున్నాయి. ఛందప్పద్మైన సంప్రదాయసాహితీశిల్పమునకు కాలదోషం పట్టింది అంటున్నారు ఈ ఉప్పెనలకు, గూతింపప్రకంపనాలకు, అగ్నిపర్వతధూమజ్వాలలకు జంకకుండా వరిక్కిందేయస్ఫూర్తితో మారు వ్వగి, మనీషులు లేకపోలేదు కొండమాచార్యులవారు సంప్రదాయబద్ధమైన ఛందస్సులో సీసపద్యాలలో వహానశ్రి సంపత్సదాలసాహితీవాసత్వం కొలికిలాదే ప్రౌఢపదగుంఫనాలతో 'బ్రహ్మగాంధర్వం' విరచించారు బ్రహ్మగాంధర్వమనే నామధేయశీర్షిక చాలు అన్నమయ్య జీవితపరమార్థాన్ని ఒక్కమాటలో అభివర్ణించడానికి

"జగతిలోపల సత్యసంపన్నుడు గుహుడై
మానిందసేయగ జాల్పడని వాడు
అరుహ్మైన భూతదయావిధియగు వాడై
యితరుల దనవలె నెంచువాడు
ఏ పూటకు భైన తెపికైన నేమి ? పెంక
టాద్రిసహాత్రిట్టునను దాసుడయినవాడు"

"వట్టిచం పెడువేళ వట్ట మిచ్చేటివేళ
వట్టిట్టు బొసంగని యాతడె సుఖి"

పద్యానికి పాటకీ గమనింపదగిన ఒకతేడా ఉంది. సంగీతం రానివారు, తాళలయజ్ఞానం లేనివారు కూడా సులువుగా పద్యాన్ని కంఠస్థం చేయవచ్చు, వ్రాద్యాలతో పనిలేకుండా

శ్రీకొండమాచార్యులవారు చేసిన ఈ బృహత్కృషి 'వాఙ్మయం తప ఉచ్యతే' అనిపిస్తుంది

"ఇన్ని జన్మంబు లివేటికి హరిదాను
లున్నట్టి యూరిలో నున్నజాలు"

అని వారు వ్రాసిన ఒకసీసపద్యపాదం వారి తిరుపతినివాసానికి సార్థకత కల్పిస్తుంది భాగవతకైంకర్యంగా అన్నమయ్యసాహితీసమర్చన చేసి తాను తరించి బ్రహ్మగాంధర్వం చదివే సహృదయులను పయితం తరింపచేస్తున్నారు కొండమాచార్యులవారు వారికి సాహృదయపూర్వకమైన ధన్యవాదాలు

# అంకితము

శంఖచక్ర గదాఖడ్గ శార్ఙ్గ గరుడ
సైన్యపతి సాధ్య ముఖ పరిజననిషేవ్య
మాణ పరమపదాస్థానమంటపమున
విభునితోఁ గొలువుండు దేవీ! జోహారు. ౧

స్ఖలితకంకణమాల్యభారాల మురారి
దధి మథించినటుల్ వార్ధిఁ ద్రిప్పువేళ
శ్రాంతికాంతికి స్మితనయనాంతసుధలఁ
జిలుకరించుచుఁ జిన్నివెన్నెలను దోఁచె
శ్రీమదమృతవీచికావర్తభవము గంటి
విష్ణుపత్ని! నమోఽస్తు తే విశ్వజనని! ౨

పుండరీకాసనంబుననుండి చరణ
మొకటి మా నతికై చాచి యొక్కకేలు
ముడిచి యభయహస్తముతోడ ముగ్ధమధుర
ముఖముతో వెల్గు తల్లిరో! శుభము లిమ్ము. ౩

జ్ఞానతేజో బలైశ్వర్య శక్తి విజయ
శీలతా ప్రేమముఖ గుణజాలమునకుఁ
గాంతి లావణ్య పరమసౌగంధ్యములకు
నీ విధం బెట్లొ యట్టులే నీవు తావు ౪

సుందరం బేది? యానందకంద మేది?
యద్భుతం బేది! యేది కాలాతిగంబు?
వాఙ్మనసదూర మేది? యా పరమపదము
నీదు నిత్యవిభూతిగా నిగమ మెంచె. ౫

నీకు లీలావిభూతి యీ నిఖిలజగము,
నిత్యసూరులు సేవకుల్ నీకు శేషి
మురరిపుండు బుధులీముముక్షువులకు
మాకు శరణంబు నీ కృపామధురదృష్టి ౬

భక్తిసిద్ధాంజనమ్ముచే భావవీథి
వఱలు త్వత్ప్రాపగుణవిభవమ్ము శ్రుతిశి
రోనిగూఢమ్ము విధివలె జ్ఞానదృష్టిఁ
జూచు ధన్యులు మోక్షమ్ముఁ జూఱగొంద్రు. ౭

ప్రాణవల్లభుఁ డగు శ్రియఃపతివి నీవి
నిఖిలగుణదోషములను గణింపఁ దరమె?
ప్రథమరాశి యనంతమై పరఁగుఁగానఁ
బల్చిన మభావ మగుచు దైవాఱుఁగాన ౮

సాత్త్వికులు మెచ్చెదరు భగవతిని శ్రుతిని
శావకగుణౌఘ మణికోశధామ మనుచుఁ,
దత్కవాట విపాటన దక్షములుగ
స్మృతిపురాణేతిహాససంతతి వచింత్రు. ౯

దేవి! త్వన్మహిమావధి నీవుగాని
యచ్యుతుఁడు గాని తెలియలే రంట యట్టి
యనవధిగుణాఢ్య నేమని యభినుతింతు
శిరము వంచి నమస్కృతుల్ సేయువాఁడ. ౧౦

ప్రకృతిమధురమ్ము నీ శరీరమ్ము నకును
పంచదార పాలకుఁబోలె ప్రసవసమితి
కల్పలతికకుఁ బోలె ముక్తాసువర్ణ
భూషణశ్రేణి యింపు నొంపుబు ఘటించు. ౧౧

వాసుదేవువక్షస్స్థలి పై జయంతి
హిమజలప్లుతిచే వలె నెవతె యడుగుఁ
దమ్ము లొరసి నవతఁ దాల్పుఁ దళ్పదములు
సురభితాగమాంతమ్ములు స్తుతి యొనర్తు. ౧౨

యౌవనాదిక ముఖయతుల్యంబె యయిన
శత్రుశమన స్వతంత్రతా స్థైర్యముఖ్య
పుంస్త్వ సులభగుణమ్ము లొప్పు హరియందుఁ
పరమకరుణా క్షమా భర్తృపారతంత్ర్య
ముఖ్య వవిలై కనిష్ఠముల్ భూరిగుణము
లెసఁగు నీయందు, నిర్వ్యర క్షేము శేష
భూతులము, తండ్రియని విష్ణుమూర్తి, నిన్నుఁ
దల్లి యని నమ్మి దుఃఖాబ్ధి దాఁటఁగలము ౧౩

విటుల వంచించు నంగనావేషధారి
చెల్వునన్ శార్ఙ్గి నిజమాయ జీవకోటి
విషయపరతంత్రులుగ దాస్యవిభవ విస్మృ
తాత్ములుగఁ జేయు నీ పరిహాసమునకె. ౧౪

నీకుఁ బ్రియ మాచరింపంగ నీవిభుండు
కడలిఁ బవళించె, మథియించెఁ, గట్టివైచె,
నమరదుర్జయు రావణు సంహరించె,
నేమిసల్పఁడు నీకుఁగా వినతులుండు ? ౧౫

నీకు మైథిలిజన మెట్లొ నేము నట్లె
అంబ! తావకదాస్యరసాభిమాన
ఖానమున నల్లఁడవి నీదువల్లభుఁ డని
హరి భజించుచు మోదింతు మనుదినంబు. ౧౬

కాకిమును వైరిణోదరుఁ గాచినట్టి
పతితరుణ యెంత ? హనుమంతుఁడాగినుండి
బ్రోచితివి పదినెలలు నిన్ రాచినట్టి
రాక్షసస్త్రీల, నీ దయ రక్షమాకు ౧౭

శతసహస్రాపరాధముల్ సల్పు జనులఁ
గని కినలు స్వామి హితమెంచు జనకుఁబోలె,
ఉర్వి నిర్దోషుఁ డెవఁడంచు నుచితమాడి
చల్లపఱతువు గినుక మా జనని వైతి ౧౮

ఎవఁడు నీ కంజలిఘటించు నెప్పుడేని
యతని కైశ్వర్య మక్షరగతి నొసంగి
కించిదుచితోపకృతి సల్పనంచు సిగ్గు
చెందె దఁట యింత యౌదార్య మెందుఁ గందు ? ౧౯

ఏను తావక దాస్య సుఖైకసంగి
నిలయముఁ గీటజన్మంబు వలతుఁగాక
యన్యగృహముల బ్రహ్మగానైనఁ బొడము
పరమదౌర్భాగ్యమున కొడంబడ నిజమ్ము. ౨౦

నీదుకడగంటిచూడ్కుల నివ్వటిల్లు
దార పుత్త్రావసథ ధనధాన్య లాభ,
మాయురారోగ్య భోగభాగ్యాభివృద్ధి,
శాత్రవజయంబు శాశ్వతైశ్వర్యసిద్ధి ౨౧

నీ కటాక్షప్రవృత్తి యెందు మెండుకొనెనొ
యది పరబ్రహ్మ మాయె, నింద్రాదిదిక్కు
వెలసె నొకరెండుచూడ్కులు కొలయ నసుచు
విమతి యొసరించె నినుఁగూర్చి వేదరాశి, ౨౨

ఆవిరించినాకించన పద్మమహీజ
విబుధదేశిక మాటలివిక్లిబమ్ము
సదసదాత్మమ్ము జంగమస్థావరమ్ము
జగము నిమ్నోన్నతమ్ముగా సాఁగుటకును
దలఁపఁ గారణ మో యమ్మ! త్వత్కటాక్ష
వీక్షణావీక్షణమ్ముల విలసనమ్మె ౨౩

ఎవనిఁ దిలకింతువో కటాక్షేక్షణముల
నతఁడె శ్లాఘ్యుండు గుణవంతుఁ డతఁడె బుద్ధి
మంతుఁ డాతండె ధన్యుండు మహిత శూరుఁ
డతఁడె విఖ్యాతుఁడు కులీనుఁ డతఁడె సుమ్ము ౨౪

అధికమో యల్పమో ధన మవనిజనులు
పొందఁ గల్గుట నీ చూడ్కి ఫలవమునసె!
త్వత్కటాక్షభాజనుఁ డౌటఁ దన్ను ధన్యు
తమునిగఁ దలంచు హరి జగద్భర్త యయ్యు ౨౫

అమృతసఖి! నీదుభ్రూలత యమ్మఖముగఁ
దతకృపన్ సంచలించునో తమ్మఖముగ
ధృతి సరస్వతి మతి రతి శ్రీ సమృద్ధి
సిద్ధి యహమహమికఁ జెంది చింది పాలు. ౨౬

సమదగజమెక్కి మౌక్తికచ్ఛత్రి మొప్ప
మణిమకుటధారి యొక్కండు మలయుచుండ
నొకఁడు కృపణతఁ గేల్సాచు నొదిగి, నీవు
కనుట మానుట లింతకుఁ గారణములు.

కతిపయగ్రామనాయకగణము మొదలు
సర్వనిర్వాహకప్రభుచయము వఱకు
దొరలెడు గుణోత్తరమ్ములౌ సిరులు నీదు
వీక్షణసువృష్టి నైదాఘ విప్రుషములె. ౨౮

ఎవనిపై నీ యనుగ్రహదృష్టి పడునొ
యతఁడె సాత్త్వికుఁ డతఁడె మోక్షార్థచింత
కుఁడు జనని ! నీ యపాంగమ్ము కంటివాని
గిరుల నెక్కించు మూగ వాగ్మిగ నొనర్చు ౨౯

నీవు గైకొంటి మంగళదేవతాఖ్య,
మంగళపదంబు నమకూడె మధురిపునకు
తావకస్పర్శ, విరికిఁ గ్రొందాని వన్నె
కారణ మ్మెందుఁ గలదె సౌగంధ్యమునకు ? ౩౦

పద్మపత్రనిభేక్షణ ! పద్మహస్త !
పద్మవదన! పద్మాలయ ! పద్మనాభ
పత్ని ! దేవి ! అకించనప్రథము నన్నుఁ
గరుణ దొలఁకాడు కన్నులఁ గాంచు మమ్మ! ౩౧

మోక్షమం దిచ్ఛ యర్హత దక్షతయును
అమళయము లేని మూర్ఖుఁడ నమ్మ ! జ్ఞాన
కర్మభక్తిప్రపత్తులఁ గటికపేద
నమ్మ! మీ యిర్వురకు దుస్సహమ్ములైన
దురితములు సల్పి కటకటా! దుర్భరుండ
నైతిని గదమ్మ! నీవె దిక్కంటి నమ్మ ! ౩౨

పుట్టినిల్లు క్షీరాబ్ధిపై మెట్టినిల్లు
పరమపదముపైఁ గల ప్రీతి మఱచిపోయి
శ్రితుల మముబోంట్లఁ గాపాడ మతిజనించి
శ్రీశుకపురంబు గూర్మిఁ జేరితివి తల్లి ! ౩౩

మొదట భృగువంశమందు నా పిదప సుదధి
సుధకయి సురాసురుల్ చిల్క నుదయమైతి.
ధర్మసంస్థాపనార్థమై దైత్యదమనుఁ
డెప్పుడే యవతారమ్ము లెత్తుచుండు
నప్పు డనురూప దేవతిర్యఙ్మనుష్య
తనువులన్ సహధర్మిణీత్వము భజింతు,
వాఁ డాదిత్యుఁ డైనప్పు డైతి పద్మ,
వాఁడు భృగురాముఁ డైనప్పు డైతి ధరణి,
వాఁడు రఘురాముఁ డైన సీతమ్మ నయితి,
వాఁడు శ్రీకృష్ణమూర్తియై యవతరింప
నీవు రుక్మిణి వైతివి, నేటి కలిని
స్వామి శ్రీవేంకటాచలేశ్వరుఁడు గాఁగ
వేడ్క నలమేలుమంగవై వెలసి భక్త
సులభవై యాశ్రితులపాలి సురభి వగుచు
వఱలుచుంటివి శ్రీశుకపురిని, నీకు
మాత ! పద్మావతీ ! జయమంగళమ్ము. ౨౪

తల్లికిం దొలిమ్రొక్కులు తగు వటన్న
శ్రుతివచన మన్న వేంకటపతికి "నమృత
సార" మంకిత మిడి దీని జనని ! నీకు
నిచ్చితిని— ఇట్టిసేఁత నీ కిష్టమగుట. ౨౫

అనమభక్తి గుబాళించు నన్నమయ్య
పలుకువిరిదోఁటలోఁ గొన్ని యలరు లేర్చి
కూర్చితిని పద్దెములదండఁ గొప్పులోనఁ
జెరివెదవా ! మెడఁదాల్తొ ! నీ చిత్త మమ్మ ! ౨౬

సహృదయహృద్బాంధవముగ నిష్కంటకమ్ము
దాన్యరసికంబు సుసుఖంబు దైన్యరహిత
మైన భోగానుభవ మిచ్చి యవల తల్లి !
పేర్చుకృప నన్ను నీ యొడిఁ జేర్చికొమ్ము. ౨౭

# ప్రశంసాపద్యసూనాలు

'చెదలువాడ' వంశసింధురాకేందుండు
శ్రీనివాసభక్తశేఖరుండు
దంభదర్పరహిత దానశౌండీరుండు
బుధపథానువర్తి 'కృష్ణమూర్తి' ౧

నాయుడుపేటమండల జనమ్ముల పాలిటి కల్పవృక్షమౌ
నాయకరత్న మాతఁడు, దోఁకనాలుక యొక్కఁడె బుద్ధిగల్గి ప్రే
మాయతనమ్ము స్వీయహృదయమ్మున నెందఱకో వివాహమున్
హాయిగఁ గూర్చు, వానిఁ గొనియాడెద సజ్జనగణ్యుఁ బుణ్యునిన్ ౨

చిఱుతతనంబునందు గుణసేవధి నాకడ నాల్గుపద్దెముల్
గఱచెనొ లేదొ యెందఱుఁ గాను గురుండ? మహాసదమ్ములోఁ
జరణము లంటి వందనము సల్పునె? దీర్ఘతరాయురస్తు సు
స్థిరవిభవోఽస్తటంచు నెఱదీవన లిచ్చితి నిందుఁ బ్రేముడిన్ ౩

ఎవఁడు జన్మింప నిజకులం బెన్నఁగు, నెవఁడు
సిరి గడింపఁగ దీనులు జే యటంద్రు
వాఁడె ధన్యుండు మాన్యుండు వసుధ, మల్లె
పువ్వు సిగ కెక్కు జిల్లేడుపువ్వుగాదు ౪

అఱువదిమ్మైదువత్సరము లౌదలఁ దాల్చితి, కృష్ణుఁ బోరె "అ
క్కఱల గురూ! ననున్ మఱవగా వల" దన్న యుదారు నెందు నే
నెఱుఁగను వేఁడ కిచ్చు ఘను లెవ్వరొ నే నెఱుఁగన్, ప్రహర్షముం
బొరసితి వీనిఁ డాయిలి నపూర్వవచస్సుధ లారఁ గ్రోలుచున్. ౫

సరసుఁడు సాహితీప్రియుఁడు శస్తచరిత్రుఁడు నేతృకోటిలోఁ
బరిగణనంబు పొందిన శుభంయువు సాహసలక్ష్మికిన్ స్వయం
వరపతి దేవవిప్రగురువత్సలుఁ డిద్ధయశుండునున్ వయ
స్తరుణుఁడు కృష్ణమూర్తి గుణశాలి సుఖోన్నతు లందుఁగావుతన్. ౬

ఓమ్

శ్రీనివాసపరబ్రహ్మణే నమః

శ్రియై నమః

# బ్రహ్మగాంధర్వము.

## 1

అవ  శ్రీనివాసుని మహాద్భుతచర్యలను వర్ణించుచున్నాడు

సీ  వాఁడె వేంకటగిరి వరదైవతము వాఁడె
పోఁడిమి పొడసూపు పొడవు వేల్పు,
ఒకరోమకూపాన నొగి యజాండపుకోట్లు
పిక్కటిల్ల వెలుంగు పెద్దవేల్పు,
ప్రక్కను తనలోని పదునాల్గులోకాలు
త్రొక్కి యంఘ్రిని గొల్చు దొడ్డవేల్పు,
వేదశాస్త్రమ్ములు వినుతించి కనలేని
మోదపుగుణముల మొదలి వేల్పు,
ప్రోదిదేవతలను బుట్టింప రక్షింపఁ
గారణంబగు నజుఁ గన్న వేల్పు,

గీ  శంఖచక్రాలు సరిఁబట్టి చటులరిపుల
తఱిఁగి పడవేసి పొలిచెడి దండివేల్పు,
సిరిపురమ్మున వేంకటేశ్వరుఁ డనంగఁ
గూర్మి శరణాగతులఁ బ్రోచు గొప్పవేల్పు.

అదుగో! అతడే వేంకటాద్రిపై ఒప్పిదముగా కనుపించే గొప్పదేవుడు తన ఒకేరోమకూపములో ఎన్నో బ్రహ్మాండములు పిక్కటిల్లగా ప్రకాశించే మహామహుడు తనకుక్షిలోనుండే పదునాల్గు భువనాలను ఒకప్రక్కకు నెట్టి త్రొక్కి తనపాదముతో కొలిచిన గొప్పదేవుడు వేదాలు, శాస్త్రాలు ఉగ్గడిస్తున్నా చూడ శక్యముకాని ఆహ్లాదకరమైన గుణాలుకల ఆదిదేవుడు అతడే చక్కగా దేవతలను పుట్టించడానికి రక్షించడానికి కారణభూతుడైన బ్రహ్మదేవుని కన్నతండ్రి

ఆతడే శంఖచక్రాలను చేతులందు ధరించి దుర్మార్గులగు శత్రువులను హింసించి నేల కూలద్రోసి వెలిగేవాడు ఆ దైవమే ఆతడే తిరుమలలో శ్రీవేంకటేశ్వరు డనబడుతూ ప్రీతితో శరణుపొందేవారిని కాపాడుతున్న దేవవరేణ్యుడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపుటం | పుట |
|---|---|---|---|---|
| వాఁడె వేంకటాద్రిమీఁద | 86 | 422 | 1 | 283 |

## 2

అవ సర్వవ్యాపకుడైన పరంధాముని పరమశక్తిని కొనియాడుతున్నాడు

సీ. ఆ యాద్యాదిదేవుఁడే అందరి పాలిటి
కే మాడ్కి దేవుఁడై యేగుదెంచె,
కోరిన పరమయోగుల చిత్తములలోన
నే రీతి నుండెనో యీశుఁ డితఁడు,
చేరవచ్చిన నిజాశ్రితుల నెల్లరఁ బ్రోవ
నీ రీతి నున్నవాఁ డీశుఁ డితఁడు,
కుటిలదైతేయుల కోటానఁగోటుల
నెటువలెఁ ద్రుంచెనో యీశుఁ డితఁడు;
కనులకు పండువై కరుణాస్వరూపుఁడై
యిటువలె నున్నవాఁ డీశుఁ డితఁడు,

గీ. తక్కక యజాండతతు లెల్ల తా భరించి
యెక్క డేరీతి నుండెనో యీశుఁ డితఁడు,
తిరుమలాధీశుఁడై తేజ దెసల వెలుఁగ
నిక్క డీ రీతి నున్నవాఁ డీశుఁ డితఁడు.

ఆ ఆదిదేవు డొకడే ప్రార్థించినవారి యిష్టానుసారంగా ఆయారూపాలతో ప్రత్యక్ష మౌతున్నాడు అట్టి యీ దేవుడే తన్నుపాసించిన యోగివరుల హృదయాలలో ఏ విధంగా అణువై యుండినాడోగదా ! భగవంతుడు బృహద్రూపిగా అణుస్వరూపుడుగా కూడ నుండు ననుట తన్నాశ్రయించినవారు తనవద్దకు రాగా ఈ విధంగా సగుణుడై యున్నాడు. ఈ ప్రభువు కుత్సితులైన కోటానకోట్ల

రాక్షసులను ఏ విధంగా సంహరించెనోకదా! ఆశ్చర్య మనుట కనులపండువుగా కారుణ్యమూర్తిగా ఈ ప్రభువు ఇటువలె (అనిర్వాచ్యంగా) నున్నాడు బ్రహ్మాండాల సమూహమును మోస్తుంటాడు ఈ స్వామి ఎక్కడ ఏ విధంగా ఉంటాడో ఎవరికీ అంతుపట్టదు అట్లయినా ఇప్పుడు ఈ తిరుమలకు ఈశుడై తన తేజస్సు దిక్కుల పిక్కటిల్లగా ప్రకాశిస్తున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆదిదేవుఁడై | 21 | 127 | 1 | 87 |

# 3

అవ. సర్వశాస్త్రసారమైనవాడు, సకలమునకు మూలమైనవాడు, త్రికాలాబాధ్యుడు శ్రీవేంకటేశ్వరుడే యని నిర్ధారణ చేయుచున్నాడు.

సీ. ఎంత చదివి చూచ నితఁడే ఘనుఁడుగాక
వేల్పు లేలెడువారు వేఱు గలరె?
మొదల జగాలకు మూల మయినవాఁడు
తుదఁ బ్రళయమునాఁడు తోఁచువాఁడు
కదిసి నడుమ నిండి కలిగియుండెడివాఁడు
విశ్వంభరుఁడు దక్క వేఱుగలరె?
పరమాణు వగువాఁడు బ్రహ్మాండ మైనవాఁ
డఖిలజీవులకు చోటయినవాఁడు
పరమైనవాఁడు ప్రపంచ మయినవాఁడు
హరి యొక్కఁడే గాక యొరులు గలరె?

ఆ. పుట్టువులును భోగమోక్షమ్ము లైనవాఁ
డిట్టయెదుట లోన నెసఁగు వాఁడు
గరుడశైలమందుఁ గమలతో నొప్పు డై
పత మొకండుగాక పరులు గలరె!

ఎన్నిశాస్త్రాలు చదివి చూచినా, ఈ శ్రీశుడే గొప్పవాడు గాని వేరే రక్షకులెవ రున్నారు? లేరనుట. జగత్తులకు మూలమైనవాడు, కడపట ప్రళయంలో

కూడ నాశములేక నిలిచియుండేవాడు, మధ్యకాలంలో అంతట నిండియుండేవాడు, సకలమును ధరించునట్టి ఈ ప్రభువు గాక వేరే ఉన్నారా? లేరనుట తాను అణువు, బ్రహ్మాండము నయి సమస్తజీవులకు స్థావమైనవాడు, పరుడై ప్రపంచరూపు డయినవాడు హరి యొక్కడ గాక అన్యు లెవ రున్నారు; లేరని భావము జన్మ భోగిమోక్షస్వరూపుడు, ఎదుట, లోన ప్రకాశించువాడు, గరుడాద్రిపై పద్మావతితో ఒప్పియుండే వాడు శ్రీ వెంకటేశ్వరుడు గాక ఇతరు లెవ రున్నారు?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎంతచదివి చూచిన | 117 | 96 | 2 | 88 |

## 4

అన   సమస్తమునకు కారణము ఫణిగిరీంద్రుదే యనుచున్నాడు.

సీ.   పొదలి మాయాదేవి పొడమిన జలనిధి,
        పంచభూతాల కశ్వత్థతరువు,
కోట్ల బ్రహ్మాండాలగుడ్లు పెట్టెడి హంస,
        బ్రహ్మలకున్ తామరసపుదుంప,
అఖిలవేదమ్ముల కక్షయువటపత్రి,
        యమరులకున్ ప్రియమైన యజ్ఞ,
మసురదంతావళిహార్యక్షు, మలఘు సం
        సారభారము మోయు సాధువృషము,

గీ   తలచ జీవుల కెల్ల చైతన్యసూత్రి,
మమలభక్తౌఘమునకు జ్ఞానామృతమ్ము,
మోక్షతత్త్వరహస్యంబు, మూర్తిదాల్చి
ఫణిగిరిం దోచు హరి పరబ్రహ్మ మెంచ.

పాలసముద్రంనుండి లక్ష్మీదేవి పుట్టినట్లుగా శ్రీమహావిష్ణు వనెడి సాగరం నుండియే మాయ పుట్టినది పంచభూతములకు ఆధారం శ్రీహరియే కోట్లబ్రహ్మాండాలనే అండములను పెట్టినది ఈ విష్ణువనే హంసయే పలువురుబ్రహ్మల ప్రభవమునకు మూలమీ విష్ణువనే తామరదుంపయె సర్వవేదాలకు ఆశ్రియ మైనది

ఈ విష్ణువనే అక్షయవటపత్రమే ఈతడు దేవతలకు ఇష్టమగు యజ్ఞము. అనగా యజ్ఞమువల్ల దేవతలు తృప్తి నొందుదురు అటులే శ్రీమహావిష్ణువివల్ల దేవతలు సంతృప్తులై యున్నారని భావము రాక్షసు లనెడు పక్షుల కీ హరి సింహమువంటి వాడు. బరువైన సంసారమును (సకలప్రపంచమును) వహించునది శ్రీనివాసు డనెడి సాత్త్వికమైన వృషభమే ఆలోచింపగా సకలజీవులకు చైతన్యము కలిగించు వాడు ఈ ఫణిగిరీంద్రుడే పరిశుద్ధులగు భక్తులకు జ్ఞానమనే అమృతాన్ని ఇచ్చు వాడు, మోక్షమార్గరహస్యం కూడ ఈ వాసుదేవుడే. రూపుగైకొని శేషాద్రిపై దర్శన మిచ్చే పరబ్రహ్మము ఈతడే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఈరూపమై యున్నాఁడు | 152 | 244 | 2 | 183 |

## 5

అవ: మానవులు, మౌనులు, దేవతలు సుఖంగా మనగలగడం శ్రీనివాసానుగ్రహం వల్లనే యనుచున్నాడు.

సీ. పలుమారు విప్రులు పఠియించు వేదమ్ము
సోమకవైరియశోవిభవమె;
శ్రమించు నమరులజీవన మ్మెల్ల సు
ధామథనుని దయాధర్మభిక్ష,
హితమగు నిలలోని యీ సుఖ మ్మంతయు
దితిసుతదమనుండు తెచ్చినదియు,
తలి తల్లిదండ్రియు తానయి కాచిన
రాగమ్ము ప్రహ్లాదరక్షకునిదె,
అలరిన యనిమిషేంద్రాదుల బ్రదుకులు
బలిబంధనునికృపఁ బరఁగి నవియె,
ఒలసి మానులయాపదలు వాయు టది యెల్ల
పార్థివభంజను ప్రాభవమ్మె

పూని యనాథుల పోంపైన ప్రోపది
మైథిలీనాయకు మంచితనమె
బుధనుతి పాత్రముల్ భూసముద్ధరణముల్
వసుదేవసూను శోభనపుబలమె,

గీ. ధరణి తలకొని ధర్మమ్ము తా నిలుపుట
కలుషదూరు సఖర్వుహూ గర్వరేఖ,
నిలిచి లోకమ్ము లన్నియు నిలుపు ఘనత
కలియుగమ్మున వేంకటాచలవిభునిదె.

బ్రాహ్మణులు వల్లించే వేదములు సోమకాసురవిరోధి కీర్తివైభవమే (మత్స్యావతారం) వంపదలతో నొప్పిన దేవతలజీవనం అమృతాన్ని చిలికి యిచ్చిన దేవదేవుని దయాధర్మభిక్షయే (కూర్మావతారం) భూలోకంలో హితకరమైన శః సుఖ మంతయు హిరణ్యాక్షుని చంపిన దేవుడు సంపాదించినదియే (వరాహావతారం). సమయములో పితరులవలె కాపాడుట ప్రహ్లాదుని కాపాడిన ఆ దేవుని అనురాగమే (నరసింహావతారం) దేవేంద్రాది దేవతల మనుగడ బలిచక్రవర్తిని బంధించిన ఆ భగవంతుని కృపచేత గల్గినదియే (వామనావతారం) ఋషీశ్వరుల ఆపదలు తొలగిపోవుట ఆ క్షత్రియకులాంతకుని ప్రాభవం వల్లనే (పరశురామావతారం). అశరణులకు శరణ మైనది ఆ సీతావల్లభుని సౌజన్యమే (రామావతారం) పండితుల ప్రశంసలకు పాత్రములైన భూభారం తొలగుటలు ఆ వాసుదేవుని బలంచేతనే (బలరామావతారం) భూమిపై ధర్మమును నిలబెట్టినది పాపరహితుడైన ఆ భగవంతుని అధిక మగు గర్వరేఖయేగదా! (బుద్ధావతారం). కలియుగములో స్థిరుడై లోకాలను రక్షించే ఘనత ఆ వేంకటాచలవిభునిదేగదా! (కల్క్యవతారము)

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అందరి బ్రదుకులు | 85 | 335 | 1 | 223 |

## 6

అవ . అనంతకల్యాణగుణుడైన భగవంతుని చేత చూపుతూ సేవించి సుఖించుడని భక్తులను ఉద్బోధిస్తున్నాడు

సీ. భువనాధిపతి వీఁడె పురుషోత్తముఁడు వీఁడె
వివిధప్రతాపకోవిదుఁడు వీఁడె
మరుజనకుఁడు వీఁడె మహిమాధికుఁడు వీఁడె
సగుణుండు సర్వరక్షకుఁడు వీఁడె
సర్వకాముఁడు వీఁడె సర్వాత్మకుఁడు వీఁడె
శుభమూర్తి వీఁడె శ్రీవిభుఁడు వీఁడె
దినకర తేజుండు దేవదేవుఁడు వీఁడె
బుధకల్పకము దయానిధియు వీఁడె

ఆ. నిగమవేద్యుఁడైన నిత్యుండు స్తుత్యుండు
వీఁడె వేంకటాద్రివాఁడు వీఁడె,
చేతు లెత్తి మొ్రక్కి సేవింపఁ గదరయ్య!
యెల్ల శుభము లిచ్చు నృహరి వీఁడె.

లోకాలకు అధిపతి, పురుషులలో ఉత్తముడు, బహుప్రకారప్రతాపాలు కలవాడు, మన్మథుని కన్నతండ్రి, మహిమచే గొప్పవాడు, కల్యాణగుణసహితుడు, సకలాన్ని కాపాడేవాడు, పూర్ణకాముడు, సర్వస్వరూపుడు, శుభాకారుడు, లక్ష్మీప్రియుడు, సూర్యతేజుడు, దేవాధిదేవుడు, బుధులపాలికి కల్పవృక్షమైనవాడు, దయకు ఖనియైనవాడు, వేదాలచే తెలియదగ్గవాడు, శాశ్వతుడు, స్తుతింపదగ్గవాడు, వీడే వేంకటాద్రినాథుడు. చేతులెత్తి మొ్రక్కి సేవించండి ఈ నరహరియే సకలశుభాలిచ్చే వాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సేవించరో జనులార | 388 | 205 | 11-1భా | 138 |

శ్రీరామాయణం



# 7

అవ : స్వామివారి రామావతారంలోని కొన్నివిశేషాలను వర్ణిస్తున్నాడు.

సీ. ఇతఁడే పరబ్రహ్మ మిదె రామకథ శత
కోటివిస్తరము వాక్పుణ్యఫలము
ధరణిఁ రాముఁడు పుట్టె ధరణిజఁ బెండ్లాడె
అడవిలో మునులకు నభయ మొసఁగె
నారిది ముక్కుఁజెవులు చుప్పనాతికిఁ గోసె
ఖరదూషణాదుల నలఁకి వేసె
కిష్కింధ నిచ్చె సుగ్రీవున కంబుధి
దాఁటె మర్కటములదండుతోడ
కనలి రావణకుంభకర్ణాదులం జంపి
లలి విభీషణునకు లంక నిడియె,

గీ. మగువఁ జేకొని యరుదెంచె మరల పురికి,
భరత శత్రుఘ్ను లూర్మిళాపతి భజింప
పుడమిఁ బాలించె కుశలవపుత్త్రులఁ గని
నేఁడు శ్రీవేంకటాద్రిపై నిలిచియుండె

రామకథ తెలిపే రామాయణం శతకోటిగ్రంథ మైనది. వాగింద్రియానికి పుణ్యఫల మైనది. అందులో ప్రతిపాదింపబడిన రాముడే పరబ్రహ్మస్వరూపుడు అతడు భూమిలో అవతరించినాడు. భూపుత్రిని సీతను పెండ్లాడినాడు. దండకారణ్యం లోని మునులకు రాక్షసబాధ నివారిస్తానని అభయ మిచ్చినాడు శూర్పణఖ ముక్కు-చెవులు కత్తిరించినాడు అటుపై ఖరదూషణాదులను చంపినాడు సుగ్రీవుణ్ణి కిష్కింధకు రాజు చేసినాడు కోతిమూకతో సముద్రం దాటినాడు కోపముతో రావణకుంభకర్ణాదిరాక్షసులను సంహరించి విభీషణుని లంకకు రాజుచేసినాడు సీతతో తిరిగి అయోధ్య చేరుకున్నాడు భరతుడు, శత్రుఘ్నుడు, ఊర్మిళాభర్త-లక్ష్మణుడు తన్ను సేవింపగా భూమిని పాలించినాడు కుశలవులనే పుత్త్రులను కన్నాడు. ఇపుడు వేంకటాద్రిపై వేంకటేశ్వరుడుగా ప్రకాశిస్తున్నాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇతఁడే పరబ్రహ్మ | 380 | 224 | 11-1భా | 152 |

# 8

అవ రఘుపతివిజయము లుగ్గడిస్తున్నాడు-

సీ. కులగిరు లదరెను కువలయమ్ము వణంకె
నిల రాఘవుఁడు రథ మెక్కినంతఁ
గలఁగె నాగరములు కంపించె జగములు
బలువిల్లు నమ్ములఁ బట్టినంత
పిడుగులు నోరఁగెను పెనుగాలి విసరెను
తొడిఁదొడి బాణముల్ దొడిగినంత
ముడివడె దిక్కులు మ్రొగ్గె దిగ్గజములు
నెడపక రావణు నేసినంత,

ఆ. చుక్కలెల్ల డుల్లె సుర్రెక్కె భూతమ్ములు
త్రొక్కె నసురతలలు ద్రుంచినంత
నెలమి వేంకటాద్రి నిలువ నందఱకును,
సులభముగ లభించె శుభము లెల్ల.

శ్రీరామచంద్రుడు రథ మెక్కగానే కులపర్వతాలు అదిరిపోయాయి భూమి వణకింది అయన ధనుర్బాణాలు తీసుకోగానే సముద్రాలు కలతబారినవి లోకాలు గడగడలాడి పోయాయి బాణసంధానం చేయగా పిడుగులు పడినాయి తుఫానుగాలి వీచింది రావణాసురుణ్ణి కొట్టగానే దిక్కులు తారుమారైనవి దిగ్గజాలు ఒరిగినవి రావణుణ్ణి త్రొక్కి తలలు తరుగగా నక్షత్రాలు రాలాయి పంచభూతాలు సుక్కిపోయాయి ఇప్పుడా దేవుడే వేంకటాద్రిపై వెలిసాడు కాబట్టే అందరికి శుభాలు సులభంగా లభిస్తున్నాయి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వినఁ డిదె రఘుపతి | 380 | 223 | 11-1భా | 162 |

## 9

అవ. ఏడుకొండలరాయడే ఆనాటి రఘురాముడై కావించిన ఘనకార్యాలు ఉగ్గ డిస్తున్నాడు.

సీ. సర్వరక్షకుఁడైన సర్వేశుఁడేగాక
మైథిలీవరుఁడు సామాన్యనరుఁడె?
కొండపోఁడవులైన ఘోరవానరకోటి
గుంపుగొనన్ వార్థిదంపఁ జేర్చి
నిండునీరధి గట్టి నిగిడి లంక జయించెఁ
బ్రాకృతమనుజుఁడే రామవిభుఁడు,
దేవకంటకుఁడైన రావణు సహమిత్రి
బాంధవమ్ముగఁ గూల్చె భండనమున

గీ. అల విభీషణు లంకకు నధిపుఁ జేసెఁ
బరఁగ జానకితోఁ గూడి పట్ట మేలె
సప్తశైలనివాసుఁడై జగముఁ బ్రోచు
నినకులుఁడు జనమాత్రుఁడే యెంచి చూడ.

సకలమును కాపాడేవాడు, సకలమునకు ప్రభువు అయిన జానకీభర్త సామాన్యమానవుడా? కాడని భావము. కొండలవలె ఉన్నతులు, దండిమగలైన వానరులను సముద్రసమీపాన మూగింపజేసి గంభీరసాగరంమీద వంతెన కట్టించాడు లంకను జయించాడు అట్టి రామప్రభువు సాధారణమనుజుడా? కాడని ఎఱుగునది. అతడు దేవతలకు విరోధియైన రావణుని పుత్రమిత్రకళత్రసమేతంగా యుద్ధంలో కూల్చినాడు అతని తమ్ముడైన విభీషణుని లంకకు ప్రభువును చేశాడు. సీతాసమేతుడై రాజ్యపాలనం చేశాడు ఒప్పుగా సూర్యవంశంలో పుట్టి లోకం ఏలే ఏడుకొండలవాడై యున్నాడు ఇతడు సామాన్యనరుడా? కాడని భావము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సర్వరక్షకుడైన సర్వేశుడే | 388 | 208 | 11-1భా | 140 |

## 10

అవ ఒంటిమెట్టలో వెలసినరఘురాముడే దేవాధిదేవుడైన తిరుమలేశుడనుచున్నాడు

సీ. ఇందఱ మహిమమ్ము లేడనుండి నితండు
వేడుక హరువిల్లు విఱచినాఁడు
ముందటి జలధి యేమూలఁ జేరెను గిరుల్
నెట్టించి వంతెనఁ గట్టినాఁడు
ఒగి మహేంద్రాదు లెం దొదిగి రీతనిలెంక
చెచ్చెర ద్రోణాద్రి దెచ్చినాఁడు
ఎందుఁ జొచ్చె విరించి యిచ్చిన వరములు
గెరలి రావణుతలల్ తెఱుగునాఁడు

గీ. యముఁ డెచటి కేగె సరయువునందు నీతఁ
డెల్ల జీవులకున్ మోక్ష మిచ్చినాఁడు,
ఒప్పవలదఁటె రఘువీరుఁ డొంటిమెట్ట
తిరుమలవిభుండు దేవాధిదేవుఁ డనుచు.

ఈ దశరథరాముడు అలవోకగా శివధనుర్భంగం చేసేటప్పుడు ఇతరదేవతల మహిమలు ఏమైనవి ? సర్వాధికమహిమగలవాడు శేషాద్రివిభు డనుట అతడు పర్వతాలు దొర్లించి వంతెన కట్టచేనాడు అపూర్వపుసముద్రం ఏ మూల దాగినది ? రాముని మొఱ్ఱల సముద్రుడు హీనపరాక్రము డాయెనని భావము ఈతని భక్తుడు ఆంజనేయుడు త్వరితంగా ద్రోణగిరిని పెల్లగించి తెచ్చేనాడు ఆ ఇంద్రాదిదేవతలు ఎక్కడ నక్కి వుండినారు ? రామునిదాసుని శౌర్యం ఇంద్రాదుల శక్తి కన్న మిన్న యని భావం. చెలరేగి రాముడు రావణుని తలలను తెగనఱికే సమయంలో ఆబ్రహ్మదేవు డిచ్చిన వరా లెక్కడ ప్రవేశించాయి ? శ్రీరామసన్నిధిలో ఇతరదేవతల వరాలు పనిచేయ వన్నమాట। నిర్యాణకాలంలో సరయూనదిలోనికి తనతోపాటు దిగిన సర్వప్రాణులకు తాను మోక్ష మిచ్చేనాడు జీవులను దండించే యమధర్మరాజు ఎక్కడికి వెళ్ళినాడు ? భక్తులకు మోక్షం తప్పనిసరి యని తెలియునది ఒంటిమెట్ట రామభద్రుడే దేవాధిదేవుడైన ఈ తిరుమలరాయడని ఒప్పుకొనవలసినదే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందులోనే కాసనద్దా | 98 | 477 | 1 | 320 |

# 11

అప విఠ్ఠలేశుడే శ్రీనివాసుడని ఆతని మహిమలు పేర్కొనుచున్నాడు.

సీ. అక్షీణ పాండవ పక్షపాతి యితండు
విమలుఁడౌ విదురుని విందితండు,
రమణి ద్రౌపది మానరక్షకుఁ డితఁ డు
ద్ధవుపాలి పారిజాతం బితండు,
మందగొల్లెతలకు మాంగల్య మితఁ డ
య్యక్రూరుపాలి భాగ్యం బితండు
నందయశోదల నవనిధాన మితండు,
రుక్మిణీచిత్తహారుం డితండు,

గీ. దేవకీవసుదేవుల దివ్యపదవి
యితఁడు, దాసులకున్ కల్పవృక్ష మితఁడు,
వేంకటాద్రిని గొలువున్న విఠ్ఠలుండు
ముగురుమూర్తుల తేజంపుమూల మితఁడు.

పాండవులందు సడలని పక్షపాతం గలవాడు, పరిశుద్ధాత్ముడగు విదురునికి విందైనవాడు, అక్షయవస్త్రము లిచ్చి ద్రౌపదిమానాన్ని కాపాడినవాడు, ఉద్ధవునికి కోరిక లిచ్చే కల్పవృక్షం వంటివాడు, గొల్ల వడతులకు మాంగల్యం వలె సౌభాగ్య ప్రదుడు, అక్రూరునిపాలిటి భాగ్యమైనవాడు, నందునకు యశోదకు తొమ్మిదినిధుల వంటివాడు (క్రొత్త లిచ్చి), రుక్మిణీదేవిమనస్సును హరించినవాడు, తల్లిదండ్రులైన దేవకీవసుదేవులకు స్వర్గస్థానమైనవాడు, భక్తులకు కోర్కు లివ్వడంలో పారిజాతంవంటివాడు, వేంకటాచలంలో కొలువు దీరిన విఠ్ఠలుడు. బ్రహ్మవిష్ణుమహేశ్వరుల తేజస్సునకు మూలమైన ఈ వేంకటేశ్వరుడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| వీఁడివో కొలువున్నాఁడు | 391 | 231 | 11-1వా | 157 |

## 12

అప. పాండురంగడు శ్రీవేంకటేశ్వరుఁ డొకరే నంటూ కృష్ణావతారములోని కొన్ని విశేషాలను పేర్కొంటున్నాడు

సీ. కంటి గంటి నితని గని కృతార్థుఁడ నైతి
వింటి వింటి నితని విమలకథలు
గోవర్ధనం బెత్తి గొల్లలకాతిరం
బుడిపిన చిన్నారిబుడుతఁ డితఁడ ?
పూతనఁ బొరిగొన్న బొట్టెఁ డీతఁడ ? చేత
గ్రిచ్చకాయలనాడు కన్నఁ డితఁడ ?
బాలసఖుండు కుచేలున కిష్టసం
పద లొసంగిన కృపాపరుఁ డితండ ?

గీ. విశ్వరూపమ్ముఁ జూపిన వేదమయుఁడు
ధరణిభారమ్ము మాన్పిన పరమమూర్తి
పాండురంగమ్మునన్ ఫణిపర్వతమున
నెసఁగువాఁ డీతఁడా ? విట్ఠలేశ్వరుండు.

ఈ శ్రీనివాసుని పలుమారు దర్శించాను దర్శించి కృతార్థు నైనాను. ఈతని పుణ్యవంతములైన కథలను పలుమారు విన్నాను ఇతడు బుడుతడై గోవర్ధనగిరి నెత్తి గొల్లల భయాన్ని పోగొట్టినవాడు ఈ పాపడే పూతనాజీవితాపహర్త చేతితో గ్రిచ్చకాయలాట లాడిన అర్భకు డితడే చిననాటిచెలికాడు కుచేలునకు కోరిన సంపదల నన్నిటి నొసగిన దయాపరు డితడే కురుపాండవయుద్ధములో విశ్వరూపం చూపిన వేదమూర్తి, దుష్టులను శిక్షించి భూభారం మాన్పిన పరాత్పరుడు, పండరిక్షేత్రంలోను, శేషాద్రిమీదను వెలసి వెలుగొందే ఈ దేవుడే ఆ దేవుడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కంటిఁ గంటి పీఁడివో | 386 | 203 | 11-1భా | 187 |

# 13

అవ : శ్రీవేంకటేశ్వరుడే విట్ఠలస్వామి అతని కృష్ణావతారమహిమను వర్ణించుచున్నాడు

సీ. సతతమ్ము రుక్మిణీసత్యల నడుమన
 రాగిల్లు సింగారరాయఁ డితఁడు
చతురత సనకాదిసంయమీంద్రుల మతిఁ
 జిందు ద్రొక్కెడు పరానంద మితఁడు
నిఖిలబృందారకనిచయమ్ము నకుఁ దల
 దాచుకొనంగ నాధార మితఁడు
కాంక్షతో గొల్లెతల్ గావించిన తపమ్ము
 పండి కైవసమైన భాగ్య మితఁడు

గీ. నందవసుదేవులకు యశోదేందుముఖికి
దేవకికి కనుపండువు దృఢసుభక్తి
గొలుచు దాసులకున్ కల్పకుజ మితండు
వేంకటాద్రిని నెలకొన్న విట్ఠలుండు

రుక్మిణీసత్యభామల నడుమ ఎల్లప్పుడు అనురాగవంతుడై యుండే శృంగారమూర్తి ఇతడే. సనక సనందనాది పరమయోగీంద్రుల హృదయాలలో చాతుర్యంగా చిందులు ద్రొక్కే పరమానందస్వరూపు డితడే. అన్నివిధములైన దేవసమూహాలరక్షణకు ఆధారమైనవా డితడే కోరికతో గొల్లభామలు చేసిన తపః ఫలంగా చేతికందినభాగ్య మితడే దేవకీవసుదేవులకు, నందయశోదలకు కనుల పండువుచేసినవా డితడే విశ్చలమైన భక్తితో కొలిచే దాసులకు కోరికలిచ్చే కల్పవృక్ష మితడే. వేంకటగిరిపై వెలసిన విట్ఠలుడుకూడ ఇతడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వేవేలచందాలవాఁడు | 380 | 178 | 11-1భా | 117 |

## 14

అవ ఏడుకొండలవానిపై భనసును తనివోక వర్ణించుచున్నాడు.

సీ. ఇతఁడుచేసినచేఁత లెన్ని లే విలమీఁద
విశ్వవిఖ్యాతిలై కపీరుఁ డితఁడు,
కుడువఁడా ప్రాణముల్ గొనుచు పూతనచన్ను
తుడువఁడా ఖలుల నుదుళ్ళవ్రాలు ?
అణఁపఁడా నేలపై నాశకటాసురు ?
వడువఁడా కంసభూవరుని నెత్తు ?
పెట్టఁడా దనుజారిబిరుదు జగమ్మందు ?
కట్టఁడా బలిదైత్యు కదలకుండ ?
మెట్టఁడా కాళియుమేటితలల్ ? చావఁ
గొట్టఁడా కూరకుల కోట్లు కోట్లు ?

గీ. మఱపఁడా ప్రాణులకు జన్మమరణములను ?
పఱపఁడా గంగఁ దనపాదపంకజమున ?
చెఱుపఁడా పాపములు శేషశిఖరివిభుఁడు ?
నెఱపఁడా లోకములనింత నిజయశమ్ము ?

తా॥ వేంకటేశ్వరుడు పుడమిలో చేసిన ఆశ్చర్యకరములైనపను లెన్నియో గలవు ఇతడు ప్రపంచప్రఖ్యాతిగాంచిన ఏకైకపీరుడు పూతనచన్ను గుడుచుచు ప్రాణములనే పానం చేసినాడుగదా । దుష్టుల నొసటివ్రాతలు తుడిచి పట్టుపెట్టెను గదా । శకటాసురుని నేలపైనిడి కాల రాచెనుగదా । కంసభూపాలుని నెత్తురు పిండెను గదా । లోకమందు రాక్షసులకు శత్రువు (దనుజారి) అనే బిరుదు ధరించినాడుగదా । బలిచక్రవర్తిని కదలకుండ కట్టివేసినాడుగదా । కాళియుని విశాలఫణములను త్రొక్కి నాట్యమాడెనుగదా । కోట్లకొలది క్రూరులను చావమోఁదెనుగదా । ప్రాణి కోట్లకు జననమరణాలను కల్పించెనుగదా । గంగను తన పాదపద్మములనుండి లోకము పునీతముజేయ ప్రవహింపజేసెనుగదా । పాపములను పటాపంచలు చేయునుగదా । శ్రీ శేషాద్రినాథుడు తనకీర్తిని లోకమునందు నింపెనుగదా ।

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇతఁడుచేసినచేఁత | 21 | 128 | 1 | 88 |

## 15

అప సర్వకాల సర్వావస్థలందును ప్రాణుల హృదయాలలో ఒకేఒక దేవుడు — శ్రీనివాసుఁడే ఉన్నాడనుచున్నారు

సీ. తలఁచి పొగాచినఁ గాక తెనలోనె మఱచిన
తలఁపులఁ గొనవాఁడు దైవ మొకఁడె
పలికి కొనియాడినఁగాక పలుకక మానిన
పలుకుఁ గొనవాఁడు పరముఁ డొకఁడె
కనువిప్పినను గాక కను రెప్పమూసిన
కనుచూపుఁగొనవాఁడు ఘనుఁ డొకండె
వినిన వీనుఁగాక విన కట్టె మానిన
వినుకులఁగొనవాఁడు విష్ణుఁ డొకఁడె

ఆ. మేలుకాంచియున్న మించి నిదిరించిన
కాలము గొనవాఁడు గరుడశైల
వాసుఁ డొకఁడె యెడఁద వలనుగ నున్నాఁడు
కీ తెఱుంగ ముద్దుకృష్ణుఁ డితఁడె.

కోరి తనలో చూచినను చూడలేకపోయినను కోరిక లన్నింటికి అవధియైన వాడు అనగా చివరగా కోరదగినవాడు దేవు డొక్కడే అనగా భగవంతు నెఱింగిన గాని మోక్ష మబ్బదని తాత్పర్యం స్తోత్రములు చేసినను పెదవులు గదుపక ధ్యానించినను ప్రాణులకు లక్కొనుండువాడు ఆ దైవమే ఉపనిషత్తులవల్ల తెలియ దగినవాడని భావం "యతో వాచో నివర్తంతే తద్ధామ పరమం మహత్" అని గదా శాస్త్రము వెలిచూపుతో జూచినను లోచూపుతో సరసినను చూపులకు అవధియైన వాడు ఆ ఘనుడే 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః' అనువాక్య మిచ్చట అనుసంధేయము దేవదర్శనములో చూపు సార్థకమై ఇతరదర్శనమును కోరదు గనుక దేవుడు చూపులకొనవా డనుట ! భక్తుడై భాగవతకథలు విన్నను, వినకపోయినను వినదగిన వార్తలకు అంతమున నుండువాడు ఆ విష్ణువే భాగవత కథలు ఆలించి మించిన భక్తు డటుమీద ఎట్టి వ్యర్థాలాపములు ఆలకించడని సారాంశం జీవుల జాగ్రదవస్థలోగాని, నిద్రావస్థలో గాని గరుడాచలపతి అవిచ్ఛిన్న కాలస్వరూపుడై కాలానవచ్ఛిన్నుడై మనఃకుహరాలలో అలరారు తున్నాడు మర్మం తెలిసితే ఇతడే ఆ చిన్నికృష్ణు డని బోధపడుతుంది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇహ పరములు గొన | 266 | 360 | 3 | 256 |

# 16

అవ చంద్రునకు గోకులచంద్రుడైన శ్రీవేంకటేశ్వరునకు పోలికను సూచించి వేంకటేశుని ఆధిక్యమును వర్ణించుచున్నాడు

సీ. చందురుఁడు గోకులచందురుఁడునుం బుట్టె
నీతండు నాతండు నే మగుదురో ?
వార్థిపుత్త్రుఁ డతండు వార్థియల్లుఁ డితండు
వాసి కేళికయామ వఱలు నితఁడు
ఆతండు తెల్లన యీతండు నల్లన
యెల్లరకుం జూడ నే మగుదురో ?
ఆతఁ డమృతనిధి, యమృతనాథుఁ డితండు
వాఁ డెందు వీనికి జోడు గాఁడు

గీ. ఆతఁ డందఱు గనఁగఁ బూర్వాద్రి నమరె
నీతఁడు వృషాద్రి యిరవుగా నెసఁగినాఁడు
ఉబ్బుసగ్గులు నెలనెల నున్న వతని
కితఁడు చైతన్యరూపుఁడై యెప్పు డొప్పు.

చంద్రుడు, గోకులచంద్రుడు ఇద్దరు ఉదయించిరి ఆ యిద్దఱకుగల చుట్టరిక మెట్టిది ? చంద్రుడు సముద్రుని పుత్రుడు. ఈతడు సముద్రునకు అల్లుడు ఇతడు ఆ చంద్రునకు ప్రభువై యొప్పుచున్నాడు. ఆ చంద్రుడు తెల్లనివాడు ఈ గోకుల చంద్రుడు నల్లనివాడు వీరందఱకు చూడ నెట్లు తోచురో ? ఆ చంద్రుడు అమృతనిధి ఈత డమృతనాథుడు అత డీతనికి ఏ విధముగా కూడ ఈడు కాడు. చంద్రు డందఱకు దర్శనమిస్తూ పొడుపుకొండపై పొడసూపుచుండగా ఈ శ్రీశుడు వృషాద్రియే ఎప్పుడు స్థానంగా ప్రకాశిస్తున్నాడు. ఆ చంద్రునికి ప్రతిమాసము వృద్ధిక్షయము లున్నవి. అట్లుగా కీతడు అనవరతము చైతన్యరూపుడై వెలుగొందుచుండును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చూడ నెరుదాయెనమ్మ | 221 | 114 | 3 | 77 |

# 17

అవ  తిరుమలేశుడు కృష్ణుడై కావించిన చాణూరముష్టికవధను వర్ణించుచున్నాడు.

సీ. ఎటువంటి రౌద్రిమో యెటువంటి కోపమో
    తటతట నిరువంక దాటె వీఁడె
తోరపుచేతులతో మల్ల చఱచుచు
    నతిదారుణపులీల నవుడు గఱచి
కారించి చాణూరు కడు భంగపఱచుచు
    వీరుఁడై యెముకలు విఱిచె వీఁడె
పిడు గడఁచినయట్లు పెడచేత నడఁచుచుఁ
    బడనీక గుండెలోపలికిఁ బొడిచి
తొడరి ముష్టికుని నెత్తుక కృపన్ విడనాడి
    వడివెట్టి నెత్తురు వడిచె వీఁడె

గీ. బుసలుకొట్టుచు నిడుదయూర్పులఁ జెమర్చి
మసిగఁ బెదపెద్దమల్లుల మట్టి దంచి
యెసఁగి తిరువేంకటేశుఁడై యెలమి మించి
ముసరు ముసిముసినవ్వుల ముంచె వీఁడె.

వేంకటేశ్వరుని రౌద్రిము, కోపము ఎటువంటివో వర్ణింప ఎలవిగాదు. ఇతడు తటతటమని శత్రుపురెండుపై పులకు దాటినాడు. బలసిన చేతులతో జబ్బలు, తొడ తట్టుచు చాల భయంకరముగా పెదవికఱచి కేకలువేసి చాణూరుడనే మల్లుని భంగ పఱచి ఎముకలు విరుగగొట్టిన వీరు డితడే. పిడుగు అణగద్రొక్కినట్లు ఎడమచేత వణచి క్రిందపడనీయక గుండెను లోనికి పిడికిలితో పొడిచి ప్రయత్నముతో ఆ ముష్టికుని ఎత్తుకొని నిర్దయుడై పిడిచి నెత్తురు పిండినాడు కోపముతో బుసకొట్టుచు, దీర్ఘముగ నిశ్వాసాలు వదలుతూ, చెమటపట్టగా పెదపెద్దజెట్టీలను మట్టుపెట్టినాడు, అతిశయముగ వ్యాపించే చిరునవ్వులలో భక్తులను ముంచెత్తుచున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎటువంటి రౌద్రిమో . | 34 | 211 | 1 | 141 |

# 18

అవ : వేంకటాద్రివిభుడే తనపాలిదేవు డని ముక్తకంఠముగా వక్కాణించు చున్నాడు.

సీ. అభయంబొసంగెడి యాతఁ డెవ్వఁడు పూర్వ
మిభరాజరక్షణం బెవఁడు సలిపె,
నుభయవిభూతుల నొడయుఁ డెవ్వఁడు జగ
త్ప్రభుఁ డెవ్వఁ డతఁడె నాపాలివేల్పు
శరణార్థికోటికి దరిదాపెవం, డింది
రారమణీమనోరమణుఁ డెవ్వఁ!
డమరవిరోధినిహంత యెవ్వఁడు పరా
త్పరుఁ డెవ్వఁ డతఁడె నాపాలివేల్పు,

గీ. శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గపాణి
యెవఁడు పరిపూర్ణుఁ డెవఁడు జీవేశుఁ డెవఁడు
వేదమయుఁ డెవ్వఁ డజహరవినుతుఁ డెవఁడు
వాఁడె వేంకటవిభుఁడు నాపాలివేల్పు.

'అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ' అన్న రీతిగా అభయప్రదాన మిచ్చేవా డెవడో, మునుపు కరిరాజు నెవడు కాపాడెనో, ఐహికపారలౌకికసంపద లిచ్చే ప్రభు వెవ్వడో, అతడే నాపాలిటిదేవుడు శరణువేడే జనానికి అందుబాటులో నుండేవా డెవడో, శ్రీ మహాలక్ష్మికి ప్రాణనాయకు డెవడో, దేవతలకు ఎగ్గులు చేసే దానవులను చంపినవా డెవడో, ఎవడు పరాత్పరుడో అతడే నాదైవము ఎవడు శంఖము, చక్రము, గద, ఖడ్గము, శార్ఙ్గమనెడు విల్లు హస్తములందు కలవాడో, ఎవడు పరిపూర్ణుడో, జీవరాశికి ప్రభువో, వేదస్వరూపుడో, బ్రహ్మచే, శివునిచే కొనియాడబడేవా డెవడో ఆ వేంకటగిరీశుడే నాపాలివేల్పు.

భక్తుని అనన్యభక్తి ఇచట చక్కగ నిరూపిత మైనది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శరణం బితఁడే | 388 | 108 | 11. 1భా | 72 |

## 19

అవ : శ్రీనివాసుడే నృసింహస్వామియై చేసిన హిరణ్యకశిపుసంహారమును అభి
వర్ణించుచున్నాడు

సీ. ఉక్కుకంబమునుండి యుదయించె వైశాఖ
శుక్లచతుర్దశి స్తుత్యుఁ డతఁడె
తొడికి దైత్యుని తన తొడలపైకిఁ దిగిచి
కడుపును వ్రచ్చి రక్తమ్ము చల్లి
జడియక ప్రేవులు జన్నిదమ్ములు గాఁగ
మెడఁ దగిలించుక మెఱసె వాఁడె
పెదవుల నుదుటునఁ బెనుగోళ్ళఁ జింపుచుఁ
బోరిఁ బోరి నుమియుచుఁ బునుక గొఱికి
చదరపుగుండియ చప్పరించుచు రెచ్చి
మెదడు గందమ్ముగ మెత్తె వాఁడె

గీ. అందఱి భయమ్ము దీర్చుచు నంకమందు
లక్ష్మి సొబగార, గద్దెఁ బ్రహ్లాదు నెదుటఁ
గొలువుసింగారమై యహోబలమునందు
నురగగిరి నొప్పు శ్రీ నృసింహుండు వాఁడె

వైశాఖశుక్లచతుర్దశి (మందవారము, స్వాతినక్షత్రము) నాడు ఉక్కుకంబమునుంచి పుట్టి పొగడికతో నెగడినాడు రాక్షసుడైన హిరణ్యకశిపుని తన తొడలపైకి చేర్చుకొని పొట్ట చీల్చి నెత్తురు వెదజల్లి జంకులేక ప్రేవులు మెడలో జన్నిదములుగా తగిలించుకొని మెఱసినాడు వాని పెదవులను తన పెద్దగోళ్ళతో చింపుచు ఎముకలు కొఱుకుచు మాటిమాటికి ఉమియుచు, వాని విశాలవక్షమును చప్పరించుచు, మక్క రెచ్చిపోయి, వానిమెదడును గంధంగా ఒడలికి పూసుకొనుచు, భూవరులభయాన్ని పోగొట్టుచూ, లక్ష్మీదేవి ఒడిలో నమరియుండగా, భక్తుడైన ప్రహ్లాదునెదుట కొలువు దీఱి అహోబలమందున, ఇపుడు శేషాద్రిమీద ప్రకాశించు నృసింహు డితడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కంభమున వెడలి | 288 | 506 | 3 | 340 |

# 20

అవ. అప్పుడు హిరణ్యకశిపుని నృసింహమూర్తియై చంపి, ఇప్పుడు అహోబలంలో వుండేవాడు ఏడుకొండలరాయడే యని కంఠోక్తిగ పలుకుతున్నాడు

సీ. వాడిగోళ్లచేత వడి హేమకశిపుని
జంపి నెత్తురులతోఁ జల్లులాడి
పేరి నరసింహుఁడై ప్రోదసూపె నలనాఁడె
ముగురుమూర్తులకును మూల మితఁడు,
కొండపైఁ గూర్చుండి కోపంబు విడనాడి
అంతనున్న సురల కభయ మిచ్చి
మెంగుగ సులభుఁడై మెఱయుచున్నాఁడు
దండిజగాలకు దైవ మితఁడు

గీ. వేయుకరముల కైదువుల్ వెస ధరించి
చేవమీఱి ప్రతాపాన సిరుల మించి
యీవల నహోబలమ్మది యిరవు గాఁగ
నున్నవాఁ డేడుకొండల యొడయఁ డితఁడు.

కఱకుగోళ్ళలో త్వరితంగా హిరణ్యకశిపుని చంపి నెత్తుటితో జల్లులాడి ఆ సమయంలో నరసింహమూర్తిగా ఈయన దర్శన మిచ్చినారు ఇతడే బ్రహ్మవిష్ణు రుద్రులకు మూలమైనవాడు పిదప కోపం చల్లారగా అహోబలంకొండపైన కూర్చుని చెంతకు జేరిన దేవతల కభయ మిచ్చినాడు అటుపై అందఱికి అతిసులభుడై నాడు లోకాల కన్నింటికి ఇతడే దైవం వేయిచేతులలో ఆయుధాలు మెఱయగా బలాతిశయం కలిగి ప్రతాపముతో సంపదను సంపాదించి అహోబలం స్థానముగా కలిగి ఉన్నాడు అతడే యేడుకొండలరాయడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చేకొన్నభక్తుంపాలి | 380 | 171 | 11-1వా | 318 |

## 21

అవ నృసింహస్వామి లక్ష్మీదేవుల శృంగారరసక్రీడలు హృద్యంగా వర్ణిస్తున్నాడు

సీ. సరి గొండ లెక్కుచు సరసమాడుకొనుచు
ఒరిది మోములు తొంగిచూచుకొనుచుఁ
చలువబండలమీఁదఁ జక్కఁ గూర్చుండుచు
విరులచెండులతోడ వేటుగొనుచు
భవనాశిజలములు పైఁ జల్లుకొనుచును
నవకపునవ్వులు నవ్వుకొనుచు
జమలికెమ్మోవులు సన్నలఁ జూపుచు
సిరాలలోనికి దూఱఁ బఱుచు

గీ. మొనసి తొడలెక్కి వేమారు ముద్దు లిడుచు
ప్రేమమున బిగికౌఁగిళ్లఁ బెనఁగుకొనుచు
ఔబలమ్మున శ్రీవేంకటాద్రి నిలిచి
శిశువుకును జాణలే నృకేసరియు సిరియు.

నరసింహస్వామియు, లక్ష్మీదేవియు జతగా కొండ లెక్కుతూ, సరసాలాడుకొంటూ, ఒకరిమొగంలోనికి మరొకరు తొంగిచూచుకుంటూ, చలువరాళ్ళమీద హాయిగా కూర్చొంటూ, పూలచెండ్లను ఒకరిపై నొకరు విసురుకొంటూ, భవనాశిజలములు పైని చల్లుకుంటూ, మునిమునినవ్వులు నవ్వుకుంటూ, పరస్పరం పెదవులు సంజ్ఞలతో చూపుకొంటూ, పొదరిండ్లలోనికి దూరుతూ, పర్యాయంగా ఒకరిఒడిలో మరొకరు కూర్చొని ముద్దులాడుకొంటూ, ప్రేమతో బిగికౌగిళ్ళతో పెనగులాడుతూ అక్కడ అహోబిలంలో, ఇక్కడ వేంకటాద్రిపైన ఉండే శిశుబుద్ధులు జాణలే

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతులాల చూడరమ్మ | 887 | 218 | 11-1వా | 148 |

## 22

అవ హరికృప యెట్టిదో ప్రహ్లాదవృత్తాంతముఖమున తెలుపుచున్నాడు

సీ. బలుహేమకశిపుండు ప్రహ్లాదునిం బట్టి
యంబుధి వేయ చట్టాయె నీరు,
కలుషించి క్రిమ్మఱ కనదగ్నులం ద్రోయ
జిలుజిల్లు మను హిమజలము లాయె,
దిటవుతో నేన్గుల దీకొల్పినన్ వాని
కొమ్ములు తుమురయి దుమ్ము గలిసె,
బట్టి యెత్తి కటికబండలపై వేయ
బట్టబయలె దూది పాన్పు లాయె,

గీ. అపలఁ గంబములోఁ గలఁ డనినఁ గలిగి
చెడుగురక్కసిమూకలఁ జీరి వేసె,
ఫణిగిరినృసింహుఁడై మాకుఁ బవలు రేలు
కనులఁ దోఁచుచు దిక్కయి కాచుచుండె.

బలిమికాడైన హిరణ్యకశిపుడు ప్రహ్లాదుణ్ణి సముద్రంలో పడద్రోయగా అక్కడినీరంతా గడ్డకట్టుక పోయింది అటుపై ఆ రాక్షసేంద్రుడు వానిని మండుతున్న అగ్నిలో పడవేశాడు అంతట ఆ అగ్ని జిల్లుమనే మంచునీరయింది పిదప కనకకశిపుడు దిట్టములైన ఏనుగులను వానిపైకి కవ్వించాడు. ఆ ఏనుగుల దంతాలు తుత్తునియలై దుమ్ములో కలిసిపోయాయి. మళ్ళీ అతడు ప్రహ్లాదుణ్ణి బాగా పట్టి పైకెత్తి చట్టుబండపై పడవేయించగా అక్కడిబయలే పాన్పై ఆ బాలుణ్ణి కాపాడింది అటుపై ఆ స్తంభంలో నారాయణు డున్నాడని ప్రహ్లాదుడు పలుకగా వాని మాటలు వమ్ముచేయక అందే ఆవిర్భవించి దుష్టరాక్షసులను చీల్చి చెండాడినట్టి ఆ నరసింహస్వామియే ఈ శేషశైలముమీద శ్రీవేంకటేశ్వరుడై ఎప్పుడూ మా కన్నుల కగపడుతూ దిక్కై కాపాడుతున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇట్టిదివో హరికృప | 383 | 77 | 11-1భా | 52 |

## 23

అవ హిరణ్యకశిపుని సంహరించిన నరసింహస్వామియే వేంకటాద్రిమీద వెలసియున్నాడని వర్ణించుచున్నాడు

సీ. కొలువరో మొ్రక్కరో కోరువరా లిచ్చు
 శ్రితసులభుండు సుగ్రీవనృహరి
కంబములోఁ బుట్టి కనకకశిపుఁ గొట్టి
 అంబరచరులకు నభయ మిచ్చి
తొడపై మహాలక్ష్మి నిడుకొని మాటాడి
 యలరుచున్నవాఁ డాదినృహరి
నానావిభూష లున్నతి మేన ధరియించి
 పూనికఁ బ్రహ్లాదు బుజ్జగించి
మానవకోటికి మన్నన కడు నిచ్చి
 యానందమున నుండె నతఁడె నృహరి.

గీ. మిక్కిలిప్రతాపమున నతిమించు కాంతి
నక్కజపుమహిమల వేంకటాద్రియందు
చక్కఁదనముల కెల్లను నిక్క యగుచుఁ
దాపుకొనియున్నవాఁడు సుగ్రీవనృహరి.

మంచిమెఉగల నరసింహమూర్తిని సేవించండి. మ్రొక్కండి అతడు కోరిన వరా లిచ్చే భక్తసులభుడు అతడు స్తంభములో పుట్టి హిరణ్యకశిపుని చంపి దేవతలకు అభయ మిచ్చినవాడు. ఆ ఆదినృసింహుడు మహాలక్ష్మిని తొడపై నుంచుకొని ముచ్చటలాడుతూ మురిసిపోతున్నాడు ఎన్నో ఆభరణాలు శరీరంపై ధరించి యున్నాడు పూనికతో ప్రహ్లాదుని ఓదార్చి మానవజాతికి మన్నన లిచ్చిన ఆ నరహరి ఇతడే ఆనందముతో నున్నాడు అతడు మిక్కిలిప్రతాపంతో, వ్యాపించే కాంతితో ఆశ్చర్యకరములైన మహిమలతో సకలసౌందర్యములకు స్థాన మగుచు శ్రీవేంకటాచలములో నెలకొనియున్నాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కొలువరో మ్రొక్కరో | 385 | 187 | 11_1కా | 184 |

# 24

అవ : శ్రీశేషాద్రీశుని నృసింహావతారవిహారమును వర్ణించుచున్నాడు.

సీ. దేవశిఖామణి దివిజులు పొగడంగ
వేవేల గతులను వెలసె వాఁడె
వీధుల వీధుల వెసఁ దురంగంబుపై
బల్లెమ్ము బిరబిరఁ బట్టి త్రిప్పి
మోదమ్ముతోడుత మోహనమూర్తి తా
నే వెసఁ జూచిన నేగె వాఁడె,
కన్నులు ద్రిప్పుచు కర్ణముల్ గదలంగ
సన్నల కుప్పించి చౌకళించి
అన్నియెడల తేజి యాడంగ దేవుండు
తిన్నగ వాగెలు ద్రిప్పె వాఁడె

ఆ. వలగొని తిరుగుచును వాలమ్ము విసరుచు
నిలిచి గుఱ్ఱ మట్లు నేర్పు చూప
హరి నహోబలంపుహొలమున సారెకు
విహరణ మ్మొనర్చె వేంకటప్ప.

దేవతలలో మిన్నయగు ఈ దేవుడు వేల్పులు పొగడగా అనేకవిధాలుగా విలసిల్లినాడు గుఱ్ఱంమీద స్వారీచేస్తూ, చేతిలోని బల్లెమును బిరబిర త్రిప్పుతూ సంతోషముతో మోహింపజేసేమూర్తి గలవాడై వీథులలో ఎక్కడ చూచినా తానుగా తిరిగినాడు తనసంజ్ఞలచే వాహనమైన గుఱ్ఱం కన్నులు ద్రిప్పుతూ, చెవులు నిక్కించుచు, ఎగిరి దుముకుతూ అన్నిచోట్ల ఆడుచుండునట్లు తాను కళ్ళెమునకు గట్టిన త్రాటిని కదలించుచున్నాడు ప్రదక్షిణంగా తిరుగుతూ తోకత్రిప్పుతూ, ఆ విధంగా అశ్వము నిలిచి నేర్పు చూపుతుండగా అహోబలప్రాంతభూములలో ఈ వేంకటేశ్వరుడే విహరిస్తున్నాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం౦పు | పుట |
|---|---|---|---|---|
| దేవశిఖామణి | 116 | 93 | 2 | 63 |

## 25

అవ : లక్ష్మీదేవియొక్క గొప్పతనం వర్ణిస్తున్నాడు

సీ. క్షీరాబ్ధిఁ బొడమిన శ్రీరమాసతి యీమె
లాలితవరసింహు లలన యీమె,
యీరేడుజగముల నేలు నిందిర యీమె
సకలలోకములకు జనని యీమె,
ఘనసంపద లొసంగు కమలాతరుణి యీమె
మనసిజుఁ గన్నట్టి మగువ యీమె
యనిశమ్ము మగనిబాయని మానవతి యీమె
ధనధాన్యరూపంపు వనిత యీమె

గీ. రచ్చలందున వెలసిన రమణి యీమె
మచ్చికగలట్టి యలమేలుమంగ యీమె,
ఫణిధరాధరమం దహోబలమునందు
తావుకొన్నట్టి భక్తనిధాన మీమె.

ఈమె పాలసముద్రంలో పుట్టిన శ్రీమహాలక్ష్మి నరసింహస్వామిని అనుసరించియుండే పరమసాధ్వి. పదునాల్గులోకాలను కాపాడే ఇందిర ఈమెయే. అన్నిలోకాలకూ ఈమెయే జనని. అధికసంపద లిచ్చే కమలాంబ ఈమెయే ఈమెయే మన్మథుని కన్నతల్లి. ఎప్పుడూ భర్తను ఎడబాయని అభిమానవంతురాలు ఈమె. ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి అనే రూపాలతో విలసిల్లేది. సభలలో, గోష్ఠులలో, కలహాలలో వెలిసేది యీమే. భర్తపై ఆశగల అలమేలుమంగ ఈమెయే. వేంకటాద్రిలో, అహోబిలంలో నివసిస్తూ భక్తులపాలిటి పెన్నిధిగా వుండేది ఈ మహాలక్ష్మీ దేవియే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం-పు | పుట |
|---|---|---|---|---|
| గరుడాద్రి వేదాద్రి | 390 | 227 | 11-1వా | 184 |

## 26

అప శేషాద్రిపైనున్న శ్రీశుడే పరతత్త్వమని హరిణ మను సత్యమును చాటు చున్నాడు

సీ. చాలదా నిత్యమ్ము సత్యమ్ము దేవుండు
సేవింప నితనికి చేటు లేదు
హరికొల్లఁబెట్టివా రసురులు సుండు శ్రీ
హరిదాసు లెల్లరు సురలు సుండు
పరమాత్ముఁ డితఁడే ప్రాణమ్ము సుండు ఆత్మ
మఱుఁగక మఱచిన మనికి లేదు,
వేదసంరక్షకుండు విష్ణుదేవుఁడె సుండు
శోధించె నితనినే శుకుఁడు సుండు
ఆగి ధాతనుగన్న యతఁ డితఁడే సుండు
వెతకిన నే దెస నితఁడె ఘనుఁడు

గీ. ఇహపరమ్ముల నొసఁగువాఁ డితఁడె సుండు
పరఁగ నీతని నుతియించె గిరిజ సుండు
శేషభూధరమున నిల్చె శ్రితులకొఱకు
నంబుజేక్షణుఁ డిది రహస్యంబు సుండు.

శ్రీవేంకటేశ్వరుని సేవించినచో చేటులేదు. హరి లేదనెడు వారే రాక్షసులు. హరి కలడని యాతనికి దాసులైనవారే దేవతలుసుమా! పరమాత్మయు ప్రాణము నితడే సుమా। ఆత్మలో నితనిని తలవక మరచినచో ఉనికియే లేదు. వేదాల నుద్ధరించినవాఁడు, సర్వవ్యాపకుడు నితడే. శుకమహర్షి జ్ఞానముతో వెదకి యితనినే కనుగొన్నాడు. సృష్టికర్తకు తండ్రియైనవాడు, ఎచ్చట చూచినను వ్యాపించియుండువాడు ఈ ఘనుడే. ఇహపరము లొసంగువా డితడే సుమా। ఒప్పిదముగా పార్వతికూడ ఈ శ్రీనివాసునే స్తోత్రము చేసినది. ఆశ్రితులకొరకు శేషపర్వతముపై నిలిచియున్నవాడు, తామరలవంటి కన్నులుకలవాడు ఈ నారాయణుడే సుమా, ఇదియే పరమరహస్యము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చాలదా నిదియే | 138 | 184 | 2 | 110 |

## 27

అవ సకలమునకు కారణభూతు డొక్కడు కలడు అతడే గరుడాద్రిపై నుండు శ్రీనివాసు డనుచున్నాడు

సీ. పుట్టించఁ బెంచఁగఁ బ్రోవున కెక్కించఁ
బ్రాణులఁ గదలింపఁ బల్కరింప
వానలు గురియింప పైరులు మొలపింప
తిట్టు పెట్టగనుండె దేవుఁ డొకఁడు
అన్నపానము లయ నాపదల్ గడపంగ
మాయలు పచరింప మఱపు గూర్ప
విన్నపమ్ములు విని వేవేగ రక్షించ
ఘనుఁడౌ యొకానొక కర్త గలఁడు

గీ. తన్నుఁ దలపింప వేదముల్ తఱచి చెప్పఁ
గర్మము ఫలింపఁ జేయఁగఁ గాల మక్ష
య మ్మొనర్పంగ నొకదైవతమ్ము గలఁడు
వాఁడె విష్ణుండు గరుడాద్రివల్లభుండు

ప్రాణులను పుట్టించుటకు, పెంచుటకు, పైకెక్కించుటకు, కదలించుటకు, పలుకరించుటకు, వానలు కురియించుటకు, పైరులు మొలపించుటకు, తిట్టుటకు, పెట్టుటకు దేవు డొకడే అన్నపానము లొసగుటకు, ఆపదలు పోగొట్టుటకు, మాయలు చేయుటకు, మఱపు కలిగించుటకు, విన్నపములు విని వెనువెంటనే కాపాడుటకు గొప్పవాడగు ఒకానొకకర్త గలడు తన్ను తలపించుటకు, వేదములను మథించి చెప్పుటకు, కర్మములు ఫలింపజేయుటకు, కాలమును నాశరహిత మొనర్చుటకు ఒకదేవు డున్నాడు అతడే విష్ణువు గరుడాద్రిపై ముఖ్యపడి నెలకొన్న శ్రీవేంకటేశ్వరుడే అతడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | ట |
|---|---|---|---|---|
| అతఁడే విష్ణుం డఖిలము | 166 | 310 | 2 | 214 |

# 28

అప: భక్తికొలఁదియె భగవత్సన్నిధి యని నిర్ణయించి వచింపుచున్నాఁడు.

సీ. భక్తికొలఁదివాఁడె పరమాత్ముఁ డరయంగ
 భుక్తిముక్తు లొసంగు పుణ్యుఁ డితఁడె,
పట్టినవారి చేపసిబిడ్డ హరి, బట్ట
 బయటిధనమ్ము విశ్వంభరుండు,
పట్టపగటివెల్గు పంకజాక్షుఁడు, పచ్చి
 పాలలోపలివెన్న ఫణిశయుండు,
బచ్చెనవాసిన భవ్యరూపుఁడు శౌరి,
 బచ్చు పైఁడియొరగల్లు సచ్చరితుఁడు,
గీ. పలుకులందలితేట శ్రీపతి, సమస్త
 జీవులకు ప్రాణ మంజనశిఖరినాథుఁ,
డెట్టయెదుటనె యున్నవాఁ డిచ్చకొలఁది
 వాఁడు వరదాయకుఁడు శ్రితవత్సలుండు.

ఆలోచింపగా భక్తి యేపాటిదో పరమాత్మకూడ ఆ పాటిగా ప్రసన్నత చూపును అతడే భుక్తిముక్తిప్రదాయుఁడైన పుణ్యాత్ముడు. తన్ను గ్రహింపగల్గిన వారికి చేతిలోని పాపవలె ముద్దుసూపుచు చెప్పిన ట్లాడును ప్రపంచమునంతయు భరించు ఆ విష్ణువు బట్టబయటనుండే ధనమువంటివాడు అనగా అందరికి మరుగు లేక ప్రత్యక్షముగా అందుబాటులో నున్నవా డనుట తామరలవంటి కన్నులుగల ఆ ముకుందుడు పట్టపగటి వెలుతురువంటివాడు అనగా స్వయంప్రకాశకుఁ డనుట శేషుడు పాన్పుగాగల ఆ దేవుడు పచ్చిపాలలోని వెన్నవలె అంతటా వ్యాపించిన వాడు శౌరి, పైపూతలులేని జ్ఞానస్వరూపుడు భగవంతుడు ఆ సాధు చరిత్రుడు వ్యాపారిచేతి ఒరిపిడిరాయివంటివాడు గుణదోషముల నెఱుంగుటకు తోడ్పడువా డన్నమాట అతడే తొలిపలుకులచే తేటతెల్లమగువాడు ఆ శ్రీపతి సకలప్రాణులకు ప్రాణమైనవాడు. అంజనాద్రినాథుడు మన యెదుటనే యున్నాడు భక్తుల అభీష్టానుసారంగా గోచరించువాడు, వరము లొసంగే భక్తానుగ్రహపరుడు ఆ శ్రీవెంకటేశ్వరుడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పేట |
|---|---|---|---|---|
| భక్తికొలఁదివాఁడే | 84 | 410 | 1 | 27 |

## 29

అవ పరస్పరవిరుద్ధములుగా భాసించే గుణాలతో గూడిన శ్రీవేంకటాద్రిదేవుని వర్ణించుచున్నాడు.

సీ. నిత్యుం డయినవాఁడు నిఖిలలోకమ్ముల
ప్రత్యక్షవిభవసంపత్తి గనఁడు
నిత్యుండు నీతఁడే నిరుపమానుండైన
ప్రత్యక్షవిభవసంపన్నుఁ డితఁడె
యోగి యయినవాఁడు భోగియై భోగిపై
నింపుగా నెపుడు భోగింప లేఁడు
యోగియు నీతఁడే యుగగళ భోగిపై
భోగించు నటువంటి పురుషుఁ డితఁడె

ఆ. దేవుఁడైనవాఁడు తెలియ జగమ్ముల
దేవవంద్యుఁ డగుచు దీప్తి గనఁడు,
దేవుఁడును నితండె దివిజవంద్యుండైన
దివ్య వేంకటాద్రిదేవుఁ డితఁడె

నిత్యశబ్దవాచ్యు డగువాడు అన్నిలోకాంలో దృగ్గోచర మయ్యే వైభవసంపత్తిని పొందడు ఈ శ్రీనివాసుడు నిత్యుడు, సాటిలేనివాడు అయినను ప్రత్యక్షవిభవాలతో గూడినవాడు యోగిగా ఉండేవాడు భోగిగా మారి ఆదిశేషునిపై నెప్పుడు భోగింప లేడు. ఈ తిరుమలరాయడు యోగియై కూడ భోగిగా మారి ఆదిశేషునిపై భోగించు పరమపురుషుడు. దేవుడైనవాడు లోకములో దేవతలకు నమస్కరింప దగినవాడై దీప్తిని పొందడుగదా ! ఈ వేంకటాద్రినాథుడు దేవుడు, దేవవంద్యుడు కూడ

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సకలవి ష్ణుడు | 44 | 272 | 1 | 182 |

## 30

అవ. వేంకటేశ్వరుడు సర్వదేవతాస్వరూపుడైనను అన్యదేవతలు ఆయనకు సమానులు కారని సయుక్తికముగా చాటుచున్నాడు.

సీ. నలువ బొడ్డునఁ గన్న నారాయణుఁడు కడు
  నొడ్డగా శూలిని తోడివాఁడె !
కైలాసమేలు శంకరుఁ బొట్ట నిడుకొని
  పెంచువాని కతఁడు క్రించు కాఁడె!
కనులు సోమార్కులుగాఁ గలవాఁ డెక్కు
  డగుఁ గాక వారి కీడైనవాఁడె !
అమరగణంబుల యాపదఁ బాపువాఁ
  డధికుండుగాఁ గందు నన్యతముఁడె !

గీ. తను వొకండైన నఘముతే తలయు మొలయు
నంద అగుదుదుగాక తదంగకములు,
దృష్టమేగద ! శ్రీవేంకటేశుఁ డితఁడు
కరుణతో లోకులకు నెల్ల వరము లిడుట.

చతుర్ముఖుని బొడ్డునుండి కన్న నారాయణుడు అతనికన్న మిన్నకాక సము దగునా ? కా దనుట కైలాసవిభుడు శంకరుని తన కుక్షిలో నిడుకొని పెంచే విష్ణువు అతనికంటె తక్కువవా డగునా? కా దనుట. సూర్యచంద్రులు నేత్రములుగా కల ఈ స్వామి వారికంటె అధికుఁడేగాని వారికి తోడగునా? కా దనుట. దేవతా సమూహముయొక్క ఆపదలు పోగొట్టేవాడు ఆ దివిజబృందముకంటె గొప్పవాడే కాని ఆ గుంపులో ఒక డగునా? కా దనుట ఇతరు లందరు శ్రీహరిఅవయవములే అయినా తలయు మొలయు సమానము కానట్లు శ్రీనివాసునకు ఇతరులు సమానులుకా రనుట. ఇతడు కృపతో భక్తులకునెల్ల వరా లిచ్చుట అందరికి తెలిసినవిషయమేగదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| తల మొలా నొక్కపరా | 260 | 345 | 3 | 233 |

# 31

అవ వేంకటాచలపతి శ్రీదైవదేవుడు లేడని, అత డందరికంటె నధికుడని సహే
తుకముగా నిర్వచించుచున్నాడు

సీ. ఇంతటివేల్పులేఁ డెందుఁ జూడఁగఁ జెప్పఁ
గొలుచువారల పుణ్యఫలమె ఫలము,
కంపార మన్మథుఁ గన్నతండ్రి గనుక
ఎక్కు ందములోన నితఁడె దొడ్డ,
ఇన శశి వైశ్వానరేక్షణుండు గనుక
అతి కాంతులందు నీతండె దొడ్డ,
ఆదిలక్ష్మికి మగఁడైనవాఁడు గనుక
ఎల్లసంపదలందు నితఁడె దొడ్డ,
ప్రతిలేని చక్రంబు పంపుసెట్టు గనుక
ఎసఁగుప్రతాపమం దితఁడె దొడ్డ.

గీ. ఎందు పురుషోత్తమాహ్వయుం డితఁడు గనుక
దైవతశ్రేణిలోన నీతండు దొడ్డ,
వృషభగిరి నిల్చి వరముల నిచ్చుఁ గనుక
దాతలన్ వేంకటేశుఁ డితండె దొడ్డ.

చూపుటకుగాని, చెప్పుటకుగాని ఇంతటిగొప్పదేవుడు లేనే లేడు ఇట్టి యీ దేవుని కొలిచేవారి పుణ్యఫలమే ఫలము నారాయణారాధనము బహుళపుణ్యఫల మనుట అందగాడైన మన్మథుని సుకుమారగన్నతండ్రి కాబట్టి అఖిలలోకసౌందర్యములో ఇతడే మేటి సూర్యచంద్రాగ్నులు కన్నులుగా గలవాడగుటచే అధికమైన కాంతిలో ఇతడే గొప్పవాడు (నృసింహావతారములో ముకుందుడు మూడుకన్నులు కలిగియున్నాడు) లక్ష్మీదేవికి భర్త కావడంచేత సకలసంపత్తులలో ఇతడే అధికుడు అప్రతిహతమైన చక్రాన్ని ఆజ్ఞాపించువాడు గనుక విజృంభించే ప్రతాపములో ఇతడే గొప్పవాడు పురుషోత్తముడనేపేరు కలవాడు కాబట్టి దేవతాసమూహములో ఇతడే గొప్ప వృషగిరిపైనుండి వరము లిచ్చువాడుగనుక దానపరులందు శ్రీ శ్రీవేంకటేశ్వరుడే గొప్పవాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతటివేల్పు లేఁడు | 271 | 411 | 3 | 277 |

# 32

అప ; మహావిష్ణువుయొక్క గొప్పతనమును చాటుతున్నాడు

సీ. హరిచరణముననే యణఁగె లోకము లెల్ల,
భూతమి రజాదులు బొడ్డునంచె,
హరి పేరె శ్రుతులకు నాది యంత్యము నయ్యె,
హరిదాసులే వసిష్ఠాదు లెల్ల,
విష్ణుఁడే సుధ యిచ్చె, విష్ణుఁడే భువి మోచె,
విష్ణునాజ్ఞ నడచు విశ్వమంత,
సమసిరి విష్ణుచక్రమున నక్తంచరుల్,
పుట్టిరి విష్ణుమోమునను ద్విజులు,

గీ. అతనివే భారతమ్ము రామాయణమ్ము,
జీవులకు నంతరాత్ముఁడై చెలఁగు నతఁడె,
పరము చేఁజేతఁ జూపు మ భక్తకోటి
కవ్యయానంద మిగు కొండలప్ప యితఁడె.

అన్నిలోకాలు శ్రీహరిపాదములోనే అణగియున్నవి బ్రహ్మ వీరిబొడ్డున పుట్టిన బిడ్డ. నారాయణనామమే వేదములకు ఆద్యంతమంత్రము లైనవి వసిష్ఠు మున్నుగాగల గొప్పఋషులు వీరిదాసులే అమృతమునిచ్చినవా డీ విష్ణువే భూమిని ధరించినదియు ఈ గోవిందుడే ఈ ప్రపంచ మంతయు నితనియాజ్ఞచే నడచుచున్నది. రాక్షసు లాతని చేతిచక్రముచేత నిహతు లైరి బ్రాహ్మణు లాతని ముఖమునుండి పుట్టిరి భారతరామాయణము లాతని కథలే ప్రాణులలో అంత రాత్మయై ప్రకాశించువా డతడే భక్తులకు పరమపదమును అభయహస్తముతో చూపుచు నాశములేని పరమానందాన్ని అందిస్తూ వుండేవాడు ఈ కొండలప్పడే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఈతని నెఱఁగకుండే | 293 | 538 | 3 | 380 |

## 33

అవ. శ్రీవేంకటేశ్వరుని శరణుపొందితే వరములు జ్ఞానము వైకుంఠము పొంద వగు ననుచున్నాఁడు.

సీ. బ్రహ్మలోకముదాఁకఁ బరికింప మనుజులు
మగుడ జన్మించెడు జగములె యగు,
ఇంద్రాదిదేవత లిచ్చు వరా లెల్ల
నీ సందులోనివే యెగువ దిగువ,
మాయలోఁ బుట్టుట మాయలోఁ బెరుగుట
కాయధాతుల కెల్లఁ గలిగినదియెఁ
గడుపుణ్య మొనరించి గడియించుకొన్న సం
సారమ్ము బహురూపసంవలితమె,

గీ. చెడని వైకుంఠ మిచ్చును చేటులేని
పరము లొసఁగును వెడమాయవాపు విష్ణుఁ,
డెసఁగు మన్నాఁగు శ్రీవేంకటేశుఁ డగుచు
శరణనినఁ జాలు నాతండె చక్కఁ బ్రోచు

ఆలోచింపగా బ్రహ్మలోకంవరకుగల అన్నిలోకములు పుట్టు మరల మరల పుట్టే చోటులే ఇంద్రుడు మొదలగు దేవతలిచ్చే వరములు ఇంచుమించుగా పుణ్యము క్షీణింపగనే నశించునట్టివే మాయలోపుట్టి మాయలో పెరుగుట శరీరధారులకు సాధారణధర్మమే చాలా పుణ్యంచేసి తెచ్చుకున్న ఈ సంసారం నానారూపాలతో కూడకొన్నది విష్ణువు పునరావృత్తిరహితశాశ్వతవైకుంఠనివాసమును, వరములను, జ్ఞానమును అనుగ్రహిస్తాడు ఆ విష్ణువే శ్రీవేంకటేశ్వరుడై విరాజిల్లుచున్నాడు శరణన్నంతనే అతడు సంరక్షించును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నిటికెక్కుడు | 102 | 9 | 2 | 7 |

# 34

అవ లెక్కకు మిక్కుటమైన ఆ జనసముదాయంలో ఏ ఒకానొకనికేగాని అందరికీ హరి నెఱుంగ నశక్య మనుచున్నాడు

సీ. పదికోట్లనరులలోపల నొక్కఁడేగాని
కలుగఁడు గోవిందుఁ గని మనంగఁ
బుణ్యాత్ము లట్టివంటి పురుషుల కోట్లలో
నిల నొక్కఁడే విష్ణు నెఱుఁగఁ గలఁడు
శ్రుతు లెఱింగిన భూమిసురకోట్ల లోపల
గతి యను శౌరి నొకానొకండె,
అతిఘను లట్టి మహాత్ముల కోట్ల నొ
క్కఁడె గాని తలఁపఁడు కమలనేత్రు

గీ. నెగులు తగులు లేని నిత్యుల కోట్లలో
పొడుగు నొకఁడె బుద్ధి మదనజనకు,
భవ్యచరితులు హరిభక్తుల కోట్లలో
నెదకు వేంకటాద్రివిభు నొకండె.

పదికోట్లజనంలో ఒకానొకడు మాత్రమే గోవిందుని చూచి బ్రతుకు నెంచును అటువంటి పుణ్యాత్ములకోట్లలో ఒక్కడే శ్రీమహావిష్ణువును తెలుసుకొన గలడు వేదములు వల్లించిన కోట్లకొలది బ్రాహ్మణులలో నాకు గతి శౌరి అని ఒకానొకడే అనుకొనగలడు అట్టి మహామనీషులలో ఏ ఒక్కడో ఆ కమలాక్షుని స్మరించును ద్వంద్వాతీతులైన జీవులకోట్లలో ఒకడే ఆ మాంజనకుని మదిలో హత్తుకొనును పూజనీయమగు చరిత్రగల హరిదాసుల కోట్లలో ఒకానొకడే వేంకటనాయకుని వెదకి తెలుసుకొనును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అందరివసమా హరినెరుగ | 16 | 3 | 11-2భా | 183 |

## 35

అవ పరమాత్మతత్త్వమును సగుణంగా నిర్గుణంగా వర్ణిస్తున్నాడు.

సీ కువలయదళవర్ణు కుండలి మణిభూషు
నంబుజపతివాహు పుండరీక
నయను గుణాధారు నవనీతచోరు ని
ర్గుణు నిఖిలాత్ము వైకుంఠవాసు
నారాయణు హిమాద్రినందినీనుతు వన
మాలికాలంకృతమహితవక్షు
కౌమోదకీ నందక సుదర్శనాయుధు
గోపాంగనాకుచకుంకుమాంకు

గీ అనవరతగానలోలు శేషాహితల్పు
నిగమవేద్యు నిత్యానందు నిర్వికారు
సర్వసము వేంకటాచలసార్వభౌము
కోరి కొలుతు నాపత్సఖు మేరుధీరు

తిలుపరేఖలవంటి నీలిరంగుమేను గలవాడును, రత్నఖచితములైన నాగాభరణాలు అలంకారంగా గలవాడును, పక్షిరాజగు గరుత్మంతుడు వాహనంగా గలవాడును, తెల్లదామరలవంటి కన్నులు గలవాడును, అనంతములగు గుణములకు ఆశ్రయమైనవాడును, వెన్నను దొంగిలించేవాడును, హేయగుణరహితుడును, సర్వస్వరూపుడును, వైకుంఠంలో ఉండేవాడు, ఉచకింస్తోత్రంగా గలవాడు, పర్వత రాజపుత్రికచే గీర్తింపబడ్డవాడు, వనమాలచే నలంకరింపబడిన పూజనీయమగు వక్షఃస్థలం గలవాడు, కౌమోదకి అనే గద, నందకమనే ఖడ్గం, సుదర్శనమనే చక్రం, ఆయుధాలుగాగలవాడు, గోపికలకుచములపైని కుంకుమతో గుర్తింపబడినవాడు, గానంలో ఎడతెగని ఆశగలవాడు, ఆదిశేషుడు పాన్పుగా గలవాడు, వేదములచే తెలియదగినవాడు, ఎడతెగని ఆనందమే స్వరూపముగా గలవాడు, వికారవిదూరుడు, సర్వమందు సమభావంగలవాడు, ఆపదలందు ఆదుకొనేవాడు, మేరుపర్వతంవలె ధీరుడైన శ్రీవేంకటాచలపతిని వాపనస్సులో కోరి కొలుచుచుందును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కోరుదు నాపది | 23 | 111 | 1 | 98 |

## 36

అవ వేంకటాద్రినాథుని ఆకారమును, గుణములను సంస్కృతభాషలో అభివర్ణిస్తున్నాడు

సీ. నారాయణాయ పూర్ణాయ పుణ్యాయ పం
కజలోచనాయ సంకర్షణాయ
యదుకులదీపాయ సదయాంతరంగాయ
వేదమయాయ దామోదరాయ
గోత్రభిన్మణి నీలగాత్రాయ రవిచంద్ర
నేత్రాయ ధర్మాత్మనే విశుద్ధ
సత్త్వాయ నిహతారిగణాయ సౌభాగ్య
సదనాయ సాధురక్షణపరాయ

గీ. సర్వలోకశరణ్యాయ సత్యభాష
ణాయ తేజోబలాఢ్యాయ నందనంద
నాయ సచ్చిదానందమయాయ వేంక
టేశ్వరాయ రమాపతయే నమోఽస్తు.

ఉదరము స్థానముగా కలవాడు, పరిపూర్ణుడు, పుణ్యమూర్తి, తామరపూలవంటి కన్నులు గలవాడు సంకర్షణుడు (సంహారకాలమున ఒక్కసారిగా జనులను తనలోనికి లాగుకొనువాడు), యదువంశానికి దీపంవంటివాడు, దయతో కూడిన హృదయం కలవాడు, వేదస్వరూపుడు, యశోదచే నడుమున త్రాటితో కట్టబడినవాడు, ఇంద్రనీలమణివలె నల్లని దేహంకలవాడు, సూర్యచంద్రులు కన్నులుగా కలవాడు, ధర్మాత్ముడు, శుద్ధసత్త్వస్వరూపుడు, చంపబడిన శత్రుసమూహము కలవాడు, సౌభాగ్యమునకు నివాసస్థానమైనవాడు, సాధువులను సంరక్షించుటలో ఆసక్తి కలవాడు, సర్వలోకాలకు శరణమైనవాడు, సత్యవాక్కులు కలవాడు, నందగోపుని కుమారుడు, తేజోబలములచే సంపన్నుడు సచ్చిదానందస్వరూపుడు, లక్ష్మీదేవికి భర్తయైనవాడు అగు శ్రీవేంకటేశ్వరునికై నమస్కారము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నమో నారాయణాయ | 44 | 260 | 1 | 160 |

(ఇంకను మరికొన్ని అన్నమయ్య సంకీర్తనలలోని పదాలతో).

## 37

అప స్వామికి కావించే షోడశోపచారములు తెల్పుచున్నాడు

సీ. షోడశసత్కళాశోభికి నుపచార
షోడశ మొనరింతు శుద్ధబుద్ధి
అలఘు విశ్వాత్మున కావాహన మ్మిదే
సర్వనిలయున కాసనము నిదియ,
అర్ఘ్యపాద్యమ్ములు నాచమనీయమ్ము
గంగాజనకునకుఁ గడఁగి యిత్తు,
జలధిశాయికిని మజ్జన మిదే పీతాంబ
రున కిదే వస్త్ర మర్పణ మొనర్తు,
ఇందిరాదయితున కివియె భూషలు ధరా
పతికి గంధసుమధూపమ్ము లివియ,
ఇనకోటితేజున కిదె దీప, మమృతంపు
విడుపరి కొసఁగు నైవేద్య మిదియె,

గీ. విధువిలోచనునకు కప్రవీడ్య మిదియె
అల స్వయంజ్యోతికిన్ మంగళారతి యిదె
ఇంద్రవంద్యుంగు శేషాచలేశ్వరునకు
తని ప్రదక్షిణపూర్వవందనము లివియె

పదునారుకళలతో ప్రకాశించే స్వామికి పవిత్రమైన మనస్సుతో షోడశోపచారపూజలు చేస్తున్నాను ప్రపంచస్వరూపుడైనవానికి ఇదే ఆవాహనము. సకలము స్థానంగా కలవానికి ఇదే ఆసనము పావనగంగానదికే తండ్రియైన వానికి ఇదే అర్ఘ్యము, పాద్యము, ఆచమనీయము సముద్రంలో పవళించేవానికి ఇదే స్నానము పచ్చనిపట్టుపుట్టము కట్టేవానికి ఇదే వస్త్రము సమర్పిస్తున్నాను లక్ష్మీభర్తయైనవానికి ఇవే ఆభరణాలు. భూదేవిప్రియునకు ఇవియే గంధ పుష్ప ధూపాలు కోటిసూర్యులతేజస్సుతో ప్రకాశించే దేవున కిదే దీపము అమృతము దేవతలకు పంచిపెట్టినవాని కిదే నైవేద్యము చంద్రుడు కన్నుగా కలవానికి ఇదే పచ్చకర్పూరపువీడ్యము తనంతట తానే ప్రకాశించేవానికి ఇదే మంగళహారతి ఇంద్రునిచే నమస్కరింపబడే శేషాచలపతికి ప్రదక్షిణపూర్వకంగా ప్రీతితో చేసే నా నమస్కారాలు ఇవే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| షోడశకళానిధికి | 133 | 134 | 2 | 90 |

## 38

అవ: వేంకటాచలపతి ఆలయప్రాంతాలలో భక్తులు పడసే శుభాలను వర్ణించుచున్నాడు

సీ. సేవించువారల చేతిభాగ్యము రండు
వేవేగ రక్షించు విష్ణుఁ గీతఁ,
గరుడకంబమువద్ద కడఁకఁ బ్రాణాచార
పరులకు నీతండు వరము లొసఁగు;
కోనేటివద్ద మక్కువ తీర్థఫలముల
నీతండు పరుసల కెల్ల నిచ్చు,
సేనానివద్ద సుజ్ఞాన ముల్లమ్ములోఁ
దలకొనఁ జేయు భక్తుల కితండు,
కానుక లిడు పైఁడిగాదెల యెద్దను
దనరూపు నీతండు కనఁగఁ జేయు,

గీ. గర్భగృహమునఁ జన విచ్చి కరుణతోడ
విన్నపమ్ములఁ జెవులొగ్గి విను నితండు,
పాదములయొద్ద నిహమును బరముఁ జూపు
మన్ననలతోడ నలమేలుమంగవిభుఁడు.

ఓ భక్తులారా! వేగంగా రండి, సేవించేవారి అరచేతిభాగ్య మీ స్వామే ఇతడే రక్షకుడు గరుడకంబంవద్ద ప్రాణాధారం పడివుండేవారికి ఈ విష్ణుదేవుడే వరము లిచ్చును స్వామిపుష్కరిణిలో స్నానమాడు యాత్రికులకు ప్రీతితో సర్వ తీర్థస్నానఫలము ఇత డిచ్చును. తన సేనానియైన విష్వక్సేనుని విగ్రహంవద్ద భక్తులమనస్సులలో మంచిజ్ఞానం కలుగునట్లుచేయును భక్తులు కానుక లర్పించే కొప్పెరలవద్ద ఈ స్వామి తనదివ్యమంగళవిగ్రహమును దర్శింపజేయును గర్భగుడిలో దయతో చనవుగా భక్తులవిన్నపములను చెవియొగ్గి ఆలకించును అలమేలుమంగకు భర్తయగు ఈ వేంకటాచలపతి లాలనతో, తనపాదములకడ ఇహపరములను భక్తులకు చూపుచుండును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సేవించి చేకొన్న | 288 | 511 | 8 | 343 |

## 39

అవ: శ్రీవేంకటేశ్వరుడే శాశ్వతసుఖము నీయగలిగినవా డనుచున్నాడు

సీ. ఇంద్రియప్రీతులే యిన్ని లోకసుఖాలు
తనుపోషకులె తన తల్లిదండ్రి
కను లెదుటధనాలు కాంక్షార్థమ్ములే
యున్నతిపద మీఁగు నొకఁడె వేల్పు
కలదేవతలు కర్మఫలసంప్రదాతలే
లలి విద్యలవి ఖ్యాతిలాభమునకె
పలుమంత్రములు బ్రహ్మపట్న మీ సందివే
పరమపదం బీయ భర్త యొకఁడె

గీ. అనుదినన్నృపాలసేవ లల్పార్థదములె
కోరిన వొసంగునదె సురకుజముగూడ
జీవు నెవ్వఁడు గల్పించె శ్రీగిరీంద్రుఁ
డొక్కఁడే శాశ్వతపదంబు నొసఁగ కర్త.

ఈ లోకపుసుఖా లన్నియు ఇంద్రియాలకు ప్రీతి గలిగించునట్టివి మాత్రమే. తల్లిదండ్రులు శరీరపోషణమే చేయుదురు కన్నుల కగపడె సంపదలు ఆశకు కారణములే ఉత్తమపదవి నీయగలవాడు ఏకైకదైవతము ఆ శ్రీశుడే ఇతరదేవతలు కర్మానుగుణమైన ఫల మిచ్చెడివారే అన్నిచదువులు పేరు ప్రతిష్ఠల కొఱకే పలుమంత్రములు బ్రహ్మలోకం మొదలు ఈ లోకంవరకుగల మధ్యలోకాలప్రాప్తి నిచ్చేవే అవి అశాశ్వతములైనవి కాని ఈ ప్రభు వొక్కడే పరమపదము ననుగ్రహింపగల్గిన వాడు ప్రతిదినం చేసే రాజసేవలు స్వల్పప్రయోజనాల నిచ్చేవే కల్పవృక్షం కూడ కోరినకోర్కెల నిచ్చేదే కాని పరమపద మీయజాలదు జీవులకు కారణమైన ఆ తిరుమలనాథు డొక్కడే శాశ్వతపద మిచ్చుటకు కర్తయైన వాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇతనికంటె మహాయ మిఁక | 213 | 73 | 3 | 49 |

# 40

అవ వేంకటాచలంలో సర్వదా శ్రీనివాసుడు అపదలేని వరాలను ఆదేవనిగా ఇస్తున్నాడని భక్తులకు చాటిచెప్తున్నాడు

సీ. శిరములు ఖండించి చిచ్చున వేలిచి
వరములు వడసె రావణుఁడు పెక్కు,
శరధృతశరుఁడు రాఘవునిచేఁ ద్రుటిలోన
వఱుతపా లాయె నా వరము లెల్లఁ
వెలఁగి ఘోరతపమ్ము చేసి బాణాసురుం
డొందినట్టి వరమ్ము లొక్కకోటి,
చక్రియుద్ధంబైన శౌరిచే క్షణములోఁ
దోరమైన వరాలు తునియ లాయె,

ఆ. వట్టి జాలిఁ బడక వడి విభీషణుఁడు శ్రీ
రాము శరణుఁ జొచ్చి రాణ కెక్కె,
శ్రీనివాసుఁ డొసఁగు సేగిలేని వరమ్ము
లిట్టె వేంకటాద్రి నెల్లవేళ.

రావణాసురుడు తన తలలు నరికి అగ్నిలో వేల్చి శంకరునివల్ల ఎన్నో వరాలు పొందినాడు అంతవానిని శ్రీరామచంద్రుడు ధనుర్బాణహస్తుడై రెప్పపాటు కాలంలో సంహరించి ఆ వరాలను నీటగలిపినాడు విజృంభించి బాణాసురుడు భయంకరమైన తపస్సుచేసి లెక్కలేనన్ని వరాలు సంపాదించినాడు చక్రం ఆయుధముగాగల విష్ణువిచేత ఒక్కనిముసంలో ఆ గొప్పగొప్ప వరాలన్నీ తుత్తునియలైనవి వ్యర్థంగా నిర్వేదం చెందక విభీషణుడు శీఘ్రముగా రాముని శరణు పొందినాడు పెంపు నొందినాడు. అనగా విష్ణుభక్తి గొప్పదని, విష్ణుభక్తులు పెంపు బడయుదురని తాత్పర్యము ఇతరదేవత లిచ్చేవరాలు ఎవత్కారములు కావచ్చు. ఈ శ్రీనివాసు డిచ్చేవరాలు సంపత్కరాలని సారాంశం

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| హరియిచ్చిన వరము | 268 | 364 | 3 | 245 |

## 41

అవ : శ్రీనివాసునితో తులతూగగలదేవుడు మఱొక్కడు లేడని గాథవిశ్వాసమును వ్యక్తము చేయుచున్నాడు

సీ. కమలనాభుని భయంకరమైన కినుకతో
 వేరొకరివరాలు వేయి సరియె ?
తలలను తుండించి తగు వరమ్ముల నిచ్చె
 నల నరకాసురాదుల కితండు,
కరివరదుని పేరు గలసిన తిట్లతోఁ
 బరదేవతల మంత్రపఠన సరియె ?
ప్రల్లదుండగు శిశుపాలుని శిక్షించి
 యొలమిని పరలోక మిచ్చె నితఁడు,

గీ. సప్తగిరిశేఖర విభుశరణుతోడ
బ్రహ్మపట్టంబు సరియె? యా బ్రహ్మజగతి
కంటె నున్నతమైన లోకంబు ధ్రువున
కొసఁగడే ? శ్రీనివాసతుల్యుం డెవండు?

కమలం నాభిలోగల మహావిష్ణువుయొక్క భయంగొలిపే కోపముతో మఱొక దైవం ఇచ్చే వేయివరాలైనను సాటియగునా? కావనుట. నరకాసురుడు, రావణాసురుడు మున్నగు రక్కసుల తలలు ద్రుంచి వారికి తగిన వరములిచ్చెను కినుక శ్రీశునికోపంకూడ మహాప్రసాదమే అని తాత్పర్యం కరిరాజునకు వరా లిచ్చిన దేవుని సంబోధించుచు తిట్టినప్పటికిని ఆ తిట్లు ఇతరదేవతలగూర్చి జపించే మంత్రాల కంటె అధికములే తుంటరియైన శిశుపాలుని శిక్షించి మోక్ష మిచ్చి ఈ దేవుడు రక్షించినాడు దూషించినవారినిగూడ కాపాడె కృపాసముద్రుడీ వేంకటాచలాధిపతి యని భావము బ్రహ్మపదమైనను ఈ ఏడుకొండలవాని శరణుతో సమానమా? కాదన్నమాట. ఏలన, ఆ బ్రహ్మపదానికంటె ఉన్నతమైన స్థానమును శరణన్న ధ్రువునికి ఈతడు ప్రసాదించెను గదా! శ్రీనివాసునకు సమాను డెవడు? ఆలోచించగా ఈయన అప్రతిము డని భావము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇతని కితఁడే కాక | 181 | 405 | 2 | 278 |

# 42

అవ వేంకటేశ్వరుని గుణగణాల నుగ్గడిస్తూ ఆయన్ను సేవించండని భక్తులను ప్రబోధిస్తున్నాడు

సీ. కొలువుఁడీ సద్భక్తిఁ గొండలకోనేటి
రాయని శైలజారాధనీయు
విశ్వంభరుఁ సామవేదనాదవినోదు
నభవుని నెఱవాది న దిదేవు
కైవల్యకామినీకాంతు శుభప్రదు
కరిరాజవరదు నాగరిపుగమను
దేవతావంద్యు సుస్థిరకృపాభరణు రా
క్షసలోకసంహారు కమలనయను

తే. భోగిశయనుని ఉభయవిభూతినాథు
సురమునీశ్వరభావనాశోభితపదు
పరమపురుషు పరాత్పరు పాపహరు
సంకటవినాశుఁడౌ తిరువేంకటేశు

పార్వతిచే నారాధింపదగినవాడు, ప్రపంచమును భరించేవాడు, సామవేద నాదముచేత వినోదించేవాడు, పుట్టుక లేనివాడు, నేర్పరి, అచ్యుతుడు, మోక్షలక్ష్మీ నాథుడు, శుభము నిచ్చేవాడు, గజరాజునకు వర మొసగినవాడు, నాగవిరోధియైన గరుడుడు వాహనమైనవాడు, దేవతలకు నమస్కరింపదగినవాడు, అచంచలమైన కృపయే ఆభరణముగా కలవాడు, రాక్షససమూహమును సంహరించినవాడు, పద్మాల వంటి కన్నులుగలవాడు, ఆదిశేషునిపై పవళించేవాడు, ప్రకృతివికారములకు లోనయిన ఈ సర్వవిశ్వమునకును, ఇందుకు భిన్నమై శుద్ధసత్త్వమయమైన శ్రీవైకుంఠమునకు నాయకు డైనవాడును, దేవర్షులహృదయములందు శోభిల్లు పాదములు గలవాడును, పరమపురుషుడు, పరాత్పరుడు, పాపం పరిహరించేవాడు, కష్టాలు నశింపజేసేవాడు అయిన కొండలరాయడు కోనేటిరాయడు అనబడే స్వామిని స్వచ్ఛమైన భక్తితో సేవించండి

ప్రథమ సంపుటములోని 26, 44 కీర్తనలలోని పదాలతో.

# 43

అ॥ మహామహిమోపేతుడగు మంగాపతిని సేవించి సర్వసుఖములు పొందుడని భక్తులను ఆదేశించుచున్నాడు

సీ॥ కడుపార బ్రహ్మను గన్నతండ్రిం గొల్చి
యధికసంతతిగల్గి యలరుఁ డయ్య!
పరమభక్తిని రమాపద్మాక్షుల భజించి
దాంపత్యసుఖమునఁ దనరుఁ డయ్య!
భవరోగవైద్యుని పాదముల్ సేవించి
భువిరోగములు వాసి పొదలుఁ డయ్య!
దశదిశలం బెండుఁ దానైన వానిని
పొగడి దిక్కుగలిగి నెగడుఁ డయ్య!

గీ॥ తల్లి దండ్రియు నితఁడె బాంధవుఁ డితండె
ప్రీతిఁ బుట్టించి పెంచెడు విభుఁ డితండె,
మమ్ము గుఱిచేసికొని మీరు మంగమగని
నెల్లప్రొద్దుఁ బూజించి వర్ధిల్లుఁ డయ్య!

బంగారుకడుపున బ్రహ్మనుగన్న ఈ వెన్నుని సేవించి పుత్రసంపద నంది ఆనందింపుడు నిండుభక్తితో ఇందిరాదామోదరుల నర్చించి జాయాపతి సుఖముల తేలియాడుడు. సంసారమనే రోగానికి చికిత్సకుడైన శ్రీపతి నాశ్రయించి ఈ లోకములో రోగరహితులై హాయిగ నుండుడు పదిదిక్కుల (అంతట) తానుగా నుండే దేవుని కీర్తించి దిక్కుగలవారై (సనాథులై) వృద్ధిగాంచుడు తల్లి తండ్రి చుట్టము ఈ వేంకటగిరివాసుడే ప్రేమతో పుట్టించి పెంచే ప్రభు వితడే దాసుల మగుమమ్ములను ఒరవడిగా నుంచుకొని మీరందరు మాధవుని నిరంతరము పూజించి సర్వోత్కర్షతో వర్ధిల్లుదురుగాక!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఉన్నఁచారములేల | 80 | 441 | 1 | 208 |

## 44

అవ : శ్రీనివాసుడు అంతటా గలడనీ, ఆతనియంశాంశములే సకలదేవతలనీ, హరినామమే సకలమంత్రసారమనీ ఉద్బోధించుచున్నాడు.

సీ. భావమ్ములోపల బాహ్యమ్మునందున
గోవింద యంచును గొలువ వయ్య!
హరియవతారమ్ము లఖిలదైవతములు
హరిలోనివే పద్మజాండకోటి
హరినామములె సుమా! అన్ని మంత్రమ్ములు
హరిహరీ హరి యని యనఁగదయ్య!
విష్ణునిమహిమలే విహితకర్మమ్ములు
విష్ణుని బొగడెడు వేదచయము
విష్ణు వొక్కఁడె సుమా విశ్వాంతరాత్ముండు
విష్ణు విష్ణువ యంచు వెదకవయ్య!

గీ. అచ్యుతుఁడె ఆదియును నంత్య మచ్యుతుండె
యఖిలదైత్యాంతకుండును నచ్యుతుండె
వేంకటగిరీంద్రనిలయుఁడై వెలుఁగుచుండె
అచ్యుతాచ్యుత యని శరణందుమయ్య!

"అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్స్థితః" అన్నట్లు ఆత్మలోపల, వెలుపల భగవంతుడు గోవిందు డున్నాడని సేవింపుము. సకలదైవతములు శ్రీహరి యవతారములే. ఆ హరియందే బ్రహ్మాండము లెన్నియో ఇమిడి యున్నవి. సకల మంత్రములు హరినామరూపములే. కాన హరి హరి హరీ అని ఉచ్చరింపుము. వేదచోదితసకలకర్మలు విష్ణువుయొక్క మహిమలే. వేదరాశి విష్ణువునే కీర్తించు చున్నది. విశ్వమున కంతకును అంతరాత్మయై యుండెడువాడు విష్ణువేసుమా! అట్టి సర్వవ్యాపకుని వెదకి గుర్తింపుము. ఆదియు, అంత్యమును, సకలరాక్షసులను సంహరించినవాడును ఆ అచ్యుతుడే (నాశరహితుడే) సుమా! ఆ అచ్యుతుడే ఇపుడు శ్రీవేంకటాద్రిని స్థానముగా చేసుకొని వెలుగుచున్నాడు. అచ్యుతా! అచ్యుతా! అని ఆతని శరణు పొందుము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| భావములోన బాహ్యమునందును | 207 | 581 | 3 | 377 |

## 45

అవ : వేంకటేశ్వరుని నామసంకీర్తనం చేసి తరించండని ఉపదేశిస్తున్నాడు

సీ. ఏడుజేనలమేన నీశ్వరుఁ డున్నాఁడు
వేడ్కతో నతనిని వెదుకరయ్య!
మఱిఁ బూడ్చియున్నది మహిఁతపైకుంఠము
తివిరి ధ్యానమున సోధించరయ్య!
కొండిదెసు బయలిలో గోవిందు నెలవంట
యెట్టెట్టులో చేరి పట్టరయ్య!
అందె బ్రహ్మానంద మణఁగియుంశే ముడియ
నెట్టన విప్పి చేపట్టరయ్య!

గీ. ఊని నల్లైదునాల్కలో నుండు ముక్తి
నిలయు దృఢభక్తితో నటు నిల్పరయ్య!
నామసంకీర్తనములందు నానుచున్న
వైవతము వేంకటేశ్వరుఁ దలఁపరయ్య!

ఏడుజేనలు కొలతగల శరీరంలో భగవంతుడు ఉన్నాడు ఆయనను ఉత్సాహంతో వెదకి తెలుసుకొనండి హృదయంలోనే పూజనీయమగు వైకుంఠం దాగి వున్నది ప్రయత్నపూర్వకంగా ధ్యానంతో ఆ చోటును శోధించండి ఆ హృదయంలోని పుడిసెడు ఆకాశమే గోవిందునికి స్థానమనుట ఎట్లాగైన శ్రమించి ఆ స్థానాన్ని తెలుసుకొనండి అచ్చటనే బ్రహ్మానందం అణగి వుంటుంది హృదయగ్రంథిని విప్పి ఆ బ్రహ్మానందాన్ని అనుభవించండి జేనెడునాల్కతో ముక్తినిచ్చె ప్రభు వున్నాడు నిశ్చలభక్తితో ఆయనపై మనస్సు నిలపండి నామసంకీర్తనంలోనే ఆ దైవం నానుతుంటాడు అట్టి శ్రీవేంకటాద్రీశుని ధ్యానం చేయండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వరమ వివేకులాల | 381 | 180 | 11-1భా | 122 |

# 46

అవ ఏడుకొండలవాని ఎదుట కొండపైనుండే ఆంజనేయస్వామిప్రతాపం వర్ణిస్తున్నాడు

సీ. అరుదీ కపీంద్రుని యధిక ప్రతాపమ్ము
 సురలకు నరుల కీ సుద్దు లున్నె ?
ధ్రువమండలముమోవ తోఁక మీఁదికి నెత్తి
 పెనచి పండ్లగోల పిడికిలించి
ఉదయాచలముమీఁద నొకజంగ నటుసాచి
 యపరాద్రి నొకజంగ నట్టె సాచి
కదలు భానునితోడ వదనమ్ముఁ ద్రిప్పుచుఁ
 జదువు విప్పి చదివె పృథుబలుండు

గీ. ఒక్కమొలగంట రవి మఱియొంకు శశియుఁ
జుక్కగుమి మొలపూసలై శోభిలంగ
నెదుట నున్నాఁడు మ్రొక్కరో యేడుకొండ
లయ్య నెమ్మిన బంటైన యనిలజునకు.

ధ్రువమండలం తాకేట్టుగా తోక పైకెత్తి వండ్లగోలను పిడికిట్లో గట్టిగా పట్టుకొని, ఒకపాదం తూర్పుకొండపైన, రెండవపాదం పడమటికొండపైన మోపి, ఆకాశంలో పయనించే సూర్యునితోపాటూ తనముఖాన్ని త్రిప్పుచూ, పెదవులు కదపుతూ, శాస్త్రాలు అభ్యసించాడు మహాబలుడైన హనుమంతుడు ఆ సమయంలో సూర్యుడు ఒకవైపు, చంద్రుడు మరోవైపు అతని (హనుమంతుని) మొలత్రాటిలో గంటలుగా, నక్షత్రాలన్నీ ఆ మొలత్రాటిలోని పూసలుగా వెలిగాయి అడుగో ! ఆ వాయుపుత్రుడు ఏడుకొండలవాని నమ్మినబంటై వారి ఎదుటనే వున్నాడు ఆ వానరపుంగవుని మిక్కుటమైన ప్రతాపం కడకు దేవతలకూ మానవులకూ లేదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అరుదీ కపీంద్రుని | 381 | 176 | 11-1భా | 118 |

## 47

అప ద్రోణగిరిని తెస్తున్న హనుమాని అమానుషపరాక్రమం వర్ణిస్తున్నాడు

సీ. పెడచేత లోచేత బెరసి కొండలఁ గొట్టి
నసురి రక్కసిమూక పుడమిఁ గెడ్పి,
బెడిదంపుఁ బెనుతోఁక వడిఁ ద్రిప్పి మొత్తెను
మహిఁ గుప్పగూలంగ మాల్యవంతు,
దాకాల మోకాల దాటించెఁ గొండలఁ
వ్రేల్మ్రగి నాకాశవీథినుండి
పై కొని భుజములఁ బడఁదాఁకెఁ గొండలఁ
నాకడ జలధిలో నసమశక్తి,

గీ. ఆఱుపుల నూరువుల నట్టి పాఱఁదోలె
నందఱన్ ద్రోణగిరి దెచ్చునట్టి వేళ,
నంజనాచలనాథు కట్టనుఁగు లెంక,
ఆరితేఱిన బిరుదార ! యనిలసుతుఁడు.

హనుమంతుడు సంజీవిపర్వతం తెచ్చేటప్పుడు రాక్షసులగుంపు నేల కూలేట్టుగా కొండలని పెడచేతులతో, లో చేతులతో తరిమి తరిమి కొట్టినాడు మాల్యవంతుడనేవాణ్ణి తన కఱకైన పొడవైన తోకను గిరగిర త్రిప్పి దానితో మొత్తి నేల గూల్చినాడు తాను (అంజనేయుడు) నిరాధారమైన ఆకాశంలో నిలిచి ఒక్కక్షణంలో ఎడమకాలితో తన్ని కొండలనీ, మోకాలితో త్రుమ్మి కొండలనీ కూల్చినాడు. సాటిలేనిపరాక్రమంతో చెలరేగినవాడై కొండలఱక్కసులను తన భుజాలతో బొడిచి సముద్రంలో పడ ద్రోసినాడు తన అఱుపులతో, ఊరుపులతో, అందఱినీ పాఱదోలినాడు ఈ వాయుపుత్త్రుడు అంజనాచలాధిపునకు ఇష్టుడైన సేవకుడు కారా ! అతడు ఆరితేరినగడుసరి గదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఘనుఁ డాతఁడా యితఁడు | 258 | 302 | 8 | 204 |

# 48

అప : ఆంజనేయుని శరణువేడుచు నాతనిమహిమను వర్ణించుచున్నాడు

సీ. శరణు కపీశ్వరా! శరణంబు హనుమంత!
ఎంచంగ నీసరి యెవ్వ రయ్య!
పుట్టినవేళనే భువనమ్ము లెఱుఁగంగ
పట్టితి సూర్యుని పండటంచు
మొలప్రాసలై తారకలు సెల్లఁ బెరిగితి
నెంతటి వీరుఁడ వెదురు లేదు,
అంపిన యప్పుడే యంబుధి దాఁటితి
వింపులు సీతకు నిచ్చినావు
సంపద మెఱయంగ సంజీవి దెచ్చితి
పెంపు సొంపులను వర్ణింపఁ దరమె ?

గీ. చెలువుమీఱంగ శేషాద్రిఁ జేరి శ్రీని
వాసరాఘవు సేవలో వఱలినావు
వదలక భజించి నీ కృపవాఁడ నైతిఁ
గడమ నాకేమి ? నన్నీవు గాచుచుండ

వానరశ్రేష్ఠుడవగు ఓ హనుమంతుడా! శరణుశరణు పుట్టినపుట్టుకయే సూర్య బింబమును పండని పట్టుకొంటివి అప్పటిలో నీవు ఎంతో ఎత్తుగాను ఎదుగగా నక్షత్రములు నీ మొలపూసలై ప్రకాశించినవి శ్రీరాము డంపగా సముద్రము దాటి సీతకు ఆనందము సమకూర్చితివి అనువుగా సంజీవిపర్వతమును తెచ్చితివి నీ పెంపుసొంపులు వర్ణింప శక్యమా! ఒప్పిదముగా శేషశైలముజేరి శ్రీనివాసరాఘవుని సేవలో తనిసినావు. అట్టినిన్ను విడువక సేవించి నీదయకు పాత్రుడనైతిని నీవు నాకు రక్షకుడవు కాగా లోటేమి గలదు?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శరణు కపీశ్వర | 273 | 421 | 3 | 283 |

## 49

అప భాగవతులదయతో భగవంతుని దర్శించి శరణుపొందు డని హితవు గఱుపుచున్నాడు

సీ. హరి గానలేరు మీ రందెందు వెదకిన
హరిదాసు లెఱుఁగుదు రగుగరయ్య!
అతఁడు ప్రత్యక్షమా హరిదాసులకె గానఁ
గొనకొని వారలఁ గొలువరయ్య!
చేముట్టి హరినిఁ బూజింపలే రందున
నల ప్రపన్నులసేవ సలుపరయ్య!
ఇందిరేశుప్రసాద మెక్కడ దొరకు? శ్రీ
హరిభక్తులప్రసాద మడుగరయ్య!

గీ. అంతరంగమ్మునం గలఁ డుండు శౌరి
యంతటను వైష్ణవోత్తము లలరుచుండ్రు
గావున తదీయుల యనుజ్ఞ గరుణ వడసి
అంజనాద్రీశుశరణమ్ము నందరయ్య!

ఓమానవులారా! మీరు ఇక్కడ డక్కడ వెదకి శ్రీహరిని దర్శించలేరు. భగవంతుని ఉనికి భాగవతులకు తెలుసు వారి నడగండి అయనను చూడ దలిస్తే భాగవతసేవలు బాగా చేయండి. చేతితో హరిని తాకి పూజించలేరు కాబట్టి ప్రపన్నులైన భాగవతులసేవ చేయండి రమారమణుని అనుగ్రహం ఎక్కడ లభిస్తుంది? అంటే దానినిగూర్చి హరిభక్తులను ప్రశ్నించండి శౌరి అంతరంగంలో ఉన్నా డంటారు విష్ణుభక్తాగ్రేసరులు అంతట నుందురు కాబట్టి వారిఆజ్ఞను, దయను పొంది అంజనాద్రినాథుని శరణు పొందండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇదియే మర్మము | 88 | 418 | 1 | 280 |

## 50

అవ పరమాత్మచే సృజించబడిన దేహబుద్ధీంద్రియాలను ఆ పరమాత్మునికే అర్పించ వలెనని సందేశ మొసగుచున్నాడు

సీ. హరి సృజించిన దేహి హరిని భజింపక
నరులను గొల్చుట న్యాయమయ్య!
గరిమ నేఱుఁగుంచి కాలువఁ బొగడిన
నెర వేర వే కాక యితవటయ్య!
దేవుఁడిచ్చిన బుద్ధి దేవుపైఁ బెట్టఁ కిం
ద్రియములఁ గూర్చుట వృజినమయ్య!
ఒకరిసొమ్ము దినుచు నొక్కరి వెనువెంట
ననిశమ్ము దిరుగుట యందమయ్య!

గీ. తోయజదళాక్షుఁ డంతరాత్ముఁడుగ నుండ
శరణ మనకుండుటయె యనాచారమయ్య!
ఆత్మగృహమున కోట్లధ నబ్బి యుండఁ
దిరియఁ బోవుట గరువంపుఁదీ రటయ్య!

శ్రీహరిచే సృజింపబడిన ప్రాణి ఆ శ్రీహరిని గొలువక వ్యర్థమానవులను సేవించుట పాడియా. ఏటిలో నీటిని త్రాగి పిల్లకాలువను పొగడుట మంచిదా? శ్రీహరి ఏఱువంటివాడని, మానవులు పిల్లకాల్వలవంటివారని అభిప్రాయం. దేవుడు మన కిచ్చిన బుద్ధిని ఆ దేవునిపై లగ్నం చేయక ఇంద్రియాలతో చేర్చడం పాపమేగదా! ఒకరిసొమ్ముతిని మరొకరివెంబడి నిత్యము తిరుగుట మంచిదా? భగవంతునిచే కాపాడబడే మనుజుడు ఇతరుల నాశ్రయింపరాదని భావము. తామర రేకులవంటి కన్నులుగల శ్రీనివాసుడు అంతరాత్మగా మనయం దుండగా శరణు పొంద కుండుటయే అనాచారము. ఇట్లు చేయుట మన యింట కోట్లకొలది ధన ముండగా భిచ్చ మెత్తుకొనుటను పోలినది. ఇట్లా చేయడం ఆత్మగౌరవమా? కాదనుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు |
|---|---|---|---|
| వెలఁగి నాకిందుకే | 212 | 67 | 3 |

# 51

అవ : మనకీ దేహమును తిరుమలదేవు డనుగ్రహించినాడు. కనుక దీనిని ఆతని కైంకర్యమునకే వినియోగించు డనుచున్నాడు

సీ. కోరము దుఃఖముల్, కోర కే తెంచెడి,
సౌఖ్యమ్ము లంతె, విచారమేల ?
తన యత్నములుగావు దైవతాధీనముల్
హరిశరణాగతి నభిలషింపు,
కమ్మంటిమా ప్రపంచమ్ము ? కల్గెను, మోక్ష
మిమ్ముల నీశ్వరుం డిడ లభించు
కనఁగ నంతర్యామికల్పితమ్ములె యివ్వి
అఖిలాండపతిదాస్య మానవగుము

గీ. తెలియుదుమె పూర్వ మేమేమి సలిపినామొ
యింక మీఁదటి జన్మంపు టెఱుక లేల ?
తిరుమలేశుఁ డొసంగిన దేహ మిద్ది
వాని కైంకర్యమే మన కాణయాచి.

దుఃఖములు మనము కోరుకోము కోరకయే అవి సంప్రాప్తిస్తుంటాయి. సౌఖ్యాలు కూడ అంతే కనుక ఈ విషయాన్ని గూర్చి దుఃఖించడ మెందుకు ? అక్కఱ లేదనుట అవి మనయత్నంతో వచ్చేవిగాని, పోయేవి గావి కావు అవి దైవాధీనాలు కనుక జీవుడా ! హరియొక్క శరణాగతిని కోరుకో అయన దయ వలన చెడుతొలగి మంచి రావచ్చు ఈసంసారం కావాలనికోన్నామా ? లేదు అయినా ఇది దాపురించింది దయతలచి వేంకటాద్రివిభుడు మోక్షం కలపలసిందే మనకు సాధ్యం కాదన్నమాట. ఈ సంసారం, ఆమోక్షం మనలౌనవమందే ఆ శ్రీశుని కల్పి తాలే కనుక జీవుడా ! ఆ అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుని దాస్యాని కానపడు అప్పుడే ఆ స్వామి సంసారాన్ని తొలగించి మోక్షం ఇస్తాడు గతంలో ఏమేమి చేశామో మనకు తెలుసా ? తెలియదు ఇక రాబోయేజన్మాల తెలివిడి ఎందుకు ? నిరుపయోగి మనుట ఈ దేహం ఆ తిరుమలయ్యప్రసాదమే దీనిని వారి కైంకర్యానికే వినియోగించాలి అట్లా చేయడం మనకు చిరకాలంగా వస్తూన్న ఆనవాయితి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆతనినే నేకొలిచి | 90 | 444 | 1 | 298 |

## 52

—అప కైంకర్యానికి భక్తబృందాన్ని ఎలుగెత్తి పిలుస్తున్నాడు

సీ. గోవిందనామమ్ము కొల్లగా కోరకె నా
        గూడము గుమ్ములుగ పాడుదము రండు,
సత్యమ్ము సత్యమ్ము సకలదేవతలలో
        సత్యంబు శ్రీహరి నిర్మలుండు
ప్రత్యక్షముగ నుండె ప్రాణులలోపల
        నత్యంతమున్ శరణనరో యితని,
జాలెడిం ఓ టెగి సకలవేదమ్ములు
        చాటించి మధువైరి పరముండం(డు)

గీ. ఇతని కూటస్థు గోపికాహృదయనాథుం
గొలువరో! నేగు వేంకటసుధరమందు
నిలిచియున్నాం, డభీప్సితమ్ముల నొసంగు
కమలపత్రాక్షు నీతని గనరో! మనరో!

"గోవింద" అనే నామము మనకు కొల్లలుగా దొరికినది ఆ నామాన్నే పలుమార్లు పలుకుదము గుమిగూడి ఆ నామాన్ని గానం చేయుదము రండు అందరు దేవతలలోపల శ్రీహరి ఒక్కడే నిర్మలుడు, గొప్పవాడు ఇది ముమ్మాటికి నిజము ప్రాణిసమూహంలో ఆయన అంతరాత్మగా ప్రత్యక్షంగా నున్నాడు, అతనిని అందరు శరణుపొందుడు మధువనే రాక్షసుని చంపిన మహావిష్ణువే గొప్పవాడని అన్నివేదాలు బిగ్గరగా ఘోషించుచున్నవి కూటస్థుడు గోపికావల్లభుడు అగు ఇతనిని సేవించుడు ఇప్పుడతడు వేంకటాద్రిపై స్థిరంగా వున్నాడు అందరి కోరికలు తీరిసే కామధేనువంటి కన్నులుగలవాడు ఇతనిని దర్శించండి సుఖంగా జీవించండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| గోవిందాది నామోచ్చారణ | 258 | 332 | 3 | 224 |

## 53

అవ. వృషాద్రినాథుని శ్రీకృష్ణావతారచరిత్రను వర్ణిస్తున్నాడు.

సీ. చంద్రోదయమున నిశి సగము రాతిరి కడ
గరిత దేవకి బిడ్డఁ గనియె నమ్మ!
పరమేష్ఠిముఖ్యులు పురుటింటివాకిటఁ
జేరి బాలుని నుతుల్ సేసిరమ్మ!
వసుదేవుముందట వైకుంఠనాథుండు
శిశువై యవతరించి చెలఁగెనమ్మ!
ముసిముసి నవ్వుల మునులకు ఋషులకు
నింతబొట్టెఁ డభయ మిచ్చెనమ్మ!

గీ. కన్నతల్లిదండ్రులకు బంధకమ్ము లుడిపి
యసుర రాకాసిమూకల నణఁచెనమ్మ!
తిరుమలను జేరి శ్రీమహాదేవితోడ
నిత్యకల్యాణయుక్తుఁడై నిలిచెనమ్మ!

అర్ధరాత్రమందు చంద్రోదయసమయంలో పతివ్రత దేవకి ఒకపురుషశిశువును కన్నది. బ్రహ్మాదిదేవతలందరు పురుటింటివాకిట గుమిగూడి ఆ బాలుని స్తోత్రం చేసిరి. ఆ వైకుంఠప్రభువు తన తండ్రియైన వసుదేవుని ఎదుట దివ్యుడై అవతరించి మించినాడు. చిరునవ్వులు చిందిస్తూ ఋషులకు, మునులకు ఆ చిన్నిశిశువు అభయాన్ని ప్రదానం చేసినాడు. పెరిగి పెద్దవాడై తన తల్లిదండ్రులను చెరసాలనుండి విడిపించినాడు. రాక్షసాంశతో బుట్టిన కంసాదులను కోపంతో ఉనుమాడినాడు. ఇప్పుడతడే తిరుమలపై శ్రీదేవితో నిత్యకల్యాణం పచ్చతోరణంగా స్థిరంగా వున్నాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆదివిష్ణు పీతఁడే | 234 | 183 | 3 | 129 |

# 54

అవ. దశావతారములను ఎత్తినవాడు నః శేషశైలనాయకుడే యని అతని బలపరాక్రమములను అభివర్ణించుచున్నాడు

సీ. ఎదిరించి పోరాడ నెవరికి శక్యంబు ?
సురవంద్యు వారిఁ జేతిలోఁడఁ గలరె ?
కలుకుమీస మదిరి గగ్గులకాడౌదు,
కోదలఁ జూపన నడలు గుడుఁతు,
కింమక గోరిసెరాయుడికి నోపఁగ లేము,
చేగోరు మీటిన ఛిన్నలవుదు,
కగుగిడ పాతాళ మంటుదు, కటు నెత్రి
గుండాలఁ బకుదురు కోపగింప,
తూపు చేనంటిన తుమురయి పోదురు,
కంపించెదరు నీలికాసెఁ గనిన,

గీ. మంతన మ్మాడఁగా నిజ మాన మెల్లఁ
గోల్పడెద, రశ్వ మెక్కిన గుంటగూలి
పోవుదురు- వేంకటేశుండు భూరిబాహు
విక్రముఁడు నేఁడు విజ్రుంభింగెఁ గనుఁడు

దేవతలకు నమస్కరింపదగిన ఆ శ్రీహరిని విరోధభావంతో నెపరైన, తేటి పార చూడగలరా ? చూడలే రమట ఇక ఎతనిని ఎదురుకొని యుద్ధం చేయడానికి ఎవరితరము ? కా దనుట శ్రీనివాసుని దురసుమీన పదిరితే శతురువులు సొంపీను లౌతారు (మత్స్యావతారం). తల చూపితే అదలిపోతారు (కూర్మావతారం) కొద్దిపాటి గిట్టదెబ్బ కోర్వలేరు (వరాహావతారం) చేతిగోటితో మీటితే ఛిన్నాభిన్నమవుతారు (నారసింహావతారం) కాలు తల మంచగా పాతాళం చేరుకొంటారు (వామనావతారం) కోపించినచో రక్తపుమడుగులో పడుతారు (పరశురామావతారం) బాణం చేత ధరిస్తే ముక్కలుముక్కలై పోతారు (రామావతారం) నల్లనిదిట్టి చూస్తే గడగడ వణకిపోతారు (బలరామావతారం) ఏకాంతగోష్ఠి సలిపితే అభిమానాన్ని గోల్పోతారు (బుద్ధావతారం) గుఱ్ఱము నెక్కినచో నశించి పోతారు (కల్కి అవతారం, వేంకటేశ్వరుడు అధికమగు భుజబలంతో నెగడుచున్నాడు భక్తులారా ! దర్శించండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎదిరించి పోట్లాడ | 233 | 188 | 3 | 125 |

## 55

అవ భక్తివైరాగ్యములు గలవాడు శ్రీనివాసుని గతిగా నమ్మును. అట్టివానిని ఇంద్రియార్థములు సమీపించవని పలుకుచున్నాడు

సీ. దురితంబు లొకకొన్ని దుర్గుణా లొకకొన్ని
మరగుటల్ కొన్ని మర్మములు కొన్ని
ధర నెఱుకలు కొన్ని మఱుకువ లొకకొన్ని
యింతధాన్యమ్ము న కేది గాదె?
ఆసలు కొన్ని మిథ్యాచారములు కొన్ని
వాసులు కొన్ని గర్వములు కొన్ని
రేసులు కొన్ని మీరిన రుచుల్ మఱికొన్ని
యింత గడించితి మిముడు కెచట?

గీ. పరమవైరాగ్య మదికొంత భక్తికొంత
నేరుపులు మఱికొన్ని యున్నియును గలిగి
శ్రీనివాసుడె గతియని చేరినార
మకట! మీ కేదిగతి విషయమ్ములార!

పాపములు కొన్ని, చెడుగుణాలు మఱికొన్ని, చెడ్డ కలవాటు పడుటలు ఒకకొన్ని, గోప్యములైన వానికొన్ని, తెలివి కొంత, మఱచుట మఱికొంత- ఇవన్నీ ప్రోగై ధాన్య మయితే దాచడానికి కణజము (పాతఱ) ఏది? ఎక్కడను లేదనుటపై చెడ్డలు ఇముడుటకు తావు లేదని తాత్పర్యము. ఆశలు కొన్ని, కపటపుటాచారములు మఱికొన్ని, గొప్పలు కొన్ని, గర్వాలు ఇకకొన్ని, తేలికతనము లొకకొన్ని, అభిరుచులు వేఱొకకొన్ని- వీటి నన్నిటిని ఇంతగా సంపాదించితిమి ఇవి ఇముడు టెక్కడ? ఎక్కడ నిముడవమట. మీది వన్నియు కొలతమీరినవని భావము అట్లయినను శుద్ధమగు వైరాగ్యము, భక్తి, నేర్పు ఉండుటవల్ల శ్రీనివాసుదే గతియని నమ్మి చేరితిమి అయ్యో! శబ్ద స్పర్శ రూప రస గంధములారా! ఇక మీకు ఏది దిక్కు? దిక్కు లేదన్నమాట పరమభక్తునికి విషయములు నశించు నని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దొంతి విషయములాల | 181 | 407 | 2 | 276 |

## 56

అవ॥ కర్మలు భక్తుని బంధింపలే వనుచున్నాడు

సీ. ఎఱిఁగి చేసినవెల్ల నీతని మహిమనే
యెఱుఁగక చేసిన వితనిమాయ
రెంటి కెంచగ తెడ్డు వంటివారము సుండీ
మమ్ముఁ బట్టకుఁడు కర్మమ్ములార!
కాయమ్ములోనుండు ఘనుఁ డీతఁ డొక్కఁడే
కాయ మీతనిమాయఁ గలిగినదియ
తొలఁగక రెంటికి తోడునీడైతిమి
మమ్ముఁ బట్టకుఁడు కర్మమ్ములార!
గీ. ఏలిక వృషాచలేశ్వరుఁ డీతని చెలియె
మమ్ము నేలికసానియై మనుపు వీరి
నెమ్మిఁ గొలిచెడి సూత్రింపుబొమ్మ లేము
మమ్ముఁ బట్టంగవలదు కర్మమ్ములార!

మేము తెలిసి తెలివితో చేసిన పనులన్ని తిరుమలనాథుని మహిమచేతనే చేసితిమి ఆతని మాయచేతనే తెలియక బుద్ధిలేక కొన్నిపనులు చేసితిమి పై రెండింటిలో మేము తెడ్డువలె నేమియు రుచి నెఱుగని వారము సుమా! కాబట్టి ఓ కర్మములారా! మమ్ము పట్టి బాధింప వద్దు శరీరం లోపల నుండేదీ దేవుడే, శరీరం ఆ దేవుని మాయచేతనే పుట్టినది ఆ దేవునికి శరీరానికి మేము తోడునీడగా నున్నాము అంతమాత్రపు సంబంధమే కనుక ఓ కర్మములారా! మమ్ము పట్టి బాధింపకండి మా ప్రభువు వృషభాద్రినాథుడు. ఇతనిభార్య శ్రీమహాలక్ష్మియే రాణియై మమ్ము కాపాడుతుంటుంది. ఆ దంపతులను ప్రేమతో సేవించే సూత్రధారంతో ఆడే బొమ్మలం మేము. భగవద్భృత్యులము గనుక కర్మములారా! మమ్ము బంధించకండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందిరానాథు | 93 | 464 | 1 | 311 |

## 57

అ. తనసృష్టికి కర్త భగవంతుడేనని, చిత్రగుప్తునికి చెప్పి మెప్పింపవలసినది
ఆతడే యని నిర్మొగమాటంగా అంటున్నాడు.

సీ. ఆతని నడుగు నాయాగాములన్నియు
నన్నిటికిని బదు లాతఁగలఁడు
కరచరణాదులు గల్పించిన యతండె
కర్త నాసుకృతదుష్కర్మములకు
సరి నసు రోసగిన చైతన్య మెవఁడో నా
యపరాధములకుఁ దా నగును కర్త
రమణ నన్ బుట్టించి రక్షించునతఁడె నా
యఘముల వలెకుఁ దీర్ప నగును కర్త

గీ. ఎల్లప్పుడు నన్ను దాసుగా నేలునతఁడె
యా హాపరము లిచ్చి యితరు లొక్కింత తడవ
కిందఁ జేయఁగఁ గర్త నే నొంటఁయుంగఁ
జెప్పి మి మ్మొడఁబఱచును చిత్రగుప్త !

ఓచిత్రగుప్తా ! నామంచిచెడ్డలను గూర్చి ఆ శ్రీనివాసునే అడుగుము అతడే నీకు సమాధానం చెప్పగలడు నాకు కాలుచేతులు కల్పించిన ఆ దేవుడే నాసత్కర్మలకు, దుష్కర్మలకు బాధ్యుడు నాకు ప్రాణాన్ని తెలివిని ఇచ్చినతడె నాతప్పిదములకు కర్తయైనవాడు నన్ను పుట్టించి కాపాడువాడే నాభయభ్రాంతులను దీర్చగలవాడు ఎప్పుడూ నన్ను దాసునిగా నేలేవాడే ఇహపరసుఖా లిచ్చి ఇతరులు నాజోలికి రాకుండ చూడగలవాడు నా కికేమియు తెలియదు. ఆ శ్రీనివాసుడే నీకు తెలియచెప్పి సమాధాన పరచగలడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆతని నడుగినా | 181 | 294 | 2 | 197 |

# 58

అవ తనసుగూర్చి స్వామికి మేలుమాటలు చెప్పి మెప్పు కలిగింపుడని పరివారము లైన విష్వక్సేనాదులను అర్థిస్తున్నాడు

సీ. దాసకోటికి దరిదాపు మీరే కాన
వాసి కెక్కింపరో వసుధ మమ్ము,
సేనాధిపతి! నీవు చేరి చెప్పఁగదయ్య
విష్ణుదేవునకు మా విన్నపమ్ము,
భాష్యకారులు! మీరు పరిణతార్తిహరునకు
మానక తెల్పుఁడీ మా మనవులు!
వేయినోళులభోగి! విజ్ఞప్తి గావింపు
మిభవరదునకు మా యేటికోళ్ళు,

గీ. దేవులమ్మ! యిందిర! నీవె దిక్కు నగుచు
వేంకటాచలపతికి విన్పింపుమమ్మ!
మా వినుతి, యిల్లె గరుడుఁడా! మహిత శేష
శైలమా! అల్లె మీరును సలుపఁగదరె!

స్వామియొక్క సేనాధ్యక్షా! విష్వక్సేనా! విష్ణుదేవునికడచేరి నావిన్నపాలు వారి కిందించు భాష్యకారులైన భగవద్రామానుజా! నమస్కరించేవారి కిష్టాలు తొలగద్రోసే ఆ స్వామికి మామనవిని తప్పక తెలుపుము వేయినోళ్ళుగల శేషమూర్తీ! కరిని గాచిన కలివేల్పునకు మానమస్కారాలను విన్నవించు దేవదేవీ, ఓ ఇందిరమ్మా! మాకు దిక్కువై మానుతులను స్వామికి విన్నవించు ఓగరుడా! పూజనీయమైన శేషగిరీ! పైవారివలె మీరు కూడ నినుగూర్చి స్వామికి ఎలుకి పలుకురుగాక! దాసులకు దిక్కు మీరేగదా! మము కడతేర్చండి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దాసవర్గములకెల్ల | 247 | 287 | 3 | 180 |

## 59

అఫ స్వామిపుష్కరిణీ మహిమ నభివర్ణించుచున్నాడు.

సీ. పురుషార్థములు నీదు భూరిసోపానముల్
వేదముల్ నాలుగు నీదుదరులు,
సప్తవార్నిధులు నీస్వచ్ఛోదకమ్ములు,
ఆదికూర్మ మెఱుంగు నీదులోతు,
గంగాదితీర్థముల్ రంగత్తరంగముల్,
జలజంతువులు దేవసంచయములు,
నీదరిమేడలు నెఱి పుణ్యలోకాలు
మునులు నీచుట్టున్న భూరుహములు,

గీ. దేవరయు దేవి తెప్పలందిరుగ నొప్పు
పుష్కరిణి! లోకపావని! పుణ్యవితతి
నీదుజీవభావమ్మగు, నీదురూప
మల వికుంఠపురమ్ము వాకిలి గదమ్మ!

ఓపుష్కరిణీ! నీగొప్పవగు పడికట్టులే ధర్మార్థకామమోక్షలనే పురుషార్థాలు నీనాలుగువైపుల గల కట్టలు నాలుగువేదాలు. నీ అప్పటమైన నీరే ఏడుసముద్రాల ఆదివరాహస్వామి నీలోతు తెలిసినవాడు నీవిజృంభించే అలలే గంగముస్నగు పుణ్యతీర్థాలు దేవతాసమూహమే నీలో జీవించే జలజంతువులు నీఒడ్డున వుండే భవనాలే పుణ్యభువనాలు నీచుట్టు నిలిచివుండే మాకులే యోగులు శ్రీపతియు, శ్రీమతియు తెప్పలదేలుచుండ నొప్పెడు ఓపుష్కరిణీ! నీవు లోకాలను పావనం చేసేదానవు పుణ్యసమదాయమే నీజీవము నీదురూపమె ఆ వైకుంఠపురావిక వాకిలిగదా తల్లీ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పట |
|---|---|---|---|---|
| దేవునికి దేవికిని | 186 | 428 | 2 | 287 |

# 60

అవ : వారిధిశయనుడైన శ్రీనివాసభగవానునకు మేలుకొలుపులు పాడుతున్నాడు

సీ. ఘనయోగిమానసకమలముల్ వికసించె
నానర విజ్ఞాన రవ్యుదయ మాయె,
మును జీవపరమాత్మ లను జక్కవలు గూడె
జలజాక్ష ! మేల్కని తలుపు దెఱువు
కలుషమ్ము లనెడు చీకటిల్లెల్లఁ బెడఁబాసె
తగ వేదకీరనాదమ్ము మ్రోసె
నితరధర్మము లనియెడు తారకలు మాసెఁ
బ్రేమ మేల్కని సతిమోము గనవె

గీ. కపటదైత్యులకనుగల్వగములు మొగిడె
నిపుడె సత్కర్మచయ మను నెండ గాసె,
మేలుకని వేంకటాద్రీశ ! మించు కూర్మి
నిందిరయు నీవు మమ్ముల నేలఁ గదవె !

ఓప్రభూ ! నీవు కలియుగదైవంగా వేంకటాద్రిపై వెలిశావు కాబట్టి భక్తులందు విజ్ఞానమనే సూర్యుడు ఉదయించాడు యోగీశ్వరుల మనస్సు లనే పద్మాలు విప్పారినవి పరమాత్మజీవాత్మ లనే చక్రవాకములు ఒకటవుతున్నవి తామరలవంటి కన్నులు గల స్వామీ ! మేల్కని తలుపు తెరువుము నీసాన్నిధ్యంవల్ల పాపము లనెడు చీకట్లు మటుమాయ మవుతున్నవి ఉదయం కావడంచేత వేదము లనే చిలుకలు పలుకుతున్నవి. అవైదికధర్మము లనే నక్షత్రాలు రూపుమాసినవి నీవు మేల్కొంచి ప్రేమతో నీప్రేయసి అలమేలుమంగముఖం అవలోకించు నీఅవతారం వల్ల మోసకారులైన రక్కసులకన్నులనే కలువలు ముతపడ్డవి సత్కర్మలనే వెలుతురు ఇప్పుడే వ్యాపిస్తోంది. ఓ వేంకటాద్రినాథా ! నీవు మేలుకొని ప్రేమాతిశయంతో ఇందిరాసమేతుడవై మమ్ము పాలించు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వారిధిశయన | 380 | 170 | 11-2భా | 116 |

## 61

అవ ప్రశస్త పుణ్యక్షేత్రాలలో వెలసిన నారాయణుడే శేషాద్రిపై నిలిచియున్నా డనుచున్నాడు

సీ. పాలజలధినుండి బదరీవనమునుండి
అల గయనుండి ప్రయాగనుండి
భూలోకనిధియైన పురుషోత్తమమునుండి
వేయురూపముల విచ్చేయు దేవ
ఉత్తరమధురలోనుండి యయోధ్యలో
నుండి బృందావనినుండి పుణ్య
సింహాద్రినుండి వాసిగ పంచవటినుండి
వత్తువు జనులఁ బావనులఁ జేయ

గీ. హస్తిగిరినుండి శ్రీరంగమందునుండి
యీవలావలనుండి నీ వేగుదెంచి
పరమకైవల్యధామమ్ము ఫణిగిరీంద్ర
శిఖరమున నిల్చినాఁడవు శ్రీనివాస!

ఓ శ్రీనివాసా! క్షీరసముద్రమునుండి, బదరీక్షేత్రమునుండి, గయనుండి, ప్రయాగనుండి, భూలోకమునకు నిధివంటిదగు పురుషోత్తమక్షేత్రమునుండి సహస్ర రూపాలతో నీవే దయచేస్తుంటావు ఉత్తరమధుర, అయోధ్య, బృందావనం, సింహాచలం, పంచవటిక్షేత్రాలనుండి జనులను పవిత్రులజేయడానికి వస్తుంటావు కంచినుండి, శ్రీరంగంనుండి- అన్నివైపులనుండి నీవు వచ్చి యిప్పుడు పరంధామమైన శ్రీవేంకటాద్రిశిఖరమునందు నిల్చియున్నావు పై విష్ణుక్షేత్రాలలోని గోవిందుడే తిరుమలలో నున్నాడే కాని శ్రీవేంకటేశ్వరుడు- శివుడు కాదు, స్కందుడు కాదు, శక్తి కాదని సారాంశం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నిచోట్లఁ బరమాత్మ నీవు | 45 | 278 | 1 | 186 |

# 62

అవ. తాపత్రియము తొలగించి సకలశుభాలు తనకు అనుగ్రహించు మని శ్రీవేంకటేశ్వరుణ్ణి వేడుకొనుచున్నాడు

సీ. శరణుసొచ్చెద నిన్ను సర్వలోకేశ్వర!
మరణభయమ్ములు మాన్పుకొఱకు
మొఱ లిడియెద నీకు ముచికుందవరదాయి!
దురితమ్ము లన్నియుఁ ద్రుంచుకొఱకు,
దండమ్ము పెట్టెద దైవశిఖామణి!
పండి పంతని మతి పాకమునకు,
దాస్యమ్ము సలిపెద దామోదరా! నీకు
నీకృప నాపయి నింపుకొఱకు;
గీ. అభయ మర్థింతు నాదినారాయణుండ!
ఉభయకర్మపుబంధమ్ము లూడ్చుకొఱకు,
విభుఁడ! శ్రీవేంకటేశ! ని న్వేఁడుకొందు
శుభము లన్నియు మా కీవు చూపుకొఱకు.

సకలలోకాలకు ప్రభువైన ఓ దేవా! మృతిభీతి మానడానికై నిన్ను శరణు వేడుకొంటున్నాను. ముచికుందునికి వరాలిచ్చిన ఓ ప్రభూ! నా పాపాల పటాపంచలు చేయుమని నీకు మొఱ పెట్టుకొనుచున్నాను ఓ దేవాధిదేవా! పరిపక్వంగాని నామనస్సు పరిపక్వం కావాలని నీకు దణ్ణం పెడుతున్నాను ఓ దామోదరా! నీదయ నాపై ప్రసరించడానికై నీకు సేవచేస్తున్నాను. సత్కర్మలవల్ల, అసత్కర్మలవల్ల కలిగే నా బంధాలు ఊడిపోయేటందుకై ఓ ఆదినారాయణా! అభయాన్ని కోరుతాను ఓ ప్రభూ! ఓ వేంకటేశ్వరా! సకలశ్రేయసులు మా కనుగ్రహింపుమని నిన్ను వేడుకొంటున్నాను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అడియ పడియనయ్య | 371 | 121 | 11-1భా | 81 |

# 63

(ఆ.) ప్రియాయము తన హృదయములో నెంకొని ముద్దుని చేసినాడనీ, అన్ని ముచ్చట్లు ఒయనలో తా నందినానని తృప్తిని వెల్లడిస్తున్నాడు

సీ. కుండలములు నీకథలు నా చెవులకు
నాల్కకు రుచులు నీ నామకోటి,
మస్తకంబున నంటిన భూరజఃపటలమ్ము
పట్టబంధము నాదు ఫాలమునకు,
నిర్మాల్యపుందండ భర్మసూత్రము, నీదు
చక్రనిరూపు కాంచనపురాశి,
పంచామృతములు నీపాదతీర్థము, తప్త
చక్రాంకనమ్ము వజ్రాంగిజోడు,

గీ. తెలుపఁ జుట్టాలు నాకు నీదాసజనులు,
సిస్త్రైలేశ ! నీకృప జన్మఫలము,
అఖిలసుఖములు నీయందె యందినాఁడ
శాస్త్రమున నిల్చి మోహింపఁ జేసితయ్య!

'భూషణములు చెవులకు' అన్న రీతిగా ఓ స్వామీ! నీకథలు వినటయే నాకు కర్ణభూషణాలు. నాలుకకు రుచిగొల్పేవి నీ కోటినామములే. సాష్టాంగనమస్కారం చేసేటప్పుడు నా నుదుటి అంటుకొన్న ధూళిరేణుసముదాయమే పట్టాభిషిక్తుని చేసేటప్పుడు నొసటికట్టే బంగారురేకు. నీ వనుభవించి విడిచిన పూలమాలలే నాకు పట్టెదిండ్లు. నీ అందమైన రూపమే నాపాలిటికి బంగారుముద్ద. నీ పాదతీర్థమే నాకు పంచామృతం. తప్తశంఖచక్రముద్రాధారణమే (సమాశ్రయణము) నాకు వజ్ర పంజరకవచము. నీ దాసులే నాబంధువులు. ఓ ఏడుకొండలదొరా! నీ కరుణయే నాజన్మకు ఫలము. నీయందే నేను అన్ని భోగములు (ఇహపరసౌఖ్యములు) పొంద గల్గితిని. నీవు నాలోనుండి నన్ను పరవశుని చేసుకొంటివి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అందితిని పొందితి | 288 | 393 | 3 | 285 |

# 64

అవ నాసర్వస్వము నీవే అని భక్తాగ్రేసరుడు ఫణిగిరీశ్వరునితో విన్నవించు కొనుచున్నాడు.

సీ. ఉపమ నే నార్జించు నున్నతధన మీవె
పరమతపమ్ముల భాగ్య మీవె
జపములఁ గలుగు తేజఃప్రభావము నీవె
బహుదానధర్మ్మల ఫలము నీవె
పరము నీవే పరాత్పరము నీవే ధాత్రి
గలుగు ననంతభోగములు నీవె
సురమునిపితృపూజఁ జొప్పగు సుఖ మీవె
పరికింప దేవతాపదము లీవె,

గీ॥ పంచవింశతితత్త్వముల్ పరఁగ నీవె
సకలవిద్యలు నాలుగాశ్రమము లీవె
ప్రాణములు నీవె యాస్తియు పాస్తి నీవె
పన్నగగిరీశ ! నాకు సర్వంబు నీవె

ఉపాయముతో నే సంపాదించుకొన్న ధనం నీవే ఇతరధనములు దుఃఖ కారణములు, భగవంతు డనే ధనం అనంతసుఖహేతు వనుట శ్రేష్ఠమగు తపస్సుల భాగ్యము నీవే జపములవల్ల కలిగే తేజఃప్రభావము, అనేకములైన దానధర్మ్మల ఫలము, పరమూ, పరాత్పరమూ, ఈ లోకములోగల అంతంలేని సుఖాలు, సురల, మునుల, పితృదేవతల పూజలవల్ల కలిగే క్షేమమూ, ఆలోచింపగా దేవతాస్థానములు, ఇరువదియైదుతత్త్వములు, అన్నివిద్యలూ, బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్న్యాసము లనెడు నాలుగు ఆశ్రమములు, ప్రాణాపానవ్యానోదానసమానము లనెడు పంచప్రాణములు, ఆస్తిపాస్తు లన్నియు నీవే ! స్వామీ ! నా సర్వము నీవే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇదివో నాసంపదా | 170 | 340 | 2 | 228 |

## 65

ఉ॥ భగవంతునిపై మమకారం పెంచుకోవాలి, సేవించాలి, తదితరమును ద్వేషిం-చాలి అని ఉపదేశిస్తున్నాడు.

సీ॥ కామించితిని దురాత్ముఁ గలసి నిన్ భోగింపఁ,
బగగొంటి నీ శత్రుపటలి మీఁద,
లోకులకు నీమంత్ర మొసఁగ లోభించితి
మోహించితిని నీదుముద్దురూపు,
మచ్చరించితి నిన్ను మెచ్చని చదువులఁ,
బంతగించితి నిన్ను భక్తిఁ గొలువ,
విడక నిన్నొల్లని విధుల నిందించితి,
దర్పించితిని నీదుదాస్యమందు;

గీ॥ కలపను లవెల్ల నీదు కైంకర్యములుగ
నెంచితిని మమకారంబు పెంచుకొంటి
కాలమంతయు నీసేవ గడపినాఁడ
నెలమి శ్రీవేంకటేశ ! నన్నేలినావు

ఓ వేంకటాద్రిపతీ ! నిన్ను కలిపి బ్రహ్మానందాన్ని అనుభవించవలెనని నా ఆత్మలో కోరుకొన్నాను నిన్ను కాదనట్టి, నీవు లేవనునట్టి నీశత్రువులపై విరోధం పూనినాను అతిరహస్యమైన నీతిరుమంత్రాన్ని (ఓం నమో నారాయణాయ, ఓం నమో వేంకటేశాయ) ఇవ్వనివారి కెల్ల ఇచ్చుటకు లోభించినాను నీ ముద్దు లొలికే రూపానికి ముగ్ధుడనైనాను. నీతత్త్వం బోధింపని చదువులపై అసూయ పొందినాను భక్తితో నిన్ను సేవింపవలెనని పంతం పూనితిని నిన్ను కాదనే అశాస్త్రీయవిధానాలను తిట్టిపోశాను నీకు కైంకర్యం చేస్తున్నందుకు ఎంతో గర్వించాను చేసే పనులన్నీ నీ సేవలనే భావించాను నీపై మమకారం పెంచుకొన్నాను కాలమంతా నీ సేవావృత్తిలోనే గడుపుతున్నాను. ఓ స్వామీ ! నీవు ప్రీతితో నన్ను పాలించినావుగదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇటువంటి వెల్లా | 147 | 215 | 2 | 144 |

## 66

అవ: భగవంతుని సంపర్కమువల్ల ఇహపరసౌఖ్యాలు అందుకొన్నాననీ, సదా శ్రీ వేంకటేశ్వరుని దయాదృష్టినే ఆశిస్తున్నాననీ అనుచున్నాడు

సీ. తలఁచితి నీరూపు, తగిలితి నీపద
ద్వంద్వము, నీదాసతతిఁ గలసితి,
నీముద్రలుదాల్చి నీగుణమ్ములు మెచ్చి
యర్చించితిని తావకాంగకములఁ,
దామసమ్ములు విచ్చెఁ దగ సాత్త్వికము వచ్చె
భవము వీడెను గర్మబంధ మూడె,
'నెలమి నీమహిమల నేమని వర్ణింతు
గోముగ నిన్నేమి కొసరఁ గలను?

గీ. తిరుమణి ధరించి గైకొంటిఁ బరమభక్తి
తీర్థముఁ బ్రసాదమున్; భవద్దివ్యకథలు
వింటి నిహపరములు గంటి వేంకటేశ!
సారిది మమ్మిట్టులే కృపఁ జూతుగాక!

ఓ శ్రీనివాసా! నీ రూపును భావించుచున్నాను నీ పాదములజంటను ఆశ్రయించితిని నీ దాసులతో చెలిమి చేసితిని నీ ముద్రలే ధరించినాను నీ గుణములను ప్రశంసించి నీ అవయవములను పూజించాను ఫలితంగా తమోగుణసంబంధాలు నశించాయి సత్త్వగుణం పెరిగినది పుట్టుక నశించినది కర్మపుకట్టు సడలిపోయినది. ఆహా! నీ మహిమల నేమని వర్ణింపగలను? వర్ణింపలే ననుట కొసరి కొసరి నిన్నేమి కోరుదును? కోరికలు నశించిన వనుట తిరుమణి శ్రీచూర్ణము ధరించి నీ తీర్థప్రసాదములను చాల భక్తితో గ్రహించితిని. నీ దివ్యములగు కథ లాలకించితిని తత్కారణంగా ఇహపరసుఖం చవి చూచితిని. ఓ వేంకటేశ్వరా! ఈ విధంగా మమ్ములను దయతో చూచుచుందువుగాక!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సారిది మమ్మిట్టే | 155 | 257 | 2 | 172 |

## 67

అవ వేంకటాచలపతి సాటిలేని దైవమనీ, తనంతట తానే భక్తుల యోగక్షేమాలను పరిరక్షిస్తూ, వారిని అతడు కాపాడేరీతిని వర్ణిస్తున్నాడు

సీ. అభయహస్తం బెత్తి యటు కాచుకొనియుంటి
వట్టి దాసులఁ గాతు నంచు నీవు
నీనామమంత్రముల్ నిఖిలాఘములఁ దోల
జగములలో నెదఁజల్లినావు
తలఁచినవారికి ధనధాన్యముల నిత్తు
నంచు శ్రీసతి గుండె హత్తినావు,
ఇలఁ గావనులఁ జేయ నెల్లర నీపద
శ్రీతీర్థ మేఱుగఁ జేసినావు

గీ జీవరాసులఁ బుట్టింప స్వీయనాభి
కమలమున బ్రహ్మదేవుని గాంచినావు,
ప్రాణిరక్షాపహుండవై పన్నగాద్రి
నెక్కినాఁడవు సాటి నీ కెవ్వరయ్య!

నాగనగనివాసా! శ్రీనివాసా! అభయహస్తం చూపుతూ దాసులను కాతునని అడ్డే వారిరాకకు కాచుకొని ఉన్నావుగదా! పాపపుంజాలు త్రెంచడానికి 'ఓం నమో వేంకటేశాయ, ఓం నమో నారాయణాయ', ఇత్యాది మంత్రాలను లోకాలలో వెద జల్లినావు లోకాలు అనే బహువచనంవల్ల స్వర్గాదిలోకాలవారికిని ఇదే తారక మనుట జాతిమతభేదంలేక అందరికీ తిరుమంత్రాలు అందుబాటైన వని ఊహ్యము, కోరినట్లు ధనధాన్యా లిత్తునంటూ బొమ్మున కలుములరాణిని గదించుకొన్నావు ధనధాన్యవితరణమునకు శ్రీపతి తన హృదయాన ఉండుట సాభిప్రాయం లోకు లందరినీ పునీతులను చేయవలె నని నీ పాదతీర్థాన్ని గంగగా ప్రవహింప జేసినావు భగవంతునకు జీవులపై గల కృప, గంగానదీపావనత్వం వ్యక్త మవుతున్నది. జీవసృష్టికై నీ నాభికమలంలో బ్రహ్మను సృజించినావు అన్నిప్రాణులను అదు కొని ఆదరించ నెంచి వృషభాచలశృంగాన్ని అధిష్ఠించావు ఎత్తున నిలిచి నేల జీరాడు ప్రాణిసమూహాన్ని వీక్షించి రక్షించు నవుట. వేంకటేశ్వరా! నీకు సాటి ఎవరయ్యా! ఎవ్వరూ కా రనుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కొలిచినవారిపాలి | 284 | 482 | 3 | 324 |

## 68

అవ స్వామిపాదాలు దప్ప మరిదేనినీ విశ్వసింపనని తన నిశ్చయం తెలుపు చున్నాడు.

సీ. కంటి నొక్కఁడవె లోకముల కీశుఁడ వని
ఆనను నినుఁబోలు వాని నొకని,
వింటి ఘనుఁడవంచు వేదాంతమందు నీ
కంటె నన్యము విన కమలనాథ!
తోఁచె నీసేవయే తుదిపదమ్మని, వేఱు
తోఁచ దాత్మకు, సరితూఁగ దెదియు
పూన్కి నాగురుఁడు నిన్బోధించెఁ గాని దాఁ
చఁడు నీదుమహిమలు చక్రహస్త!

గీ. చవిగొలుపు నీకథలె మతి నమ్మికించె
రచ్చమాటలు వినుటకు నిచ్చగొనదు,
నమ్మినాఁడను నీపాదనలినములను
నమ్మ నేమియు వేంకటనగనివాస!

కమలం నాభియందుగల దేవా! లోకా లన్నింటికీ ప్రభువు నీ వొకడవే యని ప్రఖ్యాతి చెందినావు. నీవంటివాడు మరొకడు కనిపించడు. నీవు ఘనుడ వని వేదాంతాలవల్ల విన్నాను. నిన్నుతప్ప మరెవరినీ వినలేదు. నీ సేవయే పరమపద మని తోస్తున్నది. నా ఆత్మకు వేఱే తోచడం లేదు మరేదియు నీకు సాటిరాదు చక్రం చేతగలవాడా! నాగురువు పూనికతో నిన్నుగూర్చి బోధించినాడు నీ మహిమలు అతడు దాచలేదు. నా మనస్సు రుచులూరించే నీకథలే కోరుతున్నది గాని రచ్చమాటలు వినడానికి ఇచ్చగించదు. వేంకటాద్రిలో నివసించే ఓ శ్రీహరీ! నీ పాదపద్మాలు తప్ప మరి దేనినీ నమ్మను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కింకదీరనదైవం కేశవాత్పరం | 62 | 305 | 1 | 265 |

## 69

ప. ఓ స్వామీ! బ్రహ్మాండసందర్శన భాషణాదులు అబ్బ లేదని తన నిర్వేదం వెలి బుచ్చుచున్నాడు.

సీ. ఘనత బ్రహ్మాండముల్ కల్పింప నేరిచి
సుతులు బ్రహ్మాదులై శోభ మీఱ
నీ వేదశాస్త్రములచేఁ బొగడ్తలు గొంచు
తలపోప కీమాఱ్కి దాఁగ నేల ?
పరమ పరంధామ మొసఁగంగ గర్తవై
యుండి లోకుఁ డనంగ నేపుగాంచి
సన్న యన్నికళలఁ బ్రఖ్యాతి వహియించి
కనులముంగలఁ బొడకట్టవేల ?

గీ. సురలయాపద లెల్లఁ జెచ్చెర హరించి
పరఁగ ధర్మంబు లెల్లను బాదుకొలిపి
పశుపలకుఁ బలుమారులు వరము లొసఁగి
ఏడుకొండలవాఁడ మాటాడవేల ?

ఓ ఏడుకొండలరాయడా! గొప్పగా బ్రహ్మాండములను సృష్టి చేశావు. నీ సంతానం బ్రహ్మాదు లెంతో వన్నె కెక్కినారు. ఈ లోకంలో వేదాలచే, శాస్త్రాలచే ఎంతో పొగడ్త గన్నావు. అయితే నీవు తలపైనా చూపక ఇలా ఎందుకు దాగినావు ? పరమపదాన్ని ఇవ్వడానికి నీవు కర్తవు. లోకపాలకు కర్తవై మించినావు. అన్నివిద్యలలో ఆరితేరి మిక్కిలి ప్రసిద్ధి పొందినావు. ఎందుకని నా కెదుట కనిపించవు ? దేవతల బాధ లన్నీ ఒక్కసారిగా పోగొట్టి ధర్మాలను [illegible] నిలబెట్టినావు. యాత్రికులకు మాటికి వరాలిస్తున్నావు. అట్టి ఓ స్వామీ! నాతో పలుకవేమి ? పలుకు మని ప్రార్థించుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందరెరిగిన పని | 289 | 228 | 3 | 151 |

## 70

అవ దేవుడు శ్రీనివాసుడు, దేవి మంగమ్మ అనుగ్రహంవల్ల కలిగిన వ్యక్తితో కానీ కృతులు రచించితి నని పలుకుతున్నాడు.

సీ. ఇన్నాళ్ళెఱుంగక యిందులో నోలాడి
యీవు మన్నింప ని న్నెఱిఁగినాఁడ
ముం దొనర్చిన కర్మములు తోలుకొనిరాఁగ
వచ్చి నీ మఱుఁగును జొచ్చినాఁడ
కడఁగి పంచేంద్రియాల్ గదిమి పైకొన జగ
ద్విభు నిన్ను శరణమ్ము వేఁడినాఁడ,
వెనుకటి సంసృతి విడువక యుండంగ
వినయాన నీ డాగు వేసినాఁడ;
అగణితజన్మముల్ తగులఁ గాఁచిపై
మొనసి నీకాళ్ళకు మ్రొక్కినాఁడ;

గీ. చెనఁటిజీవుల చెలుములు చిమ్మిరేఁగ
బత్తివట్టితి నీమీఁద ఫణిగిరీశ !
నీవు నీదేవి మంగమ్మ నెమ్మితోఁడఁ
బ్రజ్ఞ నా కీయఁగా నిన్నె పాడినాఁడ.

ఇన్ని దినాలు తెలియక ఈ సంసారంలో మునిగి తేలి ఇప్పుడు నీవు దయ దలంచగా నిన్ను తెలుసుకోగల్గినాను పూర్వజన్మలలో చేసిన కర్మములు వెంటనంటి తరుముకొని రాగా వచ్చి నీ మరుగు జొచ్చినాను. అనగా కర్మలు జన్మహేతువు లనుట. ప్రియత్నంతో ఐదు ఇంద్రియాలు నన్ను ఆక్రమింపగా లోకాలకు ప్రభువైన నిన్ను శరణు వేడుకొన్నాను కడచిన సంసారం భూతం లాగా వదలనందువల్ల దానిని ,పారదోలడానికి నీ చిహ్నాలు- శంఖచక్రాదిముద్రలు వినయముతో ధరించాను. చిరకాలానుభవంకల పుట్టువులు తగుల్కొనుచుండగా వాటినివృత్తికై నీ పాదాలు పట్టినాను చెడుప్రాణులతోడిచెలిమి చెలరేగగా దానిని బాపుకొనుటకు ఓ శేషగిరీంద్రా ! నీమీద భక్తి కల్గి ఉన్నాను నీవూ, నీదేవి అలమేలుమంగమ్మ నాకు ప్రజ్ఞను ప్రసాదించగా ఇపుడు నిన్నే కీర్తిస్తున్నాను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇన్నాళ్ళు నెఱుఁగక | 383 | 189 | 11-1భా | 128 |

## 71

అవ శ్రీనివాసు డెంతో ఉపకారం చేశాడని, అందుకు మారుసేత ఆయనకు కింక-రుడై బ్రతుకుటే అని ఉద్ఘాటిస్తున్నాడు

సీ ఉపకారముగ దేహ మొసఁగితి నీకు నేఁ
గావించు ప్రత్యుపకార మేది ?
ఎపుడు నీధర్మాన నిటు ఋణస్థుండనై
బ్రదుకుటే గలదు ప్రపత్తితోడ
వెఱ్ఱిఁ జేయక నన్ను వివేకిఁ జేసితివి నీ
యీవికి మాఱిచ్చు నీవి యేది ?
నీకుఁ గీర్తిగ నిల్లి నీయధీనుండనై
బ్రదుకుటే గల దెట్టిభయము లేక
గీ కూర్చితి జడులతోఁ గాక గురునితోడ
నిట్టి సరవికి నా సర వేమి గలదు ?
వృషగిరినివాస ! యెపుడు ని స్వీడకుండ
బ్రదుకు టొక్కటే గలదు నీ బంట నగుచు.

ఉపకారంబుద్ధితో నాకి దేహాన్ని ఇచ్చావు ఇందుకు నేను చేసే ప్రత్యుపకార మేమున్నది ? ఏదియు లే దనుట. ఎప్పుడూ నీధర్మమా అంటూ నీకు ఋణపడి ప్రపత్తితో బ్రతుకు టొకటే నా ప్రత్యుపకారం నన్ను పిచ్చివానిగా కాక వివేకవంతునిగా చేసితివి ఈ నీత్యాగానికి బదులుగా నీ కీయగల్గిన ఈవి నాకేమున్నది? లే దనుట నీకీర్తిపతాకగా నీకు లోబడ్డవాడనై బ్రతుకు టొక్కటే నే నిచ్చు ఈవి. నీ యధీనుడను కాబట్టి నా కెట్టిభయమును లేదు మూర్ఖులతో నన్ను జతసేయక గురువుతో చేర్చినావు ఈ క్రమంతో నీవు చేసిన ఉపకారములకు నేను వరుసగా చేయగల్గిన ప్రత్యుపకారములు ఏ మున్నవి ? ఏమియు లే వనుట వృషపర్వతంలో నివసించే ఓ శ్రీనివాసా ! సదా నిన్ను వదలక నీ బంటుగా బ్రతుకుటే నేను నీకు చేయగల ప్రత్యుపకారం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతకంటె నేమున్నది | 144 | 197 | 2 | 132 |

## 72

అవ : భగవంతుడు తనకు చేసిన మేలునకు కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాడు.

సీ. ఎటువాయు నీఋణం బేమిచేసినఁ గాని
కామితఫలద ! వేంకటగిరీశ !
చేరి కర్మమ్ములు చెఱవట్టఁ బేర్వాడి
వే వచ్చి నన్ విడిపించుకొంటి,
శక్తిమంతుల కది యుక్తధర్మముగదా
అరయ దీనులఁ గన్న నష్టపడుదు,
రరులు పంచేంద్రియా లందిందుఁ దివియఁగా
నెరవుతో నన్వెన్క వేసికొంటి,
వది పాడిగద ! శూరు లగువారు పేదల
యాపదల్ మాన్పి యాదరింత్రు,

గీ. పుట్టువులవెన్నొ నన్నరికట్టుకొనఁగ
తొలఁగుపడితివి తోస్తుఁ దొలఁగఁ ద్రోసి,
బలముగలవారు ధరణిలో పైకొనియెడు
పలుభయా లెల్ల వారికిఁ బాపుచుంద్రు

కర్మలు దగ్గఱించి నన్ను చెఱపట్టుచుండగా నీవు వాటి ఉద్రేకము నణచి నన్ను విడిపించుకొన్నావు పరికింపగా నీవు కష్టములో నున్నవారిని చూచి వారి కష్టపడి రిష్టాలు పోగొట్టుతావు అట్లా చేయడం శక్తిగలవారికి తగిన ధర్మమేకదా ! శత్రువులైన చక్షురాదిఇంద్రియాలు నన్ను ఇటునటు లాగుచుండగా నీవు ఉపాయముతో నన్ను వెనుకవేసుకున్నావు వాటినుంచి తప్పించావనుట. శూరులు పేదసాదుల ఆపదలు పోగొట్టి ఆదరిస్తారు అది న్యాయమేగదా ! ఎన్నో జన్మలు నన్నడగిస్తుంటే వాటి నన్నిటిని తొలగించి నాకు తోడుపడ్డావు బలవంతులు భూమిలో మానవుల పైపైపడే పలుభయాలను పారద్రోలుతుంటారుకదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమి చేసినా నీరుణ | 95 | 475 | 1 | 318 |

# 73

తా. ...లో శ్రీనివాసుడు తనలో నున్నాడని తెలిసి ఇతరదైవముల నాశ్రయించని నిశ్చయాన్ని వ్యక్తీకరిస్తున్నాడు

సీ. నాయకా నీకు విన్నప మెవ్వ రొనరింత్రు
భక్తి నే నాకుఁ జివ్వ వలయుఁ గాక
కాతువా నాకంటెఁ గడుహీను ? నీదు చి
త్తంబును నాదు భాగ్యంబు గాక
బ్రదుకంగ లేక నీవలన నన్యులఁ గోరఁ
గలనె ? నిన్ గొసరంగవలయుఁ గాక
నీలోన దాఁతువా నీ వితరణగుణం ?
బవని దీనులకుఁ జూపవలెఁ గాక

గీ. నేర నైతి నిన్నాళ్ళు నాఘోరపాప
మేమొ ? నాలోననున్నావు స్వామి ! నీవు
నే నొరుల వేఁడఁ, దల్లికి లేని ముద్దు
దాది కెటుగల్గు ? దాసవత్సలుఁడ వీవు.

ఓ దేవా ! భక్తితో నేనే నీకు విన్నపాలు చేసుకోవలెగాని నా కొఱకు నాకు మాఱుగా ఇతరులెవ్వరు విన్నవిస్తారు ? ఎన్నవించ రని భావం నీచిత్తం నాభాగ్యం. అంతేగాని ఏ హీనుని నీవు కాపాడగలవు ? తనకన్న కాపాడదగిన పరమహీనుడు మరొకడు లేడని తాత్పర్యం కొసరికొసరి నిన్నే కోరికలు కోరి బ్రతుకగలనే గాని ఇతరులను యాచింపగలనా ? యాచింపలే ననుట లోకంలో దరిద్రులకు దానం చేయ వలెగాని ఆ దాతృత్వాన్ని నీలోనే దాచుకుంటావా ! దాచకో వనుట నీవు నాలోనే ఉన్నావని నా పాపిష్టిపాపా లెట్టివో కాని, ఇన్నాళ్ళు తెలియనైతిని కనుక ఇక ఇతరులను యాచింపను తల్లికి లేని ముద్దు దాదికి ఉండదుగదా ! నీవు దాసులపట్ల ప్రేమగలవాడవు దాసులవంటి అన్యదేవతలకు తల్లివంటి నీకున్న వాత్సల్యం ఉండ దని భావము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నేరనైతి సంతేకాక | 328 | 187 | 8 | 112 |

## 74

అవ చిత్రచర్యానిధివైన నీకు నాబోటివానిని కాపాడు టేపాటి యమచున్నాడు

సీ. కొనవ్రేలితో పెనుగొండ నెత్తిన నీవు
మొగి నాకుటుంబమున్ మోచు టెంత ?
అమరబృందమ్మున కమృత మిచ్చిన నీవు
పట్టెఁ డన్నము నాకుఁ బెట్టు టెంత ?
అక్షయవస్త్రమ్ము లతివ కిచ్చిన నీవు
కట్టంగ నిచ్చి న న్గాచు టెంత ?
ఇంద్రాదులకు సిరు లిచ్చిన నీవు నా
కిహలోకభోగమ్ము లిచ్చు టెంత ?

గీ. అన్ని జగములఁ బూర్ణుఁడై యున్న నీవ
అంతరంగ నాలోన నుండు టెంత ?
వరము లిచ్చెదు నీకు నో తిరుమలేశ !
తెలియ నా రెండుకోరికల్ తీర్చు టెంత ?

గోవర్ధనగిరిని వ్రేల నెత్తినావుగదా ! అట్టినీకు అల్పమగు నా కుటుంబ భారము మోయు టెంతపని ? సులభ మనుట. పాలసముద్రమును చిలికించి, అమృతం పంచిపెట్టి దేవతలను అజరామరులను చేశావుగదా ! అట్టినీకు పట్టె డన్నము నాకు పెట్టడం ఏమాత్రపువని ? తేలిక యనుట ద్రౌపది మొలకాలకించి ఎడ తెలుపిలేకుండా చీరె లిచ్చి మానము కాపాడినావుగదా ! అట్టి దయామయుడవైన నీకు నాకు మానం కప్పుకోడానికి మూరెడుగుడ్డ నివ్వడం ఏమంత కష్టకార్యం ? చులక నైన పని యనుట ముల్లోకములకు ఒడయడైన ఇంద్రుడు మొదలగా అమితసంపత్తి నిచ్చిన నీకు ఇహలోకసుఖాలు నా కొసంగుట ఏమంత దుష్కరకృత్యము ? అల వోకగా చేయదగిన దనుట సర్వజగత్తులందు పూర్ణంగా నిండియున్న నీవు చేదోడు వాదోడుగా నాలో నుండుట ఏమి కష్టము ? సుకర మనుట. భక్తులకు లక్షలు కొట్లు వరా లిస్తుంటావు గదా ! నా రెండే రెండు కోరికలు మాత్రమే తీర్చుట నీకు మిక్కిలి సులభంకదా ! ఆ రెండుకోరికలు ఇహపరసుఖాలు కావచ్చు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అందుకుఁ గాదు | 189 | 451 | 2 | 304 |

## 75

ఆవ పవిత్రచరిత్రుడైన భగవంతునిచరిత్రను చిత్రిస్తున్నాడు

సీ. దనుజారిబిరుదమ్ము ధరణి నీకే చెల్లెఁ
జన దది బలివిభీషణుల యెడల
నెందఱనైన నీవె గెల్చెదవు గాని
నీసేవకుల చేత నిర్జితుఁడవు,
ఎల్లరకును నీవ యేలికవే గాని
పార్థునానతి మోచు బంట వైతి,
మ్రొక్కులు గొను దేవముఖ్యుఁడవే గాని
దాసుల కెల్లెడ దాసుఁ డీవు,

గీ. జగములకుఁ దండ్రివౌట నిజంబ కాని
దేవకికిఁ బుత్రుఁడవు శ్రితాధీనమతివి
విన వినన్ నీదుసుద్దులు వింతగొలుపు
భక్తవత్సల! హరి! పరబ్రహ్మరూప!

ఓహరీ! దనుజారి- రాక్షసులకు శత్రువు అనే బిరుదు నీకే తగియున్నది. కాని బలివిభీషణుల విషయములో ఆశత్రుత్వ మేమైనది? 'సకృదేవ ప్రపన్నాయ'- ప్రపన్ను లెవ్వరినైనను కాపాడే దయామయుడు భగవంతు డని భావము. ఎందఱి నైనను, ఎంతటివారినైనను శత్రువులను అసహాయుడవై నీవు జయింపగలవు అట్టినీవు నీ సేవకులచే జయింపబడితివిగదా! (ఆంజనేయాదులకథలు అనుసంధించు కోవలెను) సకలప్రాణిజాతానికి నీవే ప్రభుడవు అయినప్పటికీ అర్జునుని ఆజ్ఞకు లోబడి సారథికృత్య మొనర్చుచు బంటుగా మెలగినావు భగవానుడు భక్తపరాధీను డనుట అందరికీ వందనీయుడవైన బృందారకస్వామివే కాని అన్నివిధాల నీ భృత్యులకు భృత్యుడవై ఉంటావు భగవంతుడు భాగవతులకు దాసానుదాసు డనుట నీవు లోకాలకు నీవు తండ్రి వనే మాట నిజమే అట్టినీవు దేవకీపుత్రుడ వైతివిగదా? పైవాటికి కారణం నీవు ఆశ్రయించినవారికి లోబడినబుద్ధి కలవాడ వగుటయే భక్తులపట్ల వాత్సల్యము కలవాడవు, పరబ్రహ్మస్వరూపుడవు అగుహరీ, నీచరిత్రలు వినగా వినగా అమృతములనిపిస్తాయి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎంతభక్తవత్సలుఁడ | 95 | 473 | 1 | 317 |

# 76

అవ : భగవంతుని నామోచ్చారణ నమస్కార సేవాఫలము లెట్టివో చాటుచున్నాడు

సీ. అలరి నిన్నొకమాటు హరియని నుడువంగఁ
బొందినపాపముల్ పొలసిపోయె,
మందలించి మఱొక్కమారు పల్కినఫలం
బెందుల కని నీకె యిచ్చినాము,
తలఁచుచు రెండుచేతుల నెత్తి మ్రొక్కంగ
నిహపరమ్ములు దక్కె నిట్టె మాకు,
సాష్టాంగవినతులు సలిపిన ఫలమెల్ల
నేమిటి కని నీకె యిచ్చినాము,

గీ. అలముకొనియె పుణ్యము శరణన్నమాత్రి,
భద్రముగ నుండె మాదు సేవాఫలంబు,
ఎంతియని దాచుకొనఁగల ? మేమ్మిసేయఁ
గలము ? నీ మహిమమ్ము మా తరమె పొగడ ?

ప్రీతితో నొకసారి హరి యని అనగానే మాలోనిపాపములు పటాపంచలై పోయినవి తలచుకొని మరొమారు "హరి" యని పలకడంవల్ల కలిగే ఫలమును ఇక మా కెందుకని నీకే సమర్పించినాము. నిన్ను స్మరించుకొంటూ చేతులెత్తి మ్రొక్కగా ఇహపరసుఖాలు మాకు ఈ విధంగా దక్కినవి మఱి సాష్టాంగ నమస్కారం చేయడంవల్ల సమకూడే ఫలాన్ని ఇక మా కెందుకని నీకే అర్పణ చేశాము శరణన్నంతమాత్రముననే పుణ్యం మమ్ము చుట్టుముట్టుకొన్నది. మఱి మఱి కావించే మాసేవలఫలం అట్టే పదిలంగా ఉన్నది పుణ్యం అమితంగా పెరిగినది గనుక ఎంతని దాచిపెట్టుకోగలము ? మిగిలిపోయిన పుణ్యంతో ఏమి చెసుకొనగలం? ఓ ఫణిపర్వతాధిపా! నీమహిమను పొగడ మాకు శక్యమా? కా దనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమి సేసే మిఁక | 109 | 51 | 2 | 35 |

## 77

అవ. చెప్పడు భోగింపదగినవాఁడు, శ్రీనివాసుఁడు భోగించువాఁడని నిర్వచించు-చున్నాడు

సీ. చక్కని జన్మసంసారవృక్షమునకు
భావింపఁ బరిపక్వఫలము నీవు
కర్మంబ నెడు గంధగజరాజమునకు వ
హ్వారె! మేటిమావటివాఁడ వీవు,
తెలియ దేహంబను దివ్యరాజ్యమునకు
రాజిల్లు రాజాధిరాజ వీవు,
దిట్టయౌ మనసను తేజిగుఱ్ఱమునకుఁ
బరిఖ్యాతిగన్న రేవంతుఁ డీవు,

గీ. అమలమగు భక్తిచంద్రోదయమ్మునకును
రంతులఁ జెలంగు కలశాంబురాశి వీవు,
జీవుఁ డను మేడలోనున్న శ్రీనివాస!
భోగ్యమను నేను చెంతల భోగి వీవు

మంచిదగు జన్మసంసారమనే వృక్షానికి ఆలోచింపగా పక్వమైనపండు నీవే. కర్మమనే మదపుటేనుగునకు ఆహా! నీవు మేటిమావటివాడవు. అనగా కర్మలను అదుపుచేయగలవాడవనుట. విచారింపగా శరీరమనే దివ్యమైన రాజ్యానికి నీవే చక్రవర్తివి. కుంటరియగు మనస్సనెడు జాత్యశ్వమునకు నీవు ప్రసిద్ధి కెక్కిన రౌతువు. మచ్చలేని అచ్చపుభక్తి అనే చంద్రోదయమునకు ఆనందఘోషలతో ఉప్పొంగే క్షీరసాగరుడవు నీవు. భక్తిపరాధీనుడు భగవంతు డన్నమాట. జీవు డనే మేడలో నుండే ఓ శ్రీపతీ! నీవు అనుభవించేవాడవు. నేను నీకు అనుభవింపదగినవాడను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| భోగము నేను నీకు | 157 | 274 | 2 | 183 |

# 78

ఋవ వేంకటాచలపతిదయను పొందలేనివారు, ఆయనను సేవించి తరింపలే రను చున్నాడు

సీ. తలపోసి తలపోసి ధ్యానించెదరు నిన్ను
నింతింతయని నిశ్చయింపలేరు,
పలుమారు నీగుణాల్ పరఁగ నుతింతురు
మించి నీగుణుతుల నెంచలేరు,
పొదిగి పొదిగి నిన్నుఁ బూజించెదరు గాని
యెదుట నీశ్రీమూర్తి నెఱుఁగ లేరు,
వెదకి వెదకి పారి విందురు నీకతల్
నీభక్తి దృఢముగా నిలుపలేరు,
గీ నిక్కి సక్కి చేతుల నెత్తి మ్రొక్కుచుండ్రు
మక్కువను నీదుమహిమ నమ్మంగ లేరు,
గ్రక్కునన్ వేంకటేశ ! నీకరుణచేతఁ
దక్క నిన్నటు సేవించి తనియ లేరు.

ఓ వేంకటేశ్వరా ! ఆలోచించి ఆలోచించి నిన్ను స్మరించుచుందురు కాని నీ వీపాటివాడ వని నిర్ణయింపజాలరు. అప్రమేయు డగుట నీ గుణగణాలు మాటి మాటికి వల్లెవేయుచుందురు గాని వాటి తుదిని గాంచలేరు అతడు అనంతకల్యాణ గుణనిధి యనుట గ్రహించుకొని నిన్ను పూజింతురుగాని ప్రత్యక్షంగా నిన్ను దర్శించ లేరు ఇది అసాధ్యమని భావము నీకథలు ప్రవచింపబడే చోట్లు వెదకి అచటికి వెళ్ళి విందురు అయినను దృఢభక్తిని నీపై నిలుపలేరు కాళ్ళమునివేళ్ళపై నిలిచి రెండుచేతులు పైకెత్తి నీకు దండములు పెట్టుదురు అంతేగాని ప్రేమతో నీ మహిమలు నమ్మజాలరు. ఓ వేంకటనాథా ! నీదయ లేకున్నచో శీఘ్రమే నిన్ను సేవించి ఆనందింపలేరు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎవ్వరి నేర్పులు | 160 | 287 | 2 | 192 |

## 79

ఉ. స్వప్నసుఖాలకై పడరానిపాట్లు పడడం పెట్టిన మనుచున్నాడు

సీ. పడరానిపాట్లు పడుచు పనులఁ దిరుగు టెల్లఁ
గుడిచెడు పుట్టెఁడు కూటికొఱకె,
కలకాలఁ జెలులతోఁ గాపుర ముండుట
యొకతుటి మైమఱ పొందుకొఱకె,
ఘనమైన గృహములు గట్టుకొనుట యెల్ల
సంగము మోపెడు సంతవఱకె,
తనివోని మతిలోని తలపోఁత లన్నియు
నెనసినబ్రదుకు తా నెంచు కొఱకె,

ఆ. ఇంతిలోని పనికి నెంతశక్తిని- కొండ
ద్రవ్వి యెలుకఁబట్టఁ దలఁపుఁ గొందు
ఫణిగిరీశ! నాదుభ్రమ వాపి నీపాద
దాస్య మిచ్చి కరుణ దనుపు మయ్య!

పడరాని అగచాట్లు పడుతూ ఏదో పనిగట్టుకొని తిరిగేదంతా ఆపట్టెడు కూటికోసమేగదా! మరణపర్యంతం స్త్రీలతో సంసారం చేయడం, క్షణికమైన ఆనందము కోసమేగదా! మిద్దెలు మేడలు కట్టుకోవడం, ఈ శరీరం ఉన్నంతవఱకు అనుభవించడానికే గదా! మనస్సులోని అంతులేని ఆలోచనలన్నీ పొందిన తన జీవితాన్ని (జన్మను) తానే కోరుకోవడానికేగదా! కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టు అశాశ్వతమైన, అల్పకాలికము అగు ఈ పాటిపనికి ఎంతో శ్రమచెందిన నేను పెట్టివి ఓ శేషశైలనివాసా! శ్రీనివాసా! నాలోని మాయను తుడిచిపెట్టి నీపాద దాస్యం అనుగ్రహించి దయతో నన్ను తృప్తి నొందించు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతలోని పనియని | 358 | 40 | 11-1భా | 33 |

## ౯౦

అవ ఎవరు ఎట్లు భావించినా తనకు ఆదిపురుషుడైన శ్రీనివాసునిదాస్యమే చాలు
అనుచున్నాడు

సీ గరిమఁ గొందఱకు సాకారమై నిల్చితి
గురునిరాకారమై గొందఱకును,
సరసఁ గొందఱకును సగుణుండ వఁట నీవు
కొందఱ కీవు నిర్గుణుఁడ వంట,
ఒకచోఁ గళాపూర్తి నొనరి యుండుదు వంట
యొకట నిష్కళుఁడవై యొప్పెద వఁట,
ఒకట జీవులకు నీ కొనర భేద మ్మఁట
యొకచో నభేదత నుందు రంట,

గీ. అదన నిందఱిలో నంతరాత్ముఁడ వఁట
యెదుటఁ బరికింప శ్రీవేంకటేశుఁడ వఁట,
యింతయును నీదుమహిమయే యెన్న నేల?
సంతతము నీదుదాస్యమ్మె చాలు నాకు

కొందరు నిన్ను ఆకారముతో, గుణాలతో, కళలతో కూడినవానిగా దర్శిస్తారు. మఱికొందరు ఆకారం, గుణాలు, కళలు లేనివాడని తలుస్తారు ఇంక పలువురు జీవులకూ పరమాత్మవైన నీకూ భేదమును భావిస్తారు. మరికొందరు జీవులకూ నీకూ అభేదాన్ని భావన చేస్తారు ప్రాణుల హృదయాలలో అంతరాత్మగా ఉంటూ శేషాద్రిమీద వేంకటేశ్వరుడుగా వెలుగొందుతుంటావు చూడగా ఇది యంతయు నీ మహిమేకదా! మఱి నాకైతే ఎప్పుడూ నీసేవయే చాలు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏదియుఁ గానఁడు | 358 | 33 | 11-1భా | 23 |

# 81

అవ. కొండపైనుండే దేవుడు తనకు సర్వస్వ మంటూ అతనినే శరణు పొందుతున్నాడు

సీ. గతివీవె మతివీవె కర్తవు భర్తవు
పతి వీవె మాకు నే పట్టునందు
నెంచి చూడఁగఁ బరు లెవ్వారు నీకెన?
శరణుఁ జొచ్చితి మయ్య! చతురు నిన్నె
జననీజనకు లీవె శరణమ్ము నీవె మా
యునికి మనికి నీవె యుపమ నీవె
మనసిచ్చి మము నీవు మన్నించుటం జేసి
శరణుసొచ్చితి మయ్య! చనవు బలిమి

ఆ. లోకసాక్షి వీవె లోకబంధుఁడ వీవె
యీ కడ తిరువేంగళేశుఁ డీవె
నిఖిలజగతి గావ నీకంటె మఱిలేరు
శరణుఁ జొచ్చినాము స్వామి! నిన్నె

ఓప్రభూ! మాకు అన్నివేళల గతివి, మతివి, కర్తవు, భర్తవు, ప్రభుడవు నీవే ఆలోచించగా నీకు సాటి మరెవ్వ రున్నారు? లేరు. పాపం కాపాడుసామర్థ్యం గల నిన్నే శరణుపొందుతున్నాము మా స్థితి, జీవనం, ఉపాయం కూడా నీవే నీకడ మాకున్న చనవుకొద్దీ మనసిచ్చి మన్నించేవాడి వగుటచేత నిన్నే శరణ మంటున్నాము లోకాలకు సాక్షివి, లోకబాంధవుడవు అయిన నీవు శ్రీవేంకటేశ్వరు డవై ఉన్నావు లోకా లన్నింటినీ కాపాడుటకు నీవు దప్ప మరెవ్వరు లేరు మాకు నీవే శరణం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆలించు పాలించు | 367 | 43 | 11-1భా | 29 |

# 82

అ: సర్వదేవతాస్వరూపుడు, శ్రీనివాసు నర్చింపక దేవతాంతరములను పూజించుట వ్యర్థమని ఉపదేశించుచున్నాడు

సీ. మొదలుండఁ గొనలకు మోచి నీళ్ళోసనేల ?
యెదలోన నీవుండ నితర మేల ?
నిగమమార్గమునందు నే నడచెద నన్న
నిగమమ్ము లెల్లను నీ మహిమయె
జగతివారలఁజూచి జరిగెద నన్న జ
గమ్ములు నీమాయఁ గలిగినవియె
మనసు నష్ఠము పెట్టి మట్టున నుంటకు
మనసు కోరికలు నీ మతక మాయె
తనువు నింద్రియములు తగ గెల్చెద నటన్న
తనువు నింద్రియములు త్వన్మహిమయె

ఆ. ఇంతలోనిపనికి నిందదుఁ జొరనేల?
చెంగటఁ జెరువుండఁ జెలమ లేల?
శౌరి! నీదు దివ్యచరణముల్ శరణంటి
సంతికూటముల విచార మేల?

ఓమహావిష్ణూ! మా మనసులలోనే నీ వుండు తెలుంగక వెలుపలివేల్పుల నారాధించుట చెట్టుమొదటిని వదలి కొనలకు నీరుపోయుటవలె వ్యర్థము వేదవిహిత మార్గంలో నేను ప్రవర్తిల్లుదు నంటే ఆ వేదము లన్నియు నీ మహిమలే. లోకము లోనివారిని జూచి వారివలె నడతు నన్నచో లోకము లన్నియు నీ మాయచే ఆవరింపబడినట్టివే మనసును జయించి నిశ్చలంగా ఉందా మనుకుంటే అనుమనసులోని కోరిక లన్నీ నీ మాయచేత పుట్టినవే శరీరాన్ని ఇంద్రియాలను చక్కగా లోగట్టు కుందా మంటే అవికూడ నీ మహిమవల్ల ఏర్పడేవే ఈ పనులకై ఇక్కడక్కడ తిరగడ మెందుకు? దగ్గరలో చెరు వుండగా చెలమలకై అలమట ఎందుకు? అనగా శ్రీనివాసుడు చెరువు, ఇతరులు చెలమ లని అభిప్రాయము. ఓ శౌరీ! నీ దివ్యచరణాలే శర ణంటిని ఇక నిరుపయోగమైన ఆలోచనలు ఎందుకు? వ్యర్థ మని భావము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మొదలుండఁ గొనలకు | 84 | 468 | 1 | 312 |

## 83

అవ కొండలరాయని మహిమాదులు అనిర్వాచ్యము లనుచున్నాడు

సీ. ఆకాశ మింతింత యని పల్కఁ రాదంట
నుడువంగ రాదంట కడలిలోఁతు
గణియింప రాదంట కడఁగి భూరేణువుల్
శ్రీశ! నీ మహిమలు చెప్ప వశమె?
వెలయ కాలము గంటు వేయంగ రాదంట
కట్ట రాదఁట మూటగాఁగ గాలి
కలయ నల్దిక్కుల కడ గానరా దంట
జలజాక్ష! నీ రూపుఁ దెలియఁ దరమె?

గీ. గెలువ రాదంట నీమాయ, కిట్టి మనసుఁ
జిక్కఁబట్టగ రాదంట, చేరి నిన్నుఁ
గొలువఁగా శక్యమే? భక్తకోటి కెల్ల
నీ శరణ మొక్కటే గతి నిగమవేద్య!

ఆకాశ మీపాటిదని, సముద్రములోతు ఇంతమాత్రమని చెప్ప శక్యము కాదంటారు ధరణిలోని అణువులను గూడ లెక్కపెట్ట సాధ్యము కాదంటారు మరి ఓ రమాప్రియా! పైవాటిని సృజించిన నీ మహిమలు చెప్ప శక్య మగునా? కాదని భావం కాలానికి గంటు వేయుటకు, గాలిని మూటగట్టుటకు, దిక్కుల అంతములను చూచుటకు వీలుకా దంటారు వీనికి కారణమైన నీ రూపం చూడ తరమా? కాదనుట నీ మాయను జయించుట, మనస్సును నిగ్రహించుట అసాధ్యమని వాడుక కనుక నీదగ్గఱ చేరి సేవించుట సాధ్యమా? కాదని తాత్పర్యము ఓ వేదవేద్యా! పైకారణములవల్ల భక్తుల కెల్ల నీశరణాగతియే గతి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎంత శోధించి చూచివా | 155 | 282 | 2 | 175 |

# 84

అవ భక్తితో భగవంతుని నమ్మితేనే మోక్షం నమ్మకుంటే అది వారిపాపం అంటున్నాడు.

సీ. పాపం బులుచి యిత్తు పరమపదం బని
చరమపద్యమునందుఁ జాటినావు
ధరణిలో నీవల్లఁ దప్పు కొంచెములేదు
పరఁగ నమ్మనివారి పాప మింతె
నీపదాలకు నాకు నెయ్యపులం కెయం
చెప్పుడో ద్వయమందు నియ్యకొంటి,
వెంచంగ నీవల్ల నెట్టి దోసము లేదు
నమ్మనివారి పాపమ్ము సుమ్ము
గీ భక్తసులభుండ వంచును బహుపురాణ
ములను వాకుచ్చినాఁడవు తొలుత నీవు
శేషగిరివాస! నీవేమి సేయఁగలవు?
భక్తి నమ్మనివారి పాపమ్ము గాక

ఓ శేషగిరివాసా! నిన్ను ఉపాసించే భక్తుల పాపాలను పోకార్చి పరమ పదం ఇస్తానని నీవు గీతలలో 'సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ। అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః' అని బాహాటంగా చాటినావు గదా ! (దీనినే శ్రీవైష్ణవులు చరమశ్లోకం అంటారు) ఆ నీ ప్రతిజ్ఞను నమ్మనివారి పాపమేగాని నీవల్ల ఏ దోషమూ లేదు. నీ పాదాలకూ, నాకూ స్నేహపూర్వకమైన అనుబంధం ఉన్నదని ఏనాడో ద్వయమంత్రంలో అంగీకరించావు (శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయ నమః' అని శ్రీవైష్ణవసంప్రదాయంలో ఈ రెండుమంత్రాలను ద్వయమంటారు ) ఆ ద్వయమంత్రాన్ని నమ్మనివారి పాపంగాని ఓ ప్రభూ ! చూడగా నీలో ఎట్టిలోపం లేదు. ఆదిలోనే నీవు భక్తులకు సులభంగా చిక్కేవాడనని శ్రీమద్భాగవతం మొదలైన అనేకపురాణాలలో నొక్కివక్కాణించావు భక్తితో నిన్ను నమ్మి సేవించక పాపు లవుతున్నారు. వారి విషయంలో నీవేమి చేయగలవు? వారికి ముక్తిని ప్రసాదించ వన్నమాట.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీవేమి సేతువయ్య | 07 | 487 | 1 | 328 |

# 85

[illegible] అనంతరం వేంకటాచలపతి అండనుండగా ఇక్కడక్కడ వాటికై
[illegible] బాడినాన్నాడు.

క. ఇన్నిట గెలిచితి నయ్యా ! నీ లెంకనై
యీతేనిసేరమ్ము లేల వెదుక ?
నీ నామమే చాలు నిఖిలకాంక్షలొసంగ
నీ ముద్రలే చాలు నెమ్మిఁ బ్రోవ
నీ ప్రసాదమె చాలు నిండోనర్పు నఘమ్ము
నీ తీర్థమే చాలు పూతుఁ జేయ
ఘనుని గావింప నీ కైంకర్యమే చాలుఁ
దిరుమణియే చాలు సరగఁ గావ

గీ. నీదు ధ్యానమ్మె చాలు నిర్నిద్రసుఖముఁ
గూర్ప, నీ యర్చనమె చాలుఁ గొదలు దీర్ప
నేవి యేవో యుపాయమ్ము లేవ నాడ
వేంకటేశ్వర ! నీవుండ వెదక నేల ?

ఓ ప్రభూ ! మనసు మున్నగు వాటిని అన్నిటిని జయించితిని. నీ దాసుడనైతిని ఇవి శారీరకములగు నాతప్పుల వెదకుటేల ? సంయమనంగలవాని శారీరకమైన తప్పులుగూడ ఒప్పులే యనుట అన్నికోరికలు తీర్చడానికి నీ నామమే చాలును ప్రేమతో రక్షించడానికి నీ శంఖచక్రముద్రలే చాలును పాపాలను పోగొట్టి పావించడానికి నీ ప్రసాదమే చాలును పవిత్రుని చెయుటకు నీ తీర్థం సమర్థమైనది నీకు చేసే కైంకర్యం గొప్పవానిని చేయగలదు. తిరుమణిధారణమే మమ్ము రక్షించుటకు తగినది జాగరూకముతోనైన సుఖాల ననుగ్రహించుటకు నీయొక్క ధ్యానమే ప్రభావమైనది నీదుపూజలే కొఱతలనవలను తీర్పగలవు అన్నిటిని తీర్చుటకై నీ వుండగా ఓ ప్రభూ ! ఎక్కడెక్కడివో ఏవేవో ఉపాయాలు వెదకుటెందుకు ?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కేళవదాసినైతి | 194 | 482 | 2 | 326 |

# 86

అవ. చిత్తస్వభావం పోలికలతో పొందికగా వర్ణిస్తున్నాడు

సీ. వశముగాని గజమువంటిది యీ చిత్త
మెసఁగి సారెకు మదియించుఁ గాన
భావింపఁగ రసమ్మువంటిది యీ చిత్త
మవిరతం బల్లలనాడుఁ గాన
వనమునందలిజింకవంటి దీచిత్తమ్ము
పట్టంగఁ బట్టంగ పాఱుఁ గాన
వడిపీచు కరువలివంటిది యీచిత్త
మెల్లెడలం జరియించుఁ గాన

ఆ. పరఁగ సింధుజలధివంటిది యీ చిత్త
మొరసి సర్వ మిందు నుండుఁ గాన
చక్కఁజేయు మయ్య ! స్వామి ! నా చిత్తమ్ము
నిన్ను శరణుసొచ్చి నెగడుఁ గాన.

చిత్తము ఏనుగువంటిది అది మాటిమాటికి మత్తిల్లి లోబడకుండును. మనస్సు సంతతము తామరాకుమీది నీటివలె అల్లలనాడుచుండును అందుకనే అది పాదరసం వంటిది పట్టుకొనబోతే పట్టు తప్పించుకొని పారిపోతుంది కనుకనే ఆ మానసము వనంలో స్వేచ్ఛగా తిరుగాడే జింకవంటిది ఎక్కడికైనా ఉరుకుతుంది. కాబట్టి జోరుగా వీచే గాలిలాంటిది చిత్తం. సమస్తమూ ఈ చిత్తంలో ఇమిడి ఉన్నది కాన ఇది అన్నింటికి ఆకరమైన రత్నాకరం వంటిది అట్టి నాచిత్తమును ఓ వేంకటేశ్వరా ! బాగుపరచ వయ్యా ! అది నిన్ను శరణుపొంది బాగుపడు తుంది తండ్రీ !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| హరి నీవే బుద్ధి చెప్పి | 170 | 305 | 2 | 288 |

# 87

అవ : మనస్సనే ధనమును స్వామి కర్పణచేసి తన్ను మన్నింపుమని వేడు కొంటున్నాడు

సీ మఱతునో తలఁతునో మాటల నేతప్పఁ
గలుగునో, నీదుదాసులను గాంచి
రోషమని యుందునో, యెల్లకర్మఫలమ్ము
లర్పించితిని దోస మరయ కయ్య!
అలతునో సొలతునో అటు భక్తి సేతునో
చేయనో, నైవేద్యమీయకుండ
భుజియింతునో, నేమములు మానితినొ నన్నుఁ
దగవున కీడ్వక దయను గనుము

గీ. నేరనో నేర్తునో సేవ నీకుఁ జేయ
నేఁ శంకించితినొ భజియించు వేళ
దలఁచెడి మనస్సనే స్వామి! ధనము గాఁగ
నీ కొసంగితి నన్ను మన్నింపు మయ్య!

ఓ ప్రభూ : నేను మఱచిపోదునో లేక తలచుకొనుచుందునో, నావలుకులలో ఏమి దోషము దొరలునో, నీదాసులను జూచి నేను ఏమంటానో ఎఱుగను నాచేయు కర్మఫలము నంతయు నీకే ధారపోయుచున్నాను కనుక నాలో నేరము లెంచకుము. నీ భక్తిని చేతునో, చేయనో, అలసి సొలసి పోదునో, నీకు నివేదింపక ఏమేమి భుజించితినో, నియమాలు మఱచిపోతినో తెలియను నన్ను రచ్చ కీడ్వక దయతో చూడుము నీకు సేవచేయుట నే నెఱుగుదునో యెఱుగనో, నిన్ను కీర్తించే సమయంలో నీ మహిమను సందేహించితి నేమో? నిన్ను తలచుకొనే నా మనస్సనే ధనముగా నీ కప్పగించితిని నన్ను మన్నింపుము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇప్పుడే నే నొడఁబడ | 163 | 302 | 2 | 202 |

# 88

అవ తనదోషాలు విశేషాలనీ, దురితాలు దురంతాలనీ- అయినా శరణంటి గనుక గట్టెక్కింపు మని స్వామిని వేడుకొంటున్నాడు

సీ. అవగుణమ్ముల ఫల మనుభవింపఁగ నాకుఁ
జాలవు నరకకూపాలు కోటి,
నీగుణమ్ములఁ జూడ నీకున్న సంపదల్
చాలవు నాకీయ సంతతమ్ము,
ఎల్లనదులలోని యిసుకలు చాలవు
కడఁగి లెక్కింప నాకలుషచయము,
నీవు రక్షించిన జీవుల గణియింపఁ
జాలవు నక్షత్రసముదయములు,
గీ. ఎందు నాసుద్ది మంచముక్రిందనూయి,
కోరి నీ కథ లెన్నంగ కొండ లన్ని,
నిన్నె శరణమ్ము వేఁడితి నన్ను దరికిఁ
జేర్చు భారమ్ము నీయదె శ్రీనివాస!

గరుడాచలేశ్వరా! నా దోషఫలా లనుభవించడానికి కోట్లకొలది నరకకూపాలైనను చాలవు తాను దుర్గుణఖని యని తాత్పర్యము. నీగుణముల నాలోచింపగా నా కొసగి బాగుపఱచుటకు నీకున్న సంపద లన్నీ చాలవు నీ వెంత యిచ్చినను నాకు తృప్తి గలుగ దని భావం నా పాపాలు లెక్కించడానికి అన్నినదులలోని ఇసుక ఇసుమంతేవియు చాలదు తాను పాపపారావార మనుట నీవు రక్షించిన భక్తులను లెక్కించుటకు నక్షత్రాలగుంపు చాలదు స్వామి ఆశ్రితాశేషదాససంత్రాణు డనుట నా కథ ఏపాటిది ? మంచంక్రింది నూయి వంటిది అల్పాల్ప మనుట మఱి నీ చరిత్రలా ! లెక్కపెట్టగా కొండలన్ని ఎక్కు డనుట శ్రీనివాసా! నిన్నే శరణంటిని 'అనన్యా శ్చింతయంతః' అన్నట్టు ఇతరదేవతల నాశ్రయింప నైతిని నిన్నే పరమగతిగా నిశ్వసించిన నన్ను గట్టు (మోక్షము) నకు చేరవేసే భారం నీదే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీకెటు వలసె | 285 | 378 | 3 | 251 |

## 89

ఉః శరణన్న చాలు ఫణిగిరివరుడు భక్తుని పవిత్రునిజేసి కాపాడు ననుచున్నాడు.

సీ. ఏను సల్పని పాప మేది లోకమ్ముల ?
నే చొరంబాఱని నిరయ మేది ?
ఏను పుట్టని యోను లేవి జంతువులందుఁ ?
జవిచూడని పదార్థజాత మేది ?
ఏను పల్కని కల్ల లేవి ? యనాచార
పరతఁ జేయని కర్మపటల మేది ?
నీచులయిండ్లకు నిత్యమ్ము నేఁ జని
యాశ్రయింపని యర్థ మేది ?

గీ. నే నొనర్పని యపరాధనిచయ మేది ?
యింత యజ్ఞాని, దుశ్శీలు, నింతపాపి
శరణనిన మాత్రమున నన్నుఁ బరమకరుణఁ
బావనునిఁ జేసి కాచితి ఫణిగిరీశ!

ఓ ప్రభూ! నేను చేయనిపాపము లోకములలో ఏ మున్నది ? అన్నిపాపాలు చేసి వాడ ననుట నే ననుభవించని నరక మేమున్నది ? అన్నినరకములు అనుభవించితి ననుట. ప్రాణికోటియందు నే నేజాతిలో పుట్టలేదు ? క్రిమికీటకాది జన్మలు ఎత్తి పొందితి ననుట నేను రుచిచూడని పదార్థము లేమున్నవి ? జిహ్వాచాపల్యముతో పలుకూళ్ళు కుడిచితి ననుట నేను పలుకని అసత్యములేవి ? అన్నిరకములఅబద్ధము లాడితి ననుట అచారవిహీనుడనై నే చేయని చెడ్డపను లేవి ? ఎన్నో పాడుపనులు చేసితి ననుట పేరాసతో ఎల్లప్పుడు హీనులగడపల్లో నిలిచి నేను పిచ్చిమెత్తని వస్తు పేమున్నది ? దురాశతో దుష్టులను జేరి యాచించితి ననుట నేను చెయని తప్పిదము లేమున్నవి ? అన్ని తప్పులు చేసితి ననుట. ఇంతగా తెలివిలేనివాడు, దుర్మార్గుడు, పాపి అగు నన్ను శరణన్నమాత్రాన అతిదయతో పవిత్రుని జేసి రక్షించితివి ప్రభూ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| రుచులు నేనిటు గొనని వేడవి | 270 | 405 | 3 | 273 |

# 90

అవ : నరకాదులు త న్నేవగించుకొని తోసిపుచ్చినను తాను వాటిని వదల కున్నా
వని చెప్పుచున్నాడు.

సీ. నరకమ్ము నను రోసి నరలోకమున వీడె
నిరయమ్ము నను రోసి నేనె వీడ,
పరఁగ యోనులు రోసి బట్టబయటఁ ద్రోసె
జారిడి యోనుల నేనె చొరక మాన,
పాపమ్ము రోసి ప్రపంచమందున నెట్టె
పట్టక మాన పాపమ్ము నేనె;
దేహమ్ము రోసి నన్ దివియందు వదలెను
నే నట్లు రోయక నేను వదల,

గీ. విడిచిన మగండు మామ తా విడువనట్లు
మాయ నను వీడినం గాని మగుడ నేనె
తగులుచుండుదు మదిలోనఁ దలఁప కేను
నిన్ను వదలిన వదలవు నన్ను స్వామి.

వ న్నేవగించుకొని నరకం నరలోకంలోనికి నెట్టినసూ నేనేమో దుర్గతిని ఏవగించుకుంటూ కూడ విడువకున్నాను స్త్రీలగుహ్యాంగములు నన్ను బయలున పడద్రోసినవి (ప్రసవించినవి) మరునగా నేను ఆయోనులలోనే ప్రవేశించక మానను అనగా జన్మకారణములైన కర్మలనే ఆచరించుచున్నా ననుట పాపమే రోసి నన్నుపట్టి ప్రపంచములోనికి నెట్టినప్పటికి నేను పట్టువదలక పాపాలుచేయు చునే యున్నాను పాపములకు గూడ రోయింపు కలుగజేయువా డత్యంతపాపియని, పాపాలుచేస్తే వాటిఫలం అనుభవించడానికి మళ్ళీ ప్రపంచంలోనికి ప్రవేశింప వలె నని భావం ఆయువు తీరగా దేహం నన్ను చీయని ఆకాశం (బయలు) లో వదలి వేసింది ఆ విధంగా నేను దేహముపై రోతలేక ఆ దేహమును వదలను అనగా దేహాభిమానం ఉండ రాదని, అహంకార మమకారాలు పునః దేహప్రాప్తికి కారణా లని గూఢార్థము. మాయ నన్ను వదలినను నేను దానిని వదలను 'మగడు విడటమి వలదనుకొన్నను మామ వలదనుకొనడు' అన్న నానుడి యున్నదిగదా ! ఓ దేవా ! మనసులోనైనను తలపక నిన్ను నేను విడిచిపెట్టినను నీవు నన్ను విడువకుందువు

| సంకీర్తన | రేకు | సంఖ్య | పుట | సంపు |
|---|---|---|---|---|
| మగఁడు విడిచినా | 193 | 476 | 2 | 321 |

# 91

అవ । వృషభాద్రీశుని అపార్థకృతదివ్యాయుధాలే భక్తజనులకిష్టాలు పాపాలు పోగొట్టు నట్టివని వివరిస్తున్నాడు.

సీ. ఆపదలను బాపి యంబరీషుని బ్రోచె
నిహతారిచక్రమ్ము నీదుచక్ర,
మంబరమ్మున వెల్గు నాధ్రువు నజ్ఞాన
మాదటఁ దొలఁగించె నీదుశంఖు,
పంచి జరాసంధు బలమెల్ల నుగ్గాడి
మధుర రక్షించె నీ మహిత గదయు;
కనకకశిపుఁ ద్రుంచి కాచెఁ బ్రహ్లాదుని
నిగనిగమెఱసెడి నీదుకత్తి,

గీ. చంపి దశకంధరున్ విభీషణుని మనిచె
శ్రితజనోద్ధరణమ్ము నీ చేతివిల్లు,
దురితములు వాపి వేంకటగిరినివాస!
నన్నుఁ గాపాడె నేఁడు నీనామపఠన.

ఓ స్వామీ! శత్రుసమూహాన్ని చంపే నీ చేతిచక్రం అంబరీషుని ఆపదలు పోగొట్టి కాపాడినది శత్రువులను చంపునట్టిది గనుక చక్రం ఆపదలు సులభముగా పోగొట్ట గలదని సాభిప్రాయం నీ శంఖం ఎక్కడో ఆకసంలో మినుకు మినుకులాడే ఆ ధ్రువుని అజ్ఞానం తొలగించినది శంఖం తెలుపగుటచే నల్లని అజ్ఞానమును రూపుమాపి వెలుగువంటి సుజ్ఞానమును ప్రసాదించిన దనుట సాభిప్రాయం పూజనీయమైన గదాయుధం జరాసంధుని సేనలను నుగ్గుచేసి మధురానగరమును కాపాడినది నిగనిగలాడే నీ కత్తి హిరణ్యకశిపుని చంపి భక్తుడైన ప్రహ్లాదుని రక్షించింది భక్తజనుల నుద్ధరించే నీచేతిలోని విల్లు పదితలలవాణ్ణి పరిమార్చి ప్రపన్నుడైన విభీషణుని పరిరక్షించినది. ఈనాడు నీనామజపము నా పాపాలను పారద్రోలి నన్ను కాపాడినది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు. | పుట |
|---|---|---|---|---|
| మాదురితములు వాపి | 275 | 434 | 8 | 202 |

## 92

అవ భక్తుడు బాగుపడుటకు శ్రీహరి కరుణామయహృదయమే కారణము కాని వాని ఆశ్రమధర్మాలు కారణం కావనుచున్నాడు.

సీ. నీ మాయ లివిగాక నీరజనాభుఁడ!
నామది నిజమని నమ్ము టెట్లు?
అల యనుష్ఠానమ్ము లరిగె నేడకుఁ? జను
బాలు బాలుండనై గ్రోలునాఁడు?
చాలి నేనే బ్రహ్మచారి నయినమీఁద
వలనుగ నెందుండి వచ్చె నయ్య?
నే ననుదినమును నిదురవోయెడి వేళ
నిత్యకర్మము లెందు నెలవుకొనియె?

గీ. అవల మేల్కాంచి సంసారి నయినయప్పు
డంటుకొనె నట్లు? సన్న్యాసి నైనయంత
ధర్మకర్మమ్ము లెచటికిఁ దరలె? నీకు
మనసువచ్చినఁ బ్రోతువు మాట లేల?

అర్భకుడనై చనుగుడిచే వేళ నా నియమనిష్ఠలు ఎక్కడికి పోయినవి తెలియ దనుట అప్పుడు నియమాదులు శూన్యము లని భావము. అ బిడ్డడగు నేనే వయసు వాడనై బ్రహ్మచారిని కాగా ఆ నియమాలు నిష్ఠలు మరల ఎక్కడనుండి ఊడి వడ్డవి? ఆచారాలు జీవిని అంటిపెట్టుకొని ఉండేవి కావని సారాంశము. నిత్యము లగు కర్మలు (విధులు) నిద్రపోవుదశలో లేవు కదా! అవి అప్పు డెచ్చటికి పోయి నవి? మేల్కాంచి నేను సంసారములో దూరగనే అవి ఎట్లా వచ్చి అంటుకొను చున్నవి? ఒకదశలో నుండి ఒకదశలో లేనివి అముఖ్యము లని అభిప్రాయము ఇది తురీయమైన సన్న్యాసాశ్రమంలో నున్న నాడు ధర్మకర్మాలు ఆచరించ నక్కఱలే దంటారు కదా! మఱి ఆ యాశ్రమంలో అవి ఎక్కడకు పంచేసినవి? పద్మం బొడ్డునగల ఓ మహావిష్ణూ! ఇవన్నీ నీమాయ నామనస్సు వీటిని నమ్మటం లేదు స్వామీ! నీకు మనసొప్పితే రక్షించెదవు వ్యర్థమైన పలుమాట లెందుకు?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీ మాయ లింతేకాక | 280 | 463 | 3 | 311 |

## 93

ఓ మాయా దాటరానిది, దానిని దాపునకు రానీయకు మని శ్రీశుని వేడు కొంటున్నాడు

సీ. నారదుగర్వ మణంచి నాతి నొనర్చి
నిసువులఁ గనఁజేసె నీదుమాయ
నీమాయ గడవంగ నే నెంతవాఁడ? నా
చెంతకు రాకుండఁ జేయవయ్య!
నినునోయ యిది యెంతపని యన్న ఖగరాజు
నిక్కును హరియించె నీదుమాయ
నీమాయఁ బాయంగ నే నెంతవాఁడను?
సరసకు రాకుండఁ దునుమ వయ్య!
గీ. ఏలికవు మాయకున్ స్వతంత్రుఁడవు దలఁప
నేను నీవాఁడ నన్నుఁగావ నీవు దక్క
మారు దైవతములు లేరు మారజనక!
నిను శరణుఁజొచ్చితిన్ బాపు నీదుమాయ!

మన్మథునిగన్న ఓ మహావిష్ణూ! నారదుని గర్వమణచడానికై అతనిని ఆడు దానినిచేసి బిడ్డలు గనజేసినది నీమాయ. గరుత్మంతుడు నిన్ను మోయుట ఎంతపని అని గర్వింపగా నీమాయ అతనిగర్వాన్ని అణచివేసినది. నారదగరుడులే నీమాయచే లొంగగా మాబోటివారము ఏపాటివారము? కనుక నీవే మాయను నా వద్దకు చేరనీయక తఱిమివేయుము. నీవు మాయకు ప్రభుడవు. (అనగా మాయ భగవంతునికి లొంగియుండు ననుట) నీవు ఇతరులకు లొంగనివాడవు. నేను నీ దాసుడను. నన్ను కాపాడుటకు నీవుదప్ప వేఱుదైవతములు లేరు. నిన్ను శరణు పొందితిని. ఆనీమాయను తొలగింపుము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| రాధాక్షి మరలించ | 188 | 447 | 2 | 301 |

## 94

అవ భగవంతుడు సత్యస్వరూపుడు అతనిని తెలియుట కష్టము, ఇతరము లన్నియు మాయయని సిద్ధాంతీకరించు చున్నాడు.

సీ. నిజము తెలియరాదు నీమాయ కల్లగా
దింతకీ వొక్కడవే నిజమ్ము,
చచ్చెడి లోకమాయ చచ్చిపుట్టుట మాయ
మచ్చుమేపులసిరు లెచ్చు మాయ,
వచ్చెడి లోకమాయ వచ్చిపోవుట మాయ
యింతకీ వొక్కడవే నిజమ్ము,
పొద్దు పొడుపు మాయ పొద్దు గుంకుట మాయ
నిదుర మేల్కొంటయు నింగుమాయ
మోదించు టొకమాయ ఖేదించు టొకమాయ
యింతకీ వొక్కడవే నిజమ్ము,

ఆ. కూడు టొక్కమాయ కూడి పాయుట మాయ
యేమి నేర్చితయ్య ! వృషగిరీశ !
శరణుజొచ్చినాడ దరుమగొట్టుము మాయ
యింతకీ వొకండవే నిజమ్ము

ఓవృషాద్రిపతీ ! నీవు ముక్కాలములం దుండువాడవు. అయితే సత్యస్వరూపుడవైన నిన్ను తెలియజాలరు. నీమాయయు నిజమే చచ్చుటయు పుట్టుటయు మాయయే. జీవునకు చావుపుట్టుకలు లేవనుట సంసారములోనికి లాంగదీసుకునే అభిరుచులు గొప్పమాయ సర్వసంపదలు వచ్చుటయు కొంతకాలముండి పోవుటయు కూడ మాయయే సూర్యోదయాస్తమయాలు, నిద్ర మేల్కొనుటయు మ యయే ఏకాంతభర్తుడు వీనిని లెక్కింప డనుట సంతోషము, దుఃఖము ఇవి మాయాకల్పితములే పరమభాగవతుల కివి యుండవనుట దారపుత్రాదులకలయిక, ఎడబాటు- ఇవియు మాయాచేష్టితములే ఓ ప్రభూ ! ఇట్టి మాయను ప్రయోగించడం ఎక్కడ నేర్చినావు ? నేను నీశరణుజొచ్చినాను మాయను నానుండి తరిమి వేయుము నీవు ఒకడవే నిజము (అనగా భగవంతుడు త్రికాలాబాధ్యుడు, నిత్యసత్య స్వరూపు డనుట)

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీమాయ కల్లగాదు | 100 | 458 | 2 | 309 |

# 95

ఉప: అన్నివిధములైన పాపాలను అణచివేయునది నీభక్తియే యని స్వామిని
ప్రార్థించుచున్నాడు.

సీ. సకలశాంతికరము సర్వేశ ! నీభక్తి
మాకు లభించెను మనువు నదియె,
మనసులో పాపముల్ మఱియెన్ని యున్నను
నినుఁ దలంచిన యంత నీఱుగాదె ?
కనుఁగొన్న పాపముల్ కడలేనివైనను
ఘను నిన్నుఁ జూచిన కరఁగుఁ దొలఁగు
చేతులతో నంటి చేసినపాపముల్
నీకు మ్రొక్కంగ నన్నియును బాయు,

గీ. చెంది నీకథలను విన్న చెవులనంటు
పాపములు చను, దేహసంబంధిపాప
చయము నీ ముద్రలం దాల్ప సమసిపోవు,
నెట్టిపాపమ్ములు ప్రపత్తి నట్టె వీఁగు

సర్వవిభుడవైన శ్రియఃపతీ ! అంతటా అన్నివిధాల శాంతిని ప్రసాదించే నీభక్తి మాకు దొరికింది. అదే మమ్ము కాపాడుతుంది. మానసికంగా చేసిన పాపము లెన్నియైనను నిన్ను స్మరించినంతనే భస్మము లగును. చక్షురింద్రియముచే ఆపాదించబడిన పాపం ఎంత అంతులేనిదైనా ఘనుని నిన్ను దర్శించినంతమాత్రాన మాయ మగును. కర్మేంద్రియాలలో ఒకటైన చేతితో చేసిన కలుషాలు ఆ చేతులతోనే నీకు మ్రొక్కితే నిలువున నశించిపోతాయి. నీకథలువినే శ్రోత్రేంద్రియం తాలూకు పాపాలు పారిపోతాయి. శరీరసంబంధంవల్ల కలిగిన దురితాలు నీ ముద్రలను ధరించడంవల్ల మాసిపోతాయి. ఎంతెంతలు పాపాలైనా నీప్రపత్తి ఎల్ల అట్టే వీడిపోతాయి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సకలశాంతికరము | 286 | 377 | 3 | 254 |

# 96

అవ తైంకర్యాదులు చేయకున్నను శరణుచొచ్చుటే శ్రేయస్సాధన మను చున్నాడు

సీ. నీవు చేసినచేత నీసె చేకొనుచుండగా
        నీసొమ్ము నీకీయ నే నెవండ ?
    ఆలు బిడ్డలని యిటు తనవునికి
        వారి నప్పనసేయవలె నటయ్య ?
    పున్నెమ్ము గావించి పొరిఁ బోర నేను నీ
        కిచ్చుటకుఁ నవ్వు వచ్చెనయ్య!
    కడుపునఁ బుట్టిన కొడుకు తండ్రికిని నీ
        నాఁడు నంచును దెల్పవలె నటయ్య!
    లంకె నాలోనున్న లక్ష్మీశ! నే నీకు
        బంట నంచును జెప్పవలె నటయ్య!

గీ. దర్పణమ్మున తననీడ తానె చూచి
    పలుతడవు బూరక భ్రమింపవలె నటయ్య!
    ఉజ్జ్వలమ్ముగ నాత్మలో నున్న నిన్నుఁ
    గోరఁగ శరణంటి పూజింపవలె నటయ్య.

ఓ స్వామీ! భార్య సంతానం అని వారిని భర్తకు అప్పగింపవలెనా ? అక్కఱ లేదనుట. అటువే నీ సంకల్పముతో నాకిచ్చిన సంపదను నీ కర్పించడం నీసొమ్ము నీవు గ్రహించుటే కాని నాసొమ్ము నీకు నే నిచ్చుటకాదుగదా! కడుపున బుట్టిన కొడుకు తండ్రికి నీవాడను నేను అని తెలుపవలెనా ? అక్కఱ లెదు అనగా నీ అనుగ్రహంచేత నే చేసిన పుణ్యాలను నీ కర్పించడానికి నాకే నవ్వు వచ్చుచున్నది. ఓ లక్ష్మీనాథా! నాకును నీకును తగులముండగా నేను నీ బంటువని చెప్పుకొనుట ఏల ? అక్కఱ లేదనుట. అద్దములో తననీడ తాను చూచియు భ్రమించి తిరుగవలెనా, అక్కఱ లేదనుట. జీవుడు తనపై దేవుడు నీపై యుండగా సేవ్యసేవకభావం సిద్ధమైన దన్నమాట. జాజ్వల్యమానంగా నా ఆత్మలో వెలుగుతున్న నిన్ను శరణన్నాను. ఇక నీకు వేరేపూజలు చేయవలెనా ? అక్కఱ లేదనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీవే చేసిన చేత | 198 | 444 | 2 | 209 |

## 97

భా: విరాట్స్వరూపుని వేంకటనాథుని పూజించుట సకలదేవతలను పూజించుటే అనుచున్నాడు

సీ. సచర చరంబు విశ్వమున కాధారమౌ
నిన్నెఱుంగుటయ యన్నిటి నెఱుఁగు
బ్రహ్మ రుద్రులును దిక్పాలుర్మను వసు
గరుడోరగాదిత్య ఖచర సిద్ధ
సాధ్య విద్యాధర చారణ గంధర్వ
యక్ష రక్షస్సంఘ మప్సరసలు
గగనమ్ము గ్రహతారకలు సాగరమ్ములు
నదనదీ శైల వనమ్ము లవని

గీ. తలఁప శ్రుతులు విశ్వేదేవతలు పితరులు
నెలకొనుటఁ జేసి నీయంద నిన్నుఁ గొలువ
నిఖిలతృప్తి ఘటిల్లును నిగమవినుత!
యెంచ శ్రీవైష్ణవుల కెల్ల నిదియ మతము.

ఓ ప్రభూ! స్థావరజంగమాత్మకమైన ప్రపంచమునకు ఆధారంగా ఉండే నిన్ను తెలియుట సకలమును తెలియుటే అగును. బ్రహ్మరుద్రులు, అష్టదిక్పాలకులు, మనువులు, వసువులు, గరుడులు, ఉరగులు ఆదిత్యులు, ఖేచరులు, సిద్ధులు సాధ్యులు, విద్యాధరులు, చారణులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, అప్సరలు, ఆకాశము, సూర్యాదినవగ్రహాలు, అశ్విన్యాదినక్షత్రాలు, సప్తసముద్రాలు, నదములు, నదులు, పర్వతాలు, వనాలు, భూమి, వేదాలు, విశ్వేదేవతలు, పితృదేవతలు నీలోనే ఉన్నారు. నిన్నొక్కని పూజించితే అందరినీ పూజించినట్లే వేదాలలో కీర్తింపబడిన ఓ శ్రీహరీ! ఆలోచింపగా శ్రీవైష్ణవుల కెల్లరికి ఇదియే ఇష్టమైనది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీ వొక్కఁడవే సర్వాధారము | 239 | 221 | 3 | 140 |

# 98

అవ. భగవంతుడు ప్రాణులకు అకారణబంధువని ఉగ్గడిస్తున్నాడు.

సీ. నీకు సాజమ్మిది నాకు సాజమ్మిది
యవ్యాజబాంధవుం డగుదు వీవు,
నే నిన్నుఁ దలఁచిన నెఱి మఱచిన నంత
రాత్ముండవై యుండ కవలఁ బోవు,
పూజించినను నిన్నుఁ బూజింప కుండిన
లోకేశ్వరుండవు గాక పోవు,
నిను ఒగ్గఱిన దూరమున నున్నఁ గడుపులో
నిడుకొని కాపాడ కుడుగఁ బోవు,

గీ. నీకు మ్రొక్కినఁ గాని మానినను గాని
విడువ, వడిగిన నేమియు నడుగకున్న
నిడకపోవు, నా భక్తి నీ కేమి బ్రీతి ?
నాపనులతోడ నీ కేమి ? నాగశయన !

శేషుడు పాన్పుగా గల హరీ ! నేను నిన్ను విస్మరించినా స్మరించినా నీ వేమో నాలో అంతరాత్ముడవుగా నుండక తొలగిపోవు. నిన్ను పూజించినా, పూజింప కున్నా నీవు లోకాలకు ప్రభుడవు కాకపోవు నిన్ను సమీపించినా, సమీపించకున్నా నన్ను కడుపులో దాచుకొని కాపాడక పోవు నీకు నమస్కరించినా నమస్కరింపక పోయినా నన్ను నీవు వదలిపెట్టవు యాచించినా, యాచించకున్నా నీవియ్యక మానవు నాభక్తియా నీకు గొప్ప ? కాదనుట నాచర్యలతో నీకేమి అక్కఱ ? లేదనుట నీవు జీవులకు నిష్కారణబాంధవుడ వగుటచే నన్ను కాపాడుట నీకు సహజ గుణము. పామరుడను గనుక స్మరణాస్మరణలు, పూజనాపూజనములు, ఆశ్రయానాశ్రయములు, నమస్కారతిరస్కారములు, అర్థితానర్థితలు నాకు సహజగుణములు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీకుసహజ మిది | 207 | 387 | 3 | 201 |

# 99

తా. భ్రాంతి విభ్రాంతులతో మిశ్రితమైన జ్ఞానంవల్ల ఏమీ తోచదు. ఓ స్వామీ! నిన్ను శరణంటిని అన్నివిధాల కాపాడుమయ్యా అని ప్రార్థించుచున్నాడు

సీ. చలువయు వేడియు సకలసంసారమ్ము
తోలఁకు సౌఖ్య మ్మింత దుఃఖ మింత,
పాపపుణ్యమ్ముల ఫలములే యివి కల్పి
భుజియించి నట్లుంగు పులుసు తీపి,
పవలు రేయి విధమ్ము బహుజన్మమరణముల్
తగ మేను పొడసూపు తానె తొలఁగు,
పగిలించు నొకవేళ నలఁగించు నొకవేళ
నొగరు కారపు వీక్ష్య మగుచు నెంతొ,

గీ. గరిమ నిహపరములవలెఁ గల్గి నిజము
మఱిని భ్రాంతియు విభ్రాంతి మలయుచుండగ,
శరణుఁ జొచ్చితి వేంకటాచలనివాస!
బహువిధమ్ముల నన్నుఁ గాపాడ వయ్య!

సంసారం సుఖదుఃఖమిశ్రితం అందులో చలువవంటి సుఖం కొంత, వేడి వంటి దుఃఖం కొంత పుణ్యపాపఫలములే ఈ సుఖదుఃఖాలు పులుపు తీపి పదార్థాలు తినేటప్పుడు కొంతప్రీతి కొంత అప్రీతి కలుగునట్లుగానే ఉంటుంది ఈ సుఖదుఃఖానుభవం కూడ రేయింబవళ్ళవిధంగా జననమరణాలు ఒకదానివెంట మరొకటి వస్తూ పోతూ ఉండేవే జన్మరాగా దేహం తనంతట తానే అగపడుతుంది. మరణం రాగా నశిస్తుంది ఒగరు కారం కలిగిన వేదెమువిధముగా ఈ శరీరం ఒకరికి వ్విస్తుంది ఇంకొకరికి నలగింప చేస్తుంది ఇహ పరాల్లా, పరమనిజమైన భ్రాంతి లయథార్థజ్ఞానం, యథార్థజ్ఞానం ఈ రెండూ నాయందులో పెనగులాడు తున్నవి ఫణిరాజగిరిరాజా! నీవే శరణన్నాను. సకలవిధాల నన్ను కాపాడు తండ్రీ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నారాయణాచ్యుత | 184 | 423 | 2 | 285 |

# 100

అవ ఆత్మ అవినాశి షడ్భావవికారదూరమైనదను తత్త్వమును వివరించుచున్నది.

సీ జగమున కియ్యని సహజమ్ములే గాక
 వెగటుచేతలు నాకు వేఱు గలవె ?
కర్మము సేయించు కాఁపురమ్మే గాక
 నేరుపునేరముల్ వేఱు గలవె ?
పంచభూతముల స్వభావ మింతియు గాక
 నాకు వేఱుగ జననములు గలవె ?
కొంచక పనిగొను గుణము లింతే గాక
 నా కన్యపాపపుణ్యములు గలవె ?
గీ తలఁపఁ గౌమారయౌవనాదుల విధమ్మె
 గాక వేఱువికారముల్ గలవె నాకు ?
 ఆత్మ కోఁగాము లున్నవా ? అంజనాద్రి
 వాస ! నీ కల్పిత మ్మింతె- దాసుఁ బ్రోవు.

లోకములో అందరికీ అన్నికష్మలు— మంచిచెడుపనులు చెయడం సహజం నాకు కొరమాలిన పను లంటూ వేరే కలవా? లేవనుట నేరిమి నేరము వేరే ఉన్నవా? సంసారమే పురికొల్పగా తెలిసియో తెలియకయో జీవుడు కర్మ లాచరిస్తుంటాడు పంచభూతముల స్వభావమేగాని అందుకు భిన్నముగా నాకు పుట్టుక లున్నవా? లేవనీ, పృథివ్యాదిపంచభూతములతో శరీరం కలిగినదనీ భావము జంతకుండ గుణములే నాచే పనులు చేయించుచున్నవే గాని నాకు వేరుగా పుణ్యపాపము లున్నవా? లేవనుట ఆలోచింపగా శారీరకమైన బాల్యాదివికారములవిధమేగాని ఇతరముగా నాలో వైకృత్య మున్నదా? ఆత్మ వికారరహిత మన్నమాట ఆత్మకు మంచిచెడ్డలు (ఉత్పత్తి వినాశములు) కలవా? లేవనుట అంజనగిరిపై నివసించే గోవిందుడా! ఇవన్నియు నీచే కల్పితములె నీదాసుని నన్ను కాపాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చిత్తగించవే దేవ | 238 | 209 | 3 | 140 |

## 101

[illegible] వందుకొని ఏమటిక అతనిని సేవించుచున్నానని
[illegible]

ప. [illegible]ంచుకొని నీఘనసన్నిధానము
నిన్నుపమ్మలు సేయుచున్నవాఁడ
[illegible] సేయక నన్ను గట్టివా యనక నీ
[illegible]త్మఁడవు గాన నాలకింపు,
[illegible]చి నీమూర్తి నా సొమ్ముగఁ జేకొని
నాలోన ధ్యాన మొనర్తు నిన్ను,
[illegible]క నాకేమి వియ్యం బనక యెల్ల
యుండుంగు నీవు నాయందు నుండు,

చ. [illegible] నీ కొలువు గడియించుకొని పరాకు
[illegible]వాని నీ సేవ చేయుచున్నాను నేను,
[illegible]గిరినాథ ! యిది యేటి సలిగ యనక
యిలను సర్వేశ్వరుఁడవు వన్నెల గదవె !

శ్రీశైలనివాసా ! శ్రీనివాసా ! నీఘనసన్నిధానమును కల్పించుకొని విజ్ఞాప[illegible]లు కావించుకొనుచున్నాను నన్ను త్రోసిపుచ్చక, తుంటరి యనక సర్వాత్మకు[illegible] ఆలింపుము. నీరూపమును దర్శించి దానిని నాసొత్తుగా చేసికొని ధ్యానిం[illegible] నాకు ఏమిసంబంధ మని తలంపక అంతట నుండే నీవు నాలోన [illegible]ము ఆశపడి నీ కొలువు సంపాదించుకొని పరాకులేక నిన్ను సేవించు[illegible]ను. ఓ స్వామీ ! ఇటెక్కడి చుట్టరికమని యెంచక సర్వేశ్వరా ! వన్నెలరా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| [illegible] వరాలుసేయక | 161 | 295 | 2 | 197 |

# 102

అవ దేహేంద్రియాలకూ, మనస్సంకల్పాలకు అవినాభావసంబంధం వీటిన్నిటిని వేఱుచెయ్యాలి అని దేవుని వేడుచున్నాడు.

సీ. తనువున నుదయముం గనిన యింద్రియములు
పోనిఁగి యెచ్చోటికిఁ బోవునయ్య!
పెనఁగుచు జననిచెంతనుగాక బిడ్డలు
జగతి నే చెంకికిఁ జనెద రయ్య!
పొదుగుచు మనమునఁ బొడమిన కోరిక
లదన నే తావున కరుగు నయ్య!
ఒడుగుచు జలములనుండు మత్స్యమ్ములు
పదపడి యే గతిఁ బాయునయ్య!
గీ. ఈ తగవు దీర్చవలె నీవె, యెంచ వీని
కొక్క టొకటికి లంకె, యే ముగ్గడింతు,
నహినగాధీశ! నీవు నా యాత్మయందుఁ
గలిగితివి నా కిఁ కెక్కడి కలుష మయ్య!

లోకంలో బిడ్డలు తల్లివద్దనే పెనగులాడు తుంటారుగాని తల్లిని వదలి ఎక్కడికి పోగలరు ? పోరనుట. అటులే ఈ శరీరములో పుట్టిన ఇంద్రియాలు బలహీనాలై ఎక్కడికి పోవును 1 ఎక్కడికిని పోవనుట శరీరమునకు, ఇంద్రియాలకు గల ఆధారాధేయభావం బలవత్తరమని తాత్పర్యం నీళ్ళలో నివసించే చేపలు ఏ విధంగా నీళ్ళను వదలిపెట్టి పోగలవు ? పోలేవనుట. ఆమాదిరే మనస్సును క్రిమ్ముకొని పుట్టిన కోరికలు సమయంలో దానిని వదలి ఎచ్చటికి పోవును ? ఎక్కడికిని పోవనుట ఇక్కడకూడ ఆధారాధేయసంబంధమే చింతింపగా వీని కొండొంటికి విడదీయరాని సంబంధం. ఓ శేషాద్రినాథా! నే నేమి చెప్పను. నీవు నాలో నున్నావు. ఇక నాకు పాప మెక్కడిది ? లేదని భావము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దేవ యీతగవు | 80 | 485 | 1 | 201 |

# 103

అవ అంజనాద్రీశుని అడగు లాశ్రయించినవారు తప్పక ముక్తు లగుదు రను
భావ్మైడ

సీ. నిను నెన్ను భావించుకొనని నేరమిగాక
పరిసరించు రవికాంతి భానుఁ డగునె ?
జలధిలోపలి మీను జలధియౌనే ? జలా
శ్రయమైన జంతుమాత్రంబు కాక
నీలోన నెలకొన్న నేను నీవాడనే ?
నీ రూపదీప్తి బొమ్మ నిక్క మింతె
రాజు చెంగటి బంటు రాజౌనె ? నిన్గొల్చి
రాజ నీ సరిగద్దె నుండఁ గలనె ?

గీ. ముత్తెపుఁజిప్పల జలంబు మున్నిటివలె
నగు నా ? ముత్తెములె యౌను నొప్పుఁగాక
అంజనగిరీశ! నీ శరణాగతులము
ముక్తులముగాక ప్రాకృతవ్యక్తుల మటె ?

ఓ అంజనాచలేశ్వరా! నీ వెవరో నే నెవరో తెలుసుకోలేని అజ్ఞానమేగాని నిజముగా వ్యాపించె సూర్యకాంతి సూర్యు డగునా ? కాదని తాత్పర్యము. నేను ద్రంలో తిరిగే చేప సముద్రాన్ని ఆశ్రయించి ఉండే జంతువే అగునుగాని ఆచేప సముద్ర మగునా ? కాదని భావము. ఓ స్వామీ! నీలోనుండే నేను నీ ఆధారముతో మెలగే బొమ్మను మాత్రమే ఇది వాస్తవము అంతేగాని నేను నీవాడనా ? కానేరనని భావము. ప్రభువుసమీపములో నుండే సేవకుడు ప్రభు వగునా? కాడుగదా! నిన్ను సేవిస్తూ నీతోపాటు గద్దె నెక్కి కూర్చొగలనా? కూర్చొనలేనని ఎఱుగునది. ముత్తెపుచిప్పలో పడిన వానచినుకు ముత్యమై ప్రకాశిస్తుందేకాని మున్నటివలె నీటిబొట్టుగా నిలిచియుండదా? ఉండదనుట. ఆ రీతిగనే స్వామీ! నిన్ను శరణుపొందిన మేము ముక్తుల మగుదుమేగాని పామరులమై యుందుమా ? ఉండమని అభిప్రాయం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నిన్నూ నెన్నూ నెంచుకోని | 184 | 190 | 2 | 93 |

# 104

అవ ప్రాణులకు మాయ తల్లి, భగవంతుడు తండ్రి గాన తప్పులు సైరించి పాలించు మని స్వామిని కోరుచున్నాడు.

సీ దైవమా! గతి నీవె తప్పులు గొనకుము
కరుణతోఁ జేకొని కావు మమ్ము
నీ మాయ మాతల్లి నీవు మా తండ్రివి
తలపోయ మీకు బిడ్డలము మేము;
ఒగి దినభోగమ్ము లూరెడి చనుబాలు
మా నడతలె ముద్దు లౌను మీకు,
పశుపక్షి మృగములు పరఁగ తోఁబుట్టువుల్
పోలింపఁ దనువు లుయ్యాలతొట్లు,
పొరలు సంసారమ్ము బొమ్మరిండ్లాటలు
నెగడు మా యజ్ఞత నీకు నవ్వు,

గీ. పుట్టుకయు చావు దాఁగిలిమూఁత లగును
బహుసమారంభములు మాదు బాలలీల,
లో రమానాథ! మావంటివారి కెల్ల
నీదుమన్ననలాలనల్ నీదు సేవ

ఓ దైవమా! లక్ష్మీనాయకా! మాకు నీవే గతి మాలో తప్పులు పట్టవద్దు దయతో మమ్ము స్వీకరించి మన్నించు నీవు సృజించిన మాయ మాతల్లి నీవు మా తండ్రివి ఆలోచింపగా మే మందఱము మీకు బిడ్డలము ప్రతిదినం మే మనుభవించే సుఖాలు ఆ ప్రకృతిమాతకు (మాయకు) ఉత్పత్తి అయ్యే స్తన్యమే మా చేష్టలకు మీరు ముసిపోతుంటారు పశువులు, పక్షులు, మృగాలు- ఇవన్నీ మా తోడబుట్టువులు దేహములు జీవులమైన మాకు ఉయ్యాలతొట్లవంటివి మేము పొరలాడే ఈ సంసారాలు మా బొమ్మరిండ్ల ఆటలవంటివి అనగా ఈ రెండూ శాశ్వతాలు కావనుట మా తెలివితక్కువతనానికి నీవు నవ్వుకుంటావు జననమరణాలు జీవులమైన మాకు దాగుడుమూతలు అనగా పర్యాయంగా ఒకదానివెంట మరొకటి కల్గుచుండు ననుట అనేకములైన ఎత్తుగడలతో కూడిన మా చిలిపిచేష్టలే మా బాల్యక్రీడలు మావంటివారలు నీకు చేసే కైంకర్యమే నీ మన్ననలాలనలకు పాత్రమైనది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దైవమ నీవే గతి | 90 | 446 | 1 | 298 |

# 105

అవ స్వతంత్రుడైన, సహజవత్సలుడైన శ్రీనివాసునిభక్తిని పెంపొందింప మని వేడుకొనుచున్నాడు.

సీ ఎంత నీ మనసున నెట్టుండె నట్టులే
యంతయుఁ జేయు మా కదియ చాలు
నంతకంటెను నెక్కు డడిగిన నటమీఁదఁ
జేయఁబోయెదవె మా చెప్పినట్టు ?
కడఁకమై మునుపు సంకల్పించి నట్టులే
నడపు మతిస్వతంత్రుఁడవు నీవు
అమ్మరో ! అట్లు కాదన్న మాదుతలంపు
సాగనిచ్చెద వంటే సమ్మతించి ?

ఆ పుడమియందు మమ్ముఁ బుట్టించి నట్టులే
విమలభక్తి మాకుఁ బెనచ వయ్య !
మంచితనము నీవు మానఁబోయెదవె ? నే
నేమొ పదరుచుందు వృషగిరీశ !

ఓ వృషశైలపతీ ! నీమనసునసున్న విధంగా మమ్మనుగ్రహించు. మా కదే చాలు అంతకంటే ఎక్కువగా అడిగితే మేము చెప్పినట్లు చేయుదువా ! కర్మానుగుణంగానే ఫలం వుండును గాని కోరినంతరాదని భావం ఓవ్రభూ ! నీవు స్వతంత్రుడవు మొదట నీ వనుకొన్నట్లే మమ్ము నడపుము.- మాపురాకృతానికి భిన్నంగా మేము కోరితే నీవు సమ్మతింపవు మాకోర్కెలు సాగనీయవు నేలపై మమ్ము పుట్టించావు ఆ విధంగానే మాలో అకలంకభక్తిని అభివృద్ధి నొందించు నే నేమేమో వదరుతుంటాను. నీవు మంచితనాన్ని మానవుగదా !

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| స్వతంత్రుఁడవు నీవు | 373 | 188 | 11-1భా | 92 |

# 106

అవ: జీవునికి పుట్టువు లనంతములు, కామినీకాంచనములభ్రమ ఎక్కువ ఓ ప్రభూ! నీ వెట్టకేలకు కరుణించి రక్షింపు మని శ్రీనివాసుని ప్రార్థిస్తున్నాడు.

సీ. ఎదుటి దే మేనియు నింతలో వాంఛించు
    నవి లభింపక యున్న నలమటించు
హర్షించు చేకూరినంతలో నీర్వంక
    తుంగ తీరాయెఁ జెప్పంగ ఐనను
ఎక్కడి కేనియు నేగు నెఱుంగక
    యట దుర్లభం బైన నారటించు
నిక్కపు సౌఖ్యంబు దక్కిన రొంపినా
    టిన కంబ మాయె వాకొనంగఁ దనువు

గీ. ఎందు కేనియు నొడఁబడు నిట్టి జీవి
పై దలికి పైఁడికిని చాల భ్రాంతి నొందు,
అంజనగిరీశ! కరుణించ వయ్య! ఊట
చెలమ లాయెఁ గదయ్య! పుట్టులనివంబు.

జీవి పరులసొత్తు దేనినైనా సరే చూచినంతనే తనకు కావలెనని కోరు కుంటాడు అవి చేజిక్కకపోతే బాధపడుతాడు చిక్కితే అప్పుడే సంతోషిస్తాడు చూడగా ఈ మనస్సు నీటివంక తుంగ చందమైనది శరీరం ఆశతో పోరానిచోట్ల కైనా ప్రయాణిస్తుంది. అక్కడ తన కోరిక తీరకపోతే, ఆరాటపడుతుంది ఆలో చించగా ఈ శరీరముయొక్కస్థితి బురదలో పాతిన కంబము చందమైనది. అనగా అస్థిరమైనది ఎప్పు డేవైపు ఒరుగునో తెలియ దనట. ఈ విధముగా జీవి ఎంత హైన్యమునకైన దిగజారిపోతాడు ఇతడు స్త్రీలపైన, బంగారముపైన భ్రాంతి కల్గి ఉంటాడు. ఊరే చెలమలాగా పుట్టుకలు అవిచ్ఛిన్నంగా సివమాడుతుంటాయి ఓ అంజనాద్రీశా! ఇట్టిజీవుని కరుణించు, కాపాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పీచనైన నావల్ల | 371 | 122 | 11-1భా | 82 |

# 107

అవ తన్ను నిర్మలుని గావించి చక్కదిద్దుకొనుమని స్వామిని వేడుకొనుచున్నాడు.

సీ. మంచివాఁడ నయిన మఱి జ్ఞాన మెసఁగదా
 కడమ యిం కేమేమి కలదొ గాని
సుకృతనేని విరక్తి చొప్పడదా కాన
 రాని దెంతటి దోషరాశి గలదొ
చక్కనిదేని నా స్వాంతమ్ము తోఁపవా
 చేసిన యఘమెంత చెంత గలదొ
అధికారినేని రాదా మోక్ష మెదురుగా
 భోగానుభవ మిట్లు సాఁగఁ గాక
గీ. పావనంబేని నా మేను సేవ గొనవె
యెట్టు లున్నదొ నీ చిత్త మెఱుఁగఁ గాక
అక్కటా! నేను నిర్మలుం డగుట యెపుడొ
చక్కదిద్దుకొనంగదే స్వామి! నన్ను.

నేను మంచివాడనే అయితే మఱి నా జ్ఞానం అభివృద్ధి చెందదా? అసా ఒప్పులు జ్ఞానశూన్యు లనట కానీ చూదాం ఇంకా ఏమేమి కొఱవలు నాలో నున్నవో! నేను పుణ్యవంతుడ నయితే వైరాగ్యం కలుగదా? వైరాగ్యం కలుగ లేదన్న పుణ్యవంతుడనై యుండవలె ననుట నాకన్నుల కగపడకుండ ఎంత పాపపుంజ మున్నదో? నా చిత్తం స్వచ్ఛమైన దయితే నీవు ప్రత్యక్షం రావా? నీవు ప్రత్యక్షం కాలేదు గనుక నా చిత్తం పరిశుద్ధమైనది కా దనుట చేసిన పాపాలు నాలో ఎన్ని వున్నవో! మోక్షానికి అర్హుడ నయితే అదే ఎదురెక్కి రాదా? మోక్షం తానుగా చేరనందున తా నింకా తదధికారి కాలేదనుట ఇహభోగానుభవం ఇట్లా సాగుతున్నదిగదా! ఇహసౌఖ్యలాలసులు మోక్షాధికారులు కాజాల రనుట నా దేహం యోగ్యమైన దయితే ఓ స్వామీ! నా సేవలు గైకొనవా? నా సేవలు [illegible] గాన నా శరీర మందుట అనర్హ మని భావము నీ మనసు ఎఱుకెక్కినపై ఏది మున్నదో! అయ్యయో! నేను పరిశుద్ధుడ నయ్యే దెన్నటికో! నన్ను నీవే మంచిమార్గములో నడిపించవలెను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అక్కటా నే నిర్మలుడ | 140 | 175 | 2 | 117 |

# 108

అవ భగవంతుడు కర్త కాగా మూఢుడు తానే కర్తనని భావించ ననుచున్నాడు.

సీ. ఆత్మలో నెలకొనిష్టియన్ని యుపాయముల్
చింతింపఁగా నీవె చేతనునకుఁ
గర్వంబునన్ నేనె కర్త నందును పనుల్
చెప్పంగఁ బూనెద సిగ్గువిడిచి
తను విట్లు నీ విచ్చి తగుభాగ్య మీవయై
యనువుగ జీవుల నట్టు లేల
తనియక నేనొరుల్ దాత లనుచుఁ బోయి
వేడంగఁ దొడఁగెద వెఱ్ఱి నగుచు

గీ. శేషగిరినుండి సేవలు స్వీకరించి
వరకరుణ నీవు గన కన్నవారి నెల్ల
చెల్లఁగో! చుట్టము లటంచుఁ జేరఁ జనెద
అందియున్ నిన్నుఁ దెలియని యజ్ఞుఁ డగుదు.

చైతన్యంగల జీవికి ఆలోచింపగా ఆత్మలో వెలిగే నీవే అన్ని ఉపాయములు నేను కర్తనని గర్వంతో సిగ్గులేక ఇతరులకు ఆజ్ఞ లిస్తుంటాను జన్మ లిచ్చి, వారి కర్మానుగుణముగా భాగ్య మిచ్చి తగురీతిలో జీవులను గాపాడుతున్నావు నీ విచ్చిన భాగ్యంతో తృప్తిపడక పెట్టేవారనై ఇతరులు దాతలని పెక్కువారిని యాచిస్తున్నాను ఓ స్వామీ! నీవు శేషాద్రిపై నుంటూ మా ఊడిగ మందుకొంటూ కనికరంతో కాపాడుతుండగా కనబడినవారి నెల్లా చుట్టా లనుకొని చేర బోతున్నాను నిన్ను తెలిసియూ తెలియనట్టి అజ్ఞానిని నేను

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందుకుగా నాయెటుగమి | 363 | 76 | 11-1భా | 51 |

## 109

ఉ: భ్రమలో పడి శ్రీనివాసుని సేవించక కాలం వ్యర్థముగా గడపితి మని వాపోవుచున్నాడు.

సీ. అమ్మేది నిజసుఖం బరయంగలేక పా
మరపుచాయలకె భ్రమపడినాము,
మనసున పాల్గ్రోవి మదియించియున్నట్లు
ఎగిచి గిల్గింతకు నవ్వినట్లు
ఎనసి సంసృతిసుఖం బిది నిజమ్మని యిందు
తుంగాడినారము తనివి నొంది,
బొమ్మలాట నిజమని చూచి మెచ్చినయట్లు
వడి సివమాడి దేవ రయినట్లు
కెరలి యీ జనియందుఁ గ్రిందుమీఁదెఱుఁగక
భోగంపుటుయ్యాల లూఁగినాము,

ఆ. కందు లిసుకగుళ్ళు గట్టి యాడినయట్లు
వెట్టివాఁడు గంతు వేసినట్లు
శేషగిరినివాస! చేరి నిన్ గొలువక
కాల మూరకిట్లు గడిపినాము.

ఉత్తమమైన పరసుఖాన్ని తెలియజాలక అజ్ఞానమువల్ల ఐహికసుఖాలనే కోరినాము. క్షీరపానంచేసి మదించినట్లుగా, గిలిగింతలకు నవ్వినట్లుగా ఈ సంసారసుఖం శాశ్వత మనుకొని తృప్తి చెందుచు తడబాటు నొందితిమి. బొమ్మలాటలోని బొమ్మలను చూచి నిజ మనుకొని మెచ్చినట్లు, దేవత ఆవేశించినప్పుడు సివమాడుచు తానే ఆదేవతఅయినట్లు ఈసంసారంలో మంచిచెడులు గుర్తింపక భోగాలనే ఉయ్యాలలో ఊగినాము. బిడ్డలు ఇసుకతో గుళ్ళు గట్టి ఆనందించినట్లు, వెట్టివాడు వ్యర్థంగా గంతువేసినట్లు ఈసంసారం శాశ్వతమని నమ్మి ఓశేషాద్రినాథా! నిన్ను సేవింపక ఈ విధంగా వ్యర్థంగా కాలం గడిపినాము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అమ్మేది నిజసుఖ | 106 | 37 | 2 | 25 |

# 110

అవ: కలికాలంలో కలిగే కష్టాల ప్రస్తావించి వాటినుండి తన్ను కాపాడు మను చున్నాడు

సీ. అజ్ఞాన మను ఘోర మరుదెంచె వేవేగ
వెడలంగఁ దఱిమి మా వెఱపు దీర్పు,
పాపపుపసరము బందెలు మేయంగ
పొలివోయె పుణ్యంపుపొలముపంట,
శ్రీపతికిఁ నీకు చేతులు సాచెద
మేపున మమ్ము నీడేర్చవయ్య!
ఇలఁ గలియుగ మను నెండలు గాయంగ
ప్రకటధర్మతటాక మింకె,
నీకృపామృతవారినిధిఁ జేరినారము
తెలిసి మాదప్పిక దీర్పవయ్య!

గీ. కామ మనియెడి పడమటిగాడ్పు విసర
పావనయినయట్టి యెఱుకలు పుట మెగసెను,
నీశరణుఁ జొచ్చితిమి వేంకటేశ! మమ్ము
కరుణఁ జేపట్టి చల్లఁగాఁ గావు మయ్య!

అజ్ఞానమనే కలుపు ఎచ్చినదది ఓ వేంకటేశ్వరా! అతిత్వరగా దానిని పెళ్ళదోలి మా భయం తొలగించు పాపమనే దొంగగొడ్డు పుణ్యమనే చేనిపంటను మేసిపోగా ఆ పుణ్యమంతా పొలివోయింది అనగా పాపం పెరిగి పుణ్యం నశించిం దనుట నీకు చేతులెత్తి మొక్కుతున్నాము ఈ కష్టసమయములో ఓ శ్రీపతీ మమ్ము వర్ధిల్ల జేయుము ఇప్పుడు భూమిపై కలియుగమనే ఎండలు కాయడంవల్ల, ప్రసిద్ధధర్మమనే చెరువు ఇంకిపోయింది కనుక నీ కారుణ్యమనే అమృతసాగర మును ఆశ్రయించినాము మా దప్పిక తప్పక తీర్చుము అనగా ధర్మమును మాలో నెలకొల్పు మనుట కామమనే పడమటిగాలులు జోరుగా వీచడంవల్ల మా పవిత్రము లైన జ్ఞానములు ఎటుమారిపోయినవి అజ్ఞానుల మగు మేము నీ శరణుజొచ్చి తిమి దయతో మమ్ము నీదరిజేర్చుకొని చల్లగా కాపాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కడు సజ్ఞానపు కరవు | 204 | 19 | 3 | 13 |

# 111

అవ। ఈశ్వరేచ్ఛ నతిక్రమించి మోక్షమునకు గూడ పాటుపడుట అపరాధ మను చున్నాడు

సీ. ధరణిలో మమ్మెల్ల పుట్టింప ద్రోహమా
  పరమునకై మేము పాటువడుట
సిరుల నేలెడివాఁడు చెప్పినట్టులు గాక
  వేఱుగ బంట్లు కావింపఁ దగునె ?
పంచేంద్రియమ్ముల పంపుపెట్టఁగ నీవు
  నేము దండించుట నేరముగద ?
వడ్డింపఁగాఁ గన్నవారలు బిడ్డకుఁ
  దగునె కంచము కాలఁదన్ని నైవ
ఆ. కాఁపురమ్ము మెడకుఁ గట్టితి నాకు, వె
  నరుట తప్పుగాదె ? తిరుమలయ్య !
నీ వొసంగ నేను జీవుఁడ నెదురాడఁ
  దగునటయ్య ! దోష మగుఁ గదయ్య !

నీవు మమ్ములను ఈ లోకంలో పుట్టించగా నీ యాజ్ఞ నతిక్రమించి పరానికై ఏవో పాట్లుపడుట ద్రోహమే యగును. సంపద లిచ్చి పాలించు ప్రభువు చెప్పినచొప్పునగాక సేవకు లితరవిధంగా వ్యవహరించుట తగునా ? తగ దనుట. శ్రీనివాసుడు ఏలినవాడు అతడు ప్రసాదించిన సిరియే ఇహము దీనిని కాదని పరమునకై ప్రయత్నించుట ద్రోహమనియు, ఇహము ననుభవించుటయే ధర్మమనియు భావము ఓ ప్రభూ ! నీవే మా పంచేంద్రియాలకు ఆజ్ఞ లిచ్చుచుండగా వాటిని నీవు, చెప్పినట్లు పనిచేయనీక దండించుట నేరమేగదా ! కన్నతలిదండ్రులు బిడ్డల మేలుగోరి రుచిరపదార్థాలు వడ్డింపగా వలదని కంచం కాలదన్ని పోరాదు గదా ! భగవంతుడు కన్నవాడు. బిడ్డలైన జీవుల విషయానుభవానికి ఇంద్రియాల నిచ్చినాడు ఇంద్రియాలను విషయాలపైకి పోనీయక అడ్డుట కంచమును కాల దన్నుట వంటిది ఓ స్వామీ ! ఈ కాపురాన్ని నీవే నా మెడకు జుట్టినావు నీ వను గ్రహించిన సంసారానికి వేసటచెందుట తప్పుగదా ! సంసారములో సార మెఱిగి ప్రవర్తించవలె ననుట తిరుమలయ్యా ! నీ విచ్చినదానికి జీవుడైన నేను ఎదురాడ నగునా ! అట్లా ఎదురుతిరగడం తప్పిదముగదా ! పరతంత్రుడైన జీవుడు ఎంత యత్నించియూ ఏమీ సాధించలేడనియూ, శౌరిని శరణుజొచ్చి పడియుండుటే తర ణోపాయ మనియూ తాత్పర్యము.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు. | పుట |
|---|---|---|---|---|
| కావించనేరనె తి | 204 | 20 | 8 | 14 |

# 112

అవ : హీనుడయినా, అపరాధియైనా ముద్రలుధరించి శరణాగతు డయితే - ఉత్త
అధికుడూ పవిత్రుడూ అనుచున్నాడు

సీ. రాజు పెండ్లాడిన దేజాతి దైనను
పూజితయై మేలు పొందినట్లు
లే నెంత కులగుణ హీనుండనైన ని
న్నతిభక్తి గొలిచి యున్నతుండ నైతి
ముద్దుటుంగరము వేళ్ల మొగి దాలిచి ప్రధాని
యుండగ నచే మొక్కు లందినట్లు
నీదివ్యముద్రల నే మోచి భుజముల
పేరిలనిజగములో బెద్దనైతి

గీ. తల్లిదండ్రులు గలవాడు తప్పుసేసి
యేడ్చి తప్పించుకొన్నట్లు వృషగిరీశ!
నీమరుగు జొచ్చి కారుణ్యనీరధి వగు
నిన్ను నుతియించి గెలిచితి నిక్కవముగ.

రాజు పెండ్లాడిన స్త్రీ నీచజాతికి చెందినదైనా గౌరవం, మేలు పొందిన చందంగా నేను ఎంతో హీనకులంవాడనైనా నిన్ను దృఢభక్తితో కొలవడంవల్ల గొప్పవాడ నైతిని. ప్రధానమంత్రియైనవాడు ముద్ర కుపయోగించు రాజగారి ముద్దుటుంగరాన్ని వ్రేలధరించినపుడు సర్వజనానికి వంద్యుడగు రీతిగా నేను నీ దివ్యముద్రలు ధరించుటచే వదరుబోతునైనను లోకంలో గొప్పవాడ నయితిని అల్ప అమ్మ కల బిడ్డడు తప్పుచేసినా ఏడుపు అనే సాధనంతో తప్పించుకుంటాడు. అనగా బిడ్డ డపరాధియై ఇతరులు దండింపబోగా ఏడ్చును ఆ యేడ్పువిని తల్లిదండ్రులు అర్భకునిపక్షం వహించి దండనము నివారింతురు ఆ విధంగానే ఓ వృషశైలనిలయా! నే నెన్నో అపరాధాలుచేసి దండార్హుడనై యున్నాను దయాసముద్రుడవైన నీ శరణు వేడితిని; కొనియాడితిని తల్లిదండ్రులవంటి నీవు నా పక్షం వహించి, తప్పులను ఒప్పులుగా సరిదిద్దితివి కనుకనే నేను నిజంగా గెలిచినాను

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నన్నెంచ బనిలేదు | 278 | 449 | 3 | 302 |

# 113

ఆప భగవంతునిలీలలు అచింత్యములనీ అవాఙ్మానసగోచరము లనీ ఆశ్చర్య పడుచున్నాడు

సీ. బహుకుటుంబివి నీవు బ్రదుకంగ నెరవేదొ
 వెఱఁగయ్యె నిందుకే విహగగమన!
పుట్టెడి జంతువుల్ భువనముల్ నిండె, నీ
 భువనముల్ నీగర్భమునను నిండె
నిట్టె యిందఱఁగాచు నిత్యమైన విధమేదొ?
 నీవు కాపురముండు తా వదేదొ?
చినిచిన్ని వేల్పుల చేతలకున్ ముద్దు,
 లివిచూచి సంతసా లెడఁద నిండె
వీరల మన్నించి విహరించు విధమేదొ
 ఉన్నచింతలు దీఱి యుండు టెపుడొ
గీ. సంపదలు నిండె లక్ష్మి నీసకియ గాన
నామె వక్షఃస్థలిన్ గొలు వమరియుండె
దొంతముగ వీని భోగించు ప్రొద్దికేదొ
చేరి దాసుల మేము భజించుచుంత.

పక్షియగు గరుత్మంతుడు వాహనముగాగల్గిన ఓ స్వామీ! జగత్తులన్నీ నీ కుటుంబములే, కనుక నీవు బహుకుటుంబివి ఇంత బలగంతో నీవు మనగల్గటకు మార్గ మేమో! ఈ పరిస్థితిని చూస్తుంటే విస్మ కల్గుతున్నది పుట్టే ప్రాణులవల్ల ఈ జగాలు నిండిపోతున్నవి ఆ లోకము లన్నీ నీ కడుపులో నిండిఉన్నవి ఓదా! ఈ విధంగా ఇందఱిని ఏ ఉపాయంతో అపాయం లేకుండా కాపాడుతున్నావో! అసలు నీవు కాపురముండే తావేదో? అంతుపట్టడం లేదుగదా! నీకు లోబడిన లంతంతమాత్రపు చిల్లరదేవతలపనులకు నీవు ముద్దు లాలికిస్తుంటావు వారిచేతల వల్ల నీకు కలిగే ఆనందం నీ డెందంలో నిండకొంటుంది వీరిని ఆదరిస్తూ నీవు మెలగేవిధానం ఎలాంటిదోగదా! నీ పీ బృహత్సంసారజంజాలంనుంచి బయటపడి నిశ్చింతుడవై ఉండే సమయ మెప్పుడోగదా! లక్ష్మీదేవి నీ చెలి కాబట్టి నీకు సంపదలు సమృద్ధిగా ఉన్నవి ఆ లక్ష్మియే నీ వక్షఃస్థలంపై కొలువుదీరియున్నది ఆవంక దాసులం మేము నందులేకుండా సేవిస్తున్నాము మఱి ఆ సంపదలన్ని లసుపుగా నీవు అనుభవించడానికి నీకు సమయం ఎక్కడున్నదో, ఎప్పుడున్నదో తెలియదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| బహుకుటుంబివి నీవు | 272 | 4'8 | 8 | 280 |

# 114

అవ : శ్రీనివాసుడు సర్వాంతర్యామి. మనలోనే ఉన్నాడు, ఆయననే భావించి సేవించ వలెగాని గర్వాడంబరాలు నిరర్థకము లనుచున్నాడు

సీ. నిను లోన నిడుకొని నిజ మేకొ యననేల ?
పెన్నగలుగ నేయి వెదుక నేల ?
చేత దీపముపట్టి నూతిలోఁ బడనేల ?
కలుగ నీదాస్యంబు కర్మ మేల ?
చాల ధనముగల్గి సంతఁ దిరియ నేల ?
నానాజపము లేల ? నామముండ
కాలువఁ బొగడంగ నేల నేఱు గుడిచి ?
పరచింత లేల నీ పరయుచుండ ?

గీ. ఆకసముఁ జూడ త్రోదోవ్ప్రు లాపనేల ?
అన్నిటఁ నీవు నెలకొన నడుగ నేల ?
ఇందఱును వేంకటేశ ! నీ వేలుచుండ
నిన్ను గొలువనగాక నీల్గ నిక్కు లేల ?

ఏడుకొండలరాయా ! నిన్ను నా హృదయంలోనే ఉంచుకొని ఉన్నాడా లేదా ఏది నిజమని తలచుట వెన్న చేతనిడుకొని నేతికై వెదకుటవలె అవివేకము. నీ దాస్యం లభించికూడా జన్మకారణములైన కర్మల నాచరించుటచేత దీపం ఉండికూడా బావిలోపడ్డ చంద మగునుగదా ! సకలకర్మత్యాగ మొనర్చి దాస్యంచేసేవాడు సులభముగా ముక్తుడగు ననుట ఎక్కువ ధనం ఉండగా సంతలో తిరిగివెళ్ళడం లోభితవాన్ని తెలుపుతుంది అటులే తరించడా కి నీ నామజప ముండగా ఇతరప్రలు పలుమంత్రజపా లెందుకు ? వ్యర్థ మనుట నీవు అన్ని విధముల కాపాడేవాడవై ఉండగా నిన్ను కాదని ఇతరదేవతలచింతనలు ఏటినీరుద్రావి పిల్ల కాలువను పొగడుటవంటిది అనగా నీవు మహానదివలె ఆశ్రితులతృష్ణను తీర్చువాడవని, ఇతరదేవతలు పిల్ల కాలువలవలె తృష్ణను పోగొట్టలేరని భావము ఒకరినొకరు నెట్టుకొనక సుఖంగా సులభంగా ఆకాశాన్ని చూడవచ్చు అటులే అంతట నిండియుండే నిన్నుగూర్చి ఇతరుల నడుగ నక్కఱలేదు. అనగా శ్రీశు డెక్కడున్నాడని ఎవరినీ అడుగ పనిలేదు నీవు అంతట నున్నావుగనుక ఎక్కడైనా దేనియందైనా నిన్ను చూడ నగు ననుట స్థావరజంగమాత్మక నికిలవిశ్వమును నీవు లాలించి పాలించు చుండగా నిన్ను సేవింపక వ్యర్థపుగర్వాటోపము లెందుకు .

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నిష్ఠుఁడ వచ్యుతుఁడవు | 272 | 413 | 3 | 278 |

## 115

అవ : శ్రీవేంకటేశ్వరాలయములోని శ్రీరామచంద్రదేవుని ప్రశంసించుచున్నాడు

సీ. ఘనదశరథునకుఁ గౌసల్యకున్ గోరి
జనన మందిన రామచంద్రదేవ!
తనరి తాటకఁ జంపి కౌశికుజన్నంబు
చక్కఁ గాచిన రామచంద్రదేవ!
అవనిజఁ బెండ్లాడి యభయ మందఱ కిచ్చి
శరధి గట్టిన రామచంద్రదేవ!
పీఁచ రావణుఁ జంపి సాకేతనగరమ్ము
సరవి నేలిన రామచంద్రదేవ!

గీ. మంగపతి వేంకటేశ్వరు మందిరమున
జానుమీఱెడు శ్రీరామచంద్రదేవ!
భరత లక్ష్మణ శత్రుఘ్న పవనపుత్ర
సన్నుతుల నొప్పు రఘురామ! శరణు శరణు.

మహనీయుడైన దశరథునకు కౌసల్యకు లోకరక్షణార్థమై అవతరించినవాడు, కోపముతో తాటకి యను రక్కసిని జంపి, కుశికపుత్రుడైన విశ్వామిత్రుని యాగం కాపాడినవాడు, సీతను పెండ్లాడి సుగ్రీవవిభీషణాదులకు అభయప్రదానముచేసి సముద్రములో సేతువు నిర్మించినవాడు, పరాక్రమంతో రావణాసురుని సంహరించి అయోధ్యానగరం చేరుకొని చక్కగా రాజ్యపాలనం చేసినవాడు, అలమేలుమంగకు ఇష్టుడు ప్రియుడై ఆనందనిలయంలో భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు, హనుమంతుడు వీరి పొగడ్త లందుకుంటూ, అతిశయసౌందర్యముతో ఒప్పియున్న ఓ రఘురామా! నీకు శరణు శరణు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శరణు శరణు రామచంద్ర | 287 | 505 | 3 | 339 |

# 116

అవ : తన ఆరాధన అతిస్వల్పమే అయినప్పటికిని కాపాడు మని స్వామిని వేడుకొనుచున్నాడు

సీ. పట్టి పుణ్యమునకు నడి నన్ను రక్షించి
పురుషార్థపరుఁడవై పొదలు మయ్య !
అగణితమ్ములు నిన్నుఁ బొగడెడు ప్రామిన్కు-
లెలమి నిన్నొగడ నే నెంతవాఁడ ?
పటుభక్తిఁ బూజింత్రు పరమర్షు లెందఱో
యిటు నినుఁ బూజింప నెంతవాఁడ ?
శరణుఁజొచ్చెడు జంతుచయ మనంతము నీకు
నెవ్వరిఁ బోలుదు నిందులోన ?
సొరిది నిన్గొలిచెడు సుర లసంఖ్యాకులు
నేను గొల్చెడుపని నీకు నెంత ?

గీ. కాలకర్మమ్ములు గణింప వీలుగాదు
అందులోపల నణుమాత్రి మగుదు నేను,
తాలిమి వృషాద్రిపతి ! దయాధర్మబుద్ధిఁ
బాలనము సేయవే ! పలు పలుకు లేల ?

ఓ ప్రభూ ! తెకతేరకు త్వరగా నన్ను కాపాడి పురుషార్థమును పొంది చల్లగా వర్ధిల్లు అనంతాలు వేదాలు నిన్ను పొగడుచుండగా ఆ పనికి నే నెంతవాఁడను ! పరమఋషు లెందరో పరమభక్తితో నిన్ను పూజించుచుండగా అట్టి నీపూజకు నేనేపాటివాఁడను ? సకలప్రాణులు నిన్ను శరణాగతి పొందుచుండగా అందులో నే నెవరికి దీటగుదును ? ఎందరో బృందారకులు నిన్ను సేవించుచుండగా నా కైంకర్యం నీ కెంతమాత్రం ? కాలమునూ కర్మమునూ లెక్కకట్టడం కష్టం దానిలో నేను అణువంతయే అగుదును ఓ వృషాద్రినాథా ! ఓర్పుతో, దయాధర్మ బుద్ధితో నన్ను రక్షింపవా ? రక్షింతు వనుట ఇక వనితెమాలినమాటలు ఎందుకు ? అక్కర లేదనుట

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పుణ్యమున నన్నుఁగాచి | 258 | 337 | 3 | 227 |

# 117

అవ. [illegible] ప్రాణికోటికి చేసే మహోపకారం ప్రశంసించుచున్నాడు

సీ. [illegible] గతిగను జీవు స్వాతంత్ర్యమా ? నీదు
దయమీఁద మాదు చేఁతల ? ముకుంద !
[illegible] నీగుదాసులు నరకంపువాకిలి
మూసిరి, వైకుంఠపురవరమ్ము
వా[illegible] [illegible]చిరి, పాపముల్ నుగ్గుగ
నులిచి తూర్పెత్తిరి, వెలివఁబోము-
[illegible] రజ్ఞానమ్ము వరద ! నీదాసులు
చూపిరి నిను మాకు సులువుగాను
[illegible] భక్తిని చేపసల్ నీమీఁద
జపతిపశికర్మముల్ సలుపఁబోము

తే. [illegible] నీధర్మమునకు ఓ తిరుమలేశ !
[illegible]దమందు మ మ్మద్దినారు,
నీకు దాసులు పొందిట్లు నీకు మాకుఁ
[illegible], రుద్యోగములు వేఱె కోరఁబోము.

శరణాగతిపొందినమీఁదట జీవునికి మరల స్వాతంత్ర్యమా ! తగ దనుట
[illegible] నీ అనుగ్రహం కల్గినమీదట మేము చేయవలసిన పను లున్నవా ? తే
[illegible] నీభక్తులు నరకంవాకిళ్ళు మూసివేసి వైకుంఠనగరంవాకిళ్ళు తెఱచిరి పాప
[illegible] [illegible]గా నలిపి తూర్పారబట్టిరి అనగా పాపములను పాఱదోలి రనుట
[illegible] [illegible] [illegible] ఓ వరివర్రిదాశా ! నీదాసులు అజ్ఞానమును పోకార్చినారు
[illegible] [illegible]గా నిన్ను మాకు చూపిరి రాత్రింబవళ్ళు మాకు నీమీద భక్తిని
[illegible]గారు భక్తి వినా నిరుపయోగములైన తపోజపాదికర్మములు మే మిక
[illegible] [illegible]మలయ్యా ! నీదాసులు వైష్ణవధర్మమునకు మమ్ము మళ్ళించి తఱుగు
లని [illegible]లో మమ్ము ముంచెత్తినారు నీదాసులు ఈవిధంగా నీకూ మాకు
[illegible] [illegible]నారు నీదాస్యం తప్ప వేరుకార్యాలు మేము కోరము.

| [illegible]కీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| [illegible] [illegible] మీఁదట | 264 | 388 | 3 | 248 |

# 118

అవ శరీర మనే పట్టణమును భగవదధీనం చేసిననే అది సఫల మగు ననుచున్నాడు.

సీ. పర దేశిపట్నాన ప్రబలిరి పదుగురు
వరి చెడ నూదర బలసినట్లు
అలసత నూ రేలునతఁ డూరకుండంగ
నాథు లైనట్లుగ నడిమివారు
దేహా యజ్ఞత తన్నుఁ దెలియ నేరకయుండ
రట్టుగ దొంగలరాజ్య మాయె
ఒడలు శుష్కింపంగ నబ్బిన జబ్బు సౌ
ఖ్యమునకు నెడమీక యలఁచినట్లు
జ్ఞానమ్ము గలిదప్ప ఘనమైన పురిచెడి
కారడ వెదిగిన కరణి యయ్యె,

గీ. అధికుఁ డదిగని ధూర్తుల నదిమి వైచి
మొదలికర్తఁ బాలించుచొప్పున వృషాద్రి
వాస! నా దేహనగరి నీ వసముగాఁగ
వెన్నునకుఁ బంట్లు వచ్చిన విధము నయ్యె.

ఫలితము నిచ్చే వరిపైరు పాడైపోగా ఆ స్థానంలో పనికిరాలిన ఊదర ప్రబలిపోతుంది. ఆ మాదిరి భగవంతునికి వశంకానిచో ఆ శరీరం పరదేశంలోని పట్టణ మవుతుంది. అప్పు డందులో జ్ఞానకర్మేంద్రియాలు పదిన్ని ప్రబల మవు తాయి అనగా ఇంద్రియాలు తమవిషయాలలో నిమగ్న మగు నసుట గ్రామాన్ని ఏలే పెద్ద మొద్దుగా పడియుంటే నడమంత్రపువా రంతా ప్రభువులై కూర్చుంటారు అవిధంగానే జీవు డజ్ఞానంతో తన్ను దాను తెలియనేరనివాడైతే కామాదులనే (అరిషడ్వర్గము) దొంగలు ఈ శరీరమనే పట్నంలో రాజ్య మేలుతారు దేహంలో బల ముడిగితే రోగాలు బలపడి క్రుంగదీసినవిధంగా తెలివి దారితప్పితే పుణ్యార్జిత మైన ఈ మానవశరీరం అనే పట్టణం పాడుపడి కారడవి అనే అహంకార మమ కారాలు బలిసిపోతాయి నగరపాలకుడు పాడైన పట్టణస్థితిని గమనించి దుండగుల నణచి చక్కగా పాలించువిధంగా ఓ వృషభాద్రివాసా! శ్రీనివాసా! నాదేహ మనే నగరి నీ యధీన మైతే, అది వెన్నులోని గింజలు పండినట్లు సఫలత పొందుతుంది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పరదేశిపట్నమున | 12 | 72 | 1 | 49 |

# 119

ఉ. ఎన్నో తప్పు లొనర్చి ఒకసారి శరణంటే కాపాడు నీవు ఏ ఒప్పుచేయని
విధంబుల నీవే దిక్కను మమ్ము కాపాడు మని వేడుచున్నాడు

సీ. కాకాసురునితప్పు కడుకుఁ బరిహరించి
చేకొంటి శరణన్నఁ జేరి మగుడ
నీకడ మాటిప్పు లింతకు నెక్కుడా ?
నీవే శరణనుంటిఁ బ్రోవుమయ్య !
అమ్మున వేసిన యతనికి దండము వెట్ట
నిమ్ముల నిహపరా లిచ్చినాఁడ
వెమ్మయి మాకంక నిట్టిచేఁతలు లేవు
నెమ్మి మ్రొక్కితిఁ గరుణింపుమయ్య !

ఆ. పిలిచి గొలిచి వచ్చి ప్రాయోపవిష్టులౌ
వారలకు వరాలు కోరియిత్తు,
వారలఁ గొలువంబోము మరి నీదుచరణమ్ము
లెంతు మెచ్చుకు మమ్ము నేలుమయ్య !

కాకాసురుడు గొప్ప ఒప్పుచేసి శరణన్నమాత్రాన వానిని మన్నించి చేర దీసితివి అంతకంటె నెక్కుడుతప్పులు నీపట్ల చేశామా ? లేదనుట తప్పు చెయనియే నీవే శరణ మన్నాము మమ్ము కాపాడుము ఇది రామావతారవిషయం బాణంతో నిన్ను కొట్టి దండం పెడితే కిరాతునకు ఇహపరసుఖా లిచ్చినావు ఎటు చూచినా మాలో నిట్టిదోసగులు కానరావు ప్రీతితో నీకు మ్రొక్కుతున్నాము మాపై దయదలచు. ఇది కృష్ణావతారవిషయం ఇతరదైవతాలను ప్రార్థించి అనని గితాభిమతులై వచ్చి నీకడ నిరాహారదీక్ష పూనగా అట్టివారికి ప్రీతితో వరా లిచ్చు చుందువు నినువినా అన్యగతి గానక నీచరణాలే స్మరణం చేస్తున్న మమ్ము శ్రీ వేంకటాచలపతీ ! కాపాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | పుట | సంపు |
|---|---|---|---|---|
| తప్పదు యీయర్థము | 223 | 128 | 8 | 88 |

# 120

అవ : కఠినములైన కర్మయోగాదులకు సాక్షాత్కరించని నీవు సులభంగా శరణాగతికి దొరకినావని సంతసించుచున్నాడు

సీ. ఈ మాట విని నిన్ను నిందుకే నవ్వితి
నీకృపయెంత ? మా నేమమెంత ?
సకలకర్మముల కసాధ్యుండ వైన నీ
వొక్కింత భక్తికిఁ జిక్కినావు,
బహువేదపఠనకుఁ బట్టువడని నీవు
తిరుమంత్రమున కిట్టె దొరకినావు,
కోటిదానముల లోఁగొనరాని దొర వీవు
తగ శరణుఁజొరంగ దక్కినావు,
ఉగ్రతపమ్ముల కుబ్బ కైకొనని నీ
వెంచి దాస్యంబు మన్నించినావు,

గీ. పావనస్నానములఁ గట్టువడని నీవు
పొంగి నీముద్రవారికి లొంగినావు,
మానుగా వేల్పులకుఁ గానరాని నీవు
వేంకటాద్రి కన్విందవై వెలసినావు.

వేంకటాచలపతీ! నీదయ చాల ఎక్కువైనది. మానియమాలు మిగుల తక్కువైనవి అయినా మమ్ము కాపాడుతున్నావు ఇందుకే నీవంటే నాకు నవ్వు బహువిధకఠోరకర్మలచే గూడ సాధింపబడనినీవు ఏ కొద్దిపాటి భక్తికో చిక్కుతున్నావు అనంతాలైన వేదాలను అధ్యయనంచేసినా నీదర్శనం దుర్లభం. అట్టినీవు చిట్టితిరుమంత్రానికే పట్టుపడుతున్నావు. లెక్కలేనన్ని దానాలు చేసినను నీవు అంతుపట్టని దొరవు. అయినను శరణుపొందితే సులువుగా దక్కుతున్నావు. పరాకాష్ఠనందున్న ఘోరతపస్సులను గూడ సమ్మతించని నీవు మాదాస్యాన్ని ఎంతో మన్నించుచున్నావు పవిత్రములైన గంగాదినదీస్నానాలచేత గూడ లక్ష్యపడని నీవు సులువుగా నీముద్రలు ధరించిన భక్తులకు లొంగిపోతున్నావు దేవతలకు అగోచరుడవైన నీవు వేంకటాచలముపై వెలసి కనులపండువుగా మాకు దర్శన మిస్తున్నావు.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఈమాటవిని నిన్ను | 210 | 58 | 3 | 38 |

## 121

అవ వేంకటాచలవిభుడు విశ్వస్వరూపుడని, చిల్లరమల్లరదేవతలు ఆయన అవయవములని మదుపుచున్నాడు.

సీ. విశ్వాత్మ ! నీకంటె వేరేమియుం గాన
 నైశ్వర్య మెల్ల నీయుతిసంపదలు
కల యెన్నోమతములు కర్మభేదము లొంచు
 కలవెల్ల నీయంద కల్పితములు,
కలరు వేల్పులు బహుగతిమహిమాఢ్యులు
 తలఁప నీయంగభేదములె వారు,
ఘనమంత్రములు చాల గలవు వరాలీయ
 నవియెల్ల నీదునామాళి సుమ్ము,
పెనుపొందు జంతువుల్ పెక్కులు గల వవి
 పనిగొన నీదాసపరికరములె,

ఆ. ఎందు దగులువడక యేకరూపుగ నిన్నుఁ
గొలుచువాఁడె పుణ్యనిలయుఁ, డంది
పొందినట్టిచెల్లఁ బొలుచు నీయనుమతి
వేంకటాచలేంద్ర ! విభ. సాంద్ర !

సర్వస్వరూపుడైన వేంకటాచలపతీ నీకంటె ఇతరము నే నెఱుగను. దృగ్గోచర మగుచున్న ఈ సంపత్తి అంతయు నీసతి లక్ష్మియొక్క విలాసమే క్రియాభేదములు కలిగి ఎన్నోమతము లున్నవి ఆ యన్నివన్నీ నీలో కల్పితములే పలుదారులలో మహిమచే గొప్పవారగు దేవత లెందరో కలరు ఆలోచించగా వారు నీశరీరంలోనివారే వరాలు పొందడానికి పెద్దపెద్దమంత్రాలెన్నో యున్నవి అవన్నీ నీనామావళిలోనివే అభివృద్ధిపొందే జంతుజాలం ఎంతో ఉన్నది అదంతా నీకుఁదగినపనులకు ఉపయోగపడే ఉపకరణాలే ఎవడైతే ఇతరపేక్షలేనివాడుగాక ఏకవిధంగా నిన్ను సేవించునో అట్టివాడే పుణ్యమునకు ఆకరమైనవాడు చక్కనివైభవంగల వేంకటపతీ ! గ్రహించి స్వాయత్తం చేయుచున్న వన్నీ నీ యనుమతితో ఒప్పియుండును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| విశ్వాత్మ నీకంటె | 29౹ | 544 | 3 | 385 |

## 122

అవ బ్రహ్మ పుట్టుకకు, దేవతలస్థితికి వేంకటాచలపతియే కారణ మని నిరూపించు చున్నాడు

సీ. వింటిమి నీకతల్ కంటిమి నీమాయ
బంట్లము నీపాలివార మయ్య!
కలిగిరిగాదె నీవలన బ్రహ్మాదులు
నిలిచిరి సురలెల్ల నీవలననె
తెలిసిరి మునులెల్ల దేవుండ వీవని
నుతియించె వేదముల్ నోరికొలఁది
ప్రతిలేని నీరూపు భావింత్రు యోగులు
గతియె వైకుంఠమ్ము ఘనుల కెల్ల

గీ. అణఁగి రక్కసులు నీదుచక్రాయుధమున
బ్రదికిరి బ్రాహ్మణుల్ నీదుపాదసేవ,
పొదలి నీకృప వేంకటభూధరేంద్ర!
మ్రొక్క లిడెదము భక్తితో మొదల వెనుక!

ఓ వేంకటాచలపతీ! నీకథ లెన్నో విన్నాము. నీమాయ యెట్టిదో గట్టిగా ఎఱిగినాము మేము నీసేవకులం. నీయధీనులం. బ్రహ్మాదులు నీవల్లనే పుట్టిరిగదా! నీవల్లనే స్థిరంగా తమస్థానాలలో దేవత లున్నారుగదా! మహర్షులు నీవు దేవుడ వని తెలుసుకొనుచున్నారు వేదాలు నోరార నిన్ను నుతిచేసినవి. అనుపమానమైన నీరూపాన్ని యోగులు భావనచేయుచుందురు గొప్పసాధువుల కెల్లరకు వైకుంఠమే దిక్కు. నీచక్రాయుధంవల్ల రాక్షసులు అణగారిపోయిరి. నీపాదసేవవల్ల బ్రాహ్మణులు బ్రదికిరి. ఓ స్వామీ! నీదయవల్ల మేము నీకు భక్తితో అన్నిదిక్కుల నుండి నమస్కారం చేస్తుంటాము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వింటిమి నీకతలు | 294 | 548 | 8 | 387 |

# 123

అవ. చిన్నికృష్ణయ్యను యశోదమ్మ సున్నితంగా మేలుకొలుపులున్నది

సీ. మేలుకో నాయన్న! మెల్లఁగ బడినాడ
పిలుతురు నీతోడి పిల్లగాండ్రు,
చాలిఁక నిద్దురల్ చద్దికూళ్ళకు నిదే
వేళాయె నాతండ్రి! వేగ లెమ్ము,
కమలాప్తుఁ డుదయించె కనులు దెఱువుమయ్య!
ముఖమజ్జనమునకై ముగుద వచ్చె,
మీతండ్రి ముద్దాడఁ బ్రీతితో నిలుచుండె
నాదట మేలుకో యాదిపురుష!

తే. పొగడెదరు నీదులీలలు భుజగశైల
రమణ! వేల్పులు మును లంబరమ్మునందు,
పాడెదరు నారదాదులు పద్మనయన!
మొదట మేల్కాంచి చూడు నామోము తండ్రి!

ఓచిన్నికృష్ణా! మేలుకొనుము. బడిలో ఆడుకొనడానికి నీ సావాసకాండ్రైన పిల్లకాయలు మెల్లగా పిలుచుచున్నారు ఇక నిద్ర చాలించుము నాన్న! చలిది యన్నం తినే సమయ మైనది. బిరాన లెమ్ము కమలములకు ప్రియుడైన సూర్యు డుదయించినాడు ఇక కన్నులు తెఱువుము సూర్యోదయంలో కమలములు వికసించునట్లు తత్సదృశములు నీనేత్రములు విప్పారవలె ననుట. నీముఖము కడుగుటకై దాది సిద్ధముగా వచ్చియున్నది నీమోమును ముద్దుపెట్టుకొనుటకై మీతండ్రి నందగోపులు ప్రేమతో వచ్చి నిలబడియున్నారు ఆదిపురుషా! త్వరితముగా మేలుకొనుము శేషశైలమందు క్రీడించే ఓ విష్ణూ! దేవతలు, ఋషులు ఆకాశములో నీలీలలు పొగడుచున్నారు. తుంబురునారదాదులు, పద్మములవంటి కన్నులు గల ఓ శ్రీపతీ! నిన్ను గూర్చి గానం చేయుచున్నారు, ముందు మేలుకొని నా ముఖాన్ని దర్శించు తండ్రీ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| హరి కృష్ణ మేలుకొను | 294 | 543 | 3 | 385 |

## 124

అవ హరిచరణసేవా తత్పరునికి ఇహపరములం దెట్టికొఱతయుండ దనుచున్నాడు.

సీ. కమలాక్షుఁడవు నీవు గలుగ మా కేభూమి
సమగని దొక్కటి యువల లేదు.
నాలుకమీఁద నీనామమ్ము మెలఁగంగఁ
దమిఁ బరులను వేఁడఁ దావు లేదు,
మొనసి నీచక్రమ్ము భుజముపై నుండంగ
నెందు వైరమ్ము లే దెదురు లేదు.
చెలువైన నీసేవ చేతులపై నుండ
తెగని వెట్టిపనుల దినము లేదు,

గీ॥ ఎట్టియపరాధమును లేదు హృదిని నీదు
భక్తియుంట, నీతిరుమంత్రపఠన ముండ
నిహపరమ్ముల కొఱఁతలే దెందు సిరికి,
మఱి విచారమ్ము లేదు నీశరణు గలుగ.

పద్మాలవంటినయనాలుగల నీవు మాపాలిట నుండగా ఈలోకంలో మాకు సమకూరని సౌఖ్యం ఏఒక్కటియు లేదు నాలుకపై నీనామమే సదా వర్తించుచుండగా ఇతరులను వేడుటకు ఇచ్చట తావే లేదు నీచక్రపుచిహ్నం మాభుజముపై నుండగా ఎక్కడనూ మాకు విరోధభావములేదు, ఎదురు అసలే లేదు. ఇంపైన నీకైంకర్యం మాచేతులలో నుండగా వ్యర్థపుకర్మలను ఆచరించిన దినమే లేదు అనగా సర్వదా నీకైంకర్యమునే చేయుచుందు మనుట. నీపై భక్తి మాహృదయాలలో నుండగా మాలో ఏతప్పిదమును లేదు "ఓం నమో వేంకటేశాయ" అను నీ మంత్రమును జపించడంవల్ల ఇహపరసంపదలకు కొఱత ఎక్కడగాని, ఏమాత్రంగాని లేదు నీశరణుగల్గిన వారము కాబట్టి మాకు విచారము లేదు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కలదు తిరుమంత్రము | 202 | 531 | 3 | 357 |

# 125

[illegible] నిండాను భక్తులు ముక్కలి నేర్పరు లని చమత్కరించి చెప్పు [illegible]

[illegible] నీవు నేర్పగాని నిన్నుఁ [illegible]
నీకంటె దాసులే నేర్పరికాండ్రు,
[illegible] నీమీఁద [illegible] చూపి
పట్టి నిన్ను మతిలోనఁ బెట్టుకొనిరి,
[illegible] నీపాదాలపైఁ బెట్టి
సాయుజ్య మంతయు జట్టిగొనిరి,
[illegible] నిచ్చినట్టివే నీకు సమర్పించి
సులువుగా నీకృపఁ జూఱగొనిరి,

[illegible] తెచ్చి చేరెడు పైఁజల్లి
[illegible] లందినారు ఎలసినట్లు,
[illegible] భారమ్ము
[illegible] చతురు లయ్య !

[illegible] : నీవు నేర్పులేదుగాని నీకంటె నీదాసులే నేర్పరులు. ఏలన నిన్ను [illegible] ఏదొ ఒకభక్తి నీపైజూపి సమర్థులై నిన్నొడిగి తమ [illegible] నిన్ను దాచుకొనుచున్నరు పిడికెడుతులసి నీపాదాలపై చల్లి సాయుజ్య [illegible] అనుభవించుకొనుచున్నారు నీవనుగ్రహించిన వస్తువులనే నీ [illegible] నీదయకు పాత్రు లగుచున్నారు చెఱువులనుండి చేరెడునీళ్ళ [illegible] నీపై చిలుకరించి కావలసినన్ని వరాలు పొందుతున్నారు నీకొక దణ్ణం సమ [illegible] నీమూపుపై నుంచుతున్నారు. [illegible] ఎంత గట్టివారా మఱి చూడు.

[illegible] అత్యల్పములవి, లభించే లాభము మాత్రం [illegible]

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీవే నేర్పగాని | 209 | 40 | 3 | 33 |

# 126

అవ గురూపదేశమును, ఆచారమును వదలరాదని ప్రబోధిస్తున్నాడు.

సీ. ఎట్టైనఁ జేసికో మ్మితని నాదుగురుండు
పట్టించె విడువ నీపదయుగళి,
పొసఁగ నా నామముల్ పొద్దెల్ల నుడువు నీ
డేమి కోరునో యంచు నెంచఁబోకు,
నాఁడె యాచార్యుండు నా కన్నియు నొసంగె
నేఁ డిదేలన్న తన్నియతిమాన,
ఇతఁడు నన్నింటిలో నిడుకొని పూజించు
హేతువేమో యని భీతిగొనకు,
నాకు నీకును గారణమ్ము గురుండె యీ
మరు లేల యన్న తన్మతమె నాది,
గీ. ఇతఁడు నను భక్తితోఁ గొల్చు నేటి కనుచు
వేసరకు మాటిమాటికి వేంకటేశ!
వాసిగ గురుం డిచేపని చేసినాఁడు
నం టిదెన్నఁగ నీకును నాకుఁ బోదు

నాగురువు నీపాదాలు పట్టించినాడు నీవీభక్తుని ఎట్లుచేసినా సరే నేనేమో నీ అడుగులు విడువను. ఈభక్తుడు నా నామావళిని రాత్రింబవళ్లు జపించుచున్నాడు వీడు నన్నేమికోరునో యని నీవు తలంచకుము గురువు మంత్రోపదేశముచేసినప్పుడే సకలము నా కిచ్చినాడు. అయితే ఇపు డిదెందుల కంటివా ? నేను ఆనియమ నిబంధనలను అనగా నామజపం సకలసంపత్ప్రద మని నిష్ఠామముగా చేస్తే మోక్షము వస్తుందని అంతరంగికాభిప్రాయం. ఈభక్తుడు నన్ను తన యింటిలో నుంచుకొని పూజించుచున్నాడు ఏమి కారణమో ! నన్నేమి యడగునో యని నీవు భయపడవలదు నాకు నిన్నెఱిగించినవాడు నా యాచార్యుడు కాన మన యిరువుర కతడే కారణము. అయితే ఇప్పు డీపూజలు చేసేభ్రమ ఎందులకందువా ? నాగురుని మతమే నామతము అతడు నియతముగా నిన్ను పూజించేవాడు గనుక నేనూ ఆ పనినే చేయుచున్నానట శ్రీనివాసా ! ఈభక్తుడు పదుసార్లు ఎందుకో భక్తితో కొలుచుచున్నాడని విసుగు చెందవలదు మాగురువు యిదేపని చేసెను నేను కూడ ఆపనినే చేయుచున్నాను ఈసేవ్యసేవకభావం నిన్నూ నన్నూ వదలునది కాదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎట్టయినాఁ జేసుకో | 217 | 95 | 3 | 84 |

# 127

ఉః శ్రీగిరిదివ్యమూర్తిపై భక్తిని వర్ణించుచున్నాఁడు

సీ. నీమహత్త్వంబు లోనికి వెల్పలికిఁ గప్ప
　　నీదృగ్విధంబని యెఱుఁగరాదు
నింక యన్నిటిలోన నీ వుంటివని భ్రాంతి
　　నుండుదుగాని నీ వొకటి కావు
దంటియా గిరి ప్రతిధ్వని దోఁచెడిని యది
　　కొండలోపల లేదు కొంత గాదు
బలసి యున్నింటిలోపలను జైతన్యమై
　　మెలఁగుదు గాని యేమిటను లేవు
పలువెలుంగుల అద్దములయందు నొకనీడ
　　పొలయుగా కందది తలఁప లేదు

గీ॥ ఉ. గ కన్నింటిలోన నీవుండుటయును
ఉండకుండుటయును లేదు కొండలప్ప!
చెపని తేజముగాన నీవాడవు పరమ
పూర్ణమై సర్వకాలంబు పొలుచుఁగాన.

ఓ ఏడుకొండలరాయా ! 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః' అన్నట్లు నీమహత్త్వం జగములలోపల వెలుపల వ్యాపించి యున్నది. కనుకనే అది యింత అని నిర్దేశించుటకు వీలుగా నున్నది "మయా తత మిదం సర్వం జగదవ్యక్తమూర్తినా" అని నీవు చెప్పినట్లు ఈప్రపంచమంతా అవ్యక్తమూర్తివై నసీతో వ్యాపించియున్నది నీయందు సర్వప్రాణికోట్లు నీ యధీనములో నున్నవి నీవు ఏటి అధీనములో లేవు నీవు అన్నిటిలో నున్నా వనుట మాభ్రాంతియే గాని నీకు వానితో సంబంధము లేదు "నచ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్" అన్నట్లు ఆచేతనములు నీతలమీది మాటవలె లేవు నీవు స్వతంత్రుడవు గొప్ప దగు పర్వతములో ప్రతిధ్వని తోచునుగాని అది అపర్వతములోనూ లేదు. అది ఆకాశమునూ కాదు 'భూతానా మస్మి చేతనా' అన్నట్లు నీవు ప్రాణులలో చైతన్యస్వరూపుడవై ఉందువుగాని వాటివశములో నీవు లేవు ఒకనీడయే పలువిధముల అద్దములందు ప్రతిఫలించునేగాని ఆనీడ అద్దములోనూ లేదు, అద్దమునూ కాదు అన్నిటిలో నీవుండుటయూ, ఉండకుండుటయూలేదు అనగా వాటివశములో లేవు నీవు వాటి ఏఒక్కటియూ లేదనుట. అవినాశియగు నీప్రభావము అనిర్వచనీయము నీరూపము పరిపూర్ణమై ఎల్లప్పుడూ ఒప్పుచుండును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీమహత్త్వంబు | 44 | 270 | 1 | 181 |

## 128

అవ భగవంతుడు భక్తపరాధీనుడు. భక్తజనకైంకర్యమే భగవత్కైంకర్య మని పలుకుతున్నాడు.

సీ. నీదాసవాసంబె నిత్యవైకుంఠమ్ము
వేఱొక్కతావును వెదకనేల ?
ఆ మహాత్ములరూపు లవియ నీరూపులు
పొంది నిన్ మది దలపోయనేల ?
ఆగమసూక్తమ్ము లవ్వారిమాటలు
చప్పనిచదువులు చదువ నేల ?
వారికారుణ్యమే వఱలు నీమన్ననల్
కోరి యింతకు మించి కోసర నేల ?

గీ. నాదువిన్నప మిదె శుకనారదాదు
లీ విధమ్ముననే యాన తిచ్చినారు,
దాసులకు కైవసమ్మయి తనరె దీవు
వెన్నయుండఁగ నేతికై వెదకనేల ?

నీదాసులను కలసియుండుటయే నిత్యము వైకుంఠనివాసము. ఇక వైకుంఠమును మఱియొకచో వెదక నక్కఱలేదు మహనీయులైన నీభక్తుల రూపాలన్ని నీరూపాలే మఱి వేఱుగా నిన్ను మనసున స్మరింప నక్కఱలేదు. ఆభాగవతుల పలుకులే వేదవచనములు. తదితరములు రుచిలేని చదువులు వాటిని చదువనేల ? నీదాసుల కరుణయే నీమన్నన. ఇంతకుమించి మేము కోరుకెందుకు ? భగవద్దాసులదయ అభిలషణీయ మనుట. ఇదియే నామనవి శుకుడు నారదుడు మున్నగు మహాయోగులుకూడ ఈ విధంగానే సెల విచ్చినారు. ఇందుకు కారణం నీవు దాసులకు అధీనుడవై ఉండుటే వెన్న చేతనుండగా నేతికై వెతకినట్లు నీభక్తులు సులభముగా లభించుచుండగా దుర్లభుడైన నీకై వెదకడం ఎందుకు ? భగవంతునికన్న భాగవతులే గొప్పవారని తాత్పర్యం

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వెన్న చేతఁబట్టి | 282 | 180 | 3 | 121 |

## 129

అవ : ఇహలోకసుఖాలకే మేము అంకిత మైనను, ఏనాడో నిన్ను శరణంటిమి గనుక కాపాడు మనుచున్నాడు

సీ. ఇంద్రియదాసుల మెప్పుడు చూచిన
 నిపుడు నీదాసుల మెట్లగుదుము ?
ధనదాసులము నీదుదాసుల మని మాకు
 చెప్పికొంటకుఁ గూడ సిగ్గుగాదె ?
పడఁతుల కెప్పుడు పరతంత్రులము భవ
 త్పరతంత్రభావ మెవ్వలనఁ గలుగు ?
నాల్క యమ్ముడువోయె నడుమనె రుచులకు
 నెఁకయేది నిను నుతియించుటకును ?

ఆ. మేను లంపటలకు మీఁదెత్తినాము నీ
యడుగులకు నింక నొదుగు టెట్లు ?
నాగగిరివిహార ! నాఁడే శరణ మంటి
ముందు వెనుక గనక బ్రోవుమయ్య !

శేషాచలమందు విహరించునట్టి శ్రీనివాసా ! మే మెల్లప్పుడు త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణము లనెడు ఇంద్రియాలకు దాసులమై ఉండేవారము. ఇపుడు కటా అన నీదాసుల మెట్లగుదుము ? కాలే మనుట మేము, ధనమునకు దాసులము నీదాసులమని చెప్పుకొనుటకుగూడ మాకు సిగ్గగుచున్నది. మేము స్త్రీల కెప్పుడు దాసులమే. అట్టిమాకు నీ కధీనుల మగుట ఎట్లు సలనుపడును ? వలనుపడ దనుట మానాలుక ఉప్పు కారము తీపి చేదు మున్నగు రుచులకు అమ్ముడుపోయినది. అనగా రుచులే కోరుచుండు మనుట. ఇక నిన్ను కీర్తించడానికి అవకాశ మెక్కడి ? లే దనుట శరీరము కౌటుంబికమైన గాసికి లోనుకాగా నీకైంకర్యము చేయడానికి ఏ విధముగా ఉపయోగపడును ? ఉపయోగపడ దనుట కనుక ఓ శేషాద్రివిహారా ! పూర్వమే నిన్ను శరణుపొందినాము గనుక మమ్ముగూర్చి ముందువెనుక లాలోచింపక కాపాడుము

| సంకీర్తన. | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అమ్మెదొకటియును అసిమలోని | 231 | 178 | 3 | 118 |

# 130

అవ : శ్రీవేంకటేశ్వరుడే నృసింహస్వామియని నుతించుచున్నాడు

సీ. ఎందుఁ జూచిన నీవె యిదె నీప్రతాపమ్ము
నరసింహ! నీ కివే నతులు నుతులు,
పద్మవాంఛము గుహాభవన మ్మహోబల
నగ మెన్న సింహాసనమ్ము నీకు,
జలధు లేడును నీకు జలకంపుమడుగులు
జగతి విహారదేశమ్ము నీకు,
క్రిందిమీఁదివి కనురెప్ప లహర్నిశల్
కమలజ పెంటిసింగమ్ము నీకు,

గీ. కనకకశిపుఁ డాహారమృగమ్ము నీకు
నీదుపిల్లలు భావింప నిఖిలసురులు,
వేంకటాద్రి భోగింతువు విచ్చలవిడి
జాల మొనరింప కెపుడు మ మ్మేలుకొనుము.

ఓనరసింహమూర్తీ! ఎక్కడ చూచిన నీవే వెలయుచున్నావు. అహో! నీప్రతాపము! నీకు మానమస్కారములు, నీకు మాస్తోత్రములు. ఈ బ్రహ్మండమే నీవు నివసించుగుహ ఆలోచింపగా అహోబలపర్వతమే నీసింహాసనము. సప్తసముద్రాలు నీవు జలకమాడే మడుగులు. ఈలోకమే నీవు విహరించుచోటు నీరెండుకనురెప్పలు రేయుంబవళ్ళు లక్ష్మీదేవి నీపెంటిసింగము హిరణ్యకశిపుడు నీ కెరయయిన జంతువు ఆలోచింపగా దేవతలందఱు నీపిల్లలే. యథేష్టంగా వేంకటాద్రిలో భోగా లనుభవించుచుందువు ఆలస్యంచేయక మమ్ము కాపాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎందుఁ జూచినా | 227 | 154 | 8 | 103 |

# 131

అవ : హరినామమహిమ మగ్గడించుచున్నాడు.

సీ. పూర్వదోషమ్ములఁ బోఁదోలి మఱియును
క్షమియించి సర్వాపచారములను
కడునహంకారమ్ము కనటునంతయుఁ బాపి
నీనామ మిదె నన్ను నిర్వహించె,
నేఁడు గావించిన నేరమ్ముల నణంచి
వేఁడికర్మమ్ముల విడువఁజేసి
వాఁడిదుఃఖమ్ముల వడిని బరిమారించె
నీనామభజనమ్ము నిస్తులమ్ము,

గీ. ఉమ్మడిసుఖమ్ము లొనరించి యొసఁగి జయము
మమ్ము రక్షించె, నీనామమహిమఁ బొగడఁ
దలమె నాలుగుమోముల నలువ కేని?
అమరమునిగేయ! తిరువేంకటాద్రిరాయ!

ఓ తిరుమలేశా! ఇదిగో నీనామము నామునుపటి అపరాధాలను పారదోలినది. మఱియు పలురకాలైన నా అపచారాలను క్షమించినది. అహంకారమాలిన్యము నంతయు తొలగించినది నన్ను కృతార్థుని గావించినది. సాటిలేని నీ నామస్మరణము వర్తమానకాలంలో నే చేసిన దోషములను పరిహరించినది దారుణములైన కర్మలను వదలింప జేసినది తీక్ష్ణములైన దుఃఖాలను వడిగా తోగొట్టినది. దేవఋషులచే కీర్తింపదగిన ఓ శ్రీనివాసా! ఇహపరసుఖాల నిచ్చుచు మాకు జయ మొసగి కాపాడినది అట్టి నీనామమహిమను పొగడుటకు నాలుగుముఖాలుగల బ్రహ్మకైనను శక్యమా? శక్యముకా దనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నళినాక్ష నీకు నమస్కరించిన | 223 | 131 | 3 | 33 |

# 132

అవ : శరణాగతి ప్రపత్తులకంటె శరణోపాయం వేఱొకటి లేదనుచున్నాడు.

సీ. పాటించి నమ్మినవారి భాగ్యముగదా
కోటిసుద్దు లికేల? గొంకు లేల?
స్వామిద్రోహియౌ చండి దశాస్యుంగు
కామించి శరణన్నఁ గాతునంటి,
వేమిరా నీదయ? యేమి నీమహిమరా?
శరణాగతికి సాటి జపము గలదె?
జానకీద్రోహమ్ము సలిపియు శరణన్న
కాకాసురాధము గాచినాఁడ,
వేమి నీవాత్సల్య? మేమి నీ మన్నన?
తగఁ బ్రపత్తికి సాటి తపము లేదు,

గీ. చేరి యేపాటివాఁడైన చింత లేల?
కడఁగి శరణమ్ము వేఁడినఁ గాతు వీవె,
ఇందు కీడౌనె? పుణ్యమ్ము లెట్టివేని
కలుషపరిహారి! వేంకటాచలవిహారి!

పాపములను పోకార్చువాడవు, పాఁపతేనిపర్వతంలో విహరించేవాడవు అయిన శ్రీశా! నమ్మి ఆచరించేవారి అదృష్ట మనవలె గాని మఱి నిన్నుగూర్చి కోటిమాట లెందుకు? జగత్పితవు, జగత్పతివి అగు నీకు ద్రోహంచేసిన క్రూరుడైన ఆ రావణుడే కోరి నిన్ను శరణంటే కాపాడెద నంటివి అహో! ఏమి నీదయ! ఏమి నీమహిమ! శరణాగతిని మించిన జపం లేదు. సీతవల్ల ద్రోహంచేసి నిన్ను శరణన్నంతనే కాకాసురుని కాపాడినావుగదా! ఇదే ఇందుకు తార్కాణ. అవురా! నీవాత్సల్య మేమి? ఔరా! నీమన్నన ఎంతగొప్పది ప్రపత్తికంటె గొప్ప తపస్సు లేదు ఎట్టి దుర్మార్గుడైనను నిన్ను శరణంటే రక్షింతువు. ఇందుకు ఎట్టి పుణ్యము లైనను సరిపోలునా? సరిపోల వనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పాటించి నమ్మినవారి | 214 | 82 | 3 | 55 |

## 133

అ: అవివేకదశలో తా నొనర్చిన దుష్కృత్యాలు తన్ను అవహేళన చేసినను, సిగ్గిలి చింతకుపేరిన తన్ను గావుమని దేవుని వేడుచున్నాడు

సీ. దేవుఁడ నే నంచుఁ దిరుగు నాస్తికుఁడను
  నతిసల్ప నిపుడు దేవతలు నగరె?
తానే గెలిగ నుండి తమ్ము గెల్చితి నన్న
  నెగతాళి సేయవే యింద్రియములు?
కర్మమ్ములకుఁ దొల్లి కడుచేరువై నేఁడు
  నలుపకున్నను గేలి సలుపఁబోవె?
సుదతులకౌఁగిళ్ళ సొగసి యిప్పుడు తిట్ట
  నవహసింపరె వార లట్టినన్ను?
గీ. నే స్వతంత్రుఁడ నని దాననియతి మాని
నేఁడు సాగింప నది నాకు నీతి యగునె?
యిన్నిటన్ సిగ్గువడి వేంకటేశ! నీదు
మఱుఁగుఁ జొచ్చితిఁ గృపతోడ మనుపు మయ్య!

అజ్ఞాన దశలో నేనే దేవుడ నని విఱ్ఱవీగి ఇపు డించుక జ్ఞానం కలిగి వేంకటేశా! నీకు నమస్కరించగా నాముసపటిస్థితి దెలిసిన దేవతలు నన్ను గేలి సేయరా? చేయుదు రనుట మునుపు ఇంద్రియాలే దిక్కై యుండి ఇపుడు ఆ యింద్రియాలనే గెలిచితినని అంటే అవి నన్ను ఎగతాళిచేయవా? చేయు ననుట అవివేకదశలో కర్మలను బాగా అచరించి ఇపుడు మానితే అవి నన్ను అపహసించవా? అపహసించు ననుట. స్త్రీలకౌగిళ్ళలో చొక్కి ఇప్పుడు వారిని దూషించినచో వారు నన్నుజూచి నవ్వరా? నవ్వుదు రనుట. నేనే స్వతంత్రుడ నమభావంతో ఇన్నాళ్ళు దానం చేయకుండి ఇపుడు దానంచేయుట నీతియగునా? కా దనుట. పై అవమానము లకు నేను సిగ్గుచెంది ఓ స్వామీ! నీయండనుండ నరుదెంచితిని. నన్ను కరుణతో గాపాడుము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నన్ను నెవ్వరు గాచేరు | 213 | 74 | 3 | 50 |

# 134

అవ : మదపుటేనుగును మావటీడు మంచిదారిని నడపించునట్లు నామనసు మంచి దారిని నడపించు మని స్వామిని ప్రార్థించుచున్నాడు.

సీ. మత్తగజమ్మును మావటీఁ డంకుశాన
దేవ ! నామనసును ద్రిప్పఁ గదవె !
తప్పుచేసినవాఁడు తన యేలికంగని
తాఁటి యిందందుఁ దా దాఁగినట్లు
ఇంద్రియవశమయి యీడాడఁ ద్రిమ్మరు
నిను భక్తిఁ గొల్వ మున్కొనదు మనసు,
పగచేసికొనువాఁడు బలుమందసములోన
వేఁగించినట్టులు జాగరములు
వేదమార్గముపీడి వివిధాఘములఁ జిక్కి
నినుఁ జేరు మన్నఁ జింతించు మనసు,

గీ. కటికపేద నిధానమ్ము గాంచి భ్రమసి
కాచుకొనియున్నయట్టులు గరుడశైల
కాంతు నిన్నిక్కై పొడగని కలుష మెడల
వెరవున భవద్గుణమ్ములు వెదకు మనసు.

తప్పుచేసినవ్యక్తి తనప్రభువునకు జడిసి దాగుచు ఇక్కడక్కడ నక్కినట్లు ఇంద్రియాలకు లోనై నామనసు ఇటునటు తారాడుచు భక్తితో నిన్ను గొల్చుటకు పూనకున్నది. కనుక మావటివాడు మదపుటేనుగును మంచిదారిని నడపించు రీతిగ నీవు నామనస్సును మంచిదారిలోనికి మరలించుము. ప్రజలవిరోధం కల్పించుకొన్న వాడు బోషాణంపెట్టెలో దాగి నిద్రలేక తెల్లవార్చుకొన్నట్లు ఈ మనసు వైదిక మార్గాన్ని వదలి నానాయాతనలకు లోనై నిన్ను కొలువమంటే ఏడుస్తున్నది. పరమ దరిద్రుడు పెన్నిధినిజూచి భ్రమించి దానికి కాపుగ నున్నట్లు గరుడాద్రిలోనుండు పెన్నిధివంటి నిన్ను జూచి పాపరహితమై, యుక్తిముగా నీగుణాలనే నామనసు ఇపుడు వెదకుచుండును. అనగా భగవంతుని గుణగణాలను మనసు భావించుచుండు నని తాత్పర్యము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మదించిన యేనుగను | 210 | 107 | 3 | 72 |

## 135

అవ. దేవు డొక్కడే విష్ణుపాతియని, సర్వసములని ప్రశంస చేస్తున్నారు.

సీ. వలపక్ష మెఱుఁగనివాఁడ వొక్కఁడవె దే
వుండవు హరి ! నీకు దండమయ్య !
నేరిచినన్ నేను నేరకుండినను నీ
కరుణ యున్నదిగదా కావఁగలది
పాతి ఘంటాకర్ణుభక్తికి సాటిగా
కోరి శ్రీశుకుని చేకొంటిగాన,
సాధువ నైన నసాధువ నైన నీ
పాద మొక్కటియె నేపట్టినట్టి
దల వసిష్ఠుని భక్తి కటు సమానమ్ముగాఁ
జెలఁగి వాల్మీకి మెచ్చితివి గాన;

గీ. ఇందిరానాథ ! వేంకటాద్రీశ ! నీదు
నామ మొక్కటియే నేను నమ్మినట్టి
దరయఁ బ్రహ్లాదు భక్తికి తులగ నీవు
చేరి గజరాజు కరుణఁ బ్రోచితివి గాన.

ఓ శ్రీహరీ। అజ్ఞానియగు ఘంటాకర్ణుని భక్తితో జ్ఞానియగు శుకుని భక్తిని తులదూచి మోక్ష మిచ్చితివి. కాబట్టి నేను జ్ఞాని నయినా, అజ్ఞాని నైనా నామ సంకీర్తనంచేత న న్నుద్ధరించజాలిన నీకరుణ యున్నదిగదా ! అదే నాకు చాలును. జ్ఞానియు, కర్మరుడు అగు వసిష్ఠునికి నీపైగల భక్తికి సాటిగా, మొదట చోరుడు, దుర్మార్గుడు అయియుండిన వాల్మీకిని నీనామజపంచేత సమానముగా సమ్మానించితివి ఓ స్వామీ ! వ్యవదిగాక నీపదభక్తియే ముక్తికారణ మని తేలింది. అందుచే నేను సన్మార్గుడనైనను, దుర్మార్గుడనైనను నీపాద మొక్కదానినే గట్టిగా పట్టితిని కాబట్టి నన్ను తప్పక అనుగ్రహింతువు. ప్రహ్లాదు డాజన్మము నిరపేక్షముగా గర్భస్థుడై యుండినప్పటినుండి జ్ఞానియై నీభక్తి సలిపినవాడు గజేంద్రు డట్లుకాక అజ్ఞానమృగమై యుండి ఆపద గడచుట తన కశక్యము కాగా వాసనావిశేషమువల్ల నిన్నొకసారి పిలిచినాడు ఐనను నీవిద్దరిభక్తిని సమానముగా లెక్కగట్టి గట్టెక్కించితివి ఓ రమాప్రియా ! వేంకటాద్రివిభూ ! నేనును వారివిధంగా నీనామాన్ని నమ్మి జపం చేయుచున్నాను. కనుక నన్ను కాపాడుము.

భగవానునికరుణకు భక్తుల నియమనిష్ఠలు అనవసరములు. భక్తియే ముఖ్య మని సారాంశము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వలపక్షములేని | 388 | 97 | 11-1భా | 86 |

## 136

అవ శ్రీనివాసుని మహిమ, చేష్టలు వర్ణనాతీతములు, ఆశ్చర్యకరము లనుచున్నాడు.

సీ. నీమహిమం బేడ? నీచేఁత లివియేడ?
తెగని నీమాయలు తెలియరాదు
నీపదతీర్థము నెత్తిఁ దాల్చె నొకండు
బిడ్డఁడై నీనాభిఁ బొడమె నొకఁడు
ఎక్కుడువైనంబ వింతవారికి- ధర్మ
పుత్త్రునకున్ నీవు మ్రొక్కు టెట్లు?
నీలీల జగమెల్ల నిండిన దొకవంక
నుండె నీలో జగా లొక్కవంక
ఇంగిటికైవంబ నెట్లు గాలుండవై
నాఁడు వ్రేపల్లెఁ బారాడినాఁడ

గీ. ఇందిరకు వసుంధరకుఁ బ్రాణేశ్వరుండ
వేంగటవైన శ్రీవేంకటేశ్వరుండ
వంతరాజసమున్న దేవాధిపతివి
దాసజనులకు మా కెట్లు దక్కి తయ్య!

నీమహిమ లెక్కడ? నీచర్య లెక్కడ? రెంటికి అజగజాంతర మనుట నీపాదంబట్టిన తీర్థాన్ని ఒకడు (పరమశివుడు) శిరమున ధరించినాడు అందుచే నీమహిమ హిమవంత మంతగొప్పది మఱియొకడు (బ్రహ్మ) నీబొడ్డున బిడ్డడై పొడమినాడు ఇది ఆశ్చర్యకరమైన నీచేత. అందరికి నీ వధిపుడగు దేవుడవు ఇది నీ మహిమ. అట్టినీవు ధర్మపుత్త్రునకు దణ్ణం పెట్టినావు. ఇది నీచర్య కుదాహరణము నీ లీల జగమంతయు నిండియున్నది. ఇది నీమహిమకు తార్కాణ కాగా నీలో లోకాలు ఇమిడియుండుట ఆశ్చర్యకారణము. ఇంతటి అమేయము వాచామగోచరము అద్యంత రహితమునగు బ్రహ్మపదార్థమైననీవు అలనాడు వ్రేపల్లెలో పసికందువై పారాడినావు ఇది నీమహిమను అద్భుతచర్యను చాటుచున్నది. శ్రీభూదేవులకు ప్రాణప్రభుడు రక్షకుడైన శ్రీవేంకటేశ్వరుడ వగు నీవు ఎంతో రాజసము దర్పము గల్గిన దేవాధిదేవుడవు అయినను దాసులము మానవుల మగు మా కెటుల లభ్యపడితివి? ఇది ఆశ్చర్యమేగాక మా అదృష్టమని కూడ భావించవచ్చు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీ మహిమది యెంత | 218 | 78 | 3 | 51 |

## 137

అవ పరస్పరవైరుధ్యము నీలో జతగూడినట్లే మానవులందును కలిగియుండుట ఏమివింత యనుచున్నాడు

సీ. అల గరుడగమన మహిశయనంబును
కలసి నీయందునఁ గలిగె నంట
పోరిఁబోరి పాపమ్ము పుణ్యమ్ము మనుజుల
కెదనెదఁ గల్గుట యేమి యరుదు?
ఒకనీడకన్ను నింకొక యెండకన్నును
గదిసి నీయందునఁ గలిగె నంట
జమళిగ నరులకు జననమ్ము మరణమ్ము
నెదురనె గల్గుట యేమి యరుదు?

గీ. ఒక్కదెసను శ్రీదేవి మఱొక్కవంక
గరిత ధారుణి నీ కిటు గలిగె నంట
యీకటిన్ వేంకటేశ్వర! యిహము పరము
నేకమై మాకుఁ గలుగుట యేమి యరుదు?

ఓవేంకటేశ్వరా! గరుడుడు వాహనముగా, శేషుడు శయనముగా నీవు కలిగియున్నావు. ఈ యిద్దరు పరస్పరవిరోధులు. అట్లే పాపము పుణ్యము ఈ రెండును మానవులు కల్గియుండుటలో వింత యేమున్నది? వేడిమి చల్లదనముగల సూర్యచంద్రులు నీ కుడియెడమ కన్నులు. వీరు అన్యోన్యవిరుద్ధములగు గుణములు కలవారే అటులే జననమరణాలు రెండు జమలకు ప్రత్యక్షముగా కలుగుచుండుటలో ఆశ్చర్య మేమున్నది? నీవక్షఃస్థలంలో ఒకవైపు లక్ష్మి, మరొకవైపు భూదేవి ఉన్నారుగదా! ఆ రీతిగనే మాకు ఇహపరసౌఖ్యాలు కలుగుటలో వింత ఏమున్నది? లే దనుట. భక్తులకు ఇహపరసుఖాలు కరతలామలకము లన్నమాట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మాకెల్ల రాజానుమతోధర్మ | 85 | 415 | 1 | 278 |

# 138

అవ : నిజమైనభక్తుడు సర్వాధిపుడైన శ్రీనివాసునే కొలువవలెనని కంఠోక్తిగ పలుకుచున్నాడు

సీ. అందఱిలో నంతరాత్ముండ వైన ని
న్నన్ని కొల్చుటయె ప్రపన్నసరణి
ఏకాంతమున పతి నెనసి రమించుట
మగువధర్మము రచ్చఁ దగని యట్లు
ఎల్లవేల్పులరూపు లీవైన సతికి నిన్
బహుముఖమ్ములఁ గొల్వఁ బాడిగాదు
భూసురులందు నీపూజ వేదోక్తంబు
శ్వానాది నిన్ గొల్వఁజనని యట్లు
ప్రాకృతజనుల నీపరమభక్తుల నొక్క-
గాడిగట్టుట వివేకమ్ము గాదు

గీ. ధాత్రిధర్మంబు గుర్వాజ్ఞ సప్తశైల
నాథ! నీ సేవయే, త్వదన్యంబుగాదు,
అఖిలవిశ్వంబు బ్రహ్మమే యయిన దీని
నెనుదగులు టాత్మ కింపైన పనియుఁ గాదు.

ఓ ఏడుకొండలరాయా! నీవందఱిలో నంతరాత్మగా నున్నను, నిన్ను ప్రధానునిగా ఎన్నుకొనియే పూజించవలయును భర్తతో ఏకాంతముననే భార్య రమించవలెగాని పలువురతో రచ్చ నున్నప్పుడు కాదుగదా! నీవు సర్వదేవతా స్వరూపుడవే అయినను, సతికి పతివలె ఇతరదేవతారాధనము న్యాయముగాదు. బ్రాహ్మణులను నిన్నుగా భావించి పూజించుట వేదసమ్మతమైన ధర్మముగాని శునకాదుల నర్చించుట అనుచితముగదా! ఆ రీతిగనే భక్తిలేని మూర్ఖులను, నీభక్తులను ఒక్క గాటగట్టుట అనగా సమానముగా చూచుట తెలివిగాదు ఏడుకొండలరాయడవైన నీసేవయే గురువునాజ్ఞ. అట్లు చేయుటయే శిష్యధర్మము. ఇతరము ధర్మముకాదు సర్వప్రపంచము బ్రహ్మమగునీవే అయినను ఈప్రపంచముపై వ్యామోహము కలిగియుండుట మంచిపని కాదు

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నిటా నీ వంతర్యామిని | 80 | 388 | 1 | 258 |

## 139

అవ. ఇంద్రాదిదేవతలకు ఆధారమైనవాడు శ్రీవేంకటేశ్వరుడే యని పొగడు చున్నాడు.

సీ. స్వర్గమ్ము నేలెడి సంక్రందనున కేని
యలమి కోరెడి ఫల మ్మగుదు వీవ
కైలాస మేలెడి గౌరీవిభున కేని
నిలుకడైన పదమ్ము నీపదమ్ము
సత్యలోకము నేలు చతురాననున కేని
యింపునఁ జేసు తా వెందు నీవ
విమలపుణ్యనిధులు వేదమ్ములకు నేని
యతిముఖ్యమైనట్టి యర్థ మీవు

ఆ. నాఁడె ముక్తులైన నారదాదులకును
నేఁడును జరియించు నెలవు నీవు
తిరుమలేశ! నీకు సరి యెవ్వరును లేరు
మూఁడులోకములకు మూల మీవె.

తిరుమలాధీశా! స్వర్గమును పాలించే ఆ యింద్రుని కైనా ఆశతో కోరదగిన ఫలం నీవే అగుచున్నావు కైలాసాధిపతి గౌరీభర్త యగు శివున కైనా నిలుకడైన స్థానము నీపదమే సత్యలోకవిభుడు చతుర్ముఖునికి గూడా ఇంపైన గమ్యస్థానము నీవె పవిత్రములు పుణ్యంపునిధులు అగు వేదములలోని సారభూతమైన అర్థం నీవే ఎన్నడో ముక్తులైన నారదాది మహర్షులు ఈనాడును నీయందే ధ్యాన నిమగ్నులై చరింతురుగదా! నీ సమాను లెవ్వరును కారు ముల్లోకములకును మూల కారణము నీవే.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు. | పుట |
|---|---|---|---|---|
| తాను స్వతంత్రులుగారు తమ యంతను | 211 | 62 | 3 | 42 |

# 140

అవ  భగవంతుడు నిరాకారుడు కాడని ఖండితముగా వక్కాణించుచున్నాడు

సీ. దాసోహ మనలేరు తాము స్వతంత్రులు
గారు పామరులకు గర్వ మెంత ?
బ్రహ్మదులే తాము బ్రహ్మం బనఁగ లేరు
మొఱపెట్టెదరు కష్టము లను హరికి
ధర మానవులు తామె దైవతం బనెదరు
పోరి పుట్టిచచ్చెడి ప్రాజ్ఞులుఁగరు,
వ్యాసాదిమునులు ప్రపంచము కల్లన
రభినుతింతురు పురాణాళియందు
ఒప్పదనినమాన రుండియు లేమండ్రు
తిరిపగాండ్రై ఖలుల్ తిరుగుచుండ్రు

గీ. సనకముఖయోగు లచ్యుత స్తవనపరులు
జపమతుల్ భక్తి నొల్లరు జ్ఞానుల మని
తెలచి కొలుచుచునే దేవదేవ నిన్నుఁ
గటకట ! నరాధముల్ నిరాకారుఁ డండ్రు.

ఓ దేవదేవా ! మూఢులు "దాఽసోహం" అనలేరు. పోనీ తాము దైవ వ్యూహంబైన స్వతంత్రులా అంటే కారు కాని వారికి మితిమీరిన గర్వం బ్రహ్మదులే తాము బ్రహ్మమని చెప్పుకొనలేక శ్రీహరి చెంతజేరి తమ కష్టాలు మనవి చేసుకుంటారు ఇక మూర్ఖుల సంగ తేమిటి? ఈ లోకంలో కొందరు మానవులు తామే దేవుడని భావింతురు కాని తమజననమరణాలనియతిని గుర్తింప లేరు వ్యాసుడు మున్నగుగొప్పఋషులుకూడ ఈ ప్రపంచం మిథ్య అనరు పైదు మిక్కిలి తమ కావ్యపురాణేతిహాసాలలో ఈ ప్రపంచమును ఎంతగనో శ్లాఘించి యున్నారు. ప్రపంచం కల్ల అనిచెప్పడం న్యాయం కాదంటే మూఢులు ఒప్పు కొనరు ఆ దుష్టులు ఉన్యులను యాచిస్తూ తిరుగుతుంటారు సనకాదియోగులుకూడ నాకారుడైన అచ్యుతుని స్తవనం చేయుచుండగా మందబుద్ధులు భక్తి నంగీకరింపక తామే మహాజ్ఞానులమని భ్రాంతిచెందెదరు మరికొంద అధములు చేతు లెత్తి దణ్ణం పెడుతూ కూడ నిన్ను నిరాకారు డనుట మిక్కిలి విచారకరము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| తాము స్వతంత్రులుగారు | 207 | 40 | 3 | 27 |

# 141

అవ సహస్రాక్ష సేవాసపర్యాస్తుతులతో నిన్ను గొలుచుచుండగా మాబోటిఅల్పుల సేవాఋలు నీకేపాటి అనియు, నీదాసదాసానుదాస్యమే సాయుజ్యమునకు సంధాయక మనుచున్నాడు.

సీ. నీ వెంత నే నెంత నీకు నా కెంతటి
దవ్వు? సిగ్గిలక నిన్ దగులు మందుఁ
జేరి బ్రహ్మాదులు సేవ లొనర్ప మా
బోటులసేవ లేపాటి నీకు?
పూని వసిష్ఠాదిమౌనులు పూజింప
మాపూజ నీ కెంత మాత్ర మయ్య!
సనకాదియోగులు సారెకుఁదలపంగ
నింక మా తలఁపు నీ కేప లెక్క?
నిన్ను శేషాదులు పన్నుగా నుతియింప
స్వామి! మా నుతులు నీ కేమి ప్రీతి?

గీ. నారదాదులు నీ పరిచారకు లంట!
ఏను నీ కింకరుం డను టెంత కెంత?
ఆత్మఁ బరికింప నొక యుపాయమ్ము దోఁచె
ఫణిగిరీశ్వర! నీ బంటు బంట నగుదు.

శేషశైలేశ్వరా! నీ వెంతో గొప్పవాడవు. నే నెంతో అధముడను నీకు నాకు గల అంతరువు అంతులేనిది. అయినను నేను సిగ్గుచెందక నీవెంటబడుచున్నాను బ్రహ్మాదిదేవతలు సమీపించి నిన్ను సేవించుచుండగా మాబోటి అల్పులసేవలు నీ కేపాటివి? వసిష్ఠాదిమహర్షులు పూనికతో నిన్ను పూజించుచుండగా మావంటి హీనులపూజలు నీకు ఏపాటివి? సనక సనందనాది యోగులు పలుమారు నిన్ను స్మరించుచుండగా ఇవి మావంటివారి తలంపులు నీ కెక్క డెక్కును? అదిశేషుడు మున్నగు వాగ్విశిష్టులు నిన్నొప్పుగా పొగడ ప్రభూ! మావంటివారిపొగడ్తలు నీ కేమి దుర్లభమా? కా దనుట. నారదాదిమౌనీంద్రులు నీపరిచారకులు కాగా నేను నీ కింకరుండ నని చెప్పుట ఎంత కెంతమాట? అయితే ఆత్మలో నాలోచించి ఒక ఉపాయము తెలుసుకొంటిని. ఓ ఫణిగిరీశా! నీబంట్లకు బంటగుటయే ఆ యుపాయము ఇట్టి దాసానుదాసత్వంవల్ల స్వామిసాన్నిధ్యం సులభ మన్నమాట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నీ వెంత నే నెంత | 209 | 51 | 8 | 35 |

## 142

అవ : దాసు డెంతటిహీనుడైనను శరణన్నచో తప్పుల సైరించి కాపాడవలెనను
చున్నాడు

సీ. తలవంచి మ్రొక్క నిర్దయ వహింపఁగ రాదు
కొలిచి బంట ననంగ నలుగరాదు
నిలిచి నీయెదుట కన్నీట దైన్యముఁ జాట
దండగీఁ డని కావకుండ రాదు
అటు శరణుసారంగ నాజ్ఞ వెట్టఁగ రాదు
సరి పూరిఁ గఱవంగఁ జంపరాదు
అగుదు జగద్ద్రోహి నయిన నీ నామమ్ము
పలుకంగ కరఁగక తొలఁగ రాదు

గీ. దిక్కు నీవని నమ్మగా దిగవిడువఁగ
రాదు పల్లెత్తుమా టనరాదు నీదు
దాసుఁడను వేంకటేశ్వర! తప్పు లెల్లఁ
జేసివచ్చితి నన్ను రక్షింపు మయ్య!

శిరస్సువంచి నమస్కారం చేయగా ఓ వేంకటేశ్వరా! నీవు కఠినముగా మండరాదు. నిన్ను సేవించి నీ సేవకుడ ననగా కోపించకూడదు. నీ ఎదుట నిలబడి ఏడ్పుతో నా దీనత్వాన్ని చాటుకొనగా దుర్మార్గుడని కాపాడ కుండరాదు యుద్ధములో బల ముడిగినశత్రువు గడ్డిపోచను నోట కరచుకొనగా అట్టివానిని చంపరాదుగదా! అదేవిధముగా శరణాగతి పొందిన వాని విషయములో ఎట్టి కఠినంపుటుత్తరువులు చేయరాదు నేను లోకద్రోహినే అగుదునుగాక! అయినను నీ నామోచ్చారణ చేసితినిగాన నీవు దయార్ద్రచిత్తుడవుగాన తొలగిపోరాదు దిక్కు నీవే అని నమ్మినవాడు నన్ను వదలిపెట్టరాదు నన్నొకమాట అయినా అనరాదు ఓ వేంకటాద్రీశా! నీదాసుణ్ణి. ఎన్నోతప్పులు చేసి నీయండ చేరితిని. నన్నుకాపాడు తండ్రీ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శతాపరాధములు | 100 | 501 | 1 | 338 |

## 143

అప అల్పాల్పవిభవాలకు జనులు మురిసిపోదురు, మఱి సర్వాధికుడవైన నీవు మాపాలిటివాడ వైతివి ఇది మాభాగ్య మని పొంగిపోవుచున్నాడు.

సీ. ఇంతటిదేవుంత వీవు మాకుండంగ
నెంతవారము భాగ్య మేమిచెప్ప?
తలకొని యొకకొంత ధనము గనినవాఁడు
వికటగర్వమ్మున విఱ్ఱవీఁగు
బలువుగ నొకరాజుఁ బట్టి కొల్చినవాఁడు
తన కెవ్వఁ రీడని తలఁచుచుండు
చిన్నమంత్రము పంపుసేయించు కొనువాఁడు
గురుఁడ నందఱ కంచు మురిఁయుచుండు

గీ. ఎగున నొక్క దుర్గము నెక్కి యేలువాఁడు
పగఱఁ జీరికిఁ గొనక తా బలువుఁ డనును
అనుపమ వృషాఖ్యశిఖరి నున్నట్టి నిన్ను
నుల్లమున నమ్మినట్టి ధన్యుండ నేను.

వృషగిరీశా! ఇంతటిగొప్పవాడవు నీవు మాపాలిటిదైవమై యుండగా మే మెంత గొప్పవారమో కదా! మాభాగ్యము వర్ణనాతీతము కొద్దిపాటిధనం సంపాదించుకొన్నవాడు ఎంతో గర్వముతో విఱ్ఱవీగుచుండును. అమూల్యమగు నీప్రాపు గన్న మా కెంతగర్వ ముండవలెను ; అయినను మేము వినీతులమై మెలగుదుము. ఒకా నొకమానవాధీశుని కొలిచి అతనిదయకు పాత్రుడైనవాడ తనకు సమాను డెవ డని తలంచునుగదా ; నిన్ను గొలిచే భక్తులకెంత అహంకార ముండవలెను; అయినను నీదయవల్ల వారు విధేయులై వర్తింతురు క్షుద్రమంత్రముచే క్షుద్రదేవతలవల్ల చాకిరి చేయించుకొనేవారే తా మందఱకు గురువుల మంటూ మురిసిపోతుంటారు. ఒక్క దుర్గానికి అధిపతిఅయినవాడు విరోధులను లెక్కచేయక తానే బలవంతుడ ననుకుంటాడు సాటిలేని వృషాద్రిపై నుండే నిన్ను నేను మనస్సున నమ్మితిని. కనుక నేను ధన్యుడను

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతటి దైవమవు | 100 | 504 | 1 | 338 |

# 144

అవ : దశావతారము లెత్తినవాడు శ్రీవేంకటేశ్వరుడే యని వర్ణించుచున్నాడు.

సీ. ఇట్టె మమ్ముల( బ్రోచు టేమి కడిది నీకు
        పదిరూపు లైతివి బట్టబయట
    చదువుల చిక్కులు సవరించితివి కొండ
        మొదల( గ్రుంగగ నెత్తి మోచినాడ,
    వుద్ధరించితి భూమి యుదధిపాలగానీక
        యదన నా ప్రహ్లాదు నాదుకొంటి,
    వడుగుల మాటనే యఖిలమ్ము గొలిచితి
        బడి రాచపగ నీగి ప్రబలినావు
    చెకిదంపులంక విభీషణునకు నిచ్చి
        యడరి పాండవుల దిక్కై నిలిచితి

గీ. త్రిపురకాంతల గుట్టెల్ల( దీఱ( గలచి
    కలికిరూపయి యిపుడు వేంకటగిరీంద్ర
    శిఖరమున నిల్చి మా నుతుల్ చిత్తగించి
    యేలుచుంటివి లోకాల నిందిరేశ!

వేంకటాద్రినాథా : నీవు భక్తుల ననుగ్రహించుటకై పదిరూపా లెత్తితివి అట్టినీవు ఈ విధంగా మమ్ము కాపాడుట ఏమివింత ? తొలుత నీవు తారుమారైన వేదాలను చక్కజేసితివి (మత్స్యావతారం). మందరగిరి మునిగి పోగా దాని నెత్తి నిల్పితివి (కూర్మావతారం) హిరణ్యాక్షుడు భూమిని సముద్రములో ముంచబూనగా పైకెత్తితివి (వరాహావతారం). పరమభాగవతుడైన ప్రహ్లాదునికి అదనులో సాయపడితివి (నృసింహావతారం) మూడడుగులతో భూనభస్సులు కొలిచితివి (వామనావతారం) ఇరువదియొక్కమార్లు దండెత్తి దుష్టరాజుల పరిమార్చి పగ సీగితివి (పరశురామావతారం) భయంకరమైన లంకను జయించి భక్తుడైన విభీషణున కిచ్చితివి (రామావతారం) ఉప్పొంగి పాండవులకు అండగా నిలిచితివి (కృష్ణావతారం) త్రిపురకాంతలగుట్టు రట్టు చేసితివి (బుద్ధావతారం) ఇందిరాప్రియ వల్లభా ! ఇపుడు కల్కివై కలిలో వేంకటపర్వతశిఖరమున వెలసి మామనవు లాలించుచు లోకాల నేలుచున్నావు (కల్క్యవతారం).

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇట్టె మమ్ము రక్షించుట | 108 | 503 | 2 | 340 |

# 145

అవ. స్వామికి దాసునికిగల సంబంధమును సోదాహరణముగా నిరూపించు చున్నాడు

సీ. కినుకతోఁ జంకబిడ్డను తల్లిడించిన
పాయునే పైపయిఁ బ్రాకుగాక
ఓపక దొసఁగుల కొఁగి వేసరిన నీదు
చరణముల్ గతిగాక చనఁగఁ గలనె?
చదివించు నయ్యగారు జంకించి చూచిన
యొదిగి చదువుగాక యోప ననునె?
వెతలిగుణాలకు వెడలఁద్రొబ్బిన నీకె
మ్రొక్కుడుగాక యే దిక్కు గందు?

ఆ. దాది చెక్కుమీటి త్రాగింపఁగా పాలు
మ్రింగు గాక కాదనంగ వశమె?
నీవు కరుణఁబ్రోవ నే మెఱసెదఁ గాక
మానఁగలనటయ్య! శ్రీనివాస!

తల్లి కోపించి చంకనున్నబిడ్డను దిగవిడచినను ఆ బిడ్డడు తల్లిమీదనే పడును గాని వదలి వెళ్ళడు అదేరీతిగ ఓ శ్రీశా! నాయపరాధములను నీవు సైరింపక విసిగివేసారినను నీపాదాలే నాకు దిక్కు. వానిని వదలి వెళ్ళను. విద్యనేర్పే గురువు శిష్యుని ఎంతబెదరించినను వాడు విధేయుడై చదువును గాని కాదనడు ఆ విధముగా ఓ స్వామీ! నాచెడుగుణాలవల్ల నన్ను నీవు వెడలగొట్టినను నీకే మ్రొక్కుదుగాని నిన్ను కాదని యన్యుని శేరను. పెంపుడుతల్లి బుగ్గగిల్లి బిడ్డను పాలుత్రాగింప ఎట్టకేలకు ఆ శిశువు త్రాగునుగాని మానడు. ఆ చందమున నీవు దయతో నన్ను కాపాడగా పెంపుసొంపు గల్గియుందును గాని తొలగత్రోసుకొనలేను.

దాసులకు ప్రభువు తల్లి తండ్రి గురువు దాదివంటి వాడని తాత్పర్యము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతకంటేఁ దగు బంధు | 180 | 400 | 2 | 270 |

# 146

అవ శ్రీవేంకటేశ్వరుని దర్శించినచో దేవతలైనను, మానవులైనను మోహితు లగుదురని నుడువుచున్నాడు

సీ. భాగీరథికి గన్న పాదపద్మమ్ములు
మరుజన్మభూములౌ మంచితొడలు
నలువకు నెలవైన నాభినాళీకమ్ము
రమకు తావైన యురఃస్థలమ్ము
అందఱ రక్షించు నభయహస్తం బరి
ధ్వంసకమ్మైన గదాకరమ్ము
జగము నాజ్ఞాపించు చక్రహస్తము జ్ఞాన
సంధాయకంబైన శంఖహస్త

గీ. మాగమము లొప్పు నగుమొగం బమ్మ తులసి
నెలయు శీర్షంబు, మహిమలఁ దెలుపు రూపు
చూచి మోహింపకుందురే సురలు నరులు
అంజనాద్రీశ! నీవు ప్రత్యక్షమైన

ఓ అంజనాచలాధిపా! మూడులోకాలను పవిత్రతను చేకూర్చే గంగను గన్న నీయడుగుదామరలు, మన్మథునికి పుట్టినచోటులైన నీతొడలు, నాల్గుమోములుగల బ్రహ్మకు స్థానమైన నీనాభికమలము, లక్ష్మీదేవికి నిత్యనివాసమైన నీవక్షఃస్థలము, అందఱిని కాపాడే నీ అభయహస్తము, శత్రునాశనం చేసే గదగల నీచేయి, లోకాలను ఆజ్ఞాపించే చక్రాయుధముగల హస్తము, జ్ఞానాన్ని ప్రసాదించే శంఖం గల హస్తము, వేదాలతో ప్రకాశించే చిరునగవుగలమోము, తులసీదేవిచే తులకించు నీశిరస్సు, మహామహిమలను చాటే నీరూపము ప్రత్యక్షంగా చూచి దేవతలు, మానవులు మోహితులు కాకుందురా? వారు నిన్ను మోహింతు రనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చూచి మోహించ కుందురా | 181 | 408 | 2 | 272 |

## 147

లన. నీప్రాపునందుటకు మఱి మాకేయుపాయము లుపయోగపడవు. కాన అవ్యాజకరుణతో నీవే మమ్ము మన్నింపవలెనని వేంకటేశ్వరుని వేడుచున్నాడు.

సీ. ఏ యుపాయములు మా కింకఁ బనికిరావు
నిర్హేతుకముగ మన్నింపు మయ్య!
ఇవల నింద్రియజయం బేడ? నే నేడ? యీ
భువి నింద్రియములతోఁ బుట్టె తనువు,
అవల నిశ్చలబుద్ధి యదియేడ? నే నేడ?
భవము చంచలమనఃప్రాభవమ్ము.
ఎలమి కర్మవిముక్తి యేడ? నే నేడ? క
ర్మముల కధీనమై మలయు బ్రదుకు,
ఘనమైన సాత్త్వికగుణ మేడ? నే నేడ?
కలియుగం బిది పుట్టుగలిగె నిందు,

గీ. ఘోరతప మేడ? నే నేడ? మోఱకుంత
ననిశమున్ నీకు నే శరణాగతుండ
పాలనము సేయుమ ప్రపన్నపారిజాత
బిరుదధారివి గదవయ్య! తిరుమలయ్య!

తిరుమలనాథా! నీదయ పొందడానికి ఇక మాకెట్టిమార్గ మగపడదు. నీవే నిష్కారణకారుణ్యముతో మమ్ము మన్నించు ఈ లోకములో శరీరం ఇంద్రియాల తోడనే పుట్టినది అట్టి ఇంద్రియముల జయించుటెక్కడ? నే నెక్కడ? ఇంద్రియ జయం అశక్య మనుట అటుపై బుద్ధినిలుకడ ఎక్కడ? నే నెక్కడ? నిశ్చలబుద్ధి కల్గియుండుట సాధ్యం కాదనుట జన్మము చంచలమైన మనస్సుయొక్క పెత్తనము కల్గినట్టిది మఱి కర్మపరిత్యాగ మెక్కడ? నే నెక్కడ? ఈ రెంటికి హస్తి మశకాంతర మనుట. కర్మపరిత్యాగం సాధ్యపడదని భావము బ్రతుకు కర్మాధీనము కదా! ఉత్తమమైన సత్త్వగుణ మెక్కడ? నే నెక్కడ? సత్త్వానికి తనకూ స్వర్గ నాగలోకాలంత దూర మనుట ఇది కలియుగము కాబట్టి ఇక్కడ పుట్టితిని గనుక సత్త్వానికి తా వెక్క డనుట మఱి కఠోరతపస్సునకు నాకు గూడ అంతర మెంతో గదా! పైవేవియు సాధింపలేని మూర్ఖుడను. ఎప్పుడు నీశరణువేడని వాడను నన్ను కాపాడు ఓ స్వామీ! నీవు "ప్రపన్నపారిజాతము" అనే బిరుదు కలవాడవుగదా! అనగా ప్రపత్తి చెందినవారికి పారిజాతమువలె కోర్కు లిచ్చేవాడవుగదా! ఆ బిరుదు సార్థకం చేసుకొమ్మనుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏ యుపాయములు మాకింక | 181 | 408 | 2 | 275 |

# 148

అవ : శ్రీనివాసుడు సమయకర్మభేదములచే భక్తుని పరీక్షించు చున్నాడు

సీ. ఒకపరి సులభుండ వొకట దుర్లభుఁడవు
తగ ఘటియింతువు తలఁపు మఱపు
అక్షరాల్ పలికింతు వవియు వ్రాయింతువు
నీవు వెలిగఁ జేయ నేర నొకటి
ఒనరఁ బూజలుగొందు వొకమరి మానుదు
కూర్తువు నిదుర మేల్కొలుపు దీవె
జ్ఞాని గావింతు వజ్ఞాని నొనర్తువు
నీవిగా కీపనుల్ నావి యగునె !

గీ. ఒక్కసారి నాలోనుండు వొక్కతూరి
సప్తగిరుల నుండెదవు సంసారి గాఁగ
దాసుగాఁగఁ జేయుదువు నాదోస మెఱుఁగ
కాలమును కర్మమును నీవె కన్నతండ్రి !

ఓ స్వామీ ! నీ ఒకదశలో సులభుడవుగను, వేఱొకదశలో దుర్లభుడవుగను ఉందువు భక్తులనోట మంత్రాక్షరములను పల్కింతువు. వాటిని (రామకోటి మున్నగువాటిని) భక్తి ప్రసాదించి వ్రాయింతువు నిన్ను విడచి నే నొకపనీ చేయను ప్రసన్నుడవై ఒకసారి మాపూజలను స్వీకరింతువు మఱొకసారి పెడమొగ మగుదువు. మాకు నిద్రను కలిగించేది నీవే మేలుకొల్పునదికూడ నీవే. ఒకప్పుడు జ్ఞానమతునిగా, మఱొకప్పు డజ్ఞానిగా చేయుదువు పైరెండు దశలలోని పనులు నీవేగాని నావిగావు. ఒకపరి నాలోనే నీవు గోచరింతువు ఇంకొకతూరి ఏడు కొండలపై ప్రకాశింతువు నీవు సర్వవ్యాపకుడవుగదా ! నాలో దోషాలు తెలియుటకై నన్ను సంసారిగను, దాసునిగను చేయుదువు ఓ కన్నతండ్రీ ! కాలమూ కర్మమూ అన్నీ నీవే

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సత్యము సేయఁగవచ్చును | 157 | 269 | 2 | 180 |

# 149

ఉ. అంబరీషునికి, అజామిళునికినీ భగవంతునిచేరుటకు నామామృతమే ముఖ్యసాధన మనుచున్నాడు

సీ. ఏ ఎకస్మునిదెచ్చి పర మీయఁ దలఁచిన
మేపుల కేపోక మెలపుగనునె ?
తీపులు చూపులు తివిరి నా వెనువెంట
నేఁడేఁ గలనో నే నల్లపొద్దు ?
అధమాధముని దెచ్చి యధికుఁ జేయఁ దలంప
విధినిషేధమ్ములు వినునె చెవుల ?
నిధినిధానమ్ములు నిచ్చనిచ్చలు పెక్కు
విధముల నెటు లేద పెట్టఁ గలనో ?

గీ. అమితకష్టుంప నగునాకు నలవిగాని
మాతి మొసంగినచో నేను మరగఁ గలనె ?
అహానగాధిప ! నీదు నామామృతమ్ము
నిచ్చి యెటులైన నన్ మెఱయింతుగాక.

పాపకర్మ లాచరించే వానిని తెచ్చి పరమపదం ఈయదలచితే వాడు తిండి పోతై ఉండునేగాని పరమునకై జాగ్రత్తపడునా ? పడ డనుట తీపిపదార్థాలను అందమైనరూపాలను నేను కోరుతుండగా వాటిని నీ వెల్లకాలము నా కెక్కడ ఇవుకార్పగలవు ? సహూర్పలే వనుట నీచాతినీచుని తెచ్చి గొప్పవానిని చేయ దలచినచో వాడు చెవులార కార్యాకార్యముల నాలకించునా ? ఆలకించ డనుట. ధన హీనుడగు దరిద్రునికి నిధినిక్షేపాలను ఎల్లవిధముల ఎక్కడ పెదజల్లగలవు ? పరమ నాయకునివానికి శ్రేష్ఠమగు వైష్ణవమత మిచ్చినచో వాడు దాని నాచరించగలడా ? ఆచరించలే డనుట ఓ శేషాద్రిపతీ ! పైవిధములగాక నీ నామమనే అమృతాన్ని మిక్కిలి సులువైనదానిని నా కనుగ్రహించి ఏ విధముచే నైనను నన్ను ప్రకా శింప జేయుము అనగా పునీతుని గావింపు మనుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దైవమా పరదైవమా | 47 | 201 | 1 | 104 |

# 150

అవ అమాయికభక్తుడు విన్న చేరినాడు వానిని పోద్రోయక దయతో కావుమనుచున్నాడు

సీ. జ్ఞానమ్ము నెఱుఁగ నజ్ఞానమ్ము నెఱుఁగను
మానను విషయముల్ మరగి మరగి
నీ నామము నొడివి నీ లెంక ననుకొందు
దిద్దుకో యిందుకే తృప్తిచెంది
ఎఱుఁగ నకర్మమ్ము నెఱుఁగ సుకర్మమ్ముఁ
బ్రకటసంసారమ్ము భ్రాంతివదల
ఒకపనివాఁడనై యూనితి ముద్రల
నిందుకే మొగ మోడి యేలుకొనుము

గీ. విసువకుము వెఱ్ఱివాఁడని కసమవారు
నవ్వకుండఁ గాపాడుకో నన్ను, నీకు
మ్రొక్కెదను నీదుకన్నులముందుఁ బడితిఁ
గనుము పోఁద్రోవరాదు వస్తనికరింపుం

ఓ స్వామీ! నాకు జ్ఞాన మేమిటో అజ్ఞానమేమిటో తెలియదు విషయాభిలాష మెండుగనుక రుచిమరగి వాటిని వదలను నీనామోచ్చారణచేసి నీదాసుడననుకొందును ఈ మాటకే నీవు తృప్తిపడి నన్ను చక్కజేసికొనుము అకర్మకర్మముల మంచిచెడ్డ లెఱుగను. ఈ సంసారములో భ్రాంతి వదలలేను నే నొకసేవకుడనై నీముద్రలు ధరించితిని ఈముద్రాధారణకే నీవు మొగమోటముతో నన్నేలుకొనుము నేను పిచ్చివాడనని నవలక, ఇతరుల అపహాస్యానికి గురిసేయక నన్ను కాపాడ కొనుము నీకు నమస్కారము నీకంటబడితిని. చూస్తూ నన్ను వదలకు కనికరించు స్వామీ!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| విడువరా వెంతైనా ' | 101 | 2 | 2 | 2 |

# 151

అ: చిడుచన్నకాలంలో కాముకుడనై ఇపుడు నీదర్శనంవల్ల జ్ఞానం పొందితి ననుచున్నాడు

సీ. చంచలనయనాల సతులఁ బారికిఁ జిక్కి
చలియించె నాదు దిచ్చరి మనస్సు
కంచుకు త్తికబోంట్ల గానమ్ములకుఁ జొక్కి
కంచుఁ బెంచాయెఁ బో కపటు గుణము
తీపిమాటల ముద్దు తెఱవల భ్రిమఁ దరి
తీపులపాలాయెఁ దెలివి యెల్లఁ
బూపనవ్వుల విరిబోఁడులఁ గని కని
పూఁబిందెమై పోల్లువోయెఁ దపము

గీ. కోరికోరి తొయ్యలులతోఁ గూడి మాడి
యెల్లమైన విరాగంబు కొల్లఁ బోయె
నీటునన్ వెంకటేశ్వర ! నిన్నుఁ జూచి
నేను జూటరి నిపుడు సుజ్ఞాని నైతి.

ఓ వేంకటేశ్వరా! చంచలములైన కన్నులుగల స్త్రీలకు లోనై వ్యభిచారి వంటి నామనస్సు చలించిపోయినది కించుకించములు గల్గిన అందగత్తెల గానములకు పరవశమై చివరకు నాగుణము తారుమారైనది. తీపిమాటలచే వశీకరించు స్త్రీలపైని భ్రమతో నా తెలివంతయు అపేక్షల పాలాయెను పూలమొగ్గలవంటి నవ్వులుగలిగిన యువతులను గాంచి నాతపస్సు పూపిందెలోనే (ఆరంభములోనే) వ్యర్థమై పోయినది ఆశించి, ఆశించి పెలదులతో కలసి మెలసి స్వచ్ఛమైన విరక్తి కొల్లబోయినది. మోసగాడనగు నేను ఓ వేంకటనాయకా! నిన్ను దర్శించి ఇప్పుడిపుడే మంచిజ్ఞానవంతుడ నైతిని.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమిసేతు దేవదేవ | 83 | 401 | 1 | 289 |

# 152

అవ : భక్తి లేకపోతే మనస్సు, మాయ, ఇంద్రియాలు లోబడవని, కామక్రోధ హింసలు నశించవని సెలవిస్తున్నాడు

సీ. కడఁగి నీ యడుగులఁ గట్టిపెట్టినఁ గాక
సందులఁ జొరు బుద్ధి చక్కఁబడునె ?
నిలుకడ నే ప్రొద్దు నిన్ను గొల్చినఁ గాక
తొలఁగునే కపటపుఁ దుందుడుకు మాయ ?
ఉడివోని రుచులు నీ కొప్పగించినఁ గాక
పంచేంద్రియమ్ములపా టణఁగునె ?
సంశయింపక నిన్ను శరణుఁ జొచ్చినఁ గాక
కామమ్ము క్రోధమ్ము కట్టువడునె ?
గీ. అన్ని కార్యాలు నీకొఱకైనఁ గాక
మాయునే యీపని నెపుడు నేఁజేయు హింస ?
చనునె యజ్ఞాన మంజనాచలనివాస!
అక్కఱగ నీకు మ్రొక్కక యనుదినమ్ము.

అంజనపర్వతంపై నివసించే శ్రీపతీ! ప్రయత్నంతో నీపాదములందు కట్టిపెట్టక పోతే మఱికివాడలలో పారాడే బుద్ధి చక్కబడుతుందా ? చక్కబడ దనుట. నిశ్చలంగా కలకాలం నిన్నే సేవించితే తప్ప ఈ మిడిసిపడేమాయ తొలగిపోవునా? పో దనుట. తృప్తిచెందని రుచులు నీ కప్పగించక పోతే ఈ అయిదుఇంద్రియాల ఆట అణగారునా! అణగార దనుట సందేహము మాని నిన్ను శరణన్నగాని కామక్రోధాలను కట్టివేయ గలమా ? కట్టివేయలే మనుట మా దైనందినకృత్యాలు నీకొఱకు కానిచో ఇక్కడ నేను చేసే హింస రూపుమాయునా ? మాయ దనుట. ఆసక్తితో నీకు అనుదినం నమస్కరించకుంటే ఈ అజ్ఞానం మమ్ము వదలిపెట్టునా? వదలిపెట్ట దని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎన్నిపాట్లఁ బడ్డాను | 172 | 354 | 2 | 238 |

## 153

అవ : సంసారసాగరంలో మునిగి మునిగి చివరకు శ్రీశరణాగతియే సాయుజ్యప్రద మని ఎఱింగితి ననుచున్నాడు.

సీ. ఎల్లయోనులయందు నే మున్నుఁ దాల్చిన
జన్మమ్ములే యివి, సాకె కేను
కన్న వే వర్ణాశ్రమోన్నతి ధర్మమ్ము,
లనుభవించిన వి యైహికములుఁ,
ఆసల నేఁ దిరుగాడిన దెస లివే,
చవిచూచినదియె యీ సంసారసుఖము,
గడియించినవియె యీ ఘనసంపదావళుల్,
నుడివిన యదియె యీ నుడులశాళి,

గీ. కామినీజనభోగమ్ము గాంచి నదియు,
మనసున హరిన్ స్మరింపను, మఱచియైన
నుచ్చరింపను హరినామ మొక్కమారు,
హరిచరణదాస్యమే గతియందు నెఱుఁగ,
నిప్పు డెఱిఁగితి శ్రీవేంకటేశు శరణ
మొకఁడె సాయుజ్యపద మిచ్చి యోము ననుచు.

అనాదిగా నానావిధజాతులందు పొందిన పుట్టువులనే ఇప్పుడును పొందుచున్నాను. ఈ వర్ణాశ్రమధర్మాలు పలుమారు నేను చూచినవే. ఈ ఇహలోకసుఖాలుగూడ గడచిన పుట్టువులందు అనుభవించినవే. గతజన్మలలో ఆశతో నేను తిరుగాడిన దిక్కులే ఇవి. ఇప్పు డనుభవిస్తున్న సంసారసుఖం ఇదివరకు నేను రుచిచూచినదే. ఇప్పుడు సంపాదించిన ధనధాన్యాదులు, మాట్లాడేమాటలు మునుపటివే. ఇప్పటి కాంతాసంభోగములు అనుభుక్తములే. కాని పొరపాటుగా నైనను, ఒక్కసారైనను హరినామస్మరణము చేయ నైతిని. భగవత్పాదసేవయే గతియని తెలియ నైతిని. కాని శ్రీశచరణసేవయే సాయుజ్యము నిచ్చి కాపాడు నని యిప్పు డెఱిగితిని

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కలుగుట గలిగినవాఁడే | 184 | 424 | 2 | 281 |

# 154

అవ అవసరం వచ్చినపుడు వదలిపెట్టక నన్ను కాపాడుకొమనే నీకు మెలుగైన పని యని స్వామితో ననుచున్నాడు

సీ. ఏమందు రీ మాట కిందరు నీ మాయ
  నేటిపా నిన్ను తా మించ నవునె ?
నే నిన్నుఁ గొలిచితి నీవు న న్నేలితి
  పంచేంద్రియము లేల పసులుగొనునొ ?
కన, బంట్లచే తేరకొండ్రు పెట్టిగొనంగ
  నీ కుంరకుండుట నీతి యవునె ?
పుట్టింపగా నీవు పుట్టితి నేను, నన్
  పట్టి కర్మం బేల బాధపెట్టు ?
ఒకరిసొమ్ము నకు వేఱొకరు చేసాచిన
  తిట్టి వహించుకోఁ దగదె నీకు ?

ఆ. ఎదుట నీవు గలుగ నిహములో నేనుండ
చిత్త మేల నగుమ చిన్మ్మరేఁగు ?
అదన వేంకటేశ ! వదలక నన్నుఁ గా
పాడుకొనుట నీకు వన్నె గాదె !

నీచే సృజింపబడినమాయ నిన్ను మీఱగలదా? మీఱజాలదనుట ఈ మాటకు ఎల్లరు ఏమంటారు ? అందరూ అంగీకరింపవలసినదే అనుట నేను నీకుబంటును. నీవు నా ఏలికవు. కాగా పదుమ పంచేంద్రియాలు నావలన ఏల పసులుగొనుట? పసులు కొనరాదనుట నీకు బంట్లమైన మాచేత తేరగాండ్రు- అనగా ఏలికలు కాని ఇంద్రియాలు ఎనులుచేయించుకొనుచుండగా నీవు ఒప్పరికించుట న్యాయమా ? నీవు ఇంద్రియాల బొంగు బ్రింగింపవలె ననుట నీవు పుట్టించావు నేను పుట్టినాను. మధ్యలో ప్రాకృతకర్మ మెందుకు నన్ను బాధిస్తుంది? నీ సొమ్మయిన మమ్ము మహాకరు అనఁగా కర్మ, గ్రహింపగా నీవు నా పీపుచరచి వన్ను నీసొంతం చేసుకొన వలదా? నాయెదుట నీవున్నావు నేనూ ఇక్కడే ఉన్నాను మననందున ఈ చిత్తమేల చాపల్యం బొందుట? సమయములో అనగా నా చిత్తము భ్రమించునపుడు నన్ను వదలిపెట్టక ఆదుకోవడం నీకు వన్నె వాసి కలిగిస్తుందికదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| ఏమందురు యీమాటకు | 106 | 38 | 2 | 25 |

# 155

అవ. శ్రీనివాసుడు సూత్రధారుడై జీవులనే బొమ్మలను ఆడించుచుండు నని యన్నాడు

సీ. సహజంబైన నా బుద్ధి చక్కఁగా నుండిన
నీ కృప ఋజుగతి నెగడుఁ గాదె!
వాఁగెంత కొంకర వంకర లయినను
పుడమి లోఁగొనకుండఁ బోవునయ్య
ఎడఁదలో నా భక్తి కడు కొంచెమైన నీ
విడు వరాల్ లెక్క కెక్కుడు గదయ్య!
గుడి చిన్నదైనను గుడిలోని దేవుని
మహిమ గొప్పది గాక మట్టమయ్య!

గీ. నిన్నుఁ జింతింప కుండిన నన్ను నీవు
కృపను జేకొనినాఁడవు, కీలుబొమ్మ
తా నచేతనమై యున్న తిద్ద సూత్ర
ధారుఁ డాడించును గదయ్య! దైత్యదమన!

ఓ దేవా! నింద్యమైన నాబుద్ధి ఎంతచెడ్డదైనా నీదయయేమో చక్కగానే నామీద ప్రసరించునుగదా! వాగు వంకర టింకరగా (కుటిలముగా) తిరుగుతున్నా భూదేవి దానిని తనలో నిముడ్చుకొనకుండునా? ఇముడ్చుకొను ననుట ఇచ్చట భక్తునిబుద్ధి వాగువంటిదని, భగవంతుడు భూదేవివలె క్షమావంతుడూ, దయావంతుడూ అని తాత్పర్యం. నా హృదయములోని భక్తి మిక్కిలి స్వల్పమైనదే కాని నీ విచ్చేవరాలు లెక్కలేనన్ని. గుడి చిన్నదే అయినా అందులోని దేవుడు ఎక్కువ మహిమగలవాడై ఉంటాడు. గుడిమాదిరి నాభక్తి కొద్దిపాటిదే అయినా అందులోని దేవునిమహిమ ఎక్కువైన రీతిగా నీ విచ్చేవరాలు కడుగొప్పవి. కీలుబొమ్మవలె జ్ఞానహీనుడనై నిన్ను స్మరించని నన్ను నీవే దయతో స్వీకరించినావు. సూత్రంపట్టుకొని బొమ్మలాడించేవాడు ప్రాణంలేని ఆ బొమ్మలను ఆడించునుగదా! అట్లే జగన్నాటకసూత్రధారివి మమ్ములను ఆడిస్తుంటావు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| హరి నారాయణకృష్ణ | 198 | 507 | 2 | 343 |

## 156

అవ : అజ్ఞులకు విజ్ఞుడైన తనకు గల ప్రవృత్తిని వెల్లడించుచున్నారు.

సీ. కల దందఱకు వారి కర్మఫలమ్ము, నా
పాణి నున్నది నీ కృపాఫలమ్ము,
అమరులకున్ మథితామృతమే నాకొ
అచ్చమౌ నీదు నామామృతమ్ము,
సంసారమూలమ్ము సర్వులబ్రదుకు, నీ
పాదమూల మ్మగు నాదుబ్రదుకు,
వెతలింగోకము రతి వీథివీథిని, నాదు
త్రికరణరతి భావదివ్యవీథి,

గీ. తగుల మెల్లరకున్ బంధుతతులయందు
నాకు సక్తి నీ భక్తజనమ్మునందు,
ఏమిపల్కెద నా భాగ్య మింది రేశ !
మొనయు నా ధ్యాన మెపుడు నీ మూర్తియందె.

మూఢుల కందరికీ వారివారి కర్మఫలాలు వారి కున్నవి. అనగా వారు కర్మలాచరించి వాటిఫలాలు అనుభవించుచుందు రనుట కాని నీకృపాఫలం నాచేతిలోనే ఉన్నది. పాలకడలి చిలుకగా జనించిన అమృతం దేవతల కాహారం. మఱి నాకంటేనో అంతకన్న స్వచ్ఛమైన నీనామకీర్తన మనే అమృతం ఆహారం. జడుల్ బ్రతుకునకు సంసారమే మూలకారణం అయితే నాబ్రతుకు నీపాదమూలమైనది. అజ్ఞులఆసక్తి వీథులవెంబడి తిరుగాడుతుంటుంది అయితే మనోవాక్కాయకర్మముల పరిశుద్ధమైన నాయొక్క రతి ఆత్మవీథిలో విహరిస్తుంటుంది సామాన్యులకు బంధములు బంధువులందే ఉంటాయి కాని నా ఆస నీభక్తజనులమీదనే. అహా ! నాభాగ్యవిశేషమేమి ! ఓ లక్ష్మీవల్లభా ! నాధ్యానము నర్వదా నీమూర్తిమీదనే నిలిచియున్నది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమని విన్నవింతు | 140 | 224 | 2 | 150 |

# 157

ఉప. జన్మలు వెంటవెంటనే అంటుకొంటున్నవి మోక్షమన్ననో అంతకంతకు దూరమౌతున్నది స్వామీ! నిన్నాశ్రయించితిని. భారమంతయు నీదే యని గ్రహించు

సీ. నిన్నటి యాఁకలి నేఁడుకూడఁ గలదు
కన్నదినమ్ములే కడచనియెను
పన్నుగ నిదుర మాపటికి నున్నది యదే
యెన్నంగ రాతిరి యెందొ పోయె,
కాయపుసౌఖ్యముల్ గంపల నున్నవి
ప్రాయమే కై వ్రాలి పండె నదియె
యీ యెడ సంసార మింటనే యున్నది
చేయును నోరును చెనఁటు లాయె,

గీ. వీఁ పెకయు జన్మములు వెంటవెంట వచ్చు
దివ్వె దవ్వాయె మోక్షమే తెడుపఁ దడుప
నెపుడో తెలియుట ? యెచ్చరి కెపుడో ? నీదు
మఱుఁగుఁజొచ్చితి స్వామి ! నా బరువు నీది.

నిన్నటి ఆకలి నేడును ఉన్నది కాని దినములేమో నడచిపోయినవి అనుభవించినవిద్ర మరల రాత్రికి రానే వస్తుంది. కాని రాత్రులెన్నో కడచిపోయినవి శరీరసంబంధములైన సుఖాలెన్నో గంపలకెత్తదగినవి మిగిలే యున్నవి. అయితే వాటి ననుభవింప గలిగిన వయసుమాత్రం దాటి పండిపోతున్నది. ముసలితనం ఎప్పుడోవచ్చిన భావం సంసారం ఎప్పటియట్లే ఇక్కడే పడిఉన్నది. అయితే దాని నిర్వహణకై నోళ్ళు చేతులు ఎన్నో దుశ్చర్యలకు లోనై చెడ్డవైనవి జన్మములు ఎదల టున్నవి. ఎంతప్రయత్నించినా మోక్షము దూరదూరమై పోతున్నది. తెలివి, జాగరూకత ఎప్పుడు కలుగునో ! నీ అండన చేరితిమి. ప్రభూ ! ఇక నాబరువు భారం అంతా నీదే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎన్నడు దెలిసే మెచ్చరి కెపుడో | 258 | 388 | 3 | 327 |

# 158

అవ. స్వయముగా వచ్చి జీవులను వివరించి కాపాడుమని వేంకటాద్రీశుని వేడుచున్నాడు

సీ. పొసగ నీ నాభిని బుట్టిన బ్రహ్మలు
గుఱిగ నీ పూర్వమ్ము నెఱఁగినారె ?
వెస నీ ముఖమ్మున వెడలిన వేదముల్
తివిరి నీమహిమలు తెలిసికొనెనె ?
జడి నీదుమాయల నడచెడు జగములు
నీ మూర్తిచూపంగ నేర్చినవియె ?
తగ నిన్నుఁ గానక తపియించు మానులు
మమ్ము బోధింప సమర్థు లయిరె ?

ఆ. అంతలేసివారి కటువలె నుండంగ
వింతజీవులకు వివేక మేడ ?
ఇంక వేంకటేశ ! యీవె చెంతకుఁ జేరి
పరమకరుణ బ్రోవవలయుఁ గాక !

ఓ వేంకటేశ్వరా ! కల్పభేదముచేత నీ నాభికమలములో పుట్టిన ఎందఱో బ్రహ్మలు చక్కఁగా నీపుట్టుపూర్వోత్తరాలు తెలునుకొనినారా ! తెలిసికో లేదనుట. నీముఖమునుండి వెలువడిన వేదాలు ప్రయత్నించియు, నీమహిమల నెఱిగినవా ! లేదని భావం నీమాయకు లోబడి ప్రవర్తిల్లే లోకాలు నీ ఆకారమును చూప నేర్చినవా ! నేర్వ లే దనుట నిన్ను దర్శింపలేక పరితాపపడే మౌనులు మాకు నేర్ప నేర్తురా ? నేర రనుట అంతేసివారలంకే నిన్నెఱుగలేనిస్థితి ఏర్పడి యుండగా వికృతంపుజీవులకు నిన్నెఱుగ గల్గిన తెల్వి ఎక్కడిది ! లేదని భావము కనుక స్వామీ ! నీవే మాదరిచేరి కరుణతో మమ్ము కాపాడవయ్యా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శ్రమ మెఱుక తమకుఁ దగినంతే | 258 | 335 | 3 | 226 |

## 159

అవ. భగవంతుని ప్రాణవల్లభునిగా బడయుటే పరమధర్మ మని విచక్షణములతో నిరూపించుచున్నాడు

సీ. తెగువం జేసియు నీకుఁ దెచ్చిరి భోనముల్
మగలమాటలు ద్రోసి మానినులు
నిన్నుఁ జేకొంటయే నిర్మలధర్మమ్ము
గాఁగఁ జాటితివి లోక మ్మెఱుంగ
నిను వెంట రుక్మిణి నెఱసాహస మొనర్చె
నన్నదమ్ములమాట నవలఁ ద్రోసి
నిన్ను మోహించుటే నీతిగాఁ దెలుపుచు
వీధుల నామెతో వెడలినావు

ఆ. శ్రీనివాస! నిన్ను సేవింప వచ్చినఁ
జాలుఁ బ్రజలఁ గరుణ నేలె దీవు
నీకు మ్రొక్కు టొకటె నిఖిలపుణ్యమ్ములు
ఘనులఁ జేసినావు కడకు మమ్ము

తమ మగలమాటలు పెడచెవిని బెట్టి మగువలు తెగువతో నీకు భోజనము తెచ్చిపెట్టిరిగదా! నిన్ను చేరుటే అచ్చపుధర్మమని నీవు లోకమునకు చాటి చెప్పినావు. రుక్మిణీదేవి తన సోదరులమాట దూరముగ త్రోసివేసి నిన్ను ప్రేమించినది. నిన్ను వలచుటే నీతి యని నీవు తెల్పుచు ఆమెను రథముపై నుంచుకొని వీధుల వెంట ఊరేగుచు ద్వారకకు బయలు దేరితివి. ఓ శ్రీపతీ! నిన్ను సేవింపవచ్చిన భక్తులను దయతో నీవు కాపాడుచుందువు. నీకు నమస్కరించుటయే సకలపుణ్యముల ఫలము. తుదకు భక్తులగు మమ్ము చాల గొప్పవారిని చేసితివి. అనగా అంతరంగ భక్తుల మైతి మనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏన ధర్మమేద కర్మ | 286 | 198 | 3 | 133 |

## 160

అవ: భోగ్యవస్తువులు ప్రత్యక్షం కాగా మనసు వాటిలోనికి చొచ్చుకొనునేగాని వెనుకకు మరల దని నుడువుచున్నాడు

సీ. ఎక్కడ కొనసాగు నిల బ్రహ్మచర్యము
చెలులఁ గాంచిన బుద్ధి చెదరుఁగాక
ధనధాన్యములు చేతికిని జిక్కఁ జిక్కనే
విరతికి నిమగ్నుఁ గావించుఁగాక
తనివి గల్గునె పదార్థము లంగడులఁ జూడఁ
గోరిక లువ్విళులూరుఁ గాక
సమకొనునె సమాధి సన్నిధి వాజులఁ
గాంచిన స్వారి సాగించుఁగాక

గీ. తనకు నీమీఁద తలఁపెట్లు తనరు నిచటి
సుఖము కనుఁగొనఁ బనులలోఁ జొనుపుఁగాక
దైవమా! నీదు ప్రేరణల్ దాట వశమె ?
జీవు దుస్స్థితి నరసి రక్షించవయ్య !

ఎదుట జవరాండ్రను చూచే సమయంలో బ్రహ్మచర్యం ఎక్కడ కొనసాగుతుంది? కొనసాగదని తాత్పర్యం. ధనధాన్యములు పుష్కలంగా చేతికందుతున్న తరుణంలో వాటిపై అనాసక్తి జనింపక పోగా మక్కువ ఎక్కువ వవుతుంది. బజారులో ఆకర్షణీయమగు వస్తుజాలమును చూడడంవల్ల కోరికలు పుట్టుకొని వస్తూనే ఉంటాయి కాని తృప్తి కలుగునా? కలుగ దనుట. సమీపములో గుఱ్ఱా లుండగా స్వారిచేయవలెనని బుద్ధిపుడుతుంది గాని సమాధి సమకూడుతుందా? సమకూడదనుట. ఇహలోకసుఖాలు మరగినవానికి వాటిసంపాదనకై తలంపు పనులలోనే చొరబడుతుందిగాని నీ మీదికి మళ్ళుతుందా? మళ్ళ దని భావం. నీ ప్రేరణ తోసిపుచ్చడం ఎవ్వరితరము? కాదని భావము. జీవుని దుః కష్టస్థితిని గమనించి ఓ దేవా! నీవే కాపాడాలి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| దైవమా నీ పెరరేఁపణ | 148 | 190 | 2 | 127 |

# 161

అవ సర్వోత్తమం రామానుజమత మని, దానిని స్వీకరించడమే భగవత్ప్రాప్తికి మేలిసాధన మని అనుచున్నాడు.

సీ. పరఁగ నీ చిత్తమ్ముఁ బట్టు నుపాయమ్ము
నినుఁ దెల్పు నీ దాసజనుల బోధ
దురితమ్ము లన్నియుఁ దొలఁగు నుపాయమ్ము
నాల్కకింపైన నీ నామజపమె
పాటిగా నీ మాయ దాటు నుపాయమ్ము
చెఱఁగని నీమీఁది పరమభక్తి
ఆఱు కామాదుల నణఁచు నుపాయమ్ము
గిరివంటి నీ మూర్తి శరణుఁ జొరుట

గీ. నిన్నుఁ బొందు నుపాయమ్ము నీదురూప
మైన యాచార్యుఁడే వేంకటాచలేంద్ర!
యిన్నిటికి మేలగు నుపాయ మెంచిచూడ
మట్టులేని రామానుజమతము గొనుటె

వేంకటాచలపతీ! నిన్నెరుక పరచే నీ దాసుల ఉపదేశమే చక్కగా నీ చిత్తమును గ్రహించే ఉపాయము. నాలుకకు రుచికరమైన నీ నామజపమే పాపాలు పటాపంచలు కావడానికి పరమోపాయం. మాయని నీపైని భక్తియే నీచే సృజింపబడిన మాయను మటుమాయం చేయుట కుపాయం. పెనుగొండవంటి నీ బృహదాకారాన్ని శరణుపొందడమే చెలరేగే కామాది అరిషడ్వర్గాన్ని అణగద్రొక్కడానికి ఉపాయం. 'గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః' అన్నట్లు భగవద్రూపుడైన గురువే నిన్ను చేరడానికి ఉపాయం. అనగా గురువు తన ఉపదేశంద్వారా భగవంతుని సన్నిధికి చేర్చు ననుట. ఆలోచింపగా అన్నిటికన్న మిన్నయగు ఉపాయం నిన్ను పొందడానికి గొప్పదగు రామానుజమతాన్ని అవలంబించడమే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతకంటే మరిలేదు | 169 | 334 | 2 | 224 |

# 162

అవ బంధములనుండి విడిపించి తన హృదయంలో నివసించి కరుణతో కాపాడు మని శ్రీనివాసుని వేడుకొనుచున్నాడు.

సీ. నెపదుఃఖ మొదవిన వేళ వేసరుచుందుఁ
దలవి విరతిఁబొంది తలఁగలేను
అడియాసఁ దిరుగుచు నలయుచుండుదుఁగాని
మతి దోసంగులవల్ల మానలేను
ఎఱుఁగుదు స్త్రీసుఖ మెంతో హేయంబని
ప్రియంపుమదముచేఁ బాయలేను
పాపమ్ములం జూచి భయ మందుదుంగాని
ఓ యయ్య ! అని చేయకుంట లేను

గీ. కాలమంతయు నెఱి విందు కందుఁగాని
యెచ్చరిక నొక్కటన్ వహించ లేను
పురుషోత్తమ ! నను బంధముక్తుఁ జేసి
తలఁపులోపల నెలకొని దయదలంపు

ఇంచుక కష్టము కల్గిన సమయంలో విసిగిపోతానే గాని విరక్తి పొంది ఆ దుఃఖం నుంచి తప్పుకోలేను పేరాసతో తిరిగి తిరిగి అలసిపోదునే గాని నా తప్పిదాలను కొంచెంకూడ మానలేను. యువతులసంగతి వల్ల కలిగే సుఖం ఏవగింపదగ్గదని ఎఱిగికూడ పడుచుదనంవలని మదంచేత వారిపొత్తు వదలలేను పాపాలంటే భయపడుతుంటాను గాని అయ్యయ్యో ! అని చేయకుండా ఉండలేనే అష్టి రాలాన్నిగూర్చి చూస్తూ వింటూ వుంటానే తప్ప ఏ ఒక్కవిషయములో కూడ జాగరూకత వహించలేను మానవుడు స్వప్రయత్నంతో బాగుపడలేడనుట కనుక ఓ పురుషోత్తమా ! జననమరణాత్మకమైన సంసారబంధమునుండి నన్ను తప్పించి హృదయంలో కాపురించి మించినదయతో నన్ను రక్షించు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దేవ నీమాయాతిమిర | 80 | 882 | 1 | 255 |

# 163

అప. మంచి, చెడ్డలనుగూర్చి నిన్ను బాధింపబనిలేదు సర్వానికి నీవే కర్తవు ఉన్నావు

సీ. ఇహపరమ్ములలోన నెందు నన్నుంచిన
　　నిజముగ వెంటింట నీవు గలవు
ఏలినవాఁడవు తా నెందుండు మనిన బం
　　టందుండి కొలువు సేయంగ వలదె ?
పాపపుణ్యముల నే పనికిఁ బూనించిన
　　నంచి రెండీవు కల్పించి నవియె
నోవున పెనిమిటి యేమేమి పనిచిన
　　నది సేయుటయ పాడి యాలి కెపుడు

ఆ. ఏది పల్కించినన్ కర్త వీవె కల్ల
నిజములకు తల్లిదండ్రులు నేర్పఁగాన
పిల్ల లాడుదు రింతె నిన్ వేంకటేశ !
మంచిచెడ్డలకున్ కక్కసించనేల ?

ఏలిక ఉత్తరువు ననుసరించి ఎక్కడ ఉండమంటే అక్కడవుండి సేవించటమే సేవకుని పని ఈలోకంలోగాని, పరలోకంలో గాని నను నీ వెక్కడ ఉంచితే అక్కడ వుంటాను ఆ వెంటగూడ నీవు ఉన్నావుగదా । కర్త ఆజ్ఞాపించిన భార్య నడుచుకోవడం న్యాయంగదా । అదేవిధంగా పాపపుణ్యాలలో నీ ప్రేరణ ననుసరించి దేనినైనా చేస్తాను ఆ రెండు నీవు కల్పించినవేగదా । తల్లిదండ్రులు నేర్పే మాటలనే పిల్లలు పలుకుతారు నిజానిజాలు నానోట ఏది పల్కించిన దానికి కర్తవు నీవే ఓ వెంకటేశా ? మంచిచెడ్డలగూర్చి నిన్ను బాధించ నేల ।

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏదైనా సుఖమే | 382 | 133 | 11-1కా | 124 |

## 164

అన : తిరుమలనాథునిపైని భక్తియే పరమధర్మము ఇతరధర్మములు కర్మపులు అనవసర మనుచున్నాడు

సీ. విధినిషేధములకు వెలివంగఁ బనియులే
దచ్యుత! నీ దాసుఁ డైనజాలు
విడువరానివి ధర్మవిధు లన్నిటిని వీడి
విచ్చలవిడి గొల్లపెలఁదు లెల్ల
బడి నిన్నుఁ దలఁచుటే పరమధర్మ మ్మాయె
నితరధర్మమ్ము లింకేటి కయ్య!
మానఁగ రాని కర్మపుమార్గముల్ మాని
యతులు పూజ్యులుగ విఖ్యాతి గనిరి

గీ. నీయెడంగల నియతియె నిర్మలంపు
ధర్మ మనియెఁ సత్యంపుమర్మ మెఱిఁగి
నీ చరణభక్తి సలుపుట నిక్కవంపుఁ
దెలివి యగుఁగాదె వేంకటాచలవిహార!

ఓ నాశరహితుడైన తిరుమలేశా! నీదాసుడైతే చాలు, విధినిషేధాలకు, శాస్త్రవిహిత, నిషిద్ధకర్మలకు జంక వక్కఱలేదు వదలగూడని ధర్మా లన్నిటినీ వదలిపెట్టి గోపికలు విచ్చలవిడిగా నిన్ను పొందడమే పరమధర్మమైనదిగదా! ఇతరధర్మా లికెందుకు? నిరుపయోగము లనుట. కర్మలు విడువరానివైనను వాటిని వదలి నీయందలి ప్రపత్తిచే యోగులు ప్రసిద్ధులైరిగదా! ఆ యతులు నీయెడ నియతభక్తియే నిర్మలమయిన ధర్మమనే సత్యరహస్యాన్ని తెలిసినవారు వృషాచల విహారీ! నీపాదసేవ చేయడం నిజమయిన జ్ఞానిలక్షణం కదా!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| విధినిషేధములకు | 82 | 383 | 1 | 283 |

# 165

అవ స్వామినిజధర్మ మేమిదో విన్నవిస్తున్నాడు

సీ. వేఁడితి శరణమ్ము, విడువకు నన్నని
విన్నవించితి నీకు, వింటి వీవు
నిను 'దేహి' యన 'నాస్తి' యనరాదు నీకు మ
హాదాత వీవు నే యాచకుఁడను,
నీవాఁడ, భక్తుఁడ నేను, వీడకు మని
యడిగితి, మాయింట నడుగిడితివి,
మ్రొక్కిన చేతుల వ్రక్కలింపఁగ రాదు,
ప్రభుఁడవు నీవు సేవకుఁడ నేను

గీ. కపవి నా యపరాధముల్ కావు మనుచు
నీదుముద్రలఁ గొంటిని, మన్నించి తీవు ,
ఎలమి నీ పేరు పెట్టిన ఈకొనవలె
నరుఁడ నే, నీవు వేంకటనాయకుఁడవు.

ఓ స్వామీ! నిన్ను నేను శరణు వేడితిని నన్ను వదలిపెట్టకు మని విన్నవి చేసుకొన్నాను నిన్ను నేను దేహి అని యాచింపగా నాస్తి అని నీవు అనకూడదు నీవో గొప్పదాతవు నేనో యాచకుణ్ణి నీవాణ్ణి. నీభక్తుణ్ణి. వదలిపెట్టకు మని బతిమాలితిని ఎలాగో మాయింటిలో కాలు పెట్టావు చేతులెత్తి నీకు దండాలు పెడుతున్నాను ఈచేతులను నీవు ఖండింపరాదు అనగా నామ్రొక్కులు నీవు అంగీకరించకపోతే నాచేతులను ఖండించుటతో సమానమనుట. నీవు ఏలికవు నేను నీబంటును నాతప్పులు పరిహరించి కాపాడు మని నీముద్రలు ధరించినాను నీవు నన్ను మన్నించినావు, నీనామమును స్వీకరించి నపుడు నీవు సంతోషముతో ఒప్పుకోవలెను నేను మానవమాత్రుడను నీవా వేంకటాద్రికి విభుడవు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎదురు మాటలాడితి | 182 | 209 | 2 | 200 |

## 166

అవ జ్ఞానులు నిన్ను తెలిసి కొల్తురు. నిన్ను దర్శించి సుఖింతురు జ్ఞానహీనులు నిన్ను తెలియకుండు రనుచున్నాడు

సీ. నినుఁ గనుంగొనలేక నీ చేఁత లెఱుఁగక
మనుజు లదృష్టమం చని వచింతు,
నీ సృష్టి యిట్లని నిశ్చయింపను రాక
కడ కిది తమతమ కర్మ మందు,
మహి నీదులీలలు మహిమలు దెలియక
బహుగతి జగముస్వభావ మందు,
నీ వఖిలమునందు నిండియుంటఁ గనక
మేకొని యంతయు మిథ్యయందు,

గీ. భావమున నిన్ను భావింప వశముగాక
నిను నిరాకారుఁ డంచు వాకొనుచు నుందు,
రెఱిఁగి కొల్తురు సుజ్ఞాను, లెదుట నీవు
చేరి యుండ దేవుని దెలిసితి మటందు.

శ్రీనివాసా! నిన్ను దర్శించలేక నీ కార్యములు తెలిసికొనజాలక కొందరు మానవులు అంతా అదృష్ట మంటుంటారు. నీసృష్టి ఇదమిత్థమని నిశ్చయించడానికి చేతగాక చివరకు ఇదంతా వారివారి కర్మ మంటారు ఈ ప్రపంచములో నీ లీలలు మహిమలు తెలియజాలక అనేకమార్గములు కలిగియుండడం ఈ జగత్తుయొక్క స్వభావ మంటారు నీవంతటా నిండియున్నావని తెలుసుకొనలేక ప్రయత్నంపూర్వకంగా ఇదంతా అసత్య మంటారు మనస్సులో నిన్ను భావనచేయడం చేతగాక నిన్ను నిరాకారు డని పలుకుతారు కాని జ్ఞానులు ని న్నెఱిగి సేవింతురు నీవు ప్రత్యక్షం కాగా దర్శించి సుఖపడతారు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంవరి బ్రిదుకులును | 143 | 103 | 2 | 129 |

## 167

అవ వేంకటేశ్వరుని శరణుపొందుటే మోక్షానికి సులభోపాయ మనుచున్నాడు.

సీ. నేరిచి నడువంగ నే స్వతంత్రుఁడఁ గాను
నేరమి నగవంగ దూఱు గలుగు
నీ కెంతీకింగాక యిట్టె శరణ మన్నఁ
గాతువు నన్నిపు కనికరించి
అర్థార్జనము సల్ప నడచుజన్మము లెన్నొ
యెక్కుటకున్ మోక్ష మేదొ యెఱుఁగ
నెక్కడిసుద్దు, లిం కిచట నీనామమ్ము
గ్రిక్కునఁ జేర్కొన్నఁ గాతు వీవు.

గీ. తపసి నగుటకు మది నిల్పఁ దరముగాదు
చపలసంసారి నయినచో శాంతి యుండ,
దుపమ లేల ? నీ సేవల నెపుడు సలిపి
కపటమును మానినన్ స్వామి! కాతు వీవె.

తెలిసి ప్రవర్తించుటకు నేను స్వతంత్రుడనుగా ఉన్నాను తెలివిలేక ప్రవర్తించినచో అపవాదు కలుగును కనుక తెలిసీతెలియనితనమును వదలి నీవే దిక్కంటే కనికరంతో నన్ను కాపాడగలవు. ధనాన్ని పోగుచేసుకోవడం ఎన్నో జన్మలను ఎన్నుకోవడమే అవుతుంది మోక్షసౌధాన్ని అధిష్ఠించడానికి మార్గ మేదో నే నెఱుగను ఎందుకీ గొడవలు ? నీ నామస్మరణం చేసినంతమాత్రాన వెంటనే నీవు కాపాడగలవు తాపసుడ నౌదా మనుకుంటే మనస్సు నిలుకడ లేకున్నది చపలస్వభావముకల గేస్తు నైతే శాంతి సున్న ఇంత ఎందులకు ; నిన్ను సేవిస్తూ కపటంలేనివాడ నైతే ఓ ప్రభూ! నీవు నన్ను సంరక్షిస్తావుగదా!

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇదియే బుద్ధి నాకు | 139 | 171 | 2 | 115 |

# 168

అవ రామకృష్ణాద్యవతారము లెత్తిన శ్రీమన్నారాయణుడే ఈ సప్తగిరివాసు డను చున్నాడు.

సీ. నారాయణుం డనిపేరు, నీ సుద్దులు
తిన్నఁగ వోగ్యాసికొన్నఁ బోవు
వ్యాసులు చాల వ్రేపల్లెలో నీ పాల
ముచ్చిమి భారతమ్ముగ వచించి
అన్యభామినుల నీ వంటుట శుకయోగి
భాగవతము విప్పి పలుకఁ దొడఁగ
రామాయణమ్ముగ రచియించె వాల్మీకి
తాటకాదుల నీవు వ్రేటుగొనుట,
గీ. నారదుండు దండెమీటి నోరారఁ బాడె
నీ కథలు, నీవు మీనయి నీటనుంట
అజుఁడు వేదమ్ముగాఁ జెప్పె, నాడి రవుడె
సప్తగిరివాసుఁ డీవని సప్తఋషులు.

ఓ వేంకటాచలపతీ! నీ నడవడులు నోరుమూసుకుంటే దాగేవి కావు. అంటే అందరికీ తెలిసినవే అన్నమాట. రేపల్లెలో నీవు గొల్లెతల ఇండ్లలో పాలు వెన్న దొంగిలించిన వ్రితాపాన్ని వ్యాసమహర్షి భారతమంత మహాగ్రంథంగా అభివర్ణించాడు. ఇక శుకయోగీంద్రులు నీ పరవనితాసాంగత్యాన్ని భాగవతంగా విశదపరచి పలుకసాగెను వాల్మీకి నీవు తాటకాదులను శిక్షించినవృత్తాంతమును రామాయణంగా వ్రాసినాడు. నీ చిత్రచర్యలను నారదుడు తన వీణె మీటుకొంటూ గొంతెత్తి గానం చేశాడు నీ మీనావతారకథను బ్రహ్మదేవుడు వేదంగా ఘోషించాడు అనగా సోమకాసురుడు ముచ్చిలించిన వేదాలను మత్స్యరూపుడై స్వామి వెదకితెచ్చి వేధ కిచ్చెనని ప్రశంస. అనాడే సప్తఋషులు ఆ వీవే ఈ సప్తగిరీశు డన్నారు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పేరు నారాయణుఁడవు | 188 | 182 | 2 | 109 |

## 169

[illegible] చరిత్రలు పరస్పరవిరుద్ధాలని చమత్కరిస్తున్నాడు.

సీ. అసిమిలోని దొకటి యమ్మెడి దొకటను
సామెత నీ యెడ సార్థ మయ్యె
నుపనిషద్వాక్యమ్ము లొగి నిన్ను వేనోళ్ళఁ
బురుషోత్తముఁ డటంచుఁ బొగడుచుండ
నమృతమ్ము మోహినివై పంచి తనుమాట
నరయ శ్రుతివిరోధ మగుట లేదె?
తలపోయ ధర్మసంస్థాపకుం డని నిన్నుఁ
దెలిగి శాస్త్రమ్ములు చెప్పుచుండ

గీ. వల్లవీపల్లవుం డని పలుకుమాట
శాస్త్రవిహితమ్మె? యెటు వృషశైలవాసుఁ
డయితి? వైకుంఠుఁ డని పురాణాళి నిన్ను
నేకముగఁ దెల్ప నివియెల్ల నీకుఁ జెల్లె.

ఓ ప్రభూ! "అసిమి (సంచి) లోని దొకటి అమ్మేదొకటి" అన్న సామెత నీ ట్ల సార్థక మైంది. ఉపనిషత్తులంతా నిన్ను వేనోళ్ళ పురుషోత్తము డని పొగడుతుంటే నీవు స్త్రీ (మోహిని) వై అమృతాన్ని పంచిపెట్టా వంటున్నారే! మరి యిక్కడ శ్రుతివిరోధం ఏర్పడిందికదా! శాస్త్రాలన్నీ నిన్ను ధర్మాన్ని నిలబెట్టే వాడి వని అంటే గోపికావిటు డంటారె. ఇది శాస్త్రసమ్మత మెట్లవుతుంది? నీవు వైకుంఠంలో ఉంటావని అన్నిపురాణాలు ఒకకంఠంగా అంటూంటే శేషశైల నివాసి వెట్లా అయ్యావు? ఈ చిత్రచరిత్రలు నీకే తగివున్నవి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సేవించరో జనులాల | 388 | 205 | 11-Iభా | 133 |

## 170

అవ : ఒకప్పుడు జ్ఞానం పొంది మంచిమార్గాన నడచినా, మరుక్షణంలోనే మాయ ఆవరించి అపమార్గంలోనికి త్రిప్పుతుంది అట్టి జనాన్ని శ్రీనివాసుడే కాపాడవలె ననుచున్నాడు

సీ. తన జన్మవిధులను దలపోయు నొకవేళ
నొయ్యన మఱచు నింకొక్కవేళ
విను పురాణకథలు వివరింప నొకవేళ
ననుమానములనె పెంచు నొకవేళ
విసివి సంసారాన విరతుఁడౌ నొకవేళ
నుండు మత్తిలి యందె యొక్కవేళ
నింద్రియాలకు బానిసీపగు నొకవేళ
మ్రొక్కు దైవములకు నొక్కవేళ

ఆ. కోరి తపముచేసి గుణియగు నొకవేళ
నూర కలసియుండు నొక్కవేళ
నిట్టి జీవుల దయ నీవె చూడఁగ వలె
శేషనగనివాస! శ్రీనివాస!

శేషాద్రిలో నివసించే ఓ శ్రీనివాసా! జీవి తనకు జన్మవచ్చినందుకు చేయదగిన మంచిపనులను గూర్చి ఒకసమయంలో ఆలోచించును మరొకసమయంలో వాటి నన్నిటినీ క్రమంగా మరచిపోవును ఒకసమయంలో పండితులు పురాణకథలను వివరించి చెప్పుచుండగా వినుచుండును మరియొకసమయంలో లేని పోని సందేహాలను పెంచుకొనుచుండును ఒకసమయంలో సంసారములో విసిగి చెంది విరక్తుడగును మరొకసమయంలో ఆ సంసారములోనే మునిగి మత్తెక్కి ఉండును ఒకప్పుడు ఇంద్రియాలకు లొంగిపోయి అవి లాగినట్లు నడుచుచుండును ఒకానొకసమయములో దేవతలకు దాసుడై ఉండును ఒకసారి ప్రీతితో తపస్సుచేస్తుంటూ గుణవంతుడై ఉండును మరొకసారి దుర్వారితో అనగా సంసారముతో పట్టుడై ఉండును ఇట్టి అనిశ్చితప్రవృత్తిగల జీవుని నీవే కరుణించవలెను

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇట్టి జీవులకింక | 117 | 97 | 2 | 65 |

# 171

అవ : మనస్సు మరపును, తెలివిని మానదు, ఏమిచేతు దైవమా అనుచున్నాడు.

సీ. సకలపురాణాలు శాస్త్రిలు విని విని
ఒక్కొకవేళ సుజ్ఞాన మూనుచుండు
వికటమై యంతలో విషయసౌఖ్యము గని
అకట ! నావర్తించు నా కతలనె
పలుదుఃఖముల బాధపడువారిఁ జూడఁగని
పాడుసంసారమ్ము పయిని రోయు
నలువంక సిరులతో నటియించువారలఁ
దలఁచి యాసల వెంటఁ దగులుచుండు

గీ. మఱపుఁ దెలివియు మానదు మతి మఱేమి
సేయఁగలవాఁడ నలసితి చిడిముడులను
సిలుగులను బాపి నీవు రక్షింపకున్న
దిక్కు నా కెవ్వరయ్య ! ఓతిరుమలేశ !

చాలా పురాణాలు, శాస్త్రిలు పలుమార్లు వినడం వల్ల ఒక్కొకసమయంలో మంచిజ్ఞానం పుట్టుకొస్తుంది కాని అంతలోనే వ్యత్యస్తంగా శబ్దస్పర్శాదివిషయ సుఖాలను కోరి మాటిమాటికి పాడుబుద్ధిలో అయ్యో ! అవే ఆలాపనలు నానా యాతనలు పడే సంసారులను చూచిన పాడుసంసారంపై రోత పుడుతుంది. నాలుగు వైపుల సిరిసంపదలతో తైతక్కలాడే వారిని స్మరించుకొని ఆశలపైపునకు ఈ మనస్సు పరుగిడుతుంది ఈ విధంగా నా మనస్సు జ్ఞానాన్ని అజ్ఞానాన్ని కూడ వదల కున్నది వైరాగ్యం నిలబెట్టుకోలేక అలసిపోయాను నే నేమి చేయగలను ? నా కష్టాలు దుఃఖాలు పోగొట్టి ఓ తిరుమలేశా ! నీవు కాపాడకుంటే నాకు దిక్కెవ్వరు ?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మానదు మతి మఱపుమ | 861 | 67 | 11-1భా | 45 |

# 172

అవ. తనచందమును వివరిస్తూ వేంకటేశ్వరునిపై అనన్యమైన భక్తి కలిగితే వెంటనే అసాధారణమైన ఆనందం సమకూడుతుం దనుచున్నాడు.

సీ. జలములోపలనున్న చంద్రబింబమువలె
నలుగడఁ గదలెడు నా మనంబు
వెలుచ మేఘములు గప్పిన సూర్యువలె లోని
విజ్ఞాన మించుక వెలుఁగఁ బోదు
ఆకసమ్మున గాలి యణఁగినయట్లు నా
లోన వైరాగ్యమ్ము గానరాదు
ముత్తెపుఁజిప్పలో ముత్యమ్ము విధమున
నిచ్చ సత్త్వగుణంబు ముచ్చముడుఁగు

ఆ. ఇప్పు డిట్టె వేంకటేశ! నీ కృపవలె
నుప్పతిల్లె భక్తి నొక్క డగుచు
నీదుసేవకరణి నెఱిగన్న నిధివలె
నద్వితీయహర్ష మలముకొనియె

ఓ వేంకటేశ్వరా! నీటిలో కనుపించె చంద్రబింబంవలె నాల్గువైపులా నా మనస్సు చలిస్తూన్నది. మేఘాలచే కప్పబడిన సూర్యుడిలాగా మాయచే కప్పబడి నా విజ్ఞానం కొంచెంకూడ ప్రకాశించడం లేదు. గాలి ఆకాశంలో అగపడకుండా అణగిపోయినట్లుగా నాలో వైరాగ్యం ఏమాత్రం కనుపించడం లేదు. ముత్యం ముత్తెపుచిప్పలో అగుపడకుండా ఉన్నట్టే నలోని సత్త్వగుణం ఎక్కడో ముడుచుకొని ఉన్నది. నీ దయారసం మాదిరి ఇప్పుడు ఒక్కుమ్మడిగా నీపై భక్తి నాలో వెల్లివిరిసినది. నీ సేవాభాగ్యంవలె నిధిని చూచిన వానికివలె సాటిలేని ఆనందం నన్ను ఆవరించింది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమి సేయుదు వింతయు | 359 | 53 | 11-1భా | 98 |

# 173

అవ : కొలిచినవారికి కొంగుబంగారమై, ఆదరించే దైవం శ్రీవేంకటేశ్వరుఁడే ఒసుచున్నారు

సీ. పాల్పడి నినుఁ జేరి పట్టికొల్చినవారి
జాలిపాటును మాన్పి జడను వాపి
మూలను బడనీక మద్దుసేసియుఁ గావ
మెచ్చెదరు నిను బుధుల్ మే లెఱింగి
కొండలు కోనలైన కోరికల్ గలవారి
యంతనె నిలఁబడి యాదరింప
నీవె దేవుఁడ వని నింపిన దాసులు
కొంతపై నున్నఁ బైకొందు రిన్ను,

గీ. ఏకమైన మనస్సుతో నెవరు దలఁపఁ
జేకొని దయామృత మిమ్మవు చిలుకరింప
మాకు శ్రీవేంకటేశుండె మంచిదైవ
మనుచు లోకమ్ము గొలుచు నిన్నహరహంబు.

ప్రయత్నంతో నిన్ను చేరి పట్టుగా కొలిచే భక్తులదైన్యమునూ, సోమరితనమునూ పోగొట్టి మురిపెంగా నీవు కాపాడగా నీ గొప్పతన మెఱిగి పండితులు (దేవతలు) నిన్ను ఎంతో మెచ్చుకొంటారు ఎన్నెన్నో కోరికలు గలవారి దగ్గర చేరి ఆదరించే దేవుడవు నీవె అని ఎక్కడో కొండకోనలో నీ వున్ననూ దాసులు నీ చుట్టూ మూగుతున్నారు ఏకాగ్రమైన మనస్సుతో నిన్నెవరు తలచినప్పటికీ చెంతకు చేర్చుకుని దయ అనే అమృతాన్ని చిలుకరించే మంచిదైవం మా వేంకటేశ్వరుడే అని జనం ఎల్లవేళలా నిన్ను సేవిస్తుంటారు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దిక్కులేనివారు | 356 | 32 | 11-1వా | 22 |

# 174

అప : ఎంతమంచిఅయినా, కొంత చెడుమీదికి బుద్ధిపోతుంది ఇది ప్రాణిమాత్రానికి సహజం ఓ శ్రీపతీ ! నీవే దయదలచి కాపాడవలెనని ప్రార్థిస్తున్నాడు

సీ. తీపి నంజెడువేళ తేటయౌ పులుసింపు
సైకొనఁ బుణ్యంబు పాప మింపు,
ఒగి జంతువులు కెవ్వి యొక టొక్కటికి లంకె
పాపముల్ సలుపక పోవు టెట్లు?
వెసఁ జలువైనచో వేఁడిమి యింపౌను
చెడని విరక్తిలో సిరులె యింపు,
ఒడలు మోచినవారి కొకటొక్కటికి లంకె
తొడసు భోగమ్ములఁ దొరయు టెట్లు?

గీ. ఇంత నీమాయ నీయాజ్ఞ లిన్ని దలఁప
ప్రాణులకు సమ్మతమ్ములు స్వామి! నీవె
దయ దలఁచి బ్రోవవలె మాకు దాఁగఁ దరమె?
యీవె గతిగాక మాకు వేరేది దారి?

మధురపదార్థాలు ఆరగించే టప్పుడు కొద్దిగా పులుపుపైకి మనసు పరుగిడుతుంది. పుణ్యం బాగా ఆర్జించుకొన్నప్పటికిని పాపంచెయ్యాలనే బుద్ధి పుడుతుంది పాపాలుచెయ్యకుండా వుండే దెట్లా? సాధ్యం కాదనుట ప్రాణులకీ పుణ్య పాపాలు ఒకదానివెంట నొకటి అంటి వుంచేవే ఎక్కువ చలిపెసినపుడు ప్రాణం వెచ్చదనాన్ని కోరుకుంటుంది. అట్లే అచంచలమైన విరక్తి కలిగినా ధనాశ మంచి దనిపిస్తుంది పైకొనే భోగాలను పొందార్లే దెట్లు? పారద్రోల లే మనుట. కనుక శరీరధారులకు విరక్తిలోగూడ ధనాశ ఉండు ననుట ఓస్వామీ! ఈ పైవన్నియు ఆలోచింపగా నీమాయవల్ల నీయాజ్ఞవల్ల కలిగినవే ఇవన్నియు జీవులకు ఇష్టమే వీటిబారినుంచి తప్పించుకొనకుండుట మాకు సాధ్యం కాదు దయతో నీవే మమ్ములను కాపాడవలె. మాకు నీవే గతిగదా? ఇక వేరేదారి మాకు ఏది? లే దన్నమాట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దైవమా నీవే నమ్మ | 137 | 169 | 2 | 108 |

## 175

భావ ఎన్ని తప్పులు చేసినన్నా నిన్ను కొలిస్తే అవి మాసిపోతాయని పలుకుతున్నాడు.

సీ. పరులను పలుమాఱు పరిస్తుతి గావించి
నాలుక పెంపెల్ల నాశ మాయె,
పాపాల వినికిచే పాడాయె కర్ణము
లేటి కులాచార మింక మాకు ?
మునుకొని పరధనమ్ములకుఁ జాచియుఁ జాచి
చేతులమహిమమ్ము చెల్లఁ గలిసె
పతివోయెఁ జిత్తమ్ము పరకాంతలఁ దలంచి
యెక్కడి పుణ్యమ్ము లింక మాకు ?

ఆ. హీననరుల యిండ్ల కేఁగ తాఁకి పాదాల
తపముకల్మి యెల్లఁ దలఁగి పోయె
నిపుడె వేంకటేశ ! యిటు నిన్నుఁ గొలువఁగాఁ
జేసినట్టి తప్పు మాసిపోయె.

అనాచారులను మాటిమాటికి తెగపొగడడంచేత నా నాలుకయొక్క పవిత్రత పాడైంది. పాపపువార్తలు వినడంచేత చెవులు అపవిత్రాలైనవి. ఇక మాకు కులాచార మెక్కడిది? అనగా భగవత్కథలను ఆలకించడమే భాగవత కులాచార మన్నమాట. ఇతరుల సొమ్ముకై ప్రయత్నంతో చేతులు చాచడం వల్ల ఆ చేతుల మహిమ చెల్లపాలైంది. పరకాంతలను తలంచుటచే హృదయం అశుద్ధమైంది. ఇక మాకు పుణ్య మెక్కడిది? పుణ్యం లేదన్నమాట. హీనమానవుల యిండ్లకు వెళ్ళడంచేత కాళ్ళపావనత్వం పాడైంది. ఓ వేంకటేశ్వరా, నిన్ను కొలువడంచేత నా తప్పు లన్నీ యిప్పుడే చెప్పకుండా వెళ్ళిపోయినాయి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏగతి సధరించేవో | 353 | 16 | 11-1భా | 11 |

# 176

అవ. అంతర్యామిగా ఉండే నీవు జీవునికి ఈ విధంగా బుద్ధిచెప్పమని స్వామిని అర్థిస్తున్నాడు

సీ. జీవున కిటు బుద్ధిసెప్ప మంతర్యామి!
రక్షింపకుండ బోరాదు నీకు
పైపై నెదురుకట్ల పంచదా రుండంగఁ
దివిరి చేఁదుసు దెచ్చి తిన్నయట్లు
పుణ్యముల్ చేతిలో బొలుపారుచుండంగఁ
బాపముల్ చావి యంచు పట్టఁబోవు
ఇంటిలో రత్నమ్ము లెన్నెనో యుండంగ
గాజుపూసలు తెచ్చి కట్టినట్లు
విష్ణునినామముల్ వేనవేలై యుండ
నితరమంత్రాల్ జపియించుచుండు

ఆ. చేసికొన్నభార్య చేరువనే యుండ
వేశ్య వెలవెలంది వెదకి నట్లు
వేంకటేశ! నీదుకైంకర్యమే యుండ
పరులఁ గొలువ నాసపడును ప్రాణి.

అంతర్యామిగా నుండే ఓ స్వామీ! ఈ జీవునికి బాగా బుద్ధిచెప్పు ఎట్లయినా నీవు రక్షించక తప్పదు. తెలివిలేక ఎట్టయెదుట పైపైననే చక్కెర దొరుకుతుండగా ప్రయత్నంతో ఎక్కడో ఉండే చేదువస్తువును సంపాదించి భక్షించే విధంగా ఎన్నో పుణ్యాలు చేతిలోనే ఉండగా (అనగా ఈ చేతితో ఎన్నోపుణ్యాలు చేయవచ్చుననుట) పాపాలు రుచియని చేయబోకు అని బుద్ధి చెప్పుము ఇంటిలో రకరకాలరత్నా లెన్నో ఉన్నను గాజుపెంకును దెచ్చి ధరించిన విధంగా నారాయణునినామములు ఎన్నో ఉన్నప్పటికినీ వాటిని వదలి ఇతరములైన మంత్రములను జపిస్తుంటాడు అట్లా చేయవద్దనుము అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య ఇంట్లోనే ఉండగా కాదని ఉత్సాహముతో భోగస్త్రీకై తంటాలుపడ్డట్లు ఓ వేంకటేశా! పరమపవిత్రమైన నీసేవ ఉండగా దానిని వదలి ఈ ప్రాణి అన్యదేవతాలను, మానవులను కొలుస్తాడు నీనికి బాగా బుద్ధిచెప్పు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| జీవునికి నిటు బుద్ధి | 118 | 103 | 2 | 89 |

## 177

ఆ॥ ఈ వైభవాన్ని చిత్తగించుమంటూ శ్రీవేంకటేశ్వరునే ఎచ్చరిస్తున్నాడు.

సీ. తొడమీఁదఁ గూర్చుండె తొయ్యలి లక్ష్మి - పా
డెదరు సోబానలు సుదతు లెల్ల
నడుమ వాయించెడి నారదముని వీణ
యదె చిత్తగింపు ప్రహ్లాదవరద!
గరుడోరగాదులు గావింతు రూడిగం
బింద్రాదులుం గొల్తు రిరుగడలను
పరమేష్ఠి యొకవంక పనులు మనవిసేయు
నదె చిత్తగింపు ప్రహ్లాదవరద!

గీ. పాడెదరు పాట గంధర్వవరులు, మునులు
భక్తి పూజింతు రిమ్మహోబలమునందు
గరుడ నామక భూమిభృత్కటక మందు
సార్ఘమునఁ జిత్తగింపు ప్రహ్లాదవరద!

లక్ష్మీదేవి తొడపై కూర్చుని వుంది అంగనలు సోబానపాటలు పాడుతున్నారు. మధ్యలో నారదుడు వీణ మ్రోగిస్తున్నాడు. గరుడులు, నాగులు పనిపాటలు చేస్తున్నారు. ఇంద్రుడు మున్నుగా గలవారు ఇరుపైపులనుంచి కొలుస్తున్నారు. ఒకవైపు బ్రహ్మదేవుడు విన్నపములు చేస్తున్నాడు. గంధర్వులు గుమిగూడి గానం చేస్తున్నారు. ఓ ప్రభూ! అహోబలంలో, వేంకటాద్రిపైన పైవిధంగా కొలువు దీరిన నిన్ను మునులు భక్తితో పూజిస్తున్నారు చిత్తగించు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సముఖా యెచ్చరిక | 384 | 104 | 11-1భా | 191 |

# 178

అవ : శ్రీనివాసుని డోలోత్సవమును వర్ణించుచున్నారు.

సీ. ఉదయాస్తశైలమ్ము లొనరు కంబములుగా
నడ్డదూలముగాఁగ నాకసంబు
పసిఁడిచేరులు గాఁగ పరమవేదంబులు
సొబగైన తొట్లు శేషుండు గాఁగ
మేఘమండల మెల్ల మేల్కట్టుగా నీకు
నీలాద్రివిభునకు డోల యమరె
పాలిండ్లు గదలంగ పయ్యెదల్ జాఱంగ
నంగన లూఁచు నుయ్యాల బళిర!

గీ. కదలు కదలునకున్ నిమ్ముఁ గౌఁగిలింపఁ
జేసె శ్రీభూసతుల శ్రీనివాస! నీదు
హావభావవిలాసమ్ము లచ్చరలకు
వేడ్కఁ గావించె బ్రహ్మాదివిబుధులకును.

తూర్పుపడమర కొండలు స్తంభాలు, ఆకాశం అడ్డదూలం, వేదాలు నాలుగు ఆ ఉయ్యాలకు నాలుగు బంగారుగొలుసులు. ఆదిశేషుడే ఉయ్యాలమంచం మేఘ మండల మంతా మేల్కట్టు. ఈ రీతిగా నీలగిరివలె శ్యామలకోమలస్వరూపముగల స్వామీ! నీకు ఉయ్యాల అమరింది. ఆహా! కుచాల చకచకలతో పయటల జారు పాటులతో వూపోడు లూచే ఈ ఊయెల ప్రతికదలికలో వేంకటేశ్వరా! శ్రీదేవి, భూదేవి నిన్ను కౌగిలించేటట్లు చేస్తుంది ఓశ్రీనివాసా! నీ హావభావవిలాసాలు అప్సరసలకే కాదు, బ్రహ్మాదిదేవతలకు కూడ సంతోషం కలిగిస్తుంది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అలరఁ బంచలమైన | 11 | 67 | 1 | 45 |

# 179

అం శ్రీనివాసునే శ్రీరామునిగా పేర్కొంటూ సంస్కృతవాణిలో కీర్తిస్తున్నాడు.

సీ. దేవదేవోత్తమ ! తే నమో రావణ
దమన ! సర్వేశ ! సత్యస్వరూప !
దనుజసంహారక ! దశరథనందన !
రవికులాంబుధిసోమ ! సవనపాల !
ధవళాబ్జనయన ! సీతానాథ ! లక్ష్మణ
భరతశత్రుఘ్నపూర్వజ ! విభీష
ణాంగద సుగ్రీవ హనుమత్సమేత ! కౌ
సల్యాజఠరవార్ధి శర్వరీశ !

ఆ మునికళత్రశాపమోచన ! సనకాది
సేవితాంఘ్రియుగళ ! శేషశైల
వాస ! దాసపోష ! ఎరమౌనిశుభవేష !
రమ్యసుగుణసాంద్ర ! రామచంద్ర !

దేవదేవులలో అధ్యుడైనవాడా ! రావణుని నశింపజేసినవాడా ! సకలమునకు ప్రభువైనవాడా ! సత్యమే స్వరూపంగా కలవాడా ! రాక్షసులను సంహరించినవాడా ! దశరథపుత్రా ! సూర్యవంశమనే సముద్రానికి చంద్రునివంటివాడా ! విశ్వామిత్రుని యాగాన్ని కాపాడినవాడా ! తెల్లతామరపూలవంటి కన్నులు గలవాడా ! సీతాదేవికి భర్తయైనవాడా ! లక్ష్మణభరతశత్రుఘ్నులకు అన్నయైనవాడా ! విభీషణుడు, అంగదుడు, సుగ్రీవుడు, హనుమంతుడు అనువారితో కూడినవాడా ! కౌసల్యాదేవియొక్క గర్భమనే సాగరమునకు సోముడైనవాడా ! గౌతమునిభార్యయగు అహల్యయొక్క శాపాన్ని పోగొట్టినవాడా ! సనకసనందనాదులచే అర్చింపబడిన పాదాలజత గలవాడ ! శేషాద్రిపై నివసించేవాడు, దాసులకు పోషకుడు, శ్రేష్ఠుడగు మునియొక్క శుభవేషం వంటి వేషం (వనవాసంలో) కలవాడు, మనోహరములగు మంచిగుణము లతో కూడుకొన్నవాడు అగు ఓ రామచంద్రా ! నీకు నమస్కారం.

| సంకీర్తన ! | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దేవదేవోత్తమ | 384 | 108 | 11-1వ | 182 |

## 180

అవ : అంతా విష్ణుమయమనీ, అందరూ వైష్ణవులె అనేభావంకలవారు పుణ్యవంతు లనుచున్నాడు

సీ. వైష్ణవుల్ కానట్టివార లెవ్వరు లేరు
విష్ణుప్రభావ మీ విశ్వమెల్ల
అంతయు విష్ణుమయంబుగా మఱి దేవ
తాంతరమ్ములు గల వనఁగ నేల?
భ్రాంతిని వీడి యీ భావమ్ము భావించి
నంత పుణ్యు లవుట కడ్డుగలదె?
ఎవ్వరిఁ గొలిచిన నేమి కొఱంత? యిం
కెవ్వరిఁ దలఁచిన నేమి దొసఁగు?
అవ్వల నివ్వల హరిరూపు గానివా
రెవ్వరు లేరన్న యెఱుక చాలు,

గీ. అరయ మతి యతిచంచల మ్మగు కతమునఁ
గుఱుక మిగులరొత్తి బహుచిత్రగతులు మనుజు
లితరులం గొల్చిన ననాథపతి కృపాచ
లేశ్వరుఁడు చేకొనుంగాక వేల మాను?

వైష్ణవులు కానివా రెవ్వరును లేరు అనగా అందరూ విష్ణుస్వరూపులే అనుట. ఈ ప్రపంచ మంతయు విష్ణుప్రభావితమే సర్వమూ విష్ణుస్వరూపము కాగా ఇతరదేవత లున్నా రనుట ఎందులకు? భ్రమాత్మకమైన మాయను వీడి పై అభిప్రాయం కల్గియున్నవారు పుణ్యాత్ములు అగుటకు అడ్డు ఏమున్నది? లేదనుట అందరూ విష్ణుస్వరూపులేగాన ఎవరిని సేవించితే ఏమి కొఱత? లేదనుట ఇటుపైవు, అటుపైవు అంతటను హరిస్వరూపులు కానివారు లేనేలేరు అనే జ్ఞానముండే చాలు అనగా సర్వమును శ్రీనివాసమయంగా చూడు మనుట. ఆలోచింపగా మనసు అతిచంచలమైనది కనుకనే ఉత్సాహానుగుణంగా నానావిధమనఃప్రవృత్తులుగల మానవులు ఏ దేవతను గొలిచినను, దిక్కులేనివారికి దిక్కైన శ్రీవేంకటాచలపతి ఉద్ధరించి కాపాడునేగాని విడిచిపెట్టడు

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వైష్ణవులు గానివార | 8 | 33 | 1 | 24 |

# 181

అవ : అశక్తుఁడై యున్ననాటి తనచేష్టితములు వదలి ఈనాడు శ్రీవేంకటేశ్వరుని భక్తుఁడై సుఖపడుచుంటి నని తనసంతృప్తిని వెల్లడించుచున్నాడు

సీ. పసిఁడికాయ నడిమి పట్టుపురుగు వోలెఁ
చుట్టుకొంటిని కర్మసూత్రసమితి
పంచేంద్రియములకు వశుఁడనై తిరిగితి
వాహినిలో జలావర్త మట్లు,
ధరఁ బుట్టి పుట్టి యీ ధరలోనికే వచ్చి
వరుస రాట్నపుగుంత్రివలె నయితిని
అంటుకొంటిఁ గలుషకంటుల పొందుల
రహివేళ్లు సూదంటురాతిరీతి,

ఆ. బంతిగట్టి నుఱుపు పసరమనై స్వర్గ
నరకములను మెట్టినాఁడ నాఁడు
దోగ్ధ్రివద్దిమ త్రోయుమ్మనన్ నేఁడు
శ్రీనివాసు చెంతఁ జేరినాఁడ.

పసిడికాయ నడిమిభాగమున చిక్కుకొన్న పట్టుపురుగువలె కర్మలనే దారాల గుంపుతో చుట్టబడితిని ప్రవాహంలో సుడిమాదిరిగా పంచేంద్రియాలకు వశుడనై తిరిగితిని రాటపుకంబము క్రిందికి మీదికి తిరుగునట్లు ఈ నేలలో పుట్టుచూ గిట్టుచుంటిని సూదంటురాయిరీతిగా స్త్రీలపొందున అంటుకొనియుంటిని బంతిగట్టిన పశువువలె స్వర్గనరకాలచుట్టు తిరుగుచుంటిని ఇప్పు డన్ననో బహాళముగా కోరిక లిచ్చె గోవుచెంత దూడవలె ఈనాడు కామప్రదుడైన శ్రీవేంకటేశునిచెంత చేరినాడను. సుఖించినాడను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నాలో నున్నాఁడవు | 250 | 338 | 3 | 228 |

## 182

అవ: స్వామిదర్శనంచేయక గొంతెమ్మకోరికలు కోరువారికి వ్యర్థంగా కాలం గడచిపోతుం దనుచున్నాడు

సీ. ఇదె నాకు మేలగు నదె మేలగు నటంచుఁ
గదిసిన యాసలఁ గడవలేక
యెదురుచూచెడుఁగాఁ జూడ నెలయించి యలయించి
పొదచాటుమృగమయి పోయెఁ బ్రొద్దు,
దుఃఖ మింతటఁ దీఱు తొలఁగు నంతట నను
వింతవింతవగల వేగివేగి
చింతలఁ జీకులఁ జిక్కుపడఁగ నగ్గి
బొంత వెన్నయగుచుఁ బోయెఁ బ్రొద్దు,

గీ. ఈసుఖ మాసె సుఖమని వృషగిరీశుఁ
గనక యూరక యిక్కడఁ జక్కఁ జరింప
బుక్కిటిపురాణ మగుచును బోయెఁ బ్రొద్దు,
ఏడసుజ్ఞాన మిఁకఁ దెలివేడ నాకు?

ఇదిగో నాకు మేలవుతుంది, అదిగో నాకు మంచి కలుగుతుంది అని అనుకుంటూ తన్ను ఆవహించిన ఆశాపిశాచాలను అధిగమించక ఎదురుచూచేవానికి కాలం ఆసలూరించి ఊరించి పొదచాటుమృగం మాదిరి పటుమాయమై పోతుంది. కష్టాలు ఇవిగో పోతాయి అవిగో పోతాయి అని పెట్టియాసలో అభ్రపుష్పాటులలా కాగి చీకుచింతలలో చిక్కుపడగా అగ్గిదగ్గర నుంచిన వెన్నచందంగా ఆ కాలంతా కరగి (గడచి) పోతుంది. శ్రీశుని దర్శించక సుఖ మెక్కడుంది, అక్కడుందని నిర్లక్ష్యంగా ఇటూ అటూ పచార్లు చేస్తుంటే అమ్మమ్మకథలతో ఆ కాలం దండగగా గడచిపోతుంది. ఈ విధంగా కాలక్షేపం చేస్తుంటే ఇక భగవత్తత్త్వాన్ని తెలుసుకునే జ్ఞానం గాని, వివేకంగాని ఎక్కడిది? ఉండ దన్నమాట. పనిపాటులు మాని బడిబిరిగెవారు తెడులోకాలకు వారు లగుదురని అభిప్రాయం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పట |
|---|---|---|---|---|
| ఏడ సుజ్ఞాన మేడ తెలివి | 7 | 48 | 1 | 31 |

# 183

ల చెట్టుపెంచట పోసినసీరు కొనదాక వ్యాపించినట్లే తనలోని దేవు నెఱింగిన వానికి సీకుచింత లుండ వనుచున్నాడు.

సీ సిగ్గిలి పడనేల ? చింతఁ బొరలనేల ?
తుద కెక్కకుండునా మొదలినీరు ?
నే నెఱుంగకయున్న నెమ్మి తత్త్వార్థమ్ము
తెలఁపులోపలివాఁడు తా నెఱుంగఁడ ?
అలసి దేహమున నే నశుచినై యున్న నా
యంతరాత్ముఁడు విశుద్ధాత్ముఁడౌగద ?
దివ్యదేశముల సుస్థితుఁడఁ గాకుండిన
నాలోనివాఁ డట నాటుకొనఁడె ?

క నేను నీచుండనైన నాలోనిదేవుఁ
డధికుఁడేగద ! పరతంత్రుఁడనైన నాకుఁ
గలఁడుగా స్వతంత్రుఁడు హృత్కమలమందు
వేంకటేశుండు వగలెల్ల వేగఁ బాప.

సిగ్గు చింత లెందుకు ? మొదటపోసిననీరు చెట్టుకొన కెక్కుతుందిగదా ! తత్త్వార్థమును నేను తెలిసికొనకున్నప్పటికీ నాలోనివాడు ఆ దేవు డెఱుగునుగదా ! శరీరంగా నేను అపవిత్రుడనే అయినా నాలోని అంతరాత్ముడు పరిశుద్ధమైనవాడే కదా ! దివ్యక్షేత్రాలలో నేను కాపురించలేకపోయినా నాలోనివాడే అక్కడా స్థిరంగా ఉన్నాడుకదా ! నేను నీచుడనే అయినా నాలోనుండేదేవు డధికుడేకదా ! నేనేమో ఇతరుల కధీనుడనే అయినా స్వతంత్రుడు శ్రీవేంకటేశ్వరుడు హృదయమనే కమలంలో ఉంటూ కష్టాలను శీఘ్రమే తొలగిస్తుంటాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సిగ్గిలి పడగనేల | 377 | 153 | 11-Iభా | 103 |

# 184

అవ : శేషాచలేశ్వరుని కొలువుకాడనై ఇంద్రియనిగ్రహం పొందితి నను చున్నాడు

సీ నన్నెఱుంగఁగ నైతి నాయంతరాత్ముఁడై
 వెలయుచున్నాఁ డంట విష్ణుమూర్తి
ఏడుజేనలమేనివాఁడ నింతియు గాని
 తలఁపు బ్రహ్మాండముల్ దాఁటిపోవు
కలువరేకులయంత కనులవాఁడనె గాని
 చూపు లంశాశమ్ము చూఱగొనును
వెండ్రుకచొరుపాటి వీనులజతవాఁడ
 కడలేని శబ్దముల్ కలయవిందు
ననవంటి నల్లెడు నాలుకగలవాఁడ
 నుడివోని సుద్దుల నుగ్గడింతు

గీ. పదియు నాఅంగుళమ్ముల పాణిమునవె
 చెలఁగి కాలపుదినములు గొలుచుచుందుఁ
 గుండలిధరాధరేంద్రుని కొలువుబంట
 బంపులే కింద్రియమ్ముల పంపొసక్తు.

నన్ను నేనే తెలిసికొనలేక పోయితిని. నాఅంతర్యామిగా విష్ణుమూర్తి వెలుగుచున్నాడని గురువు లంటున్నారు. ఏడుజేనల పొడవుగలవాడను. ఈ పాటి వాడనే అయినప్పటికీ ఈ ఏడుజేనలశరీరంలో నుంచి పుట్టే కోరికలుమాత్రం బ్రహ్మాండాలను గూడా దాటిపోతున్నవి. కలువరేకులంత చిన్నకనులు కలవాడను. అయినప్పటికి నాచూపు లేమో ఆకాశాన్ని దూసుకుపోతున్నవి వెండ్రుకదూరంగల యంత సందుమాత్రమే కల నాచెవులజంటతో హద్దుపద్దులేని అనంతశబ్దాలను వింటాను. ఆగురువవలె సన్నితమైన జేనెడునాల్క కలవాడనైనను తఱుగులేని కథలు ఎత్తిచెపుతుంటాను పదునాఅంగుళముల నాపాణింతోనే ఉత్సాహపడి కాలవాహికలోని దినాలను లెక్కించుతుంటాను. ఇప్పుడు శేషాచలేశ్వరుని కొలువున ఉండే బంటు నైతిని. నేను బంటునైనను, అలసత్వంలేక ఇంద్రియాలనే శాసిస్తున్నాను అనగా ఇంద్రియనిగ్రహం కలిగిన దనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నన్నెఱగలేనయ్యో | 185 | 427 | 2 | 288 |

# 185

అవ ; శ్రీనివాసుడు తనలో నెలకొని ఉన్నాడని నిస్సందేహంగా పలుకుతున్నాడు.

సీ. లోకరక్షకుఁడు నాలోన నున్నాఁ డిదే
నాకు నభయమిచ్చి నన్నుఁ గాచు,
శ్రీకాంతుఁ డితఁడె నాచిత్తాన మలసెకు
దాకొని శుభములు తానె యొసఁగుఁ,
బరమపూరుషుఁడు నాప్రాణనాథుం డాయె
నాపాలివాఁడౌచు నన్ను మనుచు,
ధరణీశుఁ డితఁడె నాదాపుదండై యుండె
నిరతి నేప్రొద్దు మన్నించు నన్ను,

గీ. వేంకటేశుండు నాజిహ్వ వెలసినాఁడు
పావనునిఁ జేసి నాకు సత్ఫలము నిడును,
నెన్నఁ డీతండు గొలిపించుకొన్నవాఁడు
ఈవలావల నిహపరా లిచ్చునాకు.

లోకాలను కాపాడేవాడు ఇడుగో నాలోపల నున్నాడు. నాకు అభయ మిచ్చి నన్ను కాపాడుతాడు లక్ష్మీవల్లభు డిడుగో! నామనస్సులో మెదలాడుతున్నాడు. సమీపించి తనంతట తాను నాకు శుభము లిచ్చుచున్నాడు పురుషోత్తముడు నా ప్రాణాలకు ప్రభు డైనాడు. నా కధీనుడై కాపాడుచుండును. భూదేవికి నాథుడైన ఇతడు నాసమీపములో ఆదరువై నిలిచినాడు ఎంతో ప్రీతితో ఎల్లప్రొద్దు నన్ను మన్నించును వేంకటాద్రివిభుడు నానాల్కపై మెదలుతున్నాడు నన్ను పవిత్రునిచేసి మోక్షఫల మిచ్చును. నాచే సేవలందుకొన్న ఈ కృష్ణుడు ఇటు ఇహసుఖాన్ని, అటు పరసుఖాన్ని నాకు అనుగ్రహించును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఈంచలపడఁగవద్దు | 159 | 281 | 2 | 188 |

# 186

అవ 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' – అన్నట్లు అన్నిటికీ మనసే కారణ మనుచున్నాడు

సీ. సంసారము దలంచి సంసారి నైతిని
ముక్తుండ నైతిని ముక్తి దలఁచి,
పలుమతాలు దలంచి పాషండమతినైతి
శౌరిదలంచి వైష్ణవుడ నైతిఁ,
పాపకృత్యముసల్పి పాపిష్ఠుఁ డయితిని
పుణ్యకార్య మొనర్చి పుణ్యుఁ డయితిఁ;
నోఢ్రబాసాడి నే నోఢ్రవాఁడ నయితిఁ
దెలుఁగువాఁడ నయితిఁ దెలుఁగుఁబలికి;

గీ. వేత్త యాచారమున బ్రహ్మచారి నయితి
సన్యవర్తన మూని సన్న్యాసి నయితి,
నన్ని నాయందె కంటి– నేఁ దన్ని విడిచి
కొండలప్పకు శరణాగతుండ నయితి.

సంసారాన్ని తలంచి సంసారిగా, మోక్షాపేక్షతో ముక్తుడుగా, పలుమతాల పరిశీలనతో నాస్తికుడుగా, విష్ణుసంస్మరణతో విష్ణుభక్తుడుగా, పాపపుపనులుచేసి పాపిగా, పుణ్యపుపను లొనర్చి పుణ్యవంతుడుగా, ఓఢ్రభాష భాషించి ఓఢ్రదేశీయుడుగా, తెలుగుమాట్లాడి తెనుగువాడుగా, విహితాచారాలవల్ల బ్రహ్మచారిగా, వ్రతోత్కట నియమాలతో సన్న్యాసిగా అయితిని పైవాని నన్నిటినీ నా(మనసు) లోనే చూచాను జ్ఞానినై పైవాని నన్నిటినీ వదలి ఇప్పుడు తెలివి గలిగి 'సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ' అనే సిద్ధాంతరీతిగా కొండలరాయని శరణు పొందితిని.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నియు నాయందే కంటి | 288 | 679 | 9 | 255 |

## 187

అవ పాపులసాంగత్యం పనికిరాదనీ చెడునడవడి వీడి శ్రీనివాసునిదాసుడనై ఇతరం కోరక ఏకాంతంగా వుంటా ననుచున్నాడు.

సీ. దేహ మిచ్చినవానిఁ దివిరి చంపెడువాఁడు
దొరయంట మిక్కిలి ద్రోహిగాక;
తోఁబుట్టినవాని తోడరి చంపెడువాఁడు
చూడ దుష్టుఁడుగాక సుకృతియంట,
కొడుకు నున్నతిమతిఁ గోరి చంపెడువాఁడు
కడుపాతకుఁడుగాక ఘనుఁడె యంట,
తల్లిఁ జంపెడువాఁడు తలఁప దుష్టుఁడుగాక
యెల్లవారలలోన నెక్కుడంట,

ఆ ఇంటివేల్పు వేంకటేశ్వరుఁ దనవెంట
వెంటఁ ద్రిప్పువాఁడు దంట యంట,
యిట్టికలుషవృత్తికే నోడి శౌరి భృ
త్యుండ నగుచు నేమి నొల్లనయ్య!

అబ్బను చంపే కొడుకు ఈ కలికాలంలో ద్రోహిగాక దొరైనాడు. తన తోబుట్టువునే పట్టి చంపేవాడు పాపిగాక పుణ్యవంతు డైనాడు. తెలివితేటలుగల కొడుకునే ప్రయత్నంతో మదియించేవాడు పాతకుడు గాక ఘనుడైనాడు. కన్న తల్లినే చంపేవాడు దుర్మార్గుడు గాక అందరిలో అధికు డైనాడు. ఇలువేల్పు వేంకటాధీశ్వరుని తనవెంట ఇంటింటికి ధనార్జనకై త్రిప్పేవాడు నేర్పరి యైనాడు. ఇదంతా కలికాలమహిమ. ఇట్టిదుష్టప్రవర్తనకు నేను భయపడి శ్రీశుని దాసుడనై వేరే దేనిని కోరక ఏకాంతంలో వుంటాను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పెటుకు పెటుకు | 88 | 285 | 1 | 157 |

# 188

అవ : ఐహికధనముల కెల్ల మూలమైన ఆ వరాత్పరుడే మా మూలధన మను చున్నాడు

సీ. విరతి మాదుధనమ్ము విజ్ఞానమె ధనమ్ము
మరగిన తత్త్వమే మాదుధనము,
పరము మాధనము సద్భక్తి మాదుధనమ్ము
వనరుహాక్షుండె కైవల్యధనము,
నామకీర్తనము శాంతమ్ము మాదుధనమ్ము
రహిమీాఱు నిశ్చింత యిహధనమ్ము
హరిదాస్యమే ధన మంతరాత్మ ధనమ్ము
భుజగతల్పుం డింటిమూాలధనము;

గీ. కృపయె మాధన మానందమే ధనమ్ము
ధ్యానమె ధనమ్ము దేశికోత్తముఁడె ధనము,
ఇలగల ధనమ్ములకు మూల మెవ్వఁడో - యాతఁ
డాదిదైవంబు వెంకన్న మాదుధనము.

ప్రాపంచికములైన వస్తువుఖాదులందు ఆశ లేకుండుట, పరమాత్మజ్ఞానము, ఆత్మతత్త్వము రుచి మరగి యుండుట మాధనము పరలోకము, సద్భక్తి మా ధనము. తామరలవంటి కన్నులుగల శ్రీనివాసుడే మాకు మోక్షధనము ఆయననామ సంకీర్తనం, శాంతము మాసంపద. చింత లేకుండుటయే మా ఇహలోకధనం. హరిదాస్యము, అంతరాత్మయు మాధనము ఆదిశేషుడు పాన్పుగాగల ఆ శ్రీమన్నా రాయణుడే మాయింటగల పెన్నిధి సకలమునందు దయగలిగివుండుట, ఆనా్ంఒదము, ధ్యానము, పరమగురువు మాధనము. ఎవడు ఈ భూమిపైగల సమస్త సంపదలకు మూలకారణమో ఆదిదైవ మైన ఆ వేంకటేశ్వరుడే మాధనము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఈతని మూలమె భో | 190 | 457 | 2 | 308 |

## 189

అవ : ఫలంలేని సాంసారికాసక్తితో, నిరుపయోగవాంఛలతో కాలం గడచనుచున్న
ఎనీ, శ్రీనివాసుని స్మరణయే సార్థకమని లోకానికి ఉపదేశిస్తున్నాడు.

సీ. తటతట నీటిమీఁదట నాలజాలంబు
లిటునటు తిరుగవా యీఁదియీఁది
అటువలెఁ దిరిగితి మాసక్తి సంసార
ఘటనకై తుదిమొదల్ గానలేక,
పారావతమ్ములు పన్నుగ మిన్నుల
గొన కెక్కవా తాము కూఁడికూఁడి
ఎట్టియాసల నటువలెనె మే మిన్నాళ్ళు
బయ లీఁదితిమి పనిపాటు లేక,

గీ. ఏమిఁగలిగెను ఫలము మా కిందువలన
బెరసి కుమ్మరపురువు తా పేఁడలోనఁ
బొరలదా ? పుట్టువుల నట్లె పొరలినాము
వేంకటాచలపతిని భావించలేక.

ఆలజాలమనే కీటకములగుంపులు నీటిలో నిటునటు తటపట ఈదులాడి తిరుగుతుంటాయి ఆ మాదిరిగానే వ్యామోహంతో సంసారాన్ని తీర్చిదిద్దుకోడానికి మొదలు కొన కానక వ్యర్థంగా కాలక్షేపం చేశాము. పావురాలు గుంపులు గుంపులుగా ఆకాశంకొనకు ఫలం లేకపోయినప్పటికీ ఎగబ్రాకుతుంటాయి ఆ చందంగా ఎనీపాటూలేకుండా వ్యర్థమైన కోరికలతో ఇన్నిదినాలు బయలులో ఈతకొట్టాము. వీనివల్ల మాకేమిఫలం కలిగింది ? ఏమీ లేదన్నమాట కుమ్మరపురుగు పేడలో పొర్లాడినట్లు జన్మపరంపరల బొందుతూ వాటిలో పొరలాడినాము నాగనగనివాసుని యందు భక్తిలేక యీ కష్టాలకు గురియైనాము.

| సంకీర్తన. | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమి గలిగెను | 85 | 218 | 1 | 145 |

# 190

అవ: సర్వవ్యాపి శ్రీనివాసుడు ప్రాణిని బహువిధాల కాపాడునని ప్రగాఢ విశ్వాసాన్ని చాటుతున్నాడు

సీ. తల్లియై పోషించు తండ్రియై రక్షించు
దగ్గఱిచుట్టమై తనువు నోము,
సుదతియై యాదరించును దాతయై యిచ్చు
నిష్టుఁడై బుద్ధుల చెప్పుఁ గఱపు,
చాలువానిని యేఁచు చక్కఁ బ్రక్కఁ జరించు
మురిపెంపుబాలుఁడై ముద్దుచూపు,
ప్రాణమై లోపలఁ బరఁగు, నేలిక యయి
పాలించు తలఁపోచు ఫల మొసంగు,

గీ. దృష్టిగోచరుఁ డయి దేవదేవుఁ డగుచు
వృషభగిరి పూజగొను సిరుల్ వేల్క నొసఁగు
మఱచియుంటి మిన్నాళ్ళు నేఁ డెఱుక గలిగె
నీవలావల బాంధవుం డితఁడె మనకు.

ఆ వృషభాద్రివాసుడు జీవిని తల్లిమాదిరి పెంచును తండ్రిమాదిరి కాపాడును. సన్నిహితబంధువై శరీరాన్ని రక్షించును. భార్యగా ఆదరించును. దాతగా ఇచ్చును మిత్రుడై నీతిని గఱపును. కాపాడగలిగినవాడై చుట్టుప్రక్కలనే తిరుగుచుండును మురిపెములొలకబోస్తూ బాలుడై ముద్దుచూపును ప్రాణులలోపల ప్రాణమై యుండును ప్రభువై పాలన చేయును. కోరికయై దానిఫలాన్ని ఇచ్చును. అట్టిదేవదేవుడు ఇప్పుడు కన్నుల కగపడుతూ వృషభగిరిపైని పూజ లందుకొనుచున్నాడు. అతడు సంతోషంగా సంపద లిచ్చును అట్టిదైవాన్ని ఇన్నాళ్ళు మఱచిపోతిమి. ఇప్పుడు జ్ఞప్తి కలిగెను. మన కంతటా చుట్ట మితడే. వేంకటేశ్వరుడు ఆపద్బాంధవు డని భావము.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శఃతని మఱచివుంటి | 188 | 417 | 2 | 281 |

## 191

అవ. పరమప్రాప్యమైన శ్రీవేంకటేశ్వరసాక్షాత్కారము లభించగా మాకు చింత ఎక్కడిది అని నుడువుచున్నాడు

సీ. అన్ని యాతనిమూల, మతఁడె దక్కెను మాకుఁ
గన్నులవేడ్కకుఁ గడమ గలదె?
కామధేనువుగల్గి గర్వించు నొకఁడుఁగు
భూమియేలి యొకండు పొదలుచుండు,
ఘనమైన నిధిగన్న కళలమించు నొకండు
సురలోక మబ్బిన సొక్కు నొకఁడు,
పరుసవేది గలుగఁ బంతమాడు నొకండు
చింతామణి లభింపఁ జెలఁగు నొకఁడు.

గీ. అమృతముం గ్రోలి యానంద మందు నొకఁడు,
కాయసిద్ధి నొకం డిట్టె గంతు వేయు,
పరమపురుషుండు వేంకటేశ్వరుఁడె మాకు
చిక్కి దాచిన ధనమయి, చింత లేదు.

సకలమునకు మూలకారణమైన ఏడుకొండలప్ప మాపాలిట నున్నాడు, ఇక మానేత్రానందమునకు హద్దు లున్నవా? అనగా భగవద్దర్శనముచేత నిరుపమనేత్రానందము కలుగుచున్న దన్నమాట. ఒకానొకడు కామధేనువును సంపాదించుకొని గర్వించును మఱియొకడు భూమికి ప్రభువై తబ్బిబ్బు పడును ఇంకొకడు గొప్పనిధిని సంపాదించుకొని కళలతో వెలుగు చుండును దేవలోకం బొందగలిగితే ఒకడు సొక్కి పోవును. పరుసవేది లభించిన వాడు పంతాలు పలుకుచుండును చింతామణి చిక్కితే వేరొకడు చెలరేగి పోవును ఒకడు అమృత మాస్వాదించి ఆనందించును కాయకల్పసిద్ధి నందినవాడు హర్షముతో గంతులు వేయును మా కన్ననో పరమపురుషుడైన శ్రీవేంకటేశ్వరుడే దాచిన ధనముగా దొరకినాడు. కాన నిక చింతయే లేదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నియు నీతనిమూల | 208 | 95 | 3 | 24 |

# 192

అవ సాధనము లుండియు సాధింపదగిన మంచిని సాధింపలే కున్నానని వాపోవు చున్నాడు

సీ. కాయమ్ము మోచితి గడన గావించితి
 చేయారఁ బుణ్యమ్ముఁ జేసినాన?
ప్రాయమ్ము గైకొంటి పలుకుచు లెఱిఁగితి
 రోయఁదగిన వాని రోసినాన?
నిదుర కలలు గంటి నిదుర మేల్కాంటిని
 ఆత్మవిజ్ఞానమ్ము నరసినాన?
చదువులు చదివితి జపములు చేసితి
 మతిచంచలత్వమ్ము మానినాన?

ఆ. అందఱం గొలిచితి సన్నిధుఁ జూచితి
నెందునైన మేలు పొందినాన?
కరుణతోడ నన్ను గరుడాచలేంద్రుండు
చెంది కావ నేను చెదరినాన?

ఈశరీరాన్ని ధరించాను. ఎంతో సంపాదించాను. కాని నాచేతులార పుణ్యం చేసితినా? లేదనుట. యౌవనమును పొందితిని, వలపులను చవిచూచితిని. అంతేకాని ఏవగింపదగిన వస్తువుల నేవగించితినా? లేదనుట. నిద్రావస్థలో కలలు గన్నాను. మెలకువను పొందినాను. కాని ఆత్మకు సంబంధించిన జ్ఞానము నెఱిగితినా? లేదనుట ఎన్నో చదువులు చదివితిని. ఎన్నో జపాలు చేసితిని, కాని మతిచాపల్యం వీడితినా? లేదనుట సలువురిని సేవించినాను. సర్వము నవలోకించినాను. కాని ఎక్కడైనా బాగుపడినానా? లేదనుట. గరుడాచలాధిపతి దయతో నన్ను చేరి కాపాడుచుండగా నేను చెడితినా? లేదనుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సుందరఁ గలదని | 228 | 158 | 3 | 105 |

## 193

అవ. మానవులు పరతంత్రులు, దేవుడే స్వతంత్రుడు. మనుజులు తామే కర్తల మని, స్వతంత్రుల మని అనుకొనుట అవివేక మనుచున్నాడు.

సీ. భూప్రపంచమ్మును బుట్టించినయతండు
పాలుపత్తెమునకుఁ బాలువడఁడె?
నగుమంత్రమున నూడిపడిన జీవులము వ
దలెదముగాక కర్తల మటంచు
పడి నెదిరికి నిను మడిచెడు వానికిఁ
దన తగర మడుపఁ దడ వగునటె?
సంసారపుంగొండ సరిమోతు మను మూఢ
మతులము పట్టిదీమసముగాక

గీ. చిత్తమున నున్న శేషాద్రిశేఖరపతి
మత్తుఁగొని మమ్ముఁ గావక మానుకొనునె?
క్రొత్తగా నేఁడు స్వామిని గొలుతు మనుచుఁ
దగిలెదముగాక తగని స్వాతంత్ర్య మూని.

ప్రపంచమునకు కర్తయగు దేవుడే ఆధిపత్యమునకును తగినవాడు. వడు మంత్రమున పుట్టిన జీవులమగు మనము కర్తల మని వాగుచున్నాము. కొరుగువాని ఇనుమును సాగగొట్టు కష్టపుపని చేయువానికి కొంత తగరమును సాగగొట్టుకొనుటకు ఎంతోకాలము పట్టునా? పట్ట దనుట. స్వామికి భక్తుల నుద్ధరించుట తగరం సాగగొట్టువిధముగా అత్యంతసులభ మని తాత్పర్యం. కాగా ఈ సంసారమనే కొండను నేనే చక్కగా మోయుచున్నా ననుకొనుట (మూఢాత్ములు) వీగరు గదా. మనోవర్తియగు శ్రీనివాసుడు ఆవేశముతో మమ్ములను కావక ఊరకుండునా? ఊరకుండ డనుట. ఈనాడే క్రొత్తగా స్వామిని సేవించుచున్నామని, అర్థముగాని స్వాతంత్ర్యమును కలిగియుండుముగాక. స్వస్వామిభావసంబంధము అనాది యని సారాంశము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కొమ్మదేలించక | 211 | 61 | 3 | 41 |

# 194

అవ : మానవమాత్రుల మగు మనము మాధవు భజింపక కొఱగానిపనులకై కుములుతుంటాము అనుచున్నాడు.

సీ. పడిఁ బాఱెడు మృగమ్ము వలల లోపలఁ దగు
ల్పడి వెడలఁగ లేక పడఁకునట్లు
చెడని కర్మములందుఁ జిక్కుచు భవబాధఁ
బడియెద మింక నేపనికిఁ జోరము,
నీరులోపలి మీను నిగిడి యామిషముకై
కోరి గాలము మ్రింగి కూలినట్లు
జాతిపోకండఁగ సంసారసౌఖ్య వి
కారమోహములకుఁ గట్టుపడెద,

గీ. మాశ్రితావనుఁడును దేవతాధిపతియు
నయిన శ్రీవేంకటేశ్వరు నమలభక్తిఁ
గొలుచు భావంబు నెడఁదఁ గీల్కొలుప కెపుడు
పరుగు లిడెదము కొఱగాని పనుల కిట్లు

త్వరగా పరుగిడే మృగం వలలో చిక్కుకుని వెలుపలికి రాలేని విధంగా నశింపని కర్మబంధాలలో తగుల్కొని సంసారబాధ లనుభవిస్తుంటాము ఇతరము లైన భగవత్కైంకర్యాదులలో ప్రవేశింపముగదా ! నీటిలో నివసించే చేప ఎఱకై గాలం కొరికి చచ్చినట్టుగా వదలకుండా సంసారసుఖాల కాసపడి అజ్ఞానంపాలౌతాము. ఆశ్రయించిన వారిని కాపాడేవాడు, దేవతలకు అధిపతి అయిన వేంకటేశ్వరుని స్వచ్ఛమైన భక్తితో మనస్సున ధ్యానింపలేక పనికిమాలిన పనులవెంట పరుగు లిడుతుంటాముగదా !

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పోరాటపోయి | 64 | 391 | 1 | 221 |

# 195

అవ : శ్రీనివాసుని కటాక్షంలేక మన్మథవ్యాధి మాన దనుచున్నారు.

సీ. ప్రాయపుసతులు గుబ్బల పెదపొట్లాల
కాయము వసినొత్తి కాచగాను
రాయిడిచే ఘన మాయె సంతయు లోని
మాయపుపెనుదెవుల్ మాన దాయె.
అతివలు బింబాధరామృతమ్ములు చాల
హితవుగ నోటి కందీయఁగాను
అతిమోహమే ఘన మాయె నించుక లోని
మతకరిపెనుదెవుల్ మాన దాయె,

గీ. తరుణుల మృదూరులను దూదిపఱుపులందు
నిరవుగ సుఖించినను శేషగిరినివాసు
దివ్యకరుణారసాపాంగదృష్టిఁ గాని
మారు పెనుదెవు లొక్కింతి మాన దాయె.

వయసుకత్తెలు తమ కుచాలతో శరీరాన్ని ఒత్తి కాచినప్పటికీ ఒరపిడిచేత మాయరోగం తరుదు కట్టినదేగాని కొంచెమైన తగ్గలేదు. ఉవిదలు మోహంతో దొండపండ్లవంటిపెదవు లందించి తమ మధురసం గ్రోలనిచ్చినా మోహం దట్టమైనది. అంతేగాని కపటపుటాడ్యాలు తగ్గ వాయె. పడతుల మెత్తని తొడ లనెడు దూదిపరుపులపై సుఖముగా వసించినను తిరుమలయ్య దివ్యమైన దయారసం చిప్పిల్లే క్రీగంటిచూపు సోకక మన్మథసంబంధమగు పెనుజబ్బు కొంచెంకూడ మానదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎచ్చోటికేగిన | 46 | 278 | 1 | 183 |

# 196

అవ. మనుజుడు దైవము ధర్మము పాపభీతి లేనివాడైనను శ్రీనివాసుడు అవ్యాజ కరుణతో రక్షించునని విశ్వాసము ప్రకటించుచున్నాడు.

సీ. దైవమ్ము నొల్లము ధర్మమ్ము నొల్లము
సంసారమందలి చవులె గాని
పటుతర భవబంధభయము నెఱుంగము
వేగిలేచినదాది విధులె గాని
ముందు చింతింపము మొదలఁ జింతింపము
గరితలతోడి భోగమ్మె కాని
చెందిన మదిలోని చింతలఁ బాయము
మదమత్తతయె గాని మాపుదాక

ఆ. పరముఁ దడవఁ బోము భక్తియుఁ దలఁపము
అరిదిధనముమీఁది యాస గాని,
ఇంతలోన వేంకటేశ్వరుం డేలంగఁ
దలఁప మితర మేము తన్నుఁ దప్ప.

మేము దైవమును ధర్మమును అంగీకరింపము మా కెల్లప్పుడు సంసారమందే అభిరుచి. ఊడని సంసారబంధాలవలని భయము తెలియము నిద్రలేచినది మొదలు లౌకికవ్యవహారములలోనే మునిగియుందుము స్త్రీసాంగత్యమేకాని భూతభవిష్యత్కాలములగూర్చి యాలోచింపము. రాత్రిదనుక మదోన్మత్తులమై యుందుమేకాని మనమున జనించే చింతలను వదలిపెట్టము పరమునుగూర్చి భక్తినిగూర్చి తలపోయము అగ్గలమైన ధనాశ కల్గియుందుము. ఇట్లుండగా స్వామి కరుణింపగా మేము శ్రీవారినిదప్ప పెరవారిని దలంపము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| బోధింపరే యెఱిఁగిన | 210 | 58 | 3 | 39 |

# 197

అవ : ధనవస్త్రగృహాది సంపదలు కోరక శ్రీనివాసునిసాన్నిధ్యం చేరుటే దొరతన మనీ, వేంకటేశ్వరుడే సాటిలేని బంధువనీ అనుచున్నాడు.

సీ. చవి నోటి కెటఁ దెత్తు సంపద యెటఁ దెత్తు
సవరించుటయు వీని, సంపదగద!
పట్టువల్వలు నేలివచ్చుడా లెటఁ గెత్తు
నెంతో మెచ్చనియిండ్ల నేఁడఁ దెత్తు
తెచ్చిన వల్వ యీదేహ, మియ్యది వెంట
వచ్చెడి వలదన్న వదలునొక్కొ?
దొరతన మ్మెటఁ దెత్తు వొడ్డుసా మ్మెటఁ దెత్తు
సిరవులసిరుల నే నేఁడఁ దెత్తు?
వెరవున నేరిని వేసరించక నేను
దరిఁజేరుటే దొరతనముగాదె!

గీ. తోడఁబుట్టుల నెక్కడఁ దోడి తెత్తు?
హితుల చుట్టాల సుతులఁబొం దెటఁ దెత్తు?
వేడుకగుపొందు సప్తాద్రివిభుఁ దలఁచుటె
యీడులేనట్టి బాంధవ్యం బితఁడ కాఁడె!

ఈ నోటికి రుచియగు పదార్థములను, వాటిని సంపాదించుటకొరకు అవసరమైన డబ్బును నే నెక్కడనుండి తేగలను? నోటినీ, మనస్సునూ ఉన్నవాటితో తృప్తిపొందునట్లు చెయడమే నాసంపద పట్టుబట్టలు, మేలైనవస్త్రాలు, చలికి వెచ్చగా ఉండే ఇండ్లు ఎక్కడనుండి తేగలను? కర్మానుగుణంగా తెచ్చుకున్న ఈ దేహమనే వస్త్రం అనుసరించుచునే ఉన్నదిగదా! వద్దన్నా ఇది వదలదుగదా! శరీరమనే వస్త్రం ఉండగా ఇతరవస్త్రాలు ఎందుకని భావం. పెత్తనమునూ, నానావిధాలైన గొప్పనగలనూ, అరువులసంపదనూ నే నెక్కడ తెచ్చేది? పరులను కష్టపెట్టక ఏడుకొండలవాని దగ్గరకు చేరుటే దొరతనముగదా! పతిసుతహితబాంధవులపొందు ఎక్కడ సంపాదించగలను? వారిపొందు దుఃఖకారణం. కనుక శేషాచలపతినామస్మరణమే నాకు ఉత్సాహకరమైన పొందు. ఇతడే సామ్యము లేని చుట్టముగదా!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చవి నోరికేడఁదెత్తు | 366 | 60 | 11-1భా | 21 |

## 198

అవ : దేహదులైన ఐహికములను నమ్మి వమ్మయితిని శ్రీపతికటాక్షమునకు పాత్రుల మైనంతనే జీవితం సఫలమైనదని వచించుచున్నారు.

సీ. ఎటువోసపోయితి నివియెల్ల నిజమని
నెట్టన హరి నమ్మనేర నయితి;
నాదేహ మిదియని నమ్మి నే నుండఁగా
నే నొల్లకుండిన నిట్టె ముదిసె,
ఉన్నభోగము లొంట నొంటునం చనియుండ
నినుముదాగిన నీటి ననుకరించె,
మనసు నాదని నమ్మి మమకారమునఁ బెంచ
పంచేంద్రియమ్ముల పాలఁ బడియె,
ప్రాణవాయువులు సొమ్మని నమ్మ లో వెలి
వర్తించుచును ముక్కువాత నుండె,

ఆ. ఇందుకొఱకె పడితి నిన్నినా ళ్ళీపాటు
ముందు వెనుక గనక మొఱకునైతి,
అంజనాచలేంద్రుఁ డంతట నుండి న
న్నరసి కావ సఫల మయ్యె బ్రదుకు.

ఈ కనిపించేవన్నియు కల్ల కాదని నే నెట్లు మోసపోయితినో ; గట్టిగా హరిని విశ్వసింపకుంటిని ఇది నాదేహమని నేను నమ్మియుండగా నా కిష్టముకాని ముసలితనము దానికి వచ్చినది కలిగిన భోగాలు ఒంటఁబట్టునని తలంచగా అవి కాగిగిన ఇనుముపైచల్లిన నీరు చందంగా రూపుచెడినవి. నాలోనిమనసు నాదిగదా యని మమకారముతో దానిని వృద్ధినొందింపగా అది కాస్తా ఇంద్రియవంచకమునకు లొంగిపోయినది ప్రాణవాయువులు నాధన మని నమ్మగా అవి నిలుకడలేక లోన కొంతసేపు, వెలుపల కొంతసేపు సంచరించుచు ముక్కువ కధీనమైపోయినవి (సులభముగా జారిపోయే అవకాశం కలదని భావము.) ముందువెనుకలు (మంచి చెడ్డలు) ఆలోచింపక మూర్ఖుడనై ఇంతకాలము పైని పేర్కొన్నవాటికై ఇన్ని పాట్లు పడితిని ఇప్పు డంజనాద్రిపతి నన్ను గుర్తించి కావగా నా బ్రతుకు సఫల మైనది

భగవంతుని కటాక్షమునకు పాత్రుడుకానివానిబ్రతుకు నిష్ఫలమని తాత్పర్యము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎట్టుమోసపోతి నేను | 207 | 41 | 8 | 28 |

## 199

అవ. సంసారమును, మాయను, ఆశలను, పాపాలను తన్ను వదలిపొండని వేడుకుంటున్నాడు.

సీ. తోలుబొంత ధరించు దొరనింతె నన్నిపు
    క్రూరసంసారమా ! కొసరనేల ?
యెముకలయింటిలో నితని కాపుర మేమి
    గంటున్న దని మాయ ! వెంటఁబడెదు ?
పంచభూతమ్ములపంచలో బ్రదు కీడ్తు
    యాచింతు రఁటె ఇంద్రియమ్ములార !
కంచముకూటికే గతిమాలి యుంటి నా
    శాపిశాచమ ! చేయి సాచనేల ?

గీ. నెత్తురిజలదుర్గమందున నిలిచిన నను
తావు వేఁడెద రేల ? పాతకములార !
వేంకటేశ్వరుఁ డాత్మలో వెలుగుచుండ
ఇట్టె అజ్ఞానమా ! చూతు వేమి నన్ను ?

నేను చర్మపుబొంత ధరించినవాడను. ఓ క్రూరపుసంసారమా ! ఏమిబైసి కలదని నన్నేల కొసరి కొసరి ఆశ్రయించెదవు? ఈజీవుడు ఎముకలగూటిలో కాపురమున్నాడు ఓమాయా, ఇక్కడేదో గంటున్న దనుకొని నావెంట బడతావెందుకు ? శరీరం ఎముకలగూ డనుట పృథివి-అప్పు-తేజస్సు-వాయువు-ఆకాశం అనే అయిదు భూతాలతో తయారైన ఈ శరీరంపంచలో జీవుడైన నేను ఎట్టకేలకు బ్రతుకు సాగిస్తున్నాను ఓ ఇంద్రియములారా ! (త్వక్కు-చక్షుస్సు- శ్రోత్రము-జిహ్వ-ఘ్రాణము) నన్నేల అర్థించెదరు ? నేనే పరాయిపంచలో పడివుండగా మీ రయిదుగురు నెలవుకోరుట అయుక్త మనుట. కంచముమాత్రపు అన్నానికే అలమటించి పోతున్నాను. ఆశ అనే పిశాచమా ! చేయిసాది నన్ను యాచిస్తున్నావెందులకు ? విష్ఫలమని భావము. ఆశ పిశాచము వంటిది. నెత్తుటిజలదుర్గంలో నేను నివసిస్తున్నాను. ఓ పాపములారా, అట్టి నన్నేల చోటు వేడెదరు ? వేడుట వ్యర్థమనుట వేంకటయ్య నాఅత్మలో వెలుగుచుండగా ఓ అజ్ఞానమా ! నన్ను చూతు వేమి ? చూడవ ద్దనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంకనైన రోయరాదా | 265 | 334 | 3 | 225 |

## 200

అవ. సంకీర్తనంవల్ల వేంకటాద్రివిభు నెఱింగియూడ తదితరమును రోయనివాడు అఘోగలపా లగునని హెచ్చరించుచున్నాడు

సీ. ఘోరపాపములచే గుణవికారములచే
నీరీతి(ఁ)బడునాకు నేది తెరువు ?
హరి జగన్నాయకు నఖిలాంతరాత్ముని
సర్వమంగళగుణాశ్రయు రథాంగ
పాణి భర్త్రాభయప్రదాని కుంచితనీల
కుంతలు శాంతు నాద్యంతరహితు
పరమపూరుషు జగద్వ్యాపి శ్రియఃపతి
నిరవుకొల్పని వాని కేది తెరువు ?

గీ. వేంకటేశ్వరుఁ దలఁచిన వెనుక సకల
మేవగింపని వానికి నేది తెరువు ?
దేవుమహిమలు తెలిసియుఁ దెలియ లేని
యీ వివేకమ్మునకు నింక నేది తెరువు ?

భయంకరములైన పాపములచేత, సత్త్వరజస్తమోగుణములయొక్క వైపరీత్యంచేత ఈ విధంగా సంసారంలో నలిగే నాకు బాగుపడే మార్గ మేది? పాపికి, గుణత్రియలబ్ధునికి ఉత్తమగతి లేదనుట. పాపములు హరించేవాడు, జగత్తులకు నాయకుడు, సకలమునకు అంతరాత్మగా ఉండేవాడు, సమస్తమంగళకరమైన గుణాలకు అధారమైనవాడు, చక్రము చేతగలవాడు, భక్తులకు అభయ ప్రదానం చేసేవాడు, నొక్కులుదీరిన నల్లని ముంగురులు కలవాడు, శాంత స్వరూపుడు, తుదిమొదలులేనివాడు, పరమపురుషుడు, లోకములందు వ్యాపించిన వాడు, లక్ష్మికి భర్తయైనవాడు అగు నారాయణుని హృదయమున నుంచుకొననివానికి ఉత్తమగతికి మార్గమేది? లేదనుట అట్టి భగవంతుడగు శ్రీనివాసుని సంస్మరించిన పిదప కూడ తదితరము రోయనివానికి దారి యేది? మంచిదారి లేదనుట వేంకటేశ్వరుని మహిమల నెఱిగీ యెఱుగకుండ నడుమంత్రపు తెలివిగలవానికి మార్గమేది? అనగా శ్రీనివాసునిగూర్చి చక్కగా నెఱుంగుట ముక్తికి త్రోవ అన్నమాట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఘోరదురితములచే | 60 | 363 | 1 | 243 |

# 201

అవ: ఈ లోకంలోని సుఖాలు కష్టాలకే దారితీస్తాయి కాని సద్గతికి కావని నిరసిస్తున్నాడు

సీ. సతులు గల్గిన మేలు సడిఁ బొరలనె కాని
యవిరతమైన సౌఖ్యంబు లేదు
హితులు గలిగిన మేలిడుమలకే గాని,
హితవివేక మొక్కయింత లేదు,
తనువు లెత్తిన మేలు తనకు లాయమె గాని
కనుఁగొన యోగభోగమ్ము లేదు,
ఘనత గల్గిన మేలు గర్వాంధతకె గాని
శ్రీకళత్రుని దరిసింప లేదు,

గీ. చింత గలిగిన మేలు తాఁ జిక్కుకొనుటకె
చింత వేంకటపతిమీఁద నుంత లేదు,
సంతు గలిగిన మేలు సంసారమునకె
చెనని సద్గతి నెప్పుడు చేర లేదు.

స్త్రీల సంబంధంవల్ల కలిగే ఆనందం వెంటనే నిందలో నిమగ్నం కావడానికేగాని ఎడతెగని సౌఖ్యం (మోక్షం) దానివల్ల లేదు మిత్రులవల్ల కలిగే సుఖం కష్టాలకే కారణ మవుతుంది. కాని జీవునికి మేలు (ముక్తి) నిచ్చే జ్ఞానం దానివల్ల ఏ కొంచెంకూడ లేదు. జన్మ లెత్తడంవల్ల అది తనకు (జీవికి) అశ్వాలవలె బంధానికే హేతు వౌతుంది. అంతేకాని చూడగా అది యోగసుఖానికి కారణం కాదు. గొప్పతనం కల్గితే దానివల్ల గర్వం, దానివల్ల గ్రుడ్డితనం (మంచిచెడుగుల తెలివి) కలుగునే గాని లక్ష్మి సతిగాకల వేంకటప్రభుని దర్శించడానికి ఉపయోగపడదు. చింతలవల్ల కలిగే మేలు తాను బక్కచిక్కడానికే కాని ఆ చింత శ్రీకాంతునిపై ఒకింతయినా ఉండదు. సంతానం సంసారాన్ని సాగరంగా చేయడానికే కాక, పునరావృత్తిరహితమైన స్థానమును చేరడానికి కాదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమి వొరలేదు | 68 | 345 | 1 | 231 |

## 202

అవ  లౌకికపుటలవాట్లు నేర్ప నవసరంలేదు. కాని కోనేటిరాయని కొలువే భాగ్యం గనుక దానిని నేర్పటం క్షేమ మనుచున్నాడు.

సీ.  సంసారధర్మమ్ము సరి నేరుపఁగ నేల ?
        ప్రభవకారణమైన ప్రకృతి నేర్పు,
  కోరి ప్రాణికిఁ జన్నుగుడువ నేర్పఁగ నేల ?
        చక్క నదాదివాసనలె నేర్పు,
  పోరి నిద్రపొమ్మని బుద్ధి చెప్పఁగ నేల ?
        వారి తమస్స్వభావమ్మె చెప్పు,
  భుజియింపు మని చేరి బోధింపఁగా నేల ?
        పెరిగెడు నాఁకలి పిలిచి చెప్పు,

గీ.  సొరిది పనిపాట్ల నలవాట్లు చూపనేల ?
  తనదు జాతియె చేయించు తిగినయట్లు,
  మేటి దేవుండు గలఁడు కోనేటిదండ
  పట్టి కొలిచిన వారిదే భాగ్య మరయ.

సాంసారికధర్మాలను నేర్పవలసిన అవసరం లేదు వాటిని తమ పుట్టుకకు కారణమైన మాయయే నేర్పుతుంది పసికందుకు చన్నుకుడుపడం నేర్ప నవసరం లేదు అ విద్యను అనాదిగా అంటివస్తున్న వాసనలే నేర్పుతాయి ఏ ప్రాణికి గాని నిద్రపొమ్మని ఉపదేశం చేయ నక్కఱలేదు. వారి వారి తమోగుణమే ఆ విద్యను గఱపుతుంది అన్నం తినుమని దగ్గఱచేరి బోధచేయ పనిలేదు చెలరేగే ఆకలియే దానిని చెపుతుంది, క్రమంగా నిత్యకృత్యాల అలవాట్లు తెలియజేయడం అనవసరము. వారి జాతియే ఆ అలవాట్లను నేర్పుతుంది. చెప్పకయే జీవుడు తెలుసుకునే విషయాలు తెలియజేయడం వ్యర్థం. వీటిని నేర్చుకొనుటకంటె కోనేటిగట్టున ఉండే మేటిదేవుని కొలిచిన జీవులదే మహాభాగ్యం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నేరగల దొక్కటె | 142 | 184 | 2 | 123 |

## 203

అవ హరిమాయాప్రభావమును వర్ణిస్తున్నాడు.

సీ. కూడుదు రొకచోట గుమివిత్తు రొకచోట
నేడకో నడతు రిదేమిమాయ
కొంత జంతుకులమ్ము, కొందరు పురుషులు
స్త్రీలు కొందరు జీవజాలమంగ,
ఇందరు గూడుక యేమిటో చేసెద
రెందు నేమియుఁ గాన రిదియు మాయ;
యమునుదయాస్తమయాలఁ జావును పుట్టు
కనుచునే, నీపరు కనకకాంతఁ,
బొనరి నిల్చిన దేదో పోయినది మదేదో
యెఱుఁగ మాశ్చర్యమా నిదియు మాయ,

గీ. పోరి నజాండమ్ము చీమలపుట్టమాడ్కి
కప్పియుండె భూతముల ముక్కాలములను
శౌరిదాసులు చొరక కటు కేరి నవ్వ
నిట్టె హరిమాయ పొదిగెను నివల నవల

మాయామోహితులైన జనం ఒకచోట గుమిగూడుతారు. మరొచోట గుంపు నుంచి విడిపోతుంటారు ఇదేమి మాయయో తెలియదు ఎక్కడికో ఎడబిపోదురు. ఈ ప్రాణిసమూహంలో కొంత జంతుసమూహం. ఈభూతకోటిలో కొందరు పురుషులు, మరికొందరు స్త్రీలు. ఈ అందరూ కలిసి ఏమేమో వ్యర్థమైనపనులు చేస్తుంటారు కాని ఎక్కడా ఏమీ తెలియజాలరు ఇదే మాయావిలాసం। యముని ఉదయాస్తమయాలే చావుపుట్టుక లని తెలుస్తున్నా, నాశను వదలలేరు మనకు నిల్చిన దేమిటి? పోయిన దేమిటి అని తెలియదు ఇదే ఆశ్చర్యకరమైన మాయ. త్రికాలములందు ఈ బ్రహ్మాండం ప్రాణికోట్లను చీమలపుట్టచందంగా కప్పి ఉంటుంది హరిదాసులు ఇట్టిమాయచెంతకైన చేరక కేరింతలుకొట్టి నవ్వుతుండగా, అది ఇటు నటూ జీవులను ఆవరించి తిరుగుతుంటుంది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కూడుదు రొకచో | 374 | 188 | 11-1గా | 93 |

# 204

అవ : గీతలందు చెప్పబడిన జ్ఞానాజ్ఞానము లేవియో వివరించుచున్నారు.

సీ. మానావమానముల్ మాని డంబము వీడి
శుచినుండుట, హింసకుం జొరకయుంట,
ఆత్మవినిగ్రహం, బనహంకృతియు, స్థైర్య,
మరిమిత్రసమబుద్ధి, యార్జవంబు,
ఆచార్యసముపాస్తి, ఆధ్యాత్మికజ్ఞాన
విజ్ఞానకలనమ్ము, విషయవిరతి,
జన్మమృత్యుజరాది సకలదుఃఖమ్ముల
తలపోఁత, గృహపుత్త్రదారలందు

గీ. సక్తి లేకుంట, దుర్జనసంగముక్తి,
అహీనగాధీశునందు ననన్యభక్తి-
జ్ఞాన, మిందుకు భిన్న మజ్ఞాన మంచుఁ
జక్కఁగా గీతలందునఁ జాటఁ బడియె.

మానమును అవమానమును, లెక్కపెట్టకుండుట, డాంబికములేక శుచిగా నుండుట, హింస చేయకుండుట, ఆత్మనిగ్రహము కలిగియుండుట, నేననే భావం లేకుండుట, స్థిరత్వము, శత్రుమిత్రులందు సమబుద్ధి, ఋజుత్వము, ఆచార్యోపాసనము, ఆత్మనుగూర్చిన వివేచనము, విషయములందు ఆసక్తి లేకుండుట, పుట్టుక మరణము ముసలితనము మున్నగు అన్నివిధముల దుఃఖములగూర్చి ఆలోచించుట, ఇల్లు ఇల్లాలు తనయులపై ఆశ వీడుట, దుర్జనసాంగత్యము లేకుండుట, శేషాద్రివిభునిపై వీడనిభక్తి- ఇవి జ్ఞాన మనబడును వీనికంటె ఇతరము లన్నియు అజ్ఞానమే ఈ సందేశము గీతలో ఘోషింపబడినది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందుకు విరహితే | 358 | 51 | 11-1భా | 84 |

# 205

అవ ఏ విధంగానైనా భాగవతులసంపర్కం ముక్తికారణ మని పలుకుతున్నాడు

సీ. ఇన్ని జన్మంబు లివేటికి హరిదాసు
లున్నట్టియూరిలో నున్నఁ జాలు,
పరమభాగవతుల భవనంబులం జెడ్డ
పుర్వుగాఁ బొడమెడు సిరియె చాలు;
వాసుదేవుని భక్తవరుల దాసుల యెంగి
లన్నము తా చవిగొన్నఁ జాలు,
శ్రీసతీశ్వరుఁ దలంచెడువారి దాసాను
దాసుఁడై మెలఁగెడు తలఁపు చాలు,

గీ. ఫణిగిరీంద్రుని జూచినవారి పాద
సేవకుం డయి చెంత నిల్చినను జాలు,
చక్రిదాసుల హితుల శ్రీచరణధూళి
నౌదలం దాల్చి బ్రదుకు భాగ్యంబె చాలు.

ఇన్ని పనికిమాలిన జన్మ లెందుకు ? హరిదాసులు నివసించే ఊళ్ళో పుడితే అదే మోక్షసాధనం పరమభాగవతులైనవారియిండ్లలో చెడ్డపురుగుగా పుట్టినా అది మోక్షసంపదకు మూల మవుతుంది వాసుదేవునిపై భక్తిగల పరమభాగవతుల ఎంగిలిమెతుకులు అరగించినా అదే కైవల్యానికి దారి చూపుతుంది లక్ష్మీభర్తను ధ్యానించేవారియొక్క దాసానుదాసుడై మెలగవలెననే కోరిక గలిగితే అది పరమ పదాన్ని అందించ గలదు శ్రీవేంకటేశ్వరుని దర్శించిన భక్తులకు పాదసేవకుడై వారిసమీపంలో నిలిచితే అది మోక్షానికి మార్గ మవుతుంది చక్రాయుధుని దాసుల యొక్క పాదధూళిని శిరస్సున ధరించుటే మహాభాగ్యము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇన్ని జన్మా లేటికి | 70 | 387 | 1 | 245 |

## 206

అవ: ఆలోచింపగా వెట్టివాడు వెట్టివాడు కాదు. అంతటనుండే పరతత్త్వాన్ని తెలుసుకోలేనివాడే వెట్టివాఁడనుచున్నాడు.

సీ. నాల్కపై శ్రీహరినామ మిట్టేయుండ
 విస్మరించెడు వాఁడె వెట్టివాఁడు,
అఖిలజగమ్ములు హరిరూపమై యుండ
 వెసఁ దలంపనివాఁడె వెట్టివాఁడు,
కుక్షిలో బ్రహ్మాండకోట్లున్న హరికంటె
 వేఱున్న దనువాఁడె వెట్టివాఁడు,
చేరి నిజాత్మలో శౌరి యుండఁగ నెందో
 అఱ్ఱాడువాఁడెపో వెట్టివాఁడు,

గీ. విష్ణుదాస్యమ్ము లేకయే విఱ్ఱవీఁగు
 పిట్టడియె వెట్టి, వెట్టి తా వెట్టిగాఁగ,
 వేంకటేశప్రపత్తియే వెంటనుండ
 వివిధకర్మలఁ జనువాఁడు వెట్టివాఁడు.

తననాలుకపై శ్రీహరినామం ఉంటుండగా దానిని మరచినవాడు, సకల లోకాలు శ్రీహరిరూపమై ఉండగా వాటి నా విధంగా తెలుసుకోలేనివాడు, శ్రీహరి తన పొట్టలో బ్రహ్మాండాలను ధరించుచుండగా ఆ బ్రహ్మముకంటె భిన్నమైనది మరొకటి ఉన్నదనుకొనేవాడు, శౌరి తన ఆత్మయందే ఉండగా ఇతరంగా అతనిని వెదకేవాడు, విష్ణుదాస్యం చేయక విఱ్ఱవీగుచు తిరిగేవాడు, శ్రీవేంకటేశప్రపత్తి తనతో నుండగా దానిని వదలి ఇతరములైన అనేకకర్మలను చేయువాడు వెట్టివాడు. అసలు వెట్టిపట్టినవాడు వెట్టివాడు కాదు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వెట్టివాఁడు వెట్టిగాఁడు | 85 | 418 | 1 | 277 |

# 207

అప ఋణానుబంధంగా సంప్రాప్తించే సంసారాలు సమసిపోవలెనంటే శ్రీహరిపాదాలు ఆశ్రయించవలె ననుచున్నాడు

సీ. ముందటిజన్మాల ముంచేఁ జక్రివడ్డి
యెందుఁ జొచ్చినఁ బోవ దీ ఋణంబు,
నుదుటవ్రాసినవ్రాలు నూఱేండ్లపత్రమ్ము
పొదలెడు కర్మమే పూఁటకాపు,
వెలయు సంసారమ్ము వెంటనంటెడు తరు
వేఁత కేగినఁ జన దీ ఋణంబు,
పుట్టినప్పుడె బొందె భోగ్యమై నిలిచెను
గరితలపొందు లాఁకలు దలంప,
ననుదినాహారమ్ము లగును లంచంబు లె
య్యెడకుఁ జేరిన తీర దీ ఋణంబు,

గీ. మంగపెనిమిటి యడుగుల మఱుఁగుఁజొచ్చి
కొక్కు మీఱంగ సలిగలఁ దిరిగినంత
నచ్చుకోని యప్పు లన్నియు నతఁడె జీవు
నిర్ఋణుఁ గావించి కాపాడు నిక్కమముగ.

కిందటిజన్మాలు ఋణానుబంధంగా రాగా ఆజన్మలలోని కర్మలు వడ్డీ అసలుతో కలిసి అప్పు అధికమైంది నెత్తిరాత నూరేండ్లువాయిదాగల పత్రము ఈ పత్రానికి పూచీదారు కర్మమే చూడగా ఈ సంసారం అప్పుదారుని బాకీ తీర్చుమని నిర్బంధింపే తిరువ్రమనిషి మానవు డెక్కడ దాగినా ఈ ఋణం తీరదు తరువు మనిషిలాంటి సంసారం వదలిపెట్ట దన్నమాట శరీరం పుట్టగానే అనుభవించ దగిన దవుతుంది యోచించగా స్త్రీలతోడితగులములు చెఱసాలల వంటివి నరుడు ఋణం తీర్చక తప్పించుక తిరగడానికి ప్రతిదినం అతడు తీసుకునే ఆహారమే లంచం వంటిది ప్రాణి ఎక్కడికి చేరుకొన్నా, లంచం ఎంత ఇచ్చుకున్నా ఈ ఋణం తీరదు జీవుడు మంగమ్మభర్తయైన వేంకటేశ్వరుని పాదా లాశ్రయిస్తే, ఆయనప్రాపున సగర్వంగా తిరుగాడుతుంటే ఆ దేవుడే అన్ని ఋణాలు తీర్చి ముక్తి ప్రసాదిస్తాడు ఇది ముమ్మాటికి నిజం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ముందటి జన్మము లెల్లా | 94 | 469 | 1 | 316 |

## 208

అవ : జన్మాంతరసంస్కారంతో వచ్చే గుణాలు వదలడం కష్టతరమనుచున్నారు

సీ. చక్కెరలో నద్ది మక్కువ తినఁబోవ
చెడుముష్టిగిం జేల చేదు మాను ?
సారమౌ చదువులు సారెకుఁ జదివిన
కూళ కెప్పుడు కోప మేల మాను ?
నిప్పుల నొడిలోన నియమాన నిడుకొన్న
నెప్పుడు రాఁజుగా కేల మాను ?
జాలికుం డెన్ని తూచారాలు గయికొన్న
నెదలోన నిర్దయ యేల మాను ?

గీ. ఇంటిలోఁ గొక్కుఁ జేర్చిన దంట యగుచుఁ
గూలఁ ద్రివ్వక గోడల నేల మాను ?
గొల్లటగుచు వేంకటేశ్వరుఁ గొలువ కున్న
తొంటి సంసారిగాక తా దొరయు నగునె ?

పెద్దదైన ముష్టిగింజను చక్కెరలో బాగుగా అద్దుకొని తినినా స్వాభావికమైన తన చేదు నది మానదుగదా ! అటులే (వేదాంత) సారంగల చదువు లెన్ని చదివినా క్రూరుడు కోపాన్ని ఎందుకు వదులుతాడు ? వదలలే డనుట. నిప్పులు ఒడిలో ఉం టుంటే అని రాజుతూ కాల్చకుండునా ? అట్లే బోయవాడు ఎన్ని అచారాలు కలవాడైనా తన హృదయములో నిర్దయ మానునా ? మాన డనుట. ఇంటిలో ప్రవేశించిన పందికొక్కు గోడలు కూలద్రోయకుండునా ? ఆ విధముగా మానవుడు వేంకటేశ్వరుని కొలువక దుర్మార్గుడై తిరిగితే వెనకటివలె సంసారి అగునే కాని తాను దొర యగునా ? అనగా కడతేర డనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దైవము పుట్టించినట్టి | 95 | 476 | 1 | 319 |

## 209

అవ : భగవదర్పితంకాని ధర్మాలు చేసినా చేయకున్నా ఒకటే అని హెచ్చరించు చున్నాడు.

సీ. తన యక్కఱకు రాని ధరణీశురాజ్య మెం
 డిన నేమి విఱుగఁబండిన నట్లైన?
ప్రేమతోఁ గేశవుఁ బిలువని నాలుక
 యుండిన నేమి? లేకుండె నేమి?
ఎడిరి తగ్గానని యీ గుర్తింకన్ను తా
 మొదలఁ దెఱిన నేమి? మూయ నేమి?
విష్ణునిపదసేవ వేడ్కఁ జేయనివాఁడు
 చదివె నేమి? చదువు ఎదలె నేమి?

ఆ. అనల నెవరు లేని యడవిలో వెన్నెల
కాయుకున్న నేమి? కాసె నేమి?
శ్రీనివాసవిభుని జేరని ధర్మముల్
తోఁచ నుండె నేమి? తొలఁగె నేమి?

తన యవసరానికి రాని రాజుగారి రాజ్యం కరువుకాటకాలతో పిడించినా, సస్యశ్యామలమై సుసంపన్నంగా ఉన్నా రెండూ ఒకటే అనగా తనకు ఆ రాజ్యం వల్ల ఉపయోగం లేదుకదా! ఒదేవిధంగా భక్తితో భగవన్నామాన్ని ఉచ్చరించని నాలుక ఉంటేనేమి? ఊడితేనేమి? నిరుపయోగ మన్నమాట! ఎదుటివానిని తనను చూడలేని ఆ కన్ను తెరచినా మూసినా ఒకటే. అలాగే శ్రీహరిపాదసేవ చేయనివాడు, చదివినా చదువకపోయినా ఒకటే. అంగా చదువులకు ఫలం విష్ణుపద సేవయేకదా! నిర్మానుష్యంగా ఉండే అడవిలో వెన్నెలకాసినా కాయకపోయినా ఒకటే. అ మాదిరిగానే శ్రీనివాసునికి చెందనిధర్మాలు చేసినా చేయకున్నా ఒకటే. అనగా భగవదర్పణబుద్ధితో ధర్మములు చేయవలె ననుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అక్కఱకు రాని | 92 | 456 | 1 | 308 |

# 210

అవ ఇతరదేవత లిచ్చే వరాలు అక్కఱకు రావని, శ్రీవేంకటేశు డిచ్చే వరాలే ఆక్కఱదీర్చి కాపాడ గలవంటున్నాడు.

సీ. కరిరాజవరదు నిం గొలువఁ జొచ్చిన యాతఁ
గరిఁ గాచినట్టులే కాచుఁగాక
పరదైవముల కెంత పడిపడి మ్రొక్కిన
యల రావణున కిచ్చినట్లు గావె?
శ్రీపతి నగుగఁ జెచ్చెర నజామిళువలెఁ
జేపట్టి కరుణ రక్షించుఁగాక
ధార్తరాష్ట్రుఁడు మాధవపరాఙ్ముఖుఁడైన
బడి సంపదలు పార్థుపాలఁ బడవె?

ఆ. శ్రీనివాసుఁ డిచ్చు స్థిరవరంబులె దృష్ట
మగుచు నుండుఁగాక అందు నిందు,
నితరు లిచ్చు వరము లెట్టివైనను దన
యక్కఱలను దెప్ప జాదుకొనవు.

కరిరాజవరదుణ్ణి శరణుపొందితే ఆ గజేంద్రుణ్ణి కాపాడినట్లే కాపాడు[illegible] ఇతరదేవతలకు ఎంతగా పడిపడి మ్రొక్కినా, వారిచ్చే వరాలు అసలులో [illegible] లేవు. రావణుడు బ్రహ్మాదుల వల్ల పొందిన వరాలన్నీ అతనికి అక్కఱకు రాలే గదా! లక్ష్మీభర్తను యాచిస్తే అజామిళుణ్ణి కాపాడినట్లు వెంటనే దయతో కాపాడుతాడు. దుర్యోధనుడు కృష్ణపరమాత్మకు పెడమొగమయ్యాడు. వాని సంపదలన్నీ కృష్ణునికి సుముఖుడైన అర్జునునికి దక్కినాయి. శ్రీపతియిచ్చే వరాలే స్థిరంగా అనుభవయోగ్యాలైనవి. కానిఇక్కడ అక్కడ వుండే వీరూ, వారూ ఇచ్చే వరాలు ఎంత గొప్పవైనా తీరా సమయానికి ఉపయోగపడవు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఘ్రిపపరదుసవతె | 359 | 52 | 11-1భా | ౨౦ |

# 211

అవ : "సర్వం విష్ణుమయం జగత్" అంటున్నాడు.

సీ. హరికుక్షిగతములే యఖిలలోకమ్ములు
 స్వర్గనారకముల చర్చయేల ?
తానున్న చోట మాధవదాసుఁడైనచోఁ
 బరమపదమ్మదే బ్రమయ నేల ?
అందఱిలో విష్ణుఁ డంతరాత్మగ నుండ
 నిఁక నర సుర లని యెన్న నేల ?
పాయక మది కృష్ణపదభక్తి గలిగిన
 సమకొను మోక్షమ్ము శంక యేల ?
గీ. వేంకటేశ్వర కల్పిత వివిధజన్మ
కోటి సుఖదుఃఖముల నెచ్చుకుందు లేల ?
ఇతనిశరణు జీవన్ముక్తి యిహపరాల
కిదియ తెరమఱుఁ గరసిన నేటిచింత ?

సకలలోకాలు శ్రీమహావిష్ణువుకుక్షిలో నుండేవేగదా! ఇక స్వర్గనరకవిచార మెందులకు ? పై విషయాన్ని అనుభవంగా ఎఱిగినవారికి స్వర్గనరకాలతేడా లేదనుట. తాను మాధవదాసుడైతే, తామున్న తావే పరమపదం. దీనివిషయంగా భ్రమ అనవసరం అందరిలో అంతరాత్మగా ఆవిష్ణు వుండగా, మఱి నరులనీ దేవతలనీ భేద మెంచనేల ? భేదము లేదని భావము మహావిష్ణుపాదభక్తి మనసులో వదల కుండా వుంటే మోక్షం ప్రాప్తిస్తుంది ఈ విషయంలో సందేహ మక్కఱలేదు నానావిధాలైన జన్మకోట్లు వేంకటేశ్వరకల్పితాలే కాంబట్టి వాటి సంబంధాలైన సుఖదుఃఖాలగూర్చి విచారణ లెందుకు ? శ్రీశుని శరణు పొందుటే జీవన్ముక్తి ఈ రహస్యం తెలుసుకొనలేకపోవుటే ఇహపరాలకు అవరోధం. సత్యం తెలుసుకొంటే చింత పుట్టనే పుట్టదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇదివో తెరమరుగు | 375 | 145 | 11-1ఖా | 98 |

# 212

అవ • భగవంతుడు భక్తులకు మొదట కష్టాలిచ్చి అటుపై సుఖా లనుగ్రహిస్తాడు. ఎందుకలా చేస్తున్నాడో సెలవిస్తున్నాడు.

సీ. అటమటంపు వేడ్కఁ నలయించి మాఁకికదా
పరము ఘటించు దైవము తటుకున
ఇటు సేయ నీశున కీసున్నదా ? లేదు
కనరాదు కుటిలుని గనక గుణిని,
బెండువడ గతులఁ బెనఁగించి మాఁకికదా
పరము కొండనుచు దైవం బొసంగు
బందుసేయ హరికిఁ బంతమా ? అట్టుగా
దెంత నాఁకక నీత హితవు లేదు,

ఆ. మునుప వేల్పులకును మొక్కించి మాఁకికదా
దైవము తనభక్తి దయ నొసంగు
గరుడశైలపతికిఁ గపటమా ? అటుగాదు
తినక చేఁదు, తీపి తెలియ రాదు.

భగవంతుడు మాయలమారివేడుకలలో మానవుని అలత నొందించి పిదప హఠాత్తుగా వరాన్ని ప్రాప్తింపజేస్తాడు. ఇట్లా చేయడానికి ఆ దేవునికి భక్తునిపై అసూయయా ? కాదు. ముందుగా కుత్సితుణ్ణి అర్థంచేసుకొనక గుణవంతుని గుర్తింప లేము. బలహీనతను కలిగించే పరిస్థితులలో చిక్కుబెట్టి అటుపై పరమపదాన్ని ఇస్తున్నాను, తీసుకొనండి అంటాడు దేవుడు ఇట్లు తుంటరితనంగా ప్రవర్తింప వలెనని ఆయనకు పంతమా ? కానే కాదు. మలి ఎండలో మాడినవానికేగదా నీడ లోని రుచి తెలుస్తుంది ? వేంకటేశ్వరుడు మొదట ఇతరదేవతలకు మొక్కించి చివర తనభక్తిని దయతో అనుగ్రహిస్తాడు ఇట్లా ఎందుకు చేస్తాడు ? ఆయనలో కపట మున్నదా ? లేదు లేదు ముందు చేదుతింటేనే తరువాత తీపిరుచి బాగా తెలుస్తుంది అంటే ఇతరదైవాలు చేదువంటివారనీ, శ్రీనివాసుడు తీపవంటివాడనీ భావం. దైవతాంతరభక్తుడైన పిమ్మటనే హరిభక్తు డౌతాడని సారాంశం.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇందుకొరకే | 2 | 11 | 1 | 7 |

# 213

అ॥ భక్తిప్రపత్తులు, కర్మఫలనివృత్తి లేనివారు పరతత్త్వమును పొందలేరని చెప్పుచున్నాడు.

సీ॥ కడ లుడిపి మునుంగఁ గాంక్షించువానికిఁ
          గడలేని మదికి నెక్కడిది కడమ?
దగఁదీఱ నవల తత్త్వం బెఱుంగు నటన్నఁ
          దగ యెట్లణఁగు, నేమితత్త్వ మెఱుఁగు?
దేహమ్ముగల యన్నిదినములందుఁ బదార్థ
          మోహ మెట్లుడుగు, నెటుల్ ముదము గలుగు?
ముం దెఱింగిన వెనక మొదలు మఱచునన్న
          ముందతే వెఱుఁ గేల మొదలు మఱచు?

గీ॥ కలనయిన లేదు తనకు వేంకటగిరీశు
మన్ననలఁ గాంచు భక్తిసన్మార్గవృత్తి
అసమ కైవల్యదాయక మగు ప్రపత్తి
ప్రకృతిబద్ధునిఁ జేయు కర్మపునివృత్తి

అలలను ఆపి స్నానం చేయగోరేవానికి, తృప్తిలేని మనస్సునకు అంతం ఎక్కడ? అలలు ఆగవు, తాను స్నానం చేయలేడు. తృప్తిలేనివాడు పూర్ణకాము డెన్నడును కాడు తృష్ణ (ఆశ) తీర్చుకొని పిదప ఆత్మతత్త్వాన్ని తెలుసుకొంటా నంటే ఆశ తీరేది లేదు, తత్త్వ మెఱిగేది అసలే లేదు శరీరం ఉన్నంతకాలం పదార్థాలమీద కోరిక ఎట్లా పోతుంది? సంతోషం ఎట్లా కలుగుతుంది? భగవంతుని తెలుసుకొన్నమీదట సంసారకారణములైన ప్రకృతివాసనలను వదల వచ్చునని తలిస్తే భవిష్యత్తులో తన ఉత్తమగతిని ఆలోచింపనివాడు, గడచినజన్మలలోని వాసనలను వదలలేడు అనగా బ్రహ్మతత్త్వమెఱిగి అటుపై సాంసారికవిషయాలను వదలవచ్చుననుట పెట్టి, భవబంధా లూడితేనే బ్రహ్మప్రాప్తి అవి వీడక ఇది ప్రాప్తించ దనుట. వేంకటరాయని మన్ననకు పాత్రులను కలిగించే భక్తి గాని, మోక్షమిచ్చే ప్రపత్తిగాని, ప్రకృతిలో బద్ధునిచేసే కర్మఫలత్యాగం గాని కలలో నైనా తనకు లేదే, మఱి ఎలా కృతార్థు డవుతాడు?

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కడ లుడిపి నీరాడ | 38 | 228 | 1 | 150 |

## 214

అవ అజ్ఞానంచేత అహంకార మమకారాలవల్ల సతమత మయ్యే జీవులను చూచి తనపరితాపాన్ని వెల్లబుచ్చుతున్నారు.

సీ కనియును గుడ్డియై వినియును చెవిటియై
  ననిచి జగమ్ము తా నడచునె కొ!
ఉదయాస్తమయములు నొకదివసమ్మందె
  యెదుటనే యున్నవి యెంచిచూడ
నేమివింతయొ జీవు లెంచక తమతమ
  బ్రదుకులు సతమని భ్రమయుచుండ్రు,
వెలుగును జీకటి వెస కనుంగొనలనే
  నిలిచెడు నూరక నిముస మందె
కలవంటిసంసారగతి దలపోయక
  బలువుగ సతమని భ్రమయుచుండ్రి,
గీ కాంతలును పూరుషులు నొక్క కాయమునను
 బొంతనే జన్మ మెత్తుచు బొదలుచుండు,
రింతయును వేంకటేశ్వరు నెనక మెసగు
 పటుమహిమగా గాంచక భ్రమయుచుండ్రి.

ఈ లోకం కన గుడ్డిగా విన చెవిటిగా ప్రవర్తిస్తున్నది. ఏ మాశ్చర్యము! చూడగా ఒకదినమందే ఉదయాస్తమయాలు రెండూ జరిగిపోతున్నవి ఏడేమి చిత్రమో! ఇది చూచికూడ కాలము అశాశ్వతమని తెలుసుకొనక వారివారి బ్రతుకులు శాశ్వతములని భ్రమచెందుచున్నారు వెలుగురు చీకటి కన్నులకొనలలోనే ఒక త్రుటిలోనే నిలిచియున్నవి అనగా రేయుంబవళ్ళు ఒకదానివెంట మరొకటి త్వరితంగా పయనిస్తున్న ఏనుట కాలం ప్రవాహంవంటిదని భావం ఆ మాదిరిగానే సంసారం కలవంటిది (అశాశ్వతమైనది) అని భావించక చిరకాలం ఉండేదని భ్రాంతిపడుతున్నారు స్త్రీపురుషులు ఒకేస్త్రీశరీరంనుండే పుడుతున్నారు ఇదంతా ఆ వేంకటేశ్వరుని మాయ అని తెలియక భ్రాంతిపొందుతున్నారు

| సంకీర్తన | రేకు | పంక్తి | సంపు | పుట |
|---|---|---|---|---|
| కని గుడ్డిను నదె | 232 | 185 | 3 | 124 |

# 215

ఆహ: ఆధారంలేని ఆశలతో స్వర్గపుటూహాలు పొంది వుంటారుగాని కోరినవరాలిచ్చే ఏడుకొండలయ్యను సేవింప రనుచున్నాడు

సీ. వలెనన్న సంపద లలమటఁ బెట్టు తా
మొల్లక యున్నచో నొద్దనుండు;
తరితీపులకుఁ జిక్కి పరతత్త్వమౌ ముకుం
దుని దలంపరు తమ మనములందు,
బిగిసెద రతివలు తగిలి యాస వహింప
వత్తు రొద్దకు వాసి వదలకున్న,
పోసరించి యిటులు పొందుల భ్రమపడి
పరమాత్ము నెల్లరుఁ బాసినారు,

గీ. రేల జగమెల్ల స్వప్నమై గ్రాలుచుండు
పట్టపగ లైనచో తమపాలనుండు,
బట్టబయలు పందిలివెట్ట పాలువడెద
రడిగినవి యిచ్చు శేషాద్రిహరి గొలువరు.

సిరిసంపదలు కావలె ననుకొంటే అని చింతలలో ముంచుతాయి వద్దను కుంటే అవి తనవద్దనే ఉంటాయి ఆశాపాశాలతో బద్ధులై తమమనసులలో పరతత్త్వమైన ఆ ముకుందుని స్మరింపరు. వ్యామోహముతో వలచితే స్త్రీలు బిగ్గబిగుసుకుంటారు (సుముఖులు కారనుట) పురుషుడు లొంగక ఆత్మాభిమానంతో వుంటే వారే వద్దకు వస్తారు. ఈ విధంగా మానవులు మదించి మిండబోడుల మాయలోబడి పరమాత్మని విడిచిపెట్టినారు రాత్రియందు ప్రపంచమంతా కలమాదిరి ఉంటుంది. పట్టపగలైతే అంతా గోచర మవుతుంది. అజ్ఞాని అసత్యజ్ఞానాన్ని, జ్ఞాని సత్యజ్ఞానాన్ని కలిగి ఉండు ననుట. జ్ఞానికానివాడు వ్యర్థమైన అశాశ్వతమైన పనులకు లోనౌతాడు. అంతేగాని కోరినవరాలు కొల్లగా ఇచ్చే కొండలదొరను కొలువరు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అతఁడే యిన్నియు నిచ్చు | 228 | 160 | 3 | 107 |

## 216

అవ  భ్రాంతి నొందిన బుద్ధిగలవారు వేంకటేశ్వరుని మఱచి పెరలను దైవంగా భావిస్తారు వారిభ్రమ తొలగించుటకు బ్రహ్మదేవుని తరం కాదని వది స్తున్నాడు

సీ. అంచితపుణ్యుల కగు హరి దైవమ్ము
పాపబుద్ధుల భ్రమఁ బాప వశమె ?
అజ్ఞానులకు దైవ మవ్వారికర్మమే
తనువె బద్ధుల కెంచ దైవతమ్ము;
కాముకులకుఁ గల్యకంటులె దైవమ్ము,
ధర నహంకారికిఁ దానె దైవ,
మింద్రియమ్ములె దైవ మెఱు గనివారికి
ద్రవ్యమే దైవమ్ము తామసులకు,

గీ. ఊరిదొర దైవతమ్ము సంసారి కరయఁ
దలఁప పేదకు దైవమ్ము దాత యగును,
మాకు దైనమ్ము ఫణిగిరిమండనుండు
పరుల ముంచెడు భ్రమవాప బ్రహ్మతరమె ?

మంచిపుణ్యాలు చేసినవారైతేనే హరిని దైవంగా నమ్ముతారు. పాపపు బుద్ధిగలవారు నమ్మరు. వారిభ్రమను తొలగింప శక్యమా ? కాదనుట. అజ్ఞానులు తమ కర్మమే దైవం అనుకుంటారు సంసారములో బద్ధులైన సంసారులు తమ శరీరమే దైవమని భావిస్తారు. ఇక కామోద్రేకం కలవారికి కామినులే దైవం. పొగరుబోతు తన్ను తానే దైవ మనుకుంటాడు అజ్ఞానులకు ఇంద్రియములే దైవములు. మఱికొందరు తమోగుణం కలవారికి డబ్బే దేవుడు. ఊరిపెద్ద సామాన్య కుటుంబికి దేవుడు బిచ్చగానికి బిచ్చంపెట్టేవాఁడే దైవం పైపై వబుద్ధులన్నియు భ్రమాత్మకములే కాని దాసులమగు మాకేమో శేషగిరికి అలంకారంగా ఉండేవాడే నిజమైన దైవము ఇతరులను సంసారకూపంలో ముంచే భ్రాంతిని తొలగించేందుకు బ్రహ్మదేవుని తరమా ? కాదనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అంచితపుణ్యులకై తే | 89 | 498 | 1 | 334 |

## 217

అవ. జీవులు పరతత్త్వవిచారం లేకనే జీవితం గడపివేస్తున్నా రని విచారమును వెల్లడించుచున్నాడు.

సీ. పొద్దుపొడుచు టెల్ల పొరిఁ గ్రుంకుటకె కాని
యెంత యోచింప సందేమి లేదు,
పుట్టుట మఱిమఱి గిట్టుటకే కాని
కాలమ్ము నిలువదు గడియయేని,
కబళమ్ము దినుట యాఁకలిగొంటకే కాని
యెన్ని చెప్పినను వేఱేమి లేదు,
ఎటుఁ గ్రిమ్మరిల్లిన నిలుసేరుటకె గాని
తన కింత నిలుకడ తలఁప లేదు,

గీ. మొదియుటకె జవ్వనమ్మును మోయుటెల్లఁ,
గట్టుకొనునట్టిదియు దాచునట్టి దేమి ?
జీవులు విచారరహితులై జీవితంబు
నడపుచున్నార లిటు బ్రహ్మనాటనుండి.

సూర్యు డుదయించుట అస్తమించుటకే కాని ఎంత ఆలోచించినను ఇందులో పరమార్థ మేమియు లేదు పుట్టుట గిట్టుటకే కాని కాలం ఒకగడియయైనను నిలబడి ఉండదు ప్రవాహంమాదిరి దొర్లిపోతుం దనుట అన్నముతినుట మరల ఆకలి రెత్తుటకేగాని ఏమి చెప్పినా ఇందులో మరేమీ సారంలేదు ఎక్కడ తిరుగాడినా చివరకు తనగూడు చేరుకొనక తప్పదు పరికింపగా ఎక్కడనూ తనకు నిలుకడ లేదు. యౌవనం కలిగి ఉండడం ముసలితనానికే కారణం ప్రాయము అస్థిర మనిభావం ఈ స్థితిలో తాను కట్టుకొనేది, దాచుకొనేదీ ఏమున్నది ; ఏమీ లేదని తాత్పర్యం జీవులు తత్త్వమును ఆలోచింపకయే తమజీవితాన్ని వ్యర్థం చేసుకొంటున్నారు. ఇది బ్రహ్మదగ్గరనుంచి వస్తున్న వరిపాటి

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| విచార మెన్నడు లేదు | 157 | 271 | 2 | 181 |

# 218

అవ : పరమపదమునకు మూలం శౌరిశరణాగతియే అని నిర్ద్వంద్వంగా వచిస్తున్నాడు

సీ. మోక్షమ్ము వైరాగ్యమూలము, సౌఖ్యమ్ము
శాంతిమూలము, దుఃఖసముదయమ్ము
క్రోధమూలము, పుట్టుగులు కర్మమూలమ్ము,
చిన్మూల మవిరత శ్రీశభక్తి,
పై కొన్న ధ్యానమ్ము భావమూలము, లంప
టమ్ములు దేహమూలమ్ము సుమ్ము,
అరుదైన సుజ్ఞాన మాచార్యమూలమ్ము,
ధనమూలము తలంప ధరణి యెల్ల;

గీ. సంసరణమూల మతిబంధసంచయమ్ము,
ఫణిగిరీశ్వరమూలము పరమపదము,
శౌరిశరణాగతియె సర్వసద్గతులకు
మూల, మన్యమ్ము లవి వృథామూలము లగు.

వైరాగ్యమునకు మోక్షం, సౌఖ్యానికి శాంతం, దుఃఖాలకు క్రోధం, జన్మలకు కర్మలు, జ్ఞానమునకు ఎడతెఱిపిలేని విష్ణుభక్తి, సద్భావానికి అలవుకొన్న ధ్యానము, సంపాలంపటత్వం శరీరానికి, ఆచార్యుడు సుజ్ఞానానికి, జగత్తునకు ధనము, తగులము లన్నింటికి సంసారము, పరమపదానికి శేషాచలేశ్వరుడు, అన్ని ఉత్తమగతులకు శౌరిశరణాగతి ప్రధాన కారణాలు. ఇతరము లన్నియూ వ్యర్థమూలములే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నిటికి హరి | 187 | 442 | 2 | 208 |

## 219

అవ ఎచ్చరికతో వేంకటేశ్వరుని కొలువక ఊరక పాకులాడితే సౌఖ్యం లేదను చున్నాడు.

సీ. ఎంత మిట్టిపడిన నేమి లే, దిటు నీవు
పట్టఁగట్టగ మోసి ఫలము లేదు
ధరణీతలమ్మెల్ల ద్రవ్వుకొన్నను లేదు
బాకినోర్దెఱచి లాభమ్ము లేదు
అడిగి పరులబ్రదు కాసపడినను లే
దరిభయంకరవీరుఁ డైన లేదు
అడవు లెల్లఁ దిరిగి యలమటించినను లే
దిడుమపాటునకుఁ బాల్పడిన లేదు

ఆ. మించుబోఁడుల వలపించుకొన్నను లేదు
అశ్వమెక్కి మేటియైన లేదు,
ఎచ్చరికను వేంకటేశ్వరుఁ గొలువక
యిచట నచట సౌఖ్య మింత లేదు.

ఎంతగా మిడిసిపడినా, నీవు కాయలు గాచేట్టు బరువులు మోసినా ఫలం లేదు. భూమివంతా త్రవ్వినా పాకులాడి నోరు తెరచుకొన్నా ఉపయోగం లేదు పరులను యాచిస్తూ బాగా బతకడానికి ఆశపడినా, శత్రువులకు భయంగొలిపే మహావీరుడైనా ప్రయోజనం లేదు అడవులపాలై తిరుగుతూ శ్రమపడినా ఎన్నో కష్టాలకు పాల్పడినా ఏమీలేదు. స్త్రీలను మోహింపజేసికొన్నా గుఱ్ఱమెక్కి మేటిగా తిరిగినా ఏమీ ఫలితం లేదు జాగ్రత్తపడి శ్రీవేంకటేశ్వరుని సేవించకపోతే జీవికి ఇహపరాల్లో ఎక్కడా ఏమాత్రం సుఖం లేదు. ఈ పద్యంలో దశావతారాలు క్రమంగా ధ్వనిరూపంగా వర్ణితమైనాయి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమిసేయవచ్చు | 48 | 29 | 11-2భా | 181 |

## 220

అవ : చిత్తమును తత్తరపరచే వాటిజోలి మాని ధర్మమును ఏమరక తలచ మను చున్నాడు

సీ. చెలులు చెంగటనున్న చెదరు చిత్తము గాని
వైరాగ్య మిసుమంత వఱలఁ గలదె?
అనలమ్ము చెంతఁ జేరిన కాఁకలే గాని
చలువలపొలపమ్ము కలుగఁ గలదె?
బంగరు పొడఁగన్న పట్ట నాసయె గాని
విజ్ఞానపుంజాత వెలయఁ గలదె?
అభిని మ్రింగిన వెఱ్ఱి ప్రభవించునే గాని
సదసద్వివేకంబు పొదలఁ గలదె?
గీ. వాసుదేవాంఘ్రిభక్తి శుభమ్ము లొదవు
దాపురింపవు దుఃఖముల్ పాపములును
అమృతముం ద్రావ చిరజీవి యగును గాని
చావు నోవు లెప్పుడు తన చాయ రావు.

అంగనల సాంగత్యంచేత చిత్తం భ్రమిస్తుందే కాని వైరాగ్యం కొద్దిగా కూడా కలుగునా? కలుగ దని తాత్పర్యము. అగ్నిసాంగత్యంవల్ల వేడిమే గాని చల్లదనం వ్యాపింప గలదా? లేదని తెలియవలెను బంగారం అగపడితే అపహరించాలనే బుద్ధిగాని జ్ఞానోదయం కలుగునా? కలుగదని భావము. నల్లమందు తింటే పెత్తెక్కుతుంది గాని మంచిచెడ్డల వివేచన కలుగుతుందా? కలుగదనుట. వాసుదేవునిపదభక్తి వల్ల మంగళములే కలుగును దుఃఖాలుగాని, పాపాలుగాని దగ్గఱకు కూడా రావు అమృతం గ్రోలితే చిరంజీవి అవుతాడు. మరణము, శారీరకబాధ తనదగ్గఱకు గూడా రావు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కర్మమెంత మర్మమెంత | 388 | 84 | 11-1భా | 68 |

# 221

అవ : శ్రీవేంకటేశ్వరుని సేవించకపోతే వేరే గతి లేదని పలుకుతున్నాడు.

సీ. ఆసవీడినఁ గాని యధికసౌఖ్యమ్ము లే
దీసువీడినఁ గాని యిహము లేదు,
వాసి వీడినఁగాని వైరాగ్య మదిలేదు
హరిభక్తిచేఁ గాని పరము లేదు,
ఛలము మానినఁ గాని సత్త్వగుణము లేదు
బలుశంక లుడుగక ఫలము లేదు,
శౌరిచింతనఁ గాని సమబుద్ధిలే, దింద్రి
యావళి గెల్వక త్రోవ లేదు,

ఆ. దైవకరుణఁ గాని తగుజ్ఞాన మదిలేదు
కరివరదుఁడు దక్క గతియు లేదు,
దేవదేవుఁడైన తిరువేంకటేశ్వరు
సేవవలనఁ గాని సిద్ధి లేదు

ఆశలు పూర్తిగా వదలకపోతే పరిపూర్ణసుఖం లభించదు. ఈర్ష్యను వదిలి పెట్టకుంటే ఈ లోకంలో గూడ సుఖం సున్న. భేదభావాన్ని వీడి తన అధిక్యాన్ని వదిలిపెట్టకుంటే వైరాగ్యం అబ్బదు. హరిభక్తి లేకపోతే పరలోకం లేదు మాత్సర్యాన్ని మానకపోతే సత్త్వగుణం అలవడదు సంశయాలను వదిలించుకోకుండే ప్రయోజనం శూన్యం విష్ణుధ్యానం లేకుంటే సమబుద్ధి కలుగదు. ఇంద్రియాలను జయించకుంటే మోక్షానికి దారి అగుపించదు దేవునిదయ లేకుంటే విజ్ఞానం ప్రాప్తించదు. కరివరదుడు గాక మరోగతి లేదు దేవదేవుడు, వైనతేయాచలనికేతనుడు అయిన స్వామిని సేవించకుంటే మోక్షప్రాప్తియే లేదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వెరగుతో మంచితే | 389 | 113 | 11-1భా | 74 |

## 222

అవ : శేషాద్రీశ్వరునిపై మనం భారం మోపితే ఆయనే మన బాగోగులు చూసు కొంటూ ఉంటున్నాడు.

సీ. అంతరంగమ్మున హరి దలంచినఁ జాలు
        నంతమీఁదటిపను లాతఁ డెఱుఁగుఁ
బంతాన విష్ణుపై భార ముంచినఁ జాలు
        నన్ని యుద్యోగమ్ము లాతఁ డెఱుఁగుఁ,
జెలఁగి శ్రీధరురూపు సేవించినం జాలు
        నక్కడిక్కడి కర్మ మాతఁ డెఱుఁగుఁ,
దివిరి యచ్యుతభక్తి తిర మయినం జాలుఁ
        బరముఁ జూపంగ నా పురుషుఁ డెఱుఁగు,

గీ. వనరుహదళాక్షు శరణుఁ జొచ్చినను జాలు
నాదియును నంత్యముల నెల్ల నాతఁ డెఱుఁగు,
శేషగిరిసార్వభౌముఁ బూజింపఁ జాలు
నాదృతిం గావ నా పరమాత్ముఁ డెఱుఁగు.

మనస్సులో శ్రీహరిని స్మరిస్తే చాలు అతడే మన పనులన్నీ సవరిస్తాడు. పంతంతో భగవంతునిపై భారం వేస్తే చాలు మనం చేయవలసిన ప్రయత్నాలన్నీ అతడే చేస్తాడు ఉత్సాహపడి శ్రీపతిని సేవిస్తే చాలు ఉభయలోకాలకు సంబంధించిన మన కార్యాలన్నీ ఆయనే చూస్తాడు ప్రయత్నంతో అచ్యుతునిపై భక్తి స్థిరంగా ఉంచితే ఆ పరాత్పరుడే పరం చూపుతాడు తామరరేకులవంటి కన్నులు గల వేంకటేశ్వరుని శరణంటేచాలు, మన ఆద్యంతాలన్నీ అతనికి ఎఱుకే శేషాద్రిచక్రవర్తిని పూజిస్తే చాలు, ఆదరంతో మనలను కాపాడవలెనని ఆపరమాత్మునికి తెలుసు.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చిక్కుపడ్డ చొక్కనవద్ద | 370 | 118 | 11-1భా | 78 |

# 223

అవ: భూతదయ, సత్యము, భావపరిశుద్ధి, సమత్వము, మనోనైర్మల్యము, భక్తి, భాగవతప్రీతి అవసరము లనుచున్నాడు

సీ. సతతభూతదయయు సత్యవాక్యమ్ము గన్నఁ
గుటిలధర్మమ్ముల గొడవ లేల?
ప్రతిలేని విజ్ఞానభావశుద్ధి చెలంగ
మతకపుకర్మముల్ మఱి యిఁకేల?
సర్వజీవులపైని సమబుద్ధి నెలకొన్నఁ
దీర్థయాత్రలు సల్పఁ దిరుగ నేల?
నింద లాసలు మాని నిర్మలాత్మకు లైన
ననశనవ్రతములు గొనఁగ నేల?

ఆ. శేషగిరివిహారు చింతన మ్మున్నచో
బహుళ కావ్య శాస్త్ర పఠన మేల?
శౌరిదాసులందు సత్ప్రేమ గలిగిన
కావరంపుటితరగాథ లేల?

ఎడతెగని జీవకారుణ్యము, సత్యం పలుకడం వుంటే ఇక కుత్సితధర్మాల గొడవ లెందుకు? అక్కఱలేదని భావము విజ్ఞానం వల్ల ఆత్మ పరిశుద్ధమై యుండగా మఱి కపటంతో కూడిన కర్మలు చేయడ మెందుకు? అనవసర మని తాత్పర్యము ప్రాణిసముదాయంపై సమత్వబుద్ధి వుంటే తీర్థయాత్రలకై తిరుగడ మెందుకు, అక్కర లేదని భావము. నిందలు మాని ఆశ లుడిగి నిర్మలమైన ఆత్మగల వారైతే ఉపవాసాదివ్రతాలు ఆచరించడం దేనికి? నిరుపయోగ మనుట. శేషాద్రినాథుని చింతనముంటే, ఇక పలు గొప్పశాస్త్రాలు చదవడ మెందుకు? దండుగ యని తెలియునది భగవద్భక్తులందు నిర్మలమైన ప్రేమ కలిగివుంటే, పొగరెక్కించే ఇతరకథలు వినడ మెందుకు? నిష్ఫలము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇన్నినిధాలు యిఁకనేల | 372 | 128 | 11-1భా | 88 |

## 224

అవ సుకృతం కొందరికే అబ్బుతుందని అది ప్రాప్తించడానికి గల అడ్డంకు లేమో తెలుపుతున్నాడు.

సీ. ఏల సమకొను సుకృత మెల్లవారికి
మాలిన్యమున నాత్మ మాసెఁ గానఁ
కలికాలదోషంబు గడువరానిది గానఁ
దలఁపు పాపములకు నెలవు గాన
బలు పూర్వకర్మముల్ పట్టరానివి గాన
గుణవికారమ్ములు కోట్లు గాన
దాఁపురించు మమత దయ దలంపదు గాన
నాపరానివి యింద్రియములు గాన

ఆ. హృదయచంచలత్వ మిర వెఱుంగదు గానఁ
జదువు బహుపథాలు చాటు గాన
నెదుట నుండు వేంకటేశు పాదాలపైఁ
గోర్కు లెప్పుడు పయికొనవు గాన.

ఆత్మ మాలిన్యముతో మాసినది కాబట్టి, కలికాలమహిమవల్ల కలిగే దోషాలు అతిక్రమింపరానివి గనుక, మనస్సు పాపాలకు పుట్టినిల్లు కావడంచేత, బహువిధాలైన పూర్వజన్మకర్మలు అనివార్యాలు కావడంవల్ల, సత్త్వరజస్తమోగుణాలవల్ల పుట్టేవికారములు పుట్టలు గనుక, అలముకొన్న మమకారం దయనుగూర్చి ఆలోచించదుగనుక, ఇంద్రియాలు నిగ్రహింపరానివి కాబట్టి మనస్సుయొక్క చాంచల్యం పరమాత్మయొక్కస్థానాన్ని తెలుసుకొననీయాలని కారణంవల్ల విద్యలు నానామార్గాలు చూపేవి అగుటవల్ల, ఎట్టయెదుటనుండే వేంకటేశ్వరుని పాదాలపైన కోరికలు ఒకప్పుడుకూడ లగ్నం కావు కాబట్టి అందరికీ సుకృతం ఎట్లా అబ్బుతుంది ? అబ్బదని భావం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏల సమకొను సుకృతము | 24 | 145 | 1 | 99 |

## 225

అవ : ఇప్పటి అప్పటి చదువుల అంతరువు తెల్పుతూ వేంకటాచలపతిని తెలుసుకో కల్గిన చదువే నిజమైన చదు వనుచున్నారు

సీ. నాటికి మఱి నాఁడె నా చదువది యెల్ల
మాటలాడు నప్పుడే మఱను చదువు,
మనసున నీతని మఱవ నిప్పటివారి
చదువు, లప్పటివారి చదువు తెలుఁగ,
తెలిసియు మఱ మఱి తెలియంగ నీతనిఁ
కృతయుగపున్ పుణ్యమతుల చదువు,
కలిగిన యితనిని గాదని యనుటకే
కలియుగమ్మున నేఁడు గలుగు చదువు,

గీ. పరమపురుషుని వేంకటపతిఁ గనుటకె
వారలు కమలాసనేంద్రాదిసురుల చదువు,
సిరిచెలువుఁడైన యీతని మఱచుటకె
గరిమ విరసపుజీవులు గఱచు చదువు.

మొఱకువాడైన నా చదువంతా ఆనాటి కానాడే మాటల్లోనే మఱచిపోయేది ఈ కాలపువారిచదువు అన్నీ భగవంతుని మఱపింపజేస్తూ ఐహికవిజ్ఞానాన్ని పెంపు చేసేవి పూర్వకాలపు చదువు అనగా వేదాలు, ఉపనిషత్తులు మున్నగునవి భగవత్తత్త్వాన్ని తెలియపఱచేవి ధర్మదేవత నాల్గుపాదాలతో నడుస్తున్న కృతయుగంలోని పుణ్యాత్ములవిద్య, తెలిపిన పరమాత్మతత్త్వాన్ని మరల మరల చక్కగా తెలుసుకోవడానికి ఉపయోగపడేది పాపబహుళమైన యీ కలియుగంలోని నేటి చదువు సర్వాంతర్యామియై సర్వకాలములలోనున్న భగవంతుణ్ణి కాదనడానికే పనికి వచ్చేది ప్రభువులైన బ్రహ్మేంద్రాది దేవతలచదువు (జ్ఞానం) పరమపురుషుణ్ణి తెలుసుకోడానికే అరసికులైన ప్రాణులు నేర్చే చదువు (ఐహికమైనది) శ్రీపతియైన వేంకటాచలపతిని విస్మరించడానికి మాత్రమే పనికివస్తుంది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నాటికినాఁడే నాచదువు | 15 | 91 | 1 | 63 |

## 226

అవ శ్రీనివాసుడు వన్నించకుంటే ఆశామోహాదులను జీవుడు జయింపజాలడను చున్నాడు

సీ. విడిచిపోవని యాస విజ్ఞానవాసనఁ
గడచి మున్నాడె నెక్కడి వివేక ?
ముడుగ నీయని మోహ మొగి పరమార్థము
మెడవట్టి నూకె నేమిటికి నెఱుక ?
పాయనీయని మహాబంధ మధ్యాత్మతో
రాయడిసేసె నైరణ లిఁకెట్లు ?
మాయనీయని కోపమహిమ కృపామతి
వాయెత్తనీయ దెవ్వరికిఁ జెపుట ?

గీ. ఆత్మచాంచల్య మెల్లప్పు డంతరాత్ము
నెఱుఁగ నీయదు పరిణతు లేవ తనకు ।
ఫణిగిరినివాసు మన్నింపువలనఁ గాని
వెరసి యిన్నింటి గెలువంగ వెరవు లేదు.

వదలకుండ ఉండే ఆశ విజ్ఞానాన్ని వెనుకకునెట్టి తాను ముందు నిలుస్తున్నది. ఇక తెలివి ఎక్కడుంటుంది ? ఉండదని భావము విడువరాని మోహం (అజ్ఞానం) పరమార్థాన్ని మెడపట్టి గెంటుతూంది ఇక ఎఱుక (ఆత్మజ్ఞానం) ఎక్కడుంటుంది, ఉండదని తాత్పర్యం వీడని సంసారబంధం అధ్యాత్మవిద్యతో ఒరుసుకొంటుంది ఇక ఓర్పు ఎట్లా వుంటుంది ? ఉండదన్నమాట మాసిపోని కోపోద్రేకం దయా బుద్ధిని నోరెత్తనీక ఒత్తేస్తున్నది ఈ సంగతి ఎవరికి చెప్పుకొనేది । దీన్ని బాగు చేసేవారే లేరనుట చంచలమైన మనస్సు ఎప్పుడుగాని ఆత్మను తెలుసుకోనీయదు. ఇక ఆత్మజ్ఞానంలో పరిపక్వస్థితి తన కెక్కడిది ? ఉండదని భావం అయితే పైవాటి నన్నిటిని జయించవలెనంటే శ్రీవేంకటేశ్వరుని మన్నింపు అనుగ్రహం కావలెనేగాని వేరేమార్గం లేదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| జీవుఁ డెంతటి వాఁడు | 68 | 327 | 1 | 218 |

## 227

అవ పలుదేవర లుండగా శ్రీనివాసునందు మహిమాతిశయముచేత మనస్సు లగ్న మైన దనుచున్నాడు.

సీ. కారుచీకటిమూక కిలుకంగ నెల్లెడ
వెలుఁగు లోకమ్ముల వెలసినట్లు
మునుకొని పాతకమ్ములు గల్గఁ జవు లాయె
జనములకున్ పుణ్యసంచయములు
ఇనుముగల్గిన హేమ మింపై విషము గల్గ
నమృతమ్ము మిపుల నే లయిన యట్లు
వగపు జనింపఁగా వడివడి సంతోష
మగపడు టిందఱ కబ్బి మాయె

ఆ. బహుళదైవతములు పరగంగ మనసాయె
మధువిరోధియందు మహిమచేత
నిహ మనుగ్రహింప వృషశైలపతి పరం
బంతకంటె నిష్ట మైన యట్లు.

అంతట కారుచీకట్లు క్రమ్ముకొనగా లోకాలలో వెలుగు జనించినట్లు, పాపము లలముకొనగా జనులకు పుణ్యములు రుచిస్తైనట్లు, ఇను ముండగా బంగారము, విషముండగా అమృతము ఇష్టమైనట్లు, కష్టములు కలుగగా సంతోషం కనిపించడం అందరికీ ఆశ్చర్యకరమైనట్లు, పలుదేవత లున్నప్పటికినీ మధువనే రాక్షసుని మట్టు పెట్టిన శ్రీ వేంకటేశ్వరునిపై ఆయనలోగల మహిమవల్ల మనస్సు లగ్న మవుతున్నది. శ్రీహరుడు ఇహలోకసుఖాలు ఎంతగా ఇచ్చినను పరలోకసుఖము అంతకంటె ఇష్టమైనది. పరమపదమే ప్రాప్య మని సారాంశం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కలుషపు చీఁకటి | 80 | 51 | 11-2భా | 197 |

## 228

అవ భక్తిగలవాడు, ఇతరములను మఱచిపోతాడు గురుభక్తిగలవాడు ఆత్మ జ్ఞానం పొందుతాడు. భక్తిగలవానికి ఇహపరసుఖాలు అఱచేతిలో నుంటాయి.

సీ. పొద్దుపొద్దును దలంపున హరిం దలపోయ
నొద్దిక పలు చేతలున్న మఱచు
నిద్రితుచేతిలో నిమ్మపండుం బోలె
క్షణములో కర్మముల్ జాఱిపోవుఁ
బలుమారు గురుసేవ పరగంగ పరగంగఁ
జలివాసి యాత్మవిజ్ఞాన మొదవుఁ
గలగన్నవాఁడు మేల్కనిన స్వప్నమువలె
బహుళసంసారమ్ము భావన యగు,

గీ. ఫణినగాధిపుమీఁదను భక్తివొడమ
నిహపరసుఖమ్ము లఱచేత నెసఁగుచుండుఁ
బరుస మంటిన లోహంబు నెరసు దొలఁగి
పదియు నార్వన్నె పసిఁడియై పరఁగుగాదె!

ఎల్లప్పుడు హరిని స్మరిస్తుంటే లౌకికవ్యాపారాలు మరుగౌతాయి. నిద్రపోతున్నవానిచేతినుండి నిమ్మపండు వానికి తెలియకనే జారిపోయేట్టుగా, ఒక్క క్షణంలో అన్నికర్మలు వానినుండి జారిపోతాయి విశేషంగా గురువును సేవించగా సేవించగా సందేహాలు తీరి ఆత్మజ్ఞానం అబ్బుతుంది. అట్టివానికి అసారసంసారం నిద్రనుండి మేల్కొన్నవానికి స్వప్నంవలె భావనామాత్రమే అవుతుంది ఏడు కొండలవానిపై భక్తి అధిక మైతే ఇహపరసుఖాలు కరతలామలకా లౌతాయి పరుస వేదిసంబంధం వల్ల లోహం తన మాలిన్యాన్ని పోగొట్టుకొని పదారువన్నెబంగారమై ప్రకాశిస్తుందిగదా! అలాగే శ్రీనివాసుని భక్తిప్రభావంవల్ల భక్తుడు లోకోత్తరుడౌతా డన్నమాట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నేనైతె విడువనొద్దు | 370 | 119 | 11-1భా | 80 |

## 229

వ. శ్రీహరికథలే ఆలించవలెనని ఘంటాపథంగా చెప్తున్నాడు.

సీ. వెలఁదులసుద్దులు వీనుల విన్నచోఁ
దెలుచఁ జూపులఁజూడఁ బ్రేమ గలుగు
వలసి యా చూపులు మనసునఁ దగిలించుఁ
దలఁపు మాటాడంగఁ దమిని చేయు
మగువలతోఁ గొంత మాటాడ నొరగొన్న
నగుచు సంసారంపునంటుఁ గూర్చుఁ
దగిలిన నవ్వులు తనువుసోఁకఁగ జేయు
తనువుసోఁకులు వలపునకుఁ దార్చు,

గీ. సతులమోహమ్ము పోరించు సంపదలకు,
సంపదలు దేహి నెప్పు తజ్ఞానిఁ జేయు,
మొదలనే యెచ్చరికతోడ మోసపోక
వెదకి శ్రీహరిగాథలే వినఁగ వలయు.

అతివలవృత్తాంతాలు ఆలకించగా వారిని చూడవలెనని కోరిక పొటమరిస్తుంది ఆ చూపులె వారిపై మనసును నిలుపుతాయి ఆ మనసే సంభాషింపవలెనని కోరికను రేపుతుంది. పవనితలతో సంభాషణము చేయుటకు పూనుకొన్నచో ఆ సంభాషణ అలవోకగా సంసారమును తగిలించగలదు. హాస్యాలు వారిశరీరసంపర్కమును కలిగించును శరీరసంపర్కం ప్రేమపరాకాష్ఠను పొందిస్తుంది. స్త్రీలపై మోహం సంపదలను సంపాదించుటకు పోరకాడిస్తుంది. సంపదలు మానవుని అజ్ఞానిగా చేయును కనుక మొదటనే మోసపోక తెలివితో జాగ్రత్తగా శ్రీహరికథలనే వినవలెను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మొదలనే యెచ్చరికతో | 156 | 287 | 2 | 179 |

# 230

అవ అందరిలో భగవంతు డున్నప్పటికినీ యోగ్యతాయోగ్యతలు గుర్తెఱుంగ వలె ననుచున్నాడు

సీ. అన్నిట హరిదాసు లధికు లింద్రాదిదే
వతలకుఁ గన్నులవంటివార,
లెల్లరలో హరి యెసఁగిన నెసఁగుగా
గర్హతానర్హత లరయ వలదె?
భూసురప్రముఖునిఁ బూజించి నటువలె
శునకముఁ బూజింప శుభము గలదె?
అన్నిమతా లొక్కటైన వానియు లేదె?
తోలుబిల్లలును టంకాలు సమమె?

గీ. పైరు నాటంగ గాదమ్ము బలిసినట్లు
కతమకర్మమ్ము లెన్నియో కలుగుఁ గాక
అంజనగిరీశు పదదాస్య మట్టు లొక్క-
టైనది మఱొక్క ముక్త్యుపాయంబు లేదు.

హరిభక్తులు ఇంద్రాదిదేవతలకు కన్నులవంటివా రగుటచేత అన్నివిధాల వారు గొప్పవారు. అందరిలో భగవంతు డుండుగాక। భగవదధిష్ఠానముల పాత్రాపాత్రతలను విచారింప వలదా? విచారింపవలెని భావము దేవుఁ డంతట వున్నాడని బ్రాహ్మణోత్తముని పూజించిన విధంగా కుక్కను పూజిస్తే క్షేమం కలుగునా? కలుగదని భావం తోలునాణెములు, బంగారుపెండినాణెములు సమానములా? కావని తాత్పర్యము అట్లే మతములన్నీ ఒకటే అయినా వాటిలో మేలు కీడులు లేవా? ఉన్న వనుట పైరులో కలుపు బలిసినట్లు ఎన్నెన్నో కర్మలు ప్రబల మగుగాక। అంజనాధిపుని పాదదాస్యము ముక్తికి ఉపాయ మైనట్లు కర్మయోగాదు లేవియును కావని సారాంశము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అన్నిటాను హరిదాసు లధికులు | 130 | 170 | 2 | 144 |

# 231

అవ అభ్యాసయోగంవల్ల జీవుడు బ్రహ్మపదాన్ని పొందుతాడని పలుకుచున్నాడు

సీ. ఇంటిలోని యిరుల నిట్టె తప్పక చూడఁ
గొంతవడికి వెల్గు గోచరించు,
అంటి కానఁగరాని యాత్మఁ దప్పక చూచు
కొన్నచో గొబ్బున గోచరించు,
కరినంపురాతిపైఁ గడవను బెట్టిన
నంచెలఁ దా గుదురైన యట్టు
తెలమి శ్రీహరినామ మేప్రొద్దు నాలుక
నుంచగా సుజ్ఞాన మొదవు తనకు,

గీ. ఒక్కొకపదంబు ముందున కోర్మి నిడఁగ
నెక్కుడగు కొండనేనియు నెక్కఁ గొనకు,
దినదినమ్మును గొలువంగఁ దిరుమలేశుఁ,
బరఁగ జీవుండు తా బ్రహ్మపట్ట మెక్కు.

ఇంటిలోని చీకట్లను అట్టే వదలకుండా చూస్తుంటే కొంతసేపటికి వెలుగు కన్పిస్తుంది ఇది అనుభవసిద్ధం తాకి తెలుసుకోడానికి సాధ్యంకాని ఆత్మను వదల కుండా లోచూపున చూస్తూ ఉంటే తటాలున గోచరిస్తుంది కఱకురాతిమీద కుండను ప్రతిదినం ఉంచుతుంటే ఆచోట పల్లం (కుదురు) ఏర్పడుతుంది ఆ విధం గానే ఎప్పుడూ హరినామం జపిస్తుంటే క్రమంగా జ్ఞానం మొలకెత్తుతుంది ఒకొక్క అడుగు ముందుకు వేస్తుంటే ఎత్తయిన కొండకొనకైన ఎక్కవచ్చు ఆ చందంగా ప్రతిదినం తిరుమలయ్యను సేవిస్తుంటే ఈ జీవుడే బ్రహ్మపట్టం పొందుతాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పట్టినచోనే వెదకి | 87 | 428 | 1 | 285 |

## 232

భా: అజ్ఞానులు శ్రీనివాసుడు లోకాలకు ప్రభువనీ, అత్మధనమనీ తెలుసుకున్నా రనుచున్నాడు.

సీ. హరి సర్వగతుఁడని యంగ రాజ్ఞుగ విని
తమి భజింతురె పరదైవతముల,
ధరణీశుఁ గొల్వక పరిసరివెన్నెఁ
జెంది వారల పనుల్ సేసినట్లు,
పొందుగ తను తమి పూజలు గైకొన
బురుషోత్తముం డుంట యోగికి నేల
నితరులఁ జెందదు, రెంతో యున్నతగిరి
నంటుకొనక చెట్ల నందినట్లు,

గీ. జగములకు శ్రీనివాసుండె స్వామి యాత్మ
ధన మని వినియు పామరు లవిశ మితని
గొలువ నేరరు తీపిని దలపఁ బోక
పులుసులుం జేదులుం దినఁ బూసినట్లు

అసలుప్రభువును ఒప్పించుకొని అతనికొలిచే ఉద్యోగులకు సేవలు చేసేరీతిగా వారి అంతట నిండియున్నాడని పెద్దలందరు పలుకుచున్నను ఒకరదైవముఁను పూజలు ప్రీతితో కొలుస్తారు ఎత్తైనపర్వతాన్ని పొందరి చెట్ల నంటుకొన పాఎ పిగా పొందికగా తను కైంకర్యం స్వీకరించే పురుషోత్తముడుండగా [illegible] తల నాశ్రయిస్తారు లోకాలకెల్ల శ్రీనివాసుడే ప్రభువనీ, అత్మధనమనీ విను ండి కూడ తీపినివద్దని పులుసుచేదులనుకోరినట్లు పామరులు ఇతరదైవములనాశ్రయిస్తారు.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పొంగ లరేంమి | 89 | [illegible] | 1 | 242 |

# 233

అవ. నిర్గుణబ్రహ్మము నుపాసించే ఎంతవారైనా సగుణపరబ్రహ్మముగా వెలసి యున్న వేంకటప్రభుని సేవించకుండడమే పాషండమతమని హెచ్చరించుచున్నాడు.

సీ. అచ్యుతాజ్ఞలు సహజ చారములు వీని
సరి నమ్మకుంట పాషండమతము,
నిద్రితుచేతిలో సొమ్మ పంగువిధాన
సరగఁ గర్మమ్ములు జాఱుఁగాక
భోగకాంక్షలు వొద్దువొద్దునఁ గర్మసం
చయ మొల్ల ననుట పాషండమతము,
కలగన్నవాఁడు మేల్కనినంత విశ్వమ్ము
తలఁగి యెందేనియు దాఁగుఁగాక
ఇల నీ తనువు మోచి యెల్ల కల్ల యటంచు
చాటి చెప్పుటయు పాషండమతము,

గీ. కంట తనరూపు నద్దానఁ గాంచినట్లు
గరిమ తన యాత్మఁ గాంచినఁ గాంచుఁగాక
పరమసాకార వేంకటబ్రహ్మము గని
సిరగ భజియింప కుంట పాషండమతము.

అనగా జన్మతో వచ్చిన ఆచారాలు శ్రీవిష్ణునియొక్క ఆజ్ఞలు. వీటిని పరిపూర్ణంగా నమ్మకపోవుట వేదబాహ్యమతము

నిద్రపోతున్నవానిచేతినుంచి సొమ్మువలె అతనికి తెలియకనే చల్లగా దొర్లిపోయినట్లుగా నిష్కాముని కర్మలు వదలిపెడితే వదలిపెట్టుగాక! కాని ఎల్లకాలం భోగానుభవాభిలాషకలవాడు కర్మలను తా నొల్ల ననుట పాషండమతమె. కలగన్నవాడు మేల్కొన్నపిదప అతడు కలలో చూచిన ప్రపంచం ఎక్కడైనా దాగవచ్చుగాక! ఈ ప్రపంచంలో శరీరం మోస్తూ ఉండినాడ జగత్తు మిథ్య అని దండోరా కొట్టడమే పాషండమతం. తన ప్రతిబింబాన్ని కంటితో అద్దంలో చూచే మాదిరి తనలోని యాత్మను దర్శించవచ్చుగాక! సాకారంగా వెలిగే పరబ్రహ్మ శ్రీనివాసుడు అట్టివానిని భజించకుండుటే పాషండమతము శ్రీనివాసారాధనము వేదవిహితమని సారాంశము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సహజాచారములెల్లా | 88 | 431 | 1 | 289 |

## 234

అవ : మేలైన జీవితమును నిర్వచించుచున్నాఁడు

సీ. కంతలేని గుడిసె గంపంత యయినఁ జాలు
తిట్టులేని బ్రదుకు దినమె చాలు
జంతగాని చెలి యే జాతిదైనను చాలు
లంపటపడని మేల్ లవమె చాలు
వింతలేని ధనమ్ము వీసమైనను జాలు
ముట్టులేనిది కూఁగు ముద్దచాలు
కడు జాలిఁ బడుకంటెఁ గలిగినదే చాలు
కట్టులేని సుఖమ్ము రవ్వచాలు

గీ. అప్పులేని కాఁపురముచా లయినపాటి
తప్పులేని జీతమె చాలు తార మేని
చింతలేని యంబలి చాలు చేరెఁ డేని
ఫణిగిరీశ్వరుఁ జేరెడు భవమె చాలు.

ఎండవానలకు గురిగాక భద్రంగా ఉండే గంపంత గుడిసె యైనను పొందితే పలువోళ్ళలో నానక బ్రతికే బ్రతుకు ఒకనాటిదైనా మేలే. ధూర్తురాలు కాని స్త్రీ ఏ జాతిదైననూ మంచిదే. ఎంతో కష్టించక కొద్దిపాటి సుఖంతో తృప్తి పొందుటమే ఉత్తమం. అన్యాయంగా ఆర్జించే అధికధనం కంటె ధర్మయుక్తంగా సంపాదించినది కొంచె మైనను మేలే. కాకి కుక్కలు ముట్టని అన్నము గుప్పెడైనను పవిత్రమే. దురాశతో అందఱినీ యాచించి దైన్యం చెందుటకంటె కలిగినకొద్దియే గొప్ప. అన్యుల పని సుఖం అల్పమైనను అది గొప్పయే. అప్పుచేయక కలదానితో కాపురం జరుపుకొనుట మేలు. తప్పులుచేయక సంపాదించిన జీతము నాల్గుకాసు లైనను మంచిదే. చీకుచింతలు లేక చేరెడు అంబలి త్రాగుటయే గొప్ప. నాగనగనాథుని సాన్నిధ్యం కలిగించే పుట్టుకయే శ్రేష్ఠమైనది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అప్పులేని సంసార | 19 | 114 | 1 | 73 |

# 235

అవ : నారాయణుని మహిమను, నరుని అజ్ఞతను వివరించుచున్నాడు

సీ. పరికోట్లజన్మాలఁ గాయని కర్మంపుఁ
గాటుల నితఁడు తీర్పంగఁ గలఁడు
బహువిధ నారక కూప పటలి దెబ్బించెడి
పాపమ్ము లీతండు పాపఁ గలఁడు
వదలని సంసార బంధాల విడఁ జని
వేగ మీతఁడు విడిపింపఁ గలఁడు
పండియుఁ బండదు పాడు చిత్తము పలు
కాంక్షల యెడలఁ గాగినాము

గీ. కనుక దాసుల రక్షింపఁ దలఁపుఁ గొన్న
వేంకటేశ్వరు దర్శింప వేడ్క గాని
కీర్తనలొనరింత యన్న యాసక్తి గాని
కొలుత మను కోర్కెయుం గాని కలుగ దకట!

ఎన్నియో జన్మలనుండి వదలని కర్మసంబంధములగు పాట్లను తీర్పగలవాడు, అధికమైన నరకకూపముల సముదాయములో పడద్రోయు పాపములను పోగొట్టువాడు, వీడని సంసారబంధాలను వీడం జని త్వరగా విడిపించువాడు ఈ శ్రీనివాసుడే. మాకు ల మాగు మేము అపరిపక్వబుద్ధులమై కోరికలనే మండుటెండలలో మలమల మాడిపోతిమి. తన దాసులను కాపాడుటకు సిద్ధంగా ఉన్న శ్రీవేంకటేశ్వరుని దర్శించవలె నన్న ఉద్దేశం కాని, అనురాగంతో ఆయనను స్తోత్రం చెయ్యవలె నన్న ఆశ కాని, ఆ స్వామిని సేవించవలెనన్న కోరిక గాని, అయ్యో! మాకు కలుగకున్నది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| [illegible] పండుము | 46 | 274 | 1 | 183 |

# 236

అప ఫణిశైలవాసి, మానసనివాసి కాగా, ఇతరములకై ఇట్లు నాడు పెట్టిన మని సందలిస్తున్నాడు.

సీ. చింతనీయుండు మాచిత్తమ్ములో నుండ
వింతవిచారాల వెట్టియేల ?
శ్రీలిచ్చు పరుసమ్ము చేతిలో నుండంగ
దొంతరవిద్యల దొరియ యేల ?
తోడునీడై యచ్యుతుండు పాయకుండంగ
జాడదప్పి చరించు జాలియేల ?
కోక లేదనా వేసి కొక్కరాలను జూచి
వెంబడి పరువెత్తు వేసటేల ?

ఆ. ఎల్లకడల వేంకటేశ్వరుం డుండంగ
బలియు నితని వీడు భ్రాంతియేల ?
నెల్లధాన్యములును నింటిలోఁ గలుగంగ
బొల్లుకట్టు దంచు బుద్ధియేల ?

భావించదగిన మహానుభావుడు భావంలో నుండగా వింతవిచారాలు వడిపెట్టి ఎందులకు? అనవసర మనుట. సంపదలిచ్చే పరుసవేది చేతనుండగా, విద్యా పరంపరల నేర్పడ మెందులకు? అనావశ్య మనుట. అపగా ఆత్మలో శ్రీరు డుండగా ఆ దేవుని కాదని చచ్చుపుచ్చుఏదుపులు హెచ్చుగా నేర్చిన నేమియు ఫలము లేదని తెలియవలయును. నాశం లేని ఆ స్వామి వదలక అండదండగ నుండగా తాను రాజమార్గాన్ని వదలి దయనీయంగా తిరుగాడనేల? తిరుగాడ రాదనుట. బిగివట్టిన గాదని లవ్యము నాశ్రయింపరాదని భావము. మడుగున స్నానమాడు వారు, ఒడుపుగా ప్రాసు కట్టినుంచి, ఎక్కడో గుంపుగానున్న కొంగలను చూచి అవి తమ వస్త్రాలని భ్రమించి వాటివెంట వ్యర్థంగా పరుగిడి అలసట చెందు టెందులకు? వ్యర్థ మనుట. ప్రాప్యవస్తువు భగవంతుడు తనలోనే ఉండగా ఇతరత్ర వ్యర్థంగా అన్వేషింపరాదని తాత్పర్యము. ఏడుకొండలరాయడు ఎల్లకడల నిండియుండగా తాబలిమిని వదలిపెట్టే భ్రమ ఎందులకు? పనికిరాదనుట. గట్టిగింజలు హెచ్చుగా ఇంట్లో నుండగా డొల్ల దంచవలెననే బుద్ధి ఎందులకు? రాదనుట. శ్రీశుడు గట్టి ధాన్యము, ఇతరులు గల్లపొట్టువంటివారని తాత్పర్యము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం॥ | పుట |
|---|---|---|---|---|
| చిపితేఁ దానే తగిలి | 283 | 190 | 3 | 127 |

## 237

అవ ముక్తిపొందుటకు సాధనసంపత్తిని తెలుపుచున్నాడు.

సీ. కలుష మ్ముడిగి కర్మగంధము గడచి తా
 మెలఁగినప్పుడఁగదా చెలఁగు ముక్తి
చలనమ్ము లేక సంసారవార్నిధి దాఁటి
 నిలచినప్పుడగదా కలుగు ముక్తి
ఇంద్రియమ్ముల గెల్చి యిందిరావిభుమీఁద
 భక్తినల్పినఁగదా పరఁగు ముక్తి
ఆస లన్నియు మాని యాచార్యపదసేవ
 మించి నప్పుడుగదా మెఱయు ముక్తి

గీ. శాంతమే కూడుగా సమస్వాంతవృత్తి
మంతు కెక్కిన యపుడెగా మలయు ముక్తి
అహిగిరీంద్రుండు కరుణించి యాదరించి
నప్పు డున్నది ముక్తి హృదంతరమున.

పాపకృత్యములు చేయక, కర్మఫలమును వదలి మెలగునపుడు, ఒడుదొడుకుల లేని సంసారసాగరాన్ని దాటినపుడు, ఇంద్రియములను జయించి ఇందిరాసుందరునిపై భక్తి నిలిపినపుడు, ఆశలను విడిచి గురుపాదసేవతో చెలగినపుడు, శాంతమే జీవనముగా గల్గి సర్వసమబుద్ధిప్రవృత్తితో ప్రసిద్ధి కెక్కినప్పుడు, ఫణిగిరిప్రభువు దయ చూచి ఆదరించినపుడు ముక్తి కలుగును. ఆ ముక్తి భక్తుని హృదయాంతరాళంలోనే ఉన్నది

| పెంచి ప్రతి | రేకు | సంఖ్య | సం.పు | పుట |
|---|---|---|---|---|
| ఇది కే కలుగునా | 198 | 505 | 2 | 341 |

# 238

అవ  సంసారి చింతలతో సతమతమౌతాడుగాని దరిచేరఁడే యని వాపోవుచున్నాఁడు.

సీ. మూల్గుచు భారంపుమోపును మోయువాఁ
  డలసి దించుకొనును నాఁడునాఁడు,
అయ్యయో! సంసారి కదియు లేదాయెను
  బరువు దించుకొనంగ తెరువు లేదు,
చింతింపఁగా వేపచేఁదును ద్రావువాఁ
  డెటునైన మెసవు తీపేమి యైన
నకట! సంసారికి నదియు లేదాయెను
  తిన జేదె యెక్కడఁ దీపి లేదు,
గీ. దుస్సహంబగు హేయంబు తోడువాఁడు
కలప మొకయింత తనమేన నలఁదుకొనును,
ఔర! సంసారి కగియు లేదాయె, చింతఁ
బొరలుటయె గని కొండప్ప నెఱుఁగ లేఁడు.

మూల్గుతూ బరువైన మోపులు మోసేవాడు అక్కడక్కడ శ్రమ దీర్చుకొనుటకై బరువును దింపుకుంటాడు. అయ్యో! సంసారికి అటువంటి నదుపాయం తెలియదాయె. తన బరువు దింపుకొనే మార్గమే తనకు తెలియదు. అనగా అన్నిటికి తానే కర్తనని తలపక భగవంతునిపై భారముంచినచో దనకు శ్రమయుండదు గదా! ఆలోచింపగా వేపచేదు త్రాగేవాడు నడుమ నడుమ ఏదైనా తీపిని తినగోరుతాడు. అయ్యో! సంసారికి అలాటి ఉపశమనం కల్గించేది గోచరింపక పోయెగదా! సాంసారిక వ్యవహారాలు ఎంతైనా చేదైనవే. ఎక్కడ మాధుర్యం లేదు. తీపవంటిది భక్తి. దాన్ని సంసారి తినగోరడు. సహింపరాని మాలిన్యాన్ని ధరించేసేవాడు అదుర్గంధాన్ని పోగొట్టుకోవడానికి కొంతైనా పరిమళగంధాన్ని ఒడలికి పూసుకొంటాడు. సంసారికి ఆలాంటి బుద్ధి లేదే. చింతలలో మునిగి తేలునేగాని జీవుడు కొంతైనా ఏడుకొండలరాయని తలచడు గదా! అనగా సంసార బంధమైన బరువు, భారాలు చేదు చింతలు, మలినాలు కొంతవరకైనా పోకార్చుకొనడానికి ఏడుకొండలవాని దర్శనం తప్పనిసరి అని భావం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇట్టె సంసారికేదియు | 42 | 28 | 11–2భా | 170 |

# 239

అ. శ్రీనివాసునిపై భక్తిమాని ఈ జీవుడు చెడుమార్గాలలో పడిపోతున్నాడని విచారిస్తున్నాడు

సీ. కాంతల సేరిచెఁ గాని యీ జీవుండు
తిరమైననిజసుఖం బెఱుఁగఁ డాయె
కపురులే చవిగొనెఁ గాని యీజీవుఁ డ
త్యాసరిగాంత వృత మానఁడాయె
కాంతలనే తిరిగెను గాని యీ జీవుండు
నడము మొదలు చూచి నగువఁ డాయె
కాంపుకూటికిఁ బోయెఁగాని యీ జీవుండు
చెపని జీతముపొంతఁ జేరఁ డాయె

ఆ. కసియుఁ గనితిపోయెఁ గాని యీ జీవుండు
గిసము వేంకటేశుఁ దెలియఁ డాయె,
ఏమొ తెలిసెఁ గాని యీజీవుఁ డొకింత
నేమపునెఱవిద్య నేర్వఁ డాయె

ఈ జీవుడు మోసాలే నేర్చినాడుగాని ఒక్కప్పుడైనా సత్యస్వరూపుడైన భగవంతుని గూర్చి ఆలోచించడు. సారంలేని పిల్లబొల్లిమాటలనే రుచిచూచాడుకాని భగవన్నామమనే అమృతాన్ని రుచిచూడడాయె పైపైన తిరిగినాడేగాని తనపుట్టుక ఇప్పటి కర్మానుభవాన్ని గూర్చి ఆలోచించి ప్రవర్తించడు అనగా జననమరణాత్మకమైన సంసారంనుంచి తరించే మార్గంలో నడవడన్నమాట పొట్టకూటికై అలమటిస్తాడే కాని నాశంలేని బ్రహ్మానందాన్ని పొంద చేరడు అన్నీ తెలిసియు, భగవంతుని తెలిసికొనకున్నాడు వేంకటేశ్వరుని దర్శించకున్నాడు ఏమేమో తెలుసు ననుకొంటున్నాడు ఈ జీవుడు ఏ కొంచెం కూడా నియమంతోకూడిన ఆత్మవిద్యను అభ్యాసం చేయడుగదా।

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏమో తెలిసెఁ గాని | 28 | 123 | 1 | 84 |

# 240

అవ : జీవుడు ఈ భాగ్యాన్ని తెలిసికోలేడు కాని పరమసుఖం ఈ లోకంలోనే పొందవచ్చు ననుచున్నాడు

సీ. దృష్ట మియ్యది గాని తెలియఁడు జీవుండు
సులభ మిచ్చోటనే గలదు పరము
మనసునఁ దలఁచిన మర్మమ్ములు గరంగి
చొనుపుచు నింద్రియసుఖము నిచ్చు
ననువుగ నిటువలె హరి దలపోసినఁ
దనకు బ్రహ్మానంద మొనరుఁగ దే!
మాటలాడిన మెచ్చి మనుజు లిత్తురు పరా
త్పరు సంస్తవన మిష్టదాయి గాదె!

ఆ. చేతులారఁ దాను చేసినపుణ్యంబు
వెంటనంటి కాచు విధముగాను
వేసరక వృషాద్రివిభునకుఁ గావించు
సేవ పరమ సౌఖ్య సిద్ధిదంబు

జీవుడు తనవిధి నెఱిగితే ఇక్కడే పరమసుఖాన్ని పొందగలడు మనసులో తలంపు గలిగితే మర్మాలు ద్రవీభవించి క్షణికములైన ఇంద్రియసుఖాల నిస్తుంది ఆ విధంగానే, తగినరీతిగా ఆ శ్రీహరిని తలపోస్తే జీవుడికి బ్రహ్మానందం కలుగునుగదా! పలుకరిస్తే మానవులే కోరినవాని నిస్తారు, మరి ఆ పరాత్పరుని బాగా స్తోత్రం చేస్తే మనకోరికలన్నీ ఫలింపచేస్తాడుగదా! చేతులారా తను చేసుకొన్న పుణ్యం వెంటబడి కాపాడేవిధంగా, విసుగులేకుండా శ్రీవెంకటేశ్వరునికి చేసే సేవ పరమసౌఖ్యాన్ని సిద్ధింప జేస్తుంది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| తెలియఁడుగాక | 352 | 7 | 11-1భా | 5 |

## 241

అవ: తిరుమలేశుడు కాపాడకపోతే ఈ జీవునికి జన్మలెత్తడం తప్ప మోక్షం పొందవలెననే బుద్ధికూడ పుట్టదనుచున్నాడు

సీ. ఎక్కడి దురవస్థ? యేటి దేహము? లోనఁ
జిక్కి జీవుఁడు ముక్తిఁ జెందలేఁడు
ఒకలు మాంసపుముద్ద యొకపూఁటయిన మీఁదు
గడుగక కొలఁగాదు కంపుగొట్టు,
కడలేని మలమూత్రగర్హిత మ్మది లోనఁ
గడుఁగఁగ రా దెంత కడుగఁ బోదు,
అతిచంచలము చిత్త మనిలసమానమ్ము
నిలుపులేనిది పట్టి నిలుపరాదు,

గీ. తిరుమలప్ప నిత్యానందకరుఁడు జీవ
రక్షకుఁడు శుభలక్షణలక్షితుండు,
కరుణ నొకవేళఁ గాచినఁ గాక మేను
ఏరకమానెడు బుద్ధియు సోఁకఁ బోదు.

ఎన్నో దుర్దశలుగల యేదో ఒక దేహంలో చిక్కుకొని జీవుడు ముక్తిచెందితే దున్నాడు ఈ శరీరమా మాంసపుముద్ద. ఒకపూటైనా శుభ్రంచేసుకోకపోతే కంపుకొడుతుంటుంది ఈ శరీరం అంతులేని మలమూత్రాలచే నేవగింపదగింది అంతరంగికంగా శుభ్రించేసుకోవడానికి వలనుపడదు ఒకవేళ అంతరంగికంగా శుభ్రించుకొన్నా అది తాత్కాలికమే మరల మరల మలమూత్రాలు పుట్టుకొస్తుంటవి మనస్సు అతిచపలమైనది అది గాలితో సమానమైంది నిలకడలేనిది పట్టి నిలపడానికి సాధ్యంకానిది. నిత్యానందాన్నిచ్చేవాడు, జీవులను కాపాడేవాడు మంచిలక్షణాలు గురుతులుగా గల తిరుమలేశుడు ఒకసమయంలో దయతో రక్షించితేతప్ప, జీవునికి శరీరంలో ప్రవేశించి (జన్మలెత్త) కూడదనే బుద్ధికూడ కలుగదు భగవంతుని కృప లేక మోక్షం అబ్బదని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎక్కడిదురవస్థలు | 17 | 106 | 1 | 78 |

# 242

అవ  మనుష్యునిపాట్లు భగవంతుని లీలలే జీవి స్వతంత్రుడు కాడనుట స్పష్టము

సీ. ఎన్ని బాధలో తన కెన్ని లంపటములో!
తలపోత లెన్ని? వేదన లవెన్ని?
ఎన్ని తాపమ్ములో! ఎన్ని దుఃఖమ్ములో!
ఎన్ని యెంచిన నెన్ని యోని కలవు
ఎన్ని కోర్కెలో! తన కెన్ని మోహాలు? లను
సరణము లెన్ని? యాసలు మరెన్ని?
ఎన్ని గర్వమ్ములో! యెన్ని దైన్యమ్ములో!
యెన్నికఁ దలపంగ నన్ని కలవు,

గీ. పాదకొని హరిమాయచేఁ బరఁగు జీవుఁ
డెన్నిటికి నేగు? నశించు నెన్నిటికిని?
ఎన్నిటికి నేడ్చు? హర్షించు? నిన్ని వేంక
టేశులీలలే. తా నెంచ నెవ్వఁడు గాఁడు.

బాధలు, లంపటాలు, ఆలోచనలు, వేదనలు, తాపాలు, దుఃఖాలు లెక్క పెడితే ఎన్నో కలవు. ఊడిగములు, తనకుండే మోహాలు, అనుసరణలు, ఆశలు, అహంకారాలు, దైన్యములు ఎన్నెన్నో వున్నవి. పుట్టుముట్టిన వైష్ణవమాయవల్ల జీవుడు ఎన్నిటికి ఎదుగులాడును? ఎన్నిటిని కోరును? ఎన్నిటికి దుఃఖించును? ఎన్నిటికి సంతోష పడును. ఇవన్నీ ఆ శ్రీనివాసుని లీలలే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం౹ | పుట |
|---|---|---|---|---|
| ఏది తుద | 17 | 102 | 1 | 70 |

## 243

అవ జీవి కామాంధుడై అవయవాలు మంచిచూపించటానికి సిద్ధంగా వుండే వాటిని పెడదారి పట్టిస్తున్నాడని మందలించుచున్నాడు.

సీ. మోసాన మాయావిమోహితుండై ప్రాణి
కానుసేయనిపని గానివడియె,
కను లనియెడి మహాకల్పభూజమ్ములు
తనుఁ బుణ్యుఁజేయఁగాఁ దగిలిరాఁగ
ఉన్నతోన్నతబుద్ధి నుండక తనుధారి
కన్నచోటికిఁ బంపి గానివడియె,
చిత్తమనెడు మహాచింతామణి తనకు
తొత్తయి పనిసేయ తోడరాఁగ
హరిమీఁద హత్తించి యానంద మందక
తిత్తిసౌఖ్యమునకై తిరిగె జీవి,

ఆ. కామతత్త్వ మనెడి కామధేనువు కోర్కు
లొసఁగఁ జాలియుండ, పొసఁగ నేను
వేంకటేశుఁ జేరవేయక కామాంధుఁ
డగుచు గతివిహీనుఁ డయ్యె దేహి.

జీవుడు మాయచే అజ్ఞానియై కొఱమాలిన పనికై కష్టపడుతూంటాడు. కనులనేవే కల్పవృక్షాలు అవి జీవుని పుణ్యవంతుని చేయడానికై తనతోనే ఉంటాయి. వాటి సాయంతో భగవద్దర్శనం చేసుకుంటూ మహోన్నతబుద్ధితో మెలగక శరీరి ఆ కన్నులను కన్నతావులకేర్చి, వాటివల్ల పాపం సంపాదించుకొని కష్టాలపాలౌతాడు. చిత్తమనేది కోర్కులిచ్చే చింతామణి వంటిది. అట్టిది గులామై తనకు మంచిపనులు చేయడానికి తోడవస్తుండగా, అట్టి చిత్తాన్ని శ్రీహరిని చేర్చగా కలిగే ఆనందాన్ని అనుభవించక, కొంచెపుశరీరసౌఖ్యాలకు మళ్ళించి, జీవి తిరుగుతుంటాడు. కామతత్త్వమేదు ('కామః కామప్రదః ప్రభుః' అని శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రం అన్నింటిని మించిన కామం మోక్షం, అట్టిమోక్షస్వరూపుడు) కామధేనువు తనకు కోర్కులొసగ జాలియుండగా, ఆ కామతత్త్వరూపుడైన వేంకటరాయనికి తనసేవ నప్పగింపక మన్మథసంబంధంగా గుడ్డివాడై జీవుడు గతిమాలినవా డగును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మోసమున మాయా | 28 | 159 | 1 | 108 |

# 244

అవ శ్రీవేంకటేశ్వరుని దర్శించక అంతంలేని ఈపుట్టువులను తప్పించుకొలేరను చున్నారు.

సీ. ఏది దీనికి కడ ? యేది మొదల్ వట్టి
వేదనల్ మఱి తన్ను వీడు టెపుడు ?
తొడరిన హృదయమే తోడిదొంగ యగుచు
వడివడి తనుఁ బట్టి వలలఁ బెట్టఁ
గడఁగి తా కర్మముల్ గడచుట యెప్పుడు
నిడుపాటి బంధముల్ విడుచు టెపుడు ?
తలిగొన్న తలఁపులే దైవ యోగమ్మయి
మరగింపఁగా తన్ను, మనసుఁ జేరి

గీ. ఆపదలు వాయు టెపుడు? నిజాశ తీఱు
టెప్పుడు ? మమతయె భూతమై యేచి బుద్ధి
కెదిరెయి బోధింప, వేంకటాద్రీశుఁ గనుట
యెపుడు ? తుదలేని భవముల నీఁగు టెపుడు ?

ఈపుట్టువునకు ఆద్యంతాలు ఎక్కడ ఉన్నవి? లేవనుట ఈజీవిని బాధలు వదలిపెట్టేది ఎప్పుడు? ఎప్పటికి వదలవనుట జీవుణ్ణి అనుసరించే హృదయమే తోడు దొంగై త్వరితంగా తన్ను (జీవుని)పట్టి బంధాలలో పెట్టగా, తా నెంత ప్రయత్నించినా కర్మబంధాలను తప్పించుకొనే దెప్పుడు? అనగా మనస్సుయొక్క ప్రేరణచేతనే జీవుడు కర్మలాచరించి సంసారబద్ధు డౌతా డనుట విస్తృతాలైన తలంపులే దైవయోగంగా మనసులొ చేరి జీవుని వాటి కలవాటుపడేట్లు చేస్తూంటే ఇక అపదలు పోయేదెప్పుడు? తనఆశ తీరేదెప్పుడు ? ఆశ ఉన్నంతవరకు ఆపదలుంటాయని భావము పైపెచ్చు తమ ఆశ ఉన్నటికి తీరవు మమకారమే భూతంగా రెచ్చి బుద్ధి కేదో కొంమాలిన దానిని ఉపదేశిస్తుంటే మఱి శ్రీనివాసుని దర్శించే దెన్నడు? అంతంలేని జన్మపరం పరలను గడిచే దెన్నడు? మంచిబుద్ధిగలవాడే స్వామిని దర్శించి, అద్యంతరహిత మైన ఈ సంసారాన్ని దాటగలుగునని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏది కడ దీని కేది మొదలు | 38 | 225 | 1 | 150 |

# 245

అప శ్రీనివాసునిదయనే సంపత్తుగా దలచి జీవుడు హరిసాన్నిధ్య వైభవాన్ని అనుభవించే దెన్నటికో కదా అనుచున్నాడు

సీ సతతమ్ము సంసారజడుఁడు దానఁట యాత్మ
హితము దెలియుకాల మెన్నఁ డింక ?
రతి సరసముల నూరకె ప్రాయ మెడలంగ
నితరసౌఖ్యము తన కెన్నఁ డింక ?
నెడపక ద్రవ్యమోహితుఁడై తిరుగఁ దన
యిడుమపాటు దొలంగు టెన్నఁ డింక ?
కడలేని పొలయలుకలచేతఁ దన దేహ
మిడియఁగ నిజసుఖ మెన్నఁ డింక ?

ఆ శ్రీనివాసవిభుని జేరి తక్కిన సుఖ
మేవగించుకాల మెన్నఁ డింక ?
శ్రీకళత్రు కరుణ సిరిగాఁ దలఁచి జీవు
డీవిభవము గాంచు టెన్నఁ డింక ?

ఎప్పుడూ సంసారంలో పడి అజ్ఞానియైన తాను (జీవుడు) ఆత్మార్థాన్ని ఏకాలానికి తెలిసికోగలడు? సంసారంలో మునిగినవాడు ఆత్మజ్ఞాని కాలేడనుట. స్త్రీలతోడి సరస సల్లాపాలతో వ్యర్థంగా వయసు చెల్లిపోగా, ఇతరులకు సాధ్యంకాని బ్రహ్మానంద సౌఖ్యం తన కెన్న డబ్బుతుంది? అనగా రాగరంజితమనస్కులకు ఆత్మానందం అందదనుట. ఎడతెఱిపిలేక ధనాశతో తిరుగుతుంటే ఇక తన కీజన్మజరాదిదుఃఖాలు ఎన్నటికి తీరేది? ఆశాబద్ధులు సంసారాన్ని తరింపలేరనుట. హద్దులేని ప్రణయకలహాలతో శరీరం క్షీణించిపోతుండగా నిత్య(ఆత్మ)సుఖం తన కెన్నడు లభించుట? పంచరాజులపై చాపల్యం గలవారికి ఆత్మానందం శశవిషాణతుల్య మనుట. శ్రీనివాసునిసన్నిధిలో చేరి ఐహికసుఖాలను ఏవగించుకొను టెన్నటికి? దేవునిదయనే సంపదగా దలంచి జీవుడు ఆ స్వామివైభవాన్ని తిలకించే భాగ్య మెన్నటికో కదా.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కాయము జీవుడు గిలనాఁడే | 68 | 352 | 1 | 235 |

# 246

అవ. తనుధనవిభవాలు చంచలములనీ, వృషాచలేశుని భక్తుడై సుఖపడమనీ ప్రబోధిస్తున్నాడు

సీ. దేహముల్ తలఁప సుస్థిరములా? ప్రాణుల
కూహింప లోభ మెల్లాడఁగాక
మోహమ్ముచే వెన్కముం దెఱుంగక తమ
దేహసౌఖ్యముఁగోరి తిరుగుచుందురు,
నెలకొని ద్రవ్యముల్ నిలుచునా? యెరికి
నలవిమాలినయట్టి యాసగాక
బలువైన వట్టివిభ్రాంతికి లోనయి
తెలిసియుఁ దెలియక తిరుగుచుందురు,

గీ. విభవము లివన్ని నిజములా? వెర వెఱుంగ
లేక వగల వేఁగుచు నుందురుగాక- ఎఱుక
గలిగి తిరువేంకటేశుని గొలువలేక
తెఱఁగు మాలిన బుద్ధితో తిరుగుచుందురు.

ఆలోచింపగా జీవులకు లోభం అంతగా ఉంది. ఈ దేహాలు సందేహంఁగదా! అజ్ఞానంచేత ముందు వెనుక (మంచిచెడ్డ)లు ఆలోచించకుండా శరీరసౌఖ్యాన్ని అపేక్షించి తిరుగుతుంటారు హద్దుమీరిన ఆశగాక ఎవరికైనా సరే ధనం సుస్థిరంగా నిలిచి ఉంటుందా! ప్రబలమైన భ్రమకు చిక్కి అవకారజ్ఞానంతో సంచరిస్తుంటారు వైభవాలు చిరకాలం ఉండేవా? తరణోపాయం తెలియక కష్టాలతో మాడిపోతుంటారు జ్ఞానంపొంది ఇందిరానుంధుని పొందు పొంది సేవించుట మాని అపమార్గంలో పడిన బుద్ధితో అల్లాడిపోతుంటారు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సొరిదిసంసారంబు | 40 | 248 | 1 | 168 |

## 247

భా. - ప్రాణులన్నీ బాధ కల్పించేవే భక్తితో గరుడశైలనాథుని కొలిస్తే అన్నిబాధలు తీరుతాయనుచున్నారు.

సీ. దినము ప్రాణులకును దీపనమున బాధ
తనుపోషణముల కందర్పబాధ
మనసుశాంతికి సదా మమకారముల బాధ
బలుకోరికలకు దైవగతి బాధ
నెరయోగసమాధికి వేడ్కలచే బాధ
కడువేడ్కలకు వియోగముల బాధ
తొలుతనైన యెఱుకకు దురితబుద్ధుల బాధ
సచ్చింతనకును సంసారబాధ

ఆ. అరిదినిశ్చయమున కనుమానముల బాధ
కాలజీవులకును జన్మబాధ
గరుడశైలకాంతుఁ గని భక్తి గొలిచెడు
నెరవుచేతఁగాని విడదు బాధ

ఎల్లప్పుడు జంతుజాలానికి ఆకలిబాధ కలుగుతుంటుంది దాన్ని తీర్చుకొని దేహాన్ని బాగా పోషించుకొంటే దానికి మన్మథసంబంధమైన బాధ కలుగుతుంది మిక్కుటంగా శరీరాన్ని పుష్టికరం చేసుకొంటే అది మనశ్శాంతిని పోగొడుతుందని అభిప్రాయం మమకారం (నాది అనే భ్రాంతి) మనశ్శాంతిని బాధిస్తుంది అనగా మమకారంగలవారికి మానసికంగా ప్రశాంతత ఉండదని సారాంశం విధినిర్ణయం ప్రాణులకు కలిగే అన్నికోరికలను బాధిస్తుంది విధినిర్ణయం ప్రకారం జీవులకు జరుగుతుంది గాని, జీవు లనుకొన్నవన్నీ నెరవేరవని గ్రహించునది అల్పాల్పమైనటువంటి ఆసలు గల జీవులకు వినోదకార్యాలవల్ల బాధ కలుగుతుంది అవినోదాలను ఎడతెగక అనుభవింపనీయక ఎడబాట్లు వాటిని బాధించును పాపపు బుద్ధులు, అలంకారంవంటి జ్ఞానానికి బాధకాలగును అనగా ఉత్తమమైన బుద్ధిగలవారు పరిశుద్ధజ్ఞానాన్ని పొందగోరుసుట సత్ (బ్రహ్మ) వస్తువును గూర్చి ఆలోచిద్దామనుకొంటే సంసారం దాన్ని పీడిస్తుంది. సంసారసాగరంలో మునుగుతున్నవాడు, బ్రహ్మమును గూర్చి విచారింపలేడనుట అనుమానాలు ఎక్కువైతే అవి ఏకనిర్ణయానికి రానీయక అడ్డుతగులు ననుట అన్నిప్రాణులకు పుట్టుకే బాధను పుట్టించును పుట్టకపోతే అంతకంటే వేరేసుఖ మేముండుననుట ఈబాధలన్ని తొలగించుకొనడానికి ఒకటే ఉపాయం అదే శ్రీకాంతుని భక్తితో సేవించటం

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కిటకిటా యటుచేసె | 30 | 238 | 1 | 180 |

# 248

అవ - లోభం అన్ని అనర్థాలకు మూలం, అజ్ఞాని దాన్ని విడువలే కున్నా డనుచున్నాడు

సీ. చదివెనుబో ప్రాణి సకల, మీఁ చదువునై
గదువు రవ్వంతయుఁ జదువఁ డాయె
సిరులు చంచల మని చేత లస్రి నని
బహుళసంసారమ్ము బయ లటంచుఁ
దొరలెడు సుఖమెల్ల దుఃఖమూలమ్మని
యెఱిఁగి లోభమువీడ నెఱుఁగఁ డాయె
తలకొన్నధర్మమే తలమీఁది మోపని
యెఱుచు తొల్లమి పైనవళ మటంచుఁ
గలిమియు లేమియుఁ గల్పవంగ రని
తెలిసి లోభమువీడఁ దెలియఁ డాయె

గీ. పరహితమ్మెంతయుం దన పాలి దంచు
వాచవులు నెవ్వగ లటంచు వరుస నిన్ని
శేషగిరిసార్వభౌమునిచేత లంచుఁ
జూచి లోభంబు విడువంగఁ జూడఁ డాయె.

శరీరి అన్ని చదువులు చదువుకొన్నాడు. కాని అన్నిటికంటే పైచదువును కొంచెంకూడ చదువలేదు. అన్నిటికన్న పైచదువు భక్తి యని అభిప్రాయం. సంపదలు, పనులు(శిర్మ)అస్థిరాలని తామరతంపరగా వుండే యీసంసారం పొంగులేని ఒట్టివాన్యమనీ ప్రాప్తించే సుఖాలే కష్టాలకు కారణమనీ, తెలిసియు, మానవుడు లోభం విడువలేకున్నాడు తలపెట్టిన ధర్మం, తలమీది మోపుమాదిరి బరువనీ అంతా పైవాధీనం అనీ పలచుట, ఒల్లకుండుట "కలిమిలేములుకావడికుండలు" అన్న సామెతగా, ఒకప్పుడుండి మరొకప్పుడు మాయమయ్యేవని తెలుసుకొనియూ ఆ లోభగుణాన్ని విడిచిపెట్టలేదు ఇతరన్ని మేలుగూర్చుట తనమేలుకొఱకే యనీ, వివాదాపల్యము సంతాపహేతువనీ, ఇవన్నీ శేషాద్రినాథుని పనులనీ తెలిసియు లోభం వదలడానికి ప్రయత్నించకున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చదివెఁబో ప్రాణి | 65 | 339 | I | 228 |

# 249

అవ - ఇందు అజ్ఞానంలో ప్రభువును కొలుచుచు జననమరణాదులకు గురియగుచు
పిలుప జ్ఞానియై శ్రీహరిని కొలిచి సుఖించు మనుచున్నాడు

సీ. ఆ్రిగాకునకై పోయి పడయుడి ప్రైకొని తన
పతి యుపసరములఁ బ్రాణ మిచ్చు
బ్రికు కంగ లో నేది ? పనిఁగి యెక్కడ నుండు ?
గతి హరి యన కిట్లు కట్టువడియె,
గొల్లవారలు నగుదు దొరలఁ గొల్చిన నని
యతికినుకై వారిఁరుడుగులఁ బడ,
కల్గితనం కాది ? దార చేత నున్నాఁడు ?
శ్రీహరి గొలువక శీవుఁ డోడె,

గీ. చావు నేల ? నోవఁగ నేల ? సారెకిట్లు
కొందువడ నేల ? వేంకటగిరినిలయుఁడు
దేవుఁ డం తనుచు నేఁడు తెలిసి కొలిచెఁ
గాని యిన్నాళ్ళదాఁకఁ జీకటి మునింగె

జీవుడు పొట్టకొటికై కొంతడబ్బు సాధించి తన ఎవరికు అప్పనం
ఇచ్చిన వారి పాలిటను దైవ మని అర్పించును. అందులో బ్రతుకేమున్నది ? ధన
మెక్కడున్నది ? లేదనుట తనకు గతి హరియని ఎరుగక ఇట్లు బద్ధుడాయెను
ప్రభువు లెవరో గొప్పవారు సిరుల వని చాల దీనంగా వారికాళ్ళపై పడును.
ఇందులో పెద్దతన మేమున్నది ? దొర ఎక్కడున్నాడు ? ఇలా శ్రీహరిని సేవింపక
ఎటి చేయుచున్నాడు. పలుమారు పలులగ పుట్టుచు గిట్టుచు బాధ లనుభవించుచు
నిండ చెందును ? అని ఎన్నడు వెంకటగిరినుండు విష్ణు తెలిగి జీవుడు జ్ఞానియై
తెలిసెను ఇంతవఱకు అజ్ఞానం అనే చీకట్లోనే మునిగి యుండెను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇది పిమా | 103 | 13 | 2 | 9 |

## 250

అవ ఎరిగాథభక్తిచే కర్మబంధాలు తెగిపోగా దేవునియందు ప్రాణి పావనుఁడు గాఁగలడని పలుకుతున్నాడు

సీ. ఏది చూచినఁ దమ కింతయు నిటువలె
వేధ వీడిన కొంగు వెదుక లేదు
ఏకాంతసౌఖ్యంబు లేవి ప్రాణులకు పై
బడు దుఃఖములు కలపాటి గాక
ఏకమౌ పుణ్యంబు లేవి యెల్లరకును
పైకొన్న దురితముల్ కలవుగాక
హెచ్చైన మమకార మేది యిందఱికిని
బ్రతిలేని విరహతాపములుగాక

గీ. మఱిని వేడుకల్ మఱియేవి మానవులకు
పైని దిగుపాటిగాక యీ పై నెకటున
గలుగు నెటు ? కర్మబంధముల్ తొలఁగఁ ద్రోయు
శ్రీనిలయు భక్తి మదిఁ దిరమైనఁ గాక.

ఎక్కడ చూచిన అంతా ఇట్లానే యున్నది. ఎంత వెదకినా వెగటుగొల్పే దానివప్ప మఱేమీ లేదు. ప్రాణులకు కష్టాలెక్కువ. కాబట్టి నిశ్చలసుఖం ఎక్కడిది ? లేదనుట. తాము చేసిన పాపాలు చుట్టుముట్టుగా ఏవిధమైన పుణ్యా లెక్కడివి ? లేవనుట. సాటిలేని ఎడబాట్లతో కూడుకొన్నవారికి స్వచ్ఛమైన మమకారం (నాది అనే భావం) ఎక్కడిది ? లేదని భావం. మానవులకు పైపైనుప్పొంగే కొంచిపాటిగాక హెచ్చుగా ఉత్సాహ మెక్కడిది ? లేదని తాత్పర్యం. ఆ శ్రీనివాసుని దయ ఎట్లా మనకు కలుగుతుంది ? కర్మబంధాలు వదిలితే కలుగుతుంది. అవి ఎట్లా వదలుతవి ? దానికి వేంకటేశ్వరుని మీఁద మదిలో భక్తి స్థిరంగా ఉండవలెను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏది చూచినఁ దమకు | 16 | 95 | 1 | 85 |

## 251

అవ: శ్రమపడి ఏడుకొండలెక్కి శ్రీనివాసుని దర్శింపక దిగిరా కూడదని హితవు గఱపుచున్నాడు

సీ. కూడు వండుట గంజికొరకా? తినకు సౌఖ్య
మొదవఁ గలదో వెదకుటకుఁ గాక
కుప్పనూర్చుట గడ్డికొరకా? మనసు మంచి
బాటకుఁ దివియ నేర్వవలెఁ గాక
కొలుచు దంచుట పొట్టుకొరకా? కులీనుఁడై
మూఢాత్ముఁ డన నిందమోయుకొరకా?
జన్మమృత్యుజరాది సకలదుఃఖమ్ములఁ
దఁద్రోసి మేలెంచవలయుఁగాక

గీ. కొండ దవ్వుట చిట్టెల్కకొరకె? తాను
తిరిగి కొండెక్కుటారక దిగుటకొరకె?
కొండలప్పని యుగుగులు గొలిచి తినకు
దగిలిన విపత్తులెల్ల నీఁగవలెఁ గాక!

అన్నం వండుట గంజికోసమా? కాదు, అన్నం కోసం. తనకు ఆనందం ఎక్కడుందో దానిని తెలుసుకొనుటకు. అలాగా శ్రమించి కొండనెక్కడం, అన్నం వంటిదైన శ్రీవారిదర్శనం అనుభవించడానికే గాని గంజివంటి వినోదాలు అనుభవించడానికి కాదని భావం. అన్నం, గంజి రెండు ఉపయోగపడుతాయి గాని, అన్నం వంటి దేవదర్శనం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. గంజి అనుషంగికంగా వుండాలి. కుప్పనూర్చేది ధాన్యానికేగాని గడ్డికోసం గాదు. మనస్సును మంచిదారిలో నడుపప్రయత్నించవలె గాని కుమార్గాలలోనికి వెళ్ళనివ్వరాదు. కొండ ఎక్కడం కుప్పనూర్పువంటిది కాగా, ధాన్యం వంటిది దేవదర్శనం, గడ్డివంటిది వినోదసందర్శనం. ధాన్యం మానవులకు పనికి వచ్చేది, అది ప్రధానం. పశుగ్రాసం గ్రాసం, అది అప్రధానం. ధాన్యాన్ని దంచేది పొట్టుకొరకా? కాదు బియ్యంకొరకే. మంచికులంలో పుట్టడం దుర్జనుడనే నింద మోయడానికా? కాదు, జ్ఞాని అనిపించుకోడానికి. స్వామిసందర్శనం లేక కొండెక్కి దిగుట పొట్టువలె వట్టిదే అగును. దంచుట వంటిది కొండెక్కుట. శ్రీవారిదర్శనం ధాన్యసంపాదనం వంటిది. అదిలేక తిరిగిరావడం పొట్టువలె నిరర్థకం. పుట్టుక చావు ముసలితనం మొదలుగాగల అన్నివిధముల కష్టాలను బాగా ఆలోచించి, వీనిని తొలగించుకొని సౌఖ్యాన్ని పొందేమార్గం ఆలోచించవలె. చిట్టెలుకను బట్టడానికా కొండను త్రవ్వడం? కాదు. ఏదో గొప్పను పొందడానికే. అట్లే శ్రమపడి ఈ దేహ ధ్యానంతో ఏడుకొండలెక్కి పోవడం శ్రీనివాసుని దర్శించి సుఖించడానికిగాని చిట్టెలుకలాంటి చిట్టిపొట్టి ఫలాల తెచ్చుకోడానికి కాదన్నమాట. కనుక కొండలయ్య పాదాలకు మొక్కి తన కేర్పడ్డ అన్నివిధాల కష్టాలను తొలగించుకోవలెను.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పట |
|---|---|---|---|---|
| కూడు వండుట | 10 | 115 | 1 | 79 |

## 252

అవ జీవితం చదువులు - తరుణులు, వారిపొందు అస్థిరాలని, భక్తితో శ్రీహరిని సాధవలసినదనీ తరణోపాయం చూపుతున్నాడు.

సీ. నాటక మింతయు నవ్వులకే పూట
పూటకుఁ బొల్లయిపోవు బ్రదుకు,
కోటివిద్యలు కూటికొఱకే యాఁకలి దీఱ
పాటుకు పాటెల్ల బయలయి చనును,
తనుబంధనమునఁ జిక్కిన జీవి కేఁకట
మిలమిలఁ దాఁగి చెలుల కొఱకె
అరమరపుల సుఖ మందిన పిమ్మట
మొఱగుకు మొఱగెపో మొయిలయి చనును,

గీ. అన్ని చదువులు శ్రీహరి నరయుకొఱకె
సార మెఱిఁగిన పరమసుజ్ఞానసిధికి,
వేంకటేశ్వరు లెంకకు విశివడి చను
మనసు భ్రమియించు వెన్నెలమాయ లెల్ల.

బ్రతుకంతా నవ్వు పుట్టించే నాటకం. ఇది పూటపూటకు వ్యర్థమై పోతుంది. 'కోటివిద్యలు కూటికొఱకే' అన్నట్లు ఆ ఆకలి తీరితే పడిన పడేపాట్లు వృథా అగును శరీరమనే చెఱలో పడ్డ జీవికి తళుకుబెళుకులుగల తరుణులపై మిక్కిలి లపేటి పొటమరిస్తుంది. ఆ అల్పసుఖం పొందినక్షణంలోనే అది మోసానికి మోసంగా మబ్బులా మటుమాయమౌతుంది. సారం గ్రహించిన జ్ఞాని అన్నిచదువులూ కేవలం శ్రీహరిని తెలుసుకొనడానికే అని తెలుసుకొంటాడు. మనస్సును భ్రమింపచేసే వెన్నెల వంటి ఆ మాయలన్నీ శ్రీనివాసునిదాసుని వదలిపోతవి. వైరాగ్యానికి భక్తి ప్రాణమని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం॥ | పుట |
|---|---|---|---|---|
| నాటకమింతా | 358 | 44 | 11-1భా | 30 |

# 253

అప (కలి) కాలమహిమవల్ల మంచివన్నీ చెడుగా మారిపోతున్నవనీ వీటిని చక్క
చెయడానికి వేంకటపతియే దిక్కని అనుచున్నాడు

సీ. సన్మార్గముల కీలు సడలె కాలవిశేష
మేమొకో! సౌజన్య మేటఁ గలసె,
నేఁటి సంసారమో యిగిరె సద్ధర్మమ్ము,
శాంతిమ్ము డిందె, విజ్ఞాన మణఁగె,
మలిన మాయె యెఱుక, మఱుఁగాయె వినుకులు;
మందుకుఁ గానము మంచిపనులు,
సంతోషమునకు నెచ్చట చోటు లేదాయె,
సత్యమ్ము కొండలచాటుఁ జేరె,

గీ. తిరుగు నెక్కడి బ్రదుకులు? తాఱుమాఱు
లైయె నాచారములు, జాతివర్ణధర్మ
సముదయమ్ములు తెడఁబడెఁ, దిమిర మెల్లఁ
బాప వేంకటగిరి వివస్వంతుఁడె గతి.

కాలమహిమ ఎట్టిదోగాని, మంచిమార్గాలకు ఆయువుపట్లు తప్పినవి అంటే అవి నశించిన ఎన్నిమాట మంచితనం ఏటిపాలైంది ఇది ఎక్కడి సంసారమో కాని చిక్కి మంచిధర్మాలు ఇంకిపోయినవి శాంతి క్రిందైనది. విజ్ఞానం అణగారిపోయింది తెలివికి మాలిన్యం అంటింది విన్న మంచిమాటలు మరుగై పోయినవి సత్కర్మలు మందుకైనా ఎక్కడా అగపడవు. సంతోషానికి ఎక్కడా చోటు లేకపోయె సత్య మెక్కడో కోనలలో దాగింది. శిష్టులకు ఇక బ్రతు కెక్కడ? బ్రతుకు లెంచి తాత్పర్యము ఆచారాలన్నీ తారుమారైనవి జాతుల వర్ణాల ఏటిధర్మాలు చొట్రిపడుతున్నవి ఈ (తమస్సును) వీటిని పోగొట్టడానికి ఆవేంకటాద్రిపై వెలిగే వాడే (సూర్యుడే) దిక్కు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కాలవిశేషమో | 10 | 63 | 1 | 42 |

## 254

అవ : సమత్వబుద్ధి గలవాఁడే సుఖవంతు డనుచున్నాడు.

సీ. తిట్టులు వచ్చిన దీవెన లొదవిన
  నట్టె సరిగ నెంచు నాతఁడె సుఖి
పట్టి చంపెడి వేళఁ బట్ట మిచ్చెడి వేళ
  నట్టిట్టు తొలఁకని యాతఁడె సుఖి
చేరి చక్కెర పెట్టి చేదుపెట్టిన రెంటి
  నారగించి తనియు నాతఁడె సుఖి
తేర కాంతలును మఱి పోరానిచుట్టాల
  దచ్చుగ సరిఁజూచు నాతఁడె సుఖి

గీ. అనుసరించెడు పాపపుణ్యములవలన
నలము ఫలముల నొల్లని యాతఁడె సుఖి
సారిది శ్రీవేంకటేశుదాసులను చేరి
అందరాని పదం బందు నాతఁడె సుఖి.

ఎవరు తన్ను తిట్టినను, దీవించినను కోపహర్షములు లేక సమత్వబుద్ధితో నుండేవాడు, పట్టుకొని చంపే సమయంలో కాని, సామ్రాజ్యమునకు పట్టాభిషిక్తుని చేసేటప్పుడుగాని కోపహర్షాలు వెలిపుచ్చక స్థిరుడై ఉండువాడు, చెంతకుచేరి పంచదార మెక్కుమని ఇచ్చినా, చేదును త్రాగమని ఇచ్చినా ఆరెంటిని సమబుద్ధితో స్వీకరించి భుజించి తృప్తి చెందేవాడు, సంబంధంలేనివారినీ, దగ్గరిచుట్టాలనూ ఒకేవిధంగా చూచుచుండేవాడు, చేసే పుణ్యపాపకర్మలఫలాన్ని ఆశించనివాడు, ప్రీతితో తిరుమలయ్య దాసులను చేరి సేవించి తరించేవాడు సుఖవంతుడు.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అటువంటివాఁడువో | 97 | 484 | 1 | 324 |

## 255

అవ భావమంటే జీవాత్మయనీ, అందులో అగుపించేవాఁడే దేవుఁడనీ తెలుపు చున్నారు.

సీ. ఏనుఁగుఁ దలఁచిన నేనుఁగై పొడచూపు
మ్రానయి తోఁచును మ్రానుఁ దలఁప
కొండను దలపోయ కొండయై కనఁబడు
స్వాంతగోచరుఁడు దైవమ్ము నమ్ము,
బట్టబయలి నెంచ బయలయి కనుపట్టు
కడలియై కనుపట్టు కడలిఁ దలఁప
పట్టణమ్ము దలంప పట్నమై కనిపించు
భావగోచరుఁడు దైవతము నమ్ము;

గీ. పన్నగనగమ్ము మీఁది శ్రీపతిని దలఁపఁ
బన్నగనగమ్ము మీఁది శ్రీపతిగఁ దోఁచు,
భావ మనఁగ జీవాత్మయే, దేవుఁ డనిన
రూఢిగాను మానసగోచరుండ నమ్ము.

హృదయంలో ఏనుగును, చెట్టును, కొండను తలపోసుకుంటూ వుంటే అవే అగుపిస్తాయి. ఇందుకు కారణం హృదయంలో గోచరించే సమస్తమూ దైవమే సుమా! బయలు తలిస్తే బయలు, సముద్రమును భావనస్తే సముద్రము, పట్టణమును స్మరిస్తే పట్టణం ప్రత్యక్ష మవుతాయి. అన్నియూ భావ గోచరుడైన ఆదైవమే. అదేరీతిగా శేషాద్రిపై వెలసిల్లే వానిని తలచితే అతడే గోచరిస్తాడు. భావజీవాత్మ అభిన్నములు. నిజంగా దేవుడు భావాన భాసిల్లేవాడు సుమా!

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చూచే చూపొకటి | 134 | 141 | 2 | 95 |

# 256

అవ: జీవబ్రహ్మములు భిన్నములు కావనెడు ఇతరులను అపహసించుచున్నాడు.

సీ. జీవుండె కొందఱు దేవుం డటందురు
దైవమ్ము చేఁతలు తనకుఁ గలవె?
అవలఁ గొందఱు కర్మ మది బ్రహ్మ మందురు
రావణాదులు కాన రారె? గనిరె?
దైవమే లేదని తగఁ గొంద ఱందురు
తనుసృష్టి యేగా విశ్వధాత్రి యెల్ల?
గగన మాకాడు నిరాకారుఁ డందురు గొంద
ఱెగువఁ బురుషసూక్త మెఱుఁగఁ జేసె?

గీ. కొంద ఱితని చెనిమిదిగుణము లందు
రార! తక్కువయని తమ వగున తలఁప?
ఇవ్వి యేటిమాటలు? విన నింపె? వేంక
టేశ్వరుని దాసులై మనుటే హితంబు.

జీవుడే దేవుడని కొంద రంటారు. అట్లయితే దేవుడుచేసే పనులు తాము చేయగలరా? చేయలే రనుట. కనుక జీవుడు దేవునికన్న భిన్నుడని అభిప్రాయము. అవతలం కొందరు కర్మమే బ్రహ్మ మనుచుందురు. అది అట్లయితే కర్మఠులైన రావణాదులు ఆ కర్మలవల్ల ఎంతమాత్రం బాగుపడినారు? బాగుపడ లేదని భావము. కాన కర్మము బ్రహ్మము కాదని నిర్ధారితమైనదనుట. నాస్తికులు దేవుడే లే డంటారు. అయితే ఈ ప్రపంచమును సృష్టిచేసినది కాదేనా? కా దనుట. సృష్టికి కర్త భగవంతుడని తెలియవలెను. మరికొందరు ఆ దేవుడు ఆకాశం మాదిరి ఆకారం లేనివా డందురు. వీరికి పురుషసూక్తం తెలియదుకాబోలు. అందులో 'సహస్రశీర్షా పురుషః' అని భగవంతుడు సాకారుడుగా వర్ణితుడై యున్నాడుగదా! దేవునికి ఎనిమిదిగుణాలే ఉన్న వంటారు. ఆయన అనంతకల్యాణగుణుడు కదా! కొలవగుణాలు వీరివా? అహా! ఇవేటిమాటలు! విన సొంపగునా? ఇంత చర్చ యెందులకు? శ్రీవేంకటాచలపతిదాసులై బ్రతుకుటే సర్వోత్తమము.

| సంకీర్తన: | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏటిమాటలివి | 112 | 67 | 2 | 45 |

## 257

అప హరిభక్తి అనే కల్పవల్లి మెల్లమెల్లగా పెరిగి శ్రీనివాసుడనే ఫలాన్ని ప్రసాదించుచున్నది.

సీ. వేదవేదాంతాల పెను మొల్చి కొనసాగ
 గాదిలి హరిభక్తి కల్పలతిక
వైరాగ్యబోధల పసిఁ జొచ్చి గాంచెను
 వేరూని పంచసంస్కారములను;
మునులలోపల నల్లుకొనియె శాస్త్రపురాణ
 ములయందు లలిదుటాకులను దొడిగెఁ;
సత్కర్మవిధులను సరవి పువ్వులు పూచె
 ఛాయల నించె సుజ్ఞానమునను,

గీ. ఆయువు లనియెడు పందిటియందుఁ బరఁగెఁ
బరమయోగంబుల శలాటుపటలి నైచె,
శ్రీనివాసుఁ డిందుకు ఫలమైన వాఁడు
దొరకును వివేకులకు గురుచరణసేవ.

వేదముల ఉపనిషత్తుల అనువాదితో మొలకెత్తి ప్రియమైన హరిభక్తి అనే కల్పలత పెరుగసాగినది. వైరాగ్యం పెంపొందించే బోధలవల్ల అది గుబురైనది. పంచసంస్కారాలు అనగా శంఖచక్రముద్రాధారణము, ఊర్ధ్వపుండ్రధారణము, రామానుజ శ్రీనివాసదాసేత్యాదిగా దీక్షాకాలమున నామధారణము, 'ఓం నమో నారాయణాయ' అను తిరుమంత్రము; 'శ్రీమన్నారాయణచరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయ నమః' అను ద్వయమంత్రము, తిరువారాధనము అనువానివలన ఆ భక్తి వల్లిక బాగుగా వేరూనినది. మునులహృదయాలలో అల్లుకొన్నది. శాస్త్రాలు పురాణాలు వీటివల్ల చిగిర్చినది. సత్కర్మాదులవల్ల విరబూచినది. సందీసజ్ఞానంచేత వన్నె మెరిసినది. దేవతలనే పందిటిలో సొంపుగా పెంపు వహించినది. ఉత్తమమైన యోగములవల్ల (జ్ఞానధ్యానభక్త్యాదులు) పిందెలు వేసింది. ఈ భక్తి వల్లరికి పరమఫలం శ్రీనివాసుడే. ఆచార్యపాదసేవవల్ల జ్ఞానవంతులకే ఫలం లభిస్తుంది.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పెంట పంటకొనేవారిభాగ్యము | 148 | 222 | 2 | 149 |

## 258

అవ : మానవుడు వేంకటేశ్వరభక్తుడై వగాని ఇంద్రియాల బోగ రజగారదని పలుకుతున్నారు.

సీ. జలధు లుప్పొంగు నైవడి నింద్రియమ్ములు
సందడించు నొకొక్క సమయమందు,
బడబాగ్ని రేఁగిన పడువున ముంగోప
ముడికించు మనసెల్ల నొక్క యదన,
కొండ మోసినయట్టు లుండు సంసారమ్ము
కలిమిలేముల నొక్కకాలమందు,
కారుచీకటు లట్లు క్రిమ్ము దుఃఖము లెల్ల
నూఱట లేకుండ నొక్క తఱిని,

గీ. పెక్కుకోర్కులు పెనుగాలి వీచినట్టు
లూచు నిట్టట్టు లేచి యొక్కొక్కసారి,
అరయ వేంకటపతిదాసుఁ డయినఁ గాని
యునికి బాయ విన్నియును నే యొక్కవేళ.

ఒకానొకసమయంలో త్వక్చక్షుశ్శ్రోత్రాదివ్యాపారములనే ఇంద్రియాలు సముద్రాలుఉప్పొంగినట్లుగా పెల్లుబికి కలవరపెట్టుతాయి. ఒకసమయంలో ముంగోపం బడబాగ్నివిధంగా చెలరేగి మనస్సును బాగా ఉడికించి వేస్తుంది. ఒకానొకతరుణంలో కలిమిలేములచేత ఈ సంసారం కొండంతగురువై బరువై ఉంటుంది. ఒక్కొక్క సమయంలో కారుచీకట్లమాదిరి కష్టాలన్నీ ఒకేమారు చుట్టుముట్టి ఊరట లేకుండా చేస్తాయి. నానావిధాల కోరికలు తుపానుగాలిగా చెలరేగి ఇటూ అటూ ఊపుతుంటాయి. ఆలోచించగా ఏడుకొండలయ్యదాసుడైతే గాని ఈ కష్టాలు ఏ ఒక్కసమయం లోనూ వదలిపెట్టి పోవు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అడ్డసాళ | 98 | 488 | 1 | 328 |

## 259

అవ : భగవంతుని శరణుజొచ్చినవానికి ఇహపరాలు అరచేతిలోని ఉసిరికకాయ లవుతవన్నాడు.

సీ. దేహి పుట్టిన వేళఁ దెలియ నిరాహారి
 గోఁచియు మొలత్రాటిగోవ లేదు;
ఎదిరిని దన్నుఁ దా నెఱుఁగఁ డొక్కింతయుఁ
 బెనచు కోరిక లేదు పేరులేదు;
ఎదిగి నిద్రావస్థ నిలఁడు విరక్తుండు
 సంసారభోగసంసక్తి గనఁడు,
ఏ పనులకుఁ జోరఁ డెట్టి లంపట లేక
 కోపమ్ములే దీసుగూడ లేదు

గీ. హరిశరణుఁ జొచ్చి నయపు దమరాధికుండు
వాని యరచేతియుసిరికల్ పరము నిహము;
దురితములు దుఃఖములు లేవు, పెరిగి పెరిగి
పెద్దయై మొద్దువలె నుంట బుద్ధిగాదు.

శరీరి పుట్టినపుడు ఏమియులేని సన్న్యాసి. గోచి మొలత్రాడని కూడ అనుకోడు. ఇతరులనుగాని తనను గాని కొంచెం కూడా తెలుసుకొనలేడు. ఆ దశలో పుట్టుకొనే కోరికగాని, పేరుగాని ఉండదు. కొంచెం పెరిగి ఇతడే విద్యాసమయంలో విరక్తుడై ఉంటాడు. సంసారసంబంధమైన సుఖాలను అనుభవించడు. ఎట్టిపనులకు పూనుకొనడు. కనుకనే అతనికి ఎట్టి కోపము ఉండదు. అట్టివాడు శ్రీనివాసుని శరణుపొందితే అరచేతిలోని ఉసిరికకాయలవలె అతనికి ఇహపరములు సులభసాధ్యాలు. అతడు దేవతలకంటె గొప్పవాడౌతాడు. పాపాలు, కష్టాలు అట్టివానికి ఉండవు. కనుక వయసుమీఱగా పెద్దయై మొద్దువలె స్వామిభక్తి లేకుండుట బుద్ధిగాదు.

| సంకీర్తన | రేకు | సంపుటి | సంపు | పుట |
|---|---|---|---|---|
| పెరుగఁ బెరుగ | 88 | 440 | 1 | 395 |

## 260

అర్థ: శ్రీవేంకటేశ్వరుని సేవిస్తూ అందరు సుఖంగా ఉండవలెనని కోరుతున్నారు.

సీ. మ్రానిదిరోపతము నమ్మి మనుజుఁ డంబుధి దాటి
నానార్థములు గూర్చి నటనసేయు
కంసారి కృపనమ్మి సంసారవారాశి
గొబ్బున దాట లోకులకుఁ దగదె!
జాత్రె దినుము నమ్మి సారిది నొక్కఁడు భూమిఁ
గట్టిడి భయములు గడచుచుండ
నమ్మఁ జక్రాయుధు నిజనామమును నమ్మి
భవభయమ్ములు గడువంగఁ దగదె!

గీ. గాలి కాతెడు చిరుదీపకలిక నమ్మి
నరుఁడు పెంజీకటిం బాసి యరుగ మంద
జనులు తమ యాత్మ వేంకటస్వామి వెలుఁగ
మేల్మి నాతని సేవించి మెఱయ వలదె!

కర్రతో తయారైన తెప్పను నమ్మి మానవుడు మహాసముద్రం దాటి పలురకాలవస్తువులు సమకూర్చుకొని తైతక్కలాడు తుంటాడు. మరి కంసాంత కుని కరుణకు పాత్రులై లోకులు సంసారమనే సాగరమును తరించ దగదా ? తగు నుమా.

ఒకానొకడు ఇనుముతో చేసిన లాదితెఱ ఆయుధం పట్టుకొని భూమిలోని భయాలను అవలీలగా తొలగదోసు కుంటాడు. ప్రీతితో చక్రం ఆయుధముగా కల శ్రీశుని నామస్మరణాన్ని నమ్ముకొని జననమరణభయాన్ని బాపుకో తగదా ? తగు నుమా గాలికి ఆరిపోయే గోరంతదీపసహాయంతో మానవుడు కారుచీకటిని పటా పంచలు చేసి సంతసిల్లుచుండగా మానవులు తమ ఆత్మలో ఏడుకొండలరాయుడు జాజ్వల్యమానంగా వెలుగుతుంటే ఆ స్వామిని సేవించి తరించ వలదా ? తరించ వలె సుమా.

| సంకీర్తన | రేకు | సంపుట | సంఖ్య | పుట |
|---|---|---|---|---|
| వివేక వెలుఁగని | 88 | 420 | 1 | 387 |

## 261

భా ః అంతరాత్మగా ఉండే శేషాద్రిప్రభుని తలచనివారు జన్మమృత్యుజరాది దుఃఖా లనుభవింతు రనుచున్నారు

సీ. అంకటి కడుగని యర్భకు జననియే
 పట్టి పాల్ద్రావించు; పట్టు లేక
కేడు రక్షకుడు కోర్కు లడిగిన యోగికి,
 బుద్ధి దొలంగిన బోట్లఁ గూర్చి
తలఁపదు గద తల్లి; దైవమ్ము ప్రపత్తియ
 త్నపరుల మీఁద వత్సలత విడుచు;
స్వాతంత్ర్య ముడిగిన వారొంటఁ బాంచాలిఁ
 గరిఁ గాచెఁ; రాఁజాలఁ గావ బ్రహ్మ
తలదుంగి నపుడు, మదనుఁడు మాడినపుడు
 వారలు స్వాతంత్ర్యపరులు గాన;
అనిశమ్ము దిక్కని యాత్మలోఁ దలఁచన్ను
 భావించునట్టి ప్రపన్నజనుల

గీ. ఇక్క డక్కన రక్షించు నీ వృషాద్రి
విభుఁ, డహంకార మించుక లేని కంత
రాత్మ మఱచిన ద్రోహులు ననుభవింత్రు
జన్మమృత్యుజరాది విషాదములను.

పసిపాప పాలిమ్మని అడుగకున్నా తల్లి తనంతట తానే బలాత్కారంగా పాలిస్తుంది. అట్లే భగవంతుడు కోరికఁలేని యోగికి అవసరమైన కోరిక తీస్తూ కాపాడుతాడు. బుద్ధితెలిసిన విద్దవిషయంలో తల్లి పైరితిగా ఉండదుగదా! అవిధంగానే దైవంకూడ శరణాగతి పొందక స్వప్రయత్నపరులైన వారిపట్ల ఉపేక్షభావంతోనే ఉంటాడు. ఇందుల కుదాహరణం ద్రౌపది, గజరాజు; తమ ప్రయత్నాలు వ్యర్థమై శరణాగతి పొందగా వారిని దేవుడు రక్షించాడు. అట్లుగాక స్వతంత్రంగా వ్యవహరించిన బ్రహ్మతల తునుమ బడినప్పుడూ, మన్మథుని శరీరం భస్మమయే టప్పుడూ భగవంతుని రక్షణ వారికి లేకపోయినది. ఎల్లప్పుడు నీవే దిక్కని ఆత్మలో తలపోసి ప్రపత్తి పొందే ఎక్కడెక్కడి భక్తులనైనను ఈ వృషశాద్రి వాసుడైన శ్రీనివాసుడు కాపాడుతాడు. అహంకారం విన్నకొంచెమైనను వదలక అంతరాత్ముడై యుండే వేంకటేశుని తలచని ద్రోహులు చావుపుట్టుకలు, ముసలితనం మున్నగు క్లేశాలు పడుతారు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇటుగన సకలోపాయములు | 81 | 301 | 1 | 282 |

## 262

అవ : వేంకటాచలపతికి దాసుడైనవాడు ఏ కులస్థుడైనా, ఎవడైనా పూజ్యుడే అనుచున్నారు.

సీ. జగతిలోపల సత్యసంపన్నుఁ డగువాఁడె
పరనిందసేయఁ జాలని వాఁడు
అరుదైన భూతదయానిధి యగు వాఁడె
యితరులఁ దన వలె నెంచువాఁడు
నిర్మలుఁడై యాత్మ నియతి గల్గినవాఁడె
ధర్మతత్పరబుద్ధి దగులువాఁడు
కర్మమార్గమ్ములు గడవకుండెడు వాఁడె
మది హరిభక్తి యేమఱని వాఁడు

గీ. ఎల్లరకు హితవుగఁ జరియించువాఁడు
పగ తలంపునఁ గోపకుండ బ్రదుకువాఁడు
ఏ కులజుఁడైన నెవఁడైన నేమి! వేంక
టాద్రినమ్రాట్టునకు దాసుఁ డయినవాఁడు.

లోకంలో సత్యసంపన్నుడైనవాడే ఇతరులను నిందించుటకు పాలుపడడు. భూతదయకు నిధిగా ఉండేవాడే పరులను తనవలె తలచగలడు పరిశుద్ధుడై ఆత్మసంయమనము కలిగినట్టివాడే ధర్మమందు ఆసక్తమైన బుద్ధికలవాడై ఉంటాడు కర్మమార్గాలలో తగులుకొననివాడే మనసులో విష్ణుభక్తిని ఏమరనివాడు. సకలజనులకు హితంగా నడుచుకొనేవాడే విరోధమును తలంపునకు రానీక బ్రతికేవాడు. సుగుణాలుగల శ్రీనివాసభక్తుడు ఎవడైనా, ఏకులంవాడైనా పూజ్యుడే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏకులజుఁడేమి | 47 | 282 | 1 | 196 |

# 263

అవ : శరణాగతుడై ధన్యుడు కావడానికి ముందు అంతరంగా కావలసిన అర్హతలను వివరిస్తున్నారు.

సీ. సతతదయాచారసంపన్నుఁడై కదా
    అమలవైష్ణవతకు నర్హుఁ డగుట
ఒనరంగ తీర్థయాత్రోపవాసమ్ములు
    తగ సల్పఁగద విష్ణుదాసుఁ డగుట
సకలయజ్ఞఫలమ్ము సమకూడినం గదా
    హరినామపాఠకుం డగుట తాను
ఆజన్మ శుద్ధుఁడై యలరారినం గదా
    అసమచక్రాంకితుం డగుట తాను

గీ. కలిగినం గద యాచార్యకరుణ లెసగు
నంజనాచలవిభుఁ గనులారఁ గనుట
భక్తి ముదిరినఁ గద అన్యభావ ముడిగి
తాను శరణాగతుం డౌట! ధన్యుఁ డౌట!

ఎడతెగనిదయ, ఆచారము బాగా కలిగినవారైతే స్వచ్ఛమైన వైష్ణవమతానికి సమ్మతు లవుతారు. ఒప్పిదముగా తీర్థయాత్రలు, వ్రతాలు, ఉపవాసాలు చక్కగా చేస్తేగదా విష్ణువుకు దాసు డౌతాడు; సకలయాగాలు ఫలించినప్పుడే భగవన్నామసంకీర్తనం చేయ గలుగుతాడు. పుట్టినదిమొదలు పరిశుద్ధ డయితేనే చక్రాంకనములు ధరిస్తాడు. గురువుగారిదయను పొందగలిగి నపుడే, ఆ అంజనాద్రి విభుని కనులార కాంచగలుగుతాడు. భక్తి బాగా బలిసినపుడేగదా ఇతరచింతను మాని శరణాగతు డవుతాడు. ధన్యుడు కూడా అవుతాడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సులభమా యిందరికి | 87 | 428 | 1 | 288 |

## 264

అవ : పరమభాగవతులు అన్నిలోకాలలో స్వైరంగా విహరించేయగల శక్తిగలవారు.

సీ. ఆకాశ మడ్డమా ! అవలిది యడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు !
పాతాళ మడ్డమా భాగవతాళికి !
భూతల మడ్డమా పుణ్యులకును ?
హరిదాసులకు నడ్డమా అమరావతి ?
తిమిరమ్ము లడ్డమా దివ్యులకును ?
కమలసంభవుని లోకం బడ్డమా విష్ణు
కైంకర్యపరులైన ఘనమతులకు ?

గీ. పరమపద మడ్డమా ! ఫణిపర్వతాధి
పతికి నూడిగ మొనరించు భక్తకోటి,
కిన్ని లోకాల భోగించి యిచ్చ వెంట
వరుసగ విహార మొనరించు వైష్ణవులకు ?

రమాపతిని సేవించే సేవకులకు ఆకాశంగాని, దానికి అవరిభాగం గాని అడ్డం కాజాలదు. భాగవతులకు పాతాళం అడ్డంకాదు. పుణ్యవంతులకు భూమి అడ్డం కాదు. హరిదాసులకు అమరావతికూడ చొరరానిది కాదు. భక్తితో భాసిల్లే దివ్య మూర్తులకు ఎక్కడగాని అజ్ఞానం అనే చీకటి అడ్డం కాదు. విష్ణుకైంకర్యంచేసే గొప్ప బుద్ధిబలవారికి బ్రహ్మలోకం కూడా సులభంగా చేరగలిగిన తావే. శేషపర్వతాధిపతికి పరిచర్యలుచేసే భక్తబృందానికి పరమపదంకూడ అడ్డం కాదు. అనగా సులభ గమ్య మనుట. అన్నిచోట్ల భాగవతులు స్వైరంగా విహారం సల్పగల రని భావం.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఆకాశ మడ్డమా | 47 | 288 | 1 | 182 |

## 265

భా. వైరాగ్యం పొందడానికి వదలదగ్గవేవో సెలవిస్తున్నాడు

సీ. కనులయెదుట నున్న కనకమ్ముపైఁ గాంక్ష
గలయంత తడవు మోక్షమ్ము లేదు,
అన్నాదిపుములపై నభిరుచి గలదాఁక
పన్నుగ జ్ఞానమ్ము పదిలపడదు,
కాంతలపై భ్రమ గలయంత కాలమ్ము
మిక్కిలి హరిభక్తి మెఱయఁబోదు,
సంసారపువిధి జరుగునంత తడవు
ధర్మమ్మునకు స్థిరత్వము గలుగదు,

గీ. చిత్తమునఁ జింతలెల్ల నశించుదనుక
వాల్తుకొనదు వైరాగ్యమ్ము, హరికటాక్ష
పాత్రులగు దాసజనులకు పరమమైన
శ్రీవికుంఠపదమ్ము అచేతఁ గలదు.

...దే కాంచనంపై కాంక్ష నశించనంతవరకు మోక్షం అబ్బదు వంటకాలపై ఆశ ఉన్నంతవరకు జ్ఞానము స్థిరపడదు. స్త్రీలపై వ్యామోహ ముండునందాక వైష్ణ... ప్రకాశించదు సాంసారిక కృత్యాలు జరుపుతున్నంతకాలం ధర్మానికి ... మనస్సునందు సకలవిధచింతలు నశింప కున్నచో వైరాగ్యం ... శ్రీనివాసుని కటాక్ష వీక్షణాలకు లక్ష్యమైన దాసలోకానికి వైకుంఠలోకం అలాగే ఉంటుంది అట్టివారికి వైకుంఠపదం సులభ మని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపుటి | పుట |
|---|---|---|---|---|
| [illegible] | 285 | 203 | 8 | 186 |

## 266

అవ. జీవుడు మాయామోహితుడై కర్మబంధితుఁ డగుచున్నాడని, జ్ఞానియై శ్రీవేంకటేశ్వరుని కొలిచి తరించవలెగదా అని హెచ్చరించుచున్నాడు

సీ. ఏటివిచార మిదెక్కడి యాచార
మకట! జీవుఁడు మాయలందుఁ బొరలు,
పరఁగ నూఱేండ్ల బ్రదుకునకే గదా
తా నన్నియుంగూర్చి దాచుకొనుట
భువిని నానాసుఖభోగాలు చింతించు
పరమున కీపాటి పాటుపడఁడు,
కామసౌఖ్యమునకు కడుపు నించుటకేగా
యుసఁగ నుద్యోగముల్ తొడుకుచుండు;
మిడిసి లోకములెల్ల మెప్పించ నతఁడును
హరిని మెప్పింపఁ బ్రియాసపడఁడు,

గీ. చచ్చి చచ్చి జన్మము లెత్తు జాలియెల్ల
నూఱఁగల కర్మములను జేయుటకుఁ గాదె!
మెచ్చుగాఁ గొల్చు నరులను మేర లేక;
కూర్మి శ్రీవేంకటేశుని గొలువ లేఁడు.

జీవుడు మాయలో పడి పొర్లాడుచున్నాడు అయ్యో! ఇదేమి విచారము! ఇదెక్కడి ఆచారము? తా నన్నివస్తువులు సమకూర్చుకొని దాచుకొనుట ఈ నూరేండ్లబ్రతుకునకేగదా! పురుషాయువు నూరుసంవత్సరాలని ప్రమాణము అశాశ్వతమైన జీవితానికై వస్తుసంగ్రహణ మనుచిత మనుట భూమిలో పలు సుఖాలను భోగాలనుగూర్చి ఆలోచించునేగాని పరానికై ఈషన్మాత్రంకూడ పాటు పడడు ఇంకా ఈ జీవుడు కామసౌఖ్యానికి, పొట్టనింపుకోడానికి పలువిధ ప్రయత్నములు చేయును, ఎగిరెగిరి జనమును మెప్పింప యత్నించునుకాని నారాయణమూర్తిని మెప్పించడానికి శ్రమించడు చావుపుట్టుకలు కల్గిన ఈ జన్మకష్టమంతయు దారిని పొయ్యే కర్మములు తన నెత్తిపై వైచుకొనుటయేగదా! వద్దువద్దులేక మెప్పుగా మానవులను సేవించునే గాని ప్రేమతో శ్రీవేంకటేశ్వరుని సేవించజాలడు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఏటి విచారము | 297 | 580 | 3 | 376 |

## 267

ఆ. మార్గాలలో సంచరించక సత్కార్యాలకు శరణంది ఎక్కువగా జీవుని ప్రబోధించుచున్నాడు

సీ. కంటనందు దిరుగుచు నెవరివాడవుగాక
బందెపసర మైతి బడుగుజీవ!
తొలుతిత్తిం జొచ్చి తొడరు నాకటిచేతం
బలుపురుకున్ బంటుబంట వగుచు
ఏలినగారగాన కెసంగు నాసలం జిక్కి
కుంలికి మైకొంటి కూళజీవ!
కటవేంటం జొచ్చి తెక్కలికాంత్రిచే
మూటగట్టింపంగ మూల మగుచు
విషయభోగఘనతను విడచి కోరికలను
వేటకుక్క వయితి కట్టిజీవ!

గీ. చీమలగృహంబులోం జొచ్చి చిక్కు లంది
దోమకుటుట్లకున్ తోడిదొంగ వగుచు
సప్తశైలేశు నెఱుంగక జాడు చొప్ప
నాము మేయంగ దొరకొంటి నాలిజీవ!

చిక్కుచిక్కిన ఓ జీవుడా! ఇటునటు దిరుగాడుచు అనగా నిశ్చలముగా దైవాన్ని ఆశ్రయించక కడకు దిక్కుమాలిన బందెపసరమైతివి. చర్మములు మైగొను శరీరములోచేరి జనించే ఆకలికో(జీవనోపాధికై) ఎందరికో భృత్యానుభృత్యుడవైతివి. నిత్యముగా కాపాడే ఏడుకొండలరాయని ఎఱుగలేక పెద్దరిల్లే ఆశకు లోనై ఎంకిపాల్పడే కుత్సితుడవైతివి. గట్టిగల దేహమును జేరి పంచేంద్రియములనే దొంగలచేత పాపపుమూటలు గట్టించుటకు మూలకారణమైతివి. వేంకటపతియనిచేతి భూషణమైన అల్పమృగములవంటి కోరికలను పట్టుటకు వేటకుక్క వయితివి కనుకనే ఓ జీవుడా! నీవు పెద్దవాడవు, చీమలపుట్టవలె బహుళచ్ఛిద్రము, నశ్వరమూ అగు దేహములో దూరి రమ్మకి గ్రుచ్చి కాల్చిన దోమయొక్క మాంసపుముక్క కొఱకు ఆశపడుచున్నవైతివి. దోమ అతిసూక్ష్మప్రాణి. దాని మాంసపుముక్క కళేబరసదృశముగదా! అట్టిదాని చౌర్యమునకు యత్నించుట అవివేకము ఏడుకొండలదొరను స్మరింపక జాడ, చొప్ప, నాము మేయుటకు పూనుకొంటివి. జాడ=పెన్నతీయవిది చొప్ప=నిస్సారమైనది నాము=ప్రాణాపాయముకల్గించునది. ఇట్టివాటిని తినగు తిర్యక్కులకు పాల్పడి పశువునకంటె హీనుడవగుచున్నావు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| కంటనందు దిరుగుచు | 36 | 215 | 1 | 143 |

## 268

అవ చెడుదారిలోనడువక మోక్షమార్గముననుసరింపుమనిజీవునికిబుద్ధిగఱపుచున్నాడు.

సీ. కటకట! జీవుఁడా! కాలవశుండవై
      సటసటలను పొద్దు జరుపుచుండు,
సమలితో నన్నియుఁ జదివి తుట్టతుదకు
      కుమతివై యొల్లరఁ గొలుచుచుండు,
తమిగొని గంగకు తాన మాడఁగఁ బోయి
      తగ నూతినీళ్ళను దాగుచుండు,
తనువు, ప్రాయము నమ్మి దానధర్మాల్ మాని
      చెనఁటివై కర్మముల్ సేయుచుండు,
ఒనరంగ నూఁదనొడ్డిన మబ్బులను నమ్మి
      దొనలనీళ్ళను వెళ్ళఁదోయుచుండు,

గీ. ఎలమి తిరువేంకటేశ్వరుఁ దెలియలేక
పొలమురాజుల వెంబడిఁ బోవుచుండు,
చిలుకకుంబలె బుద్ధులు చెప్పి యేమి?
బలుమరున కెల్లప్పుడు తోఁజుఁ బాడుచుండు

అయ్యయో! జీవుడ! కాలమునకు అధీనుడవై పనికిమాలిన పనులతో కాలం గడుపుతున్నాము. పరిపూర్ణముగ అన్నిచదువులు (ఆస్తిక్యబుద్ధ్యుత్పాదకములు) నేర్చి దుష్టబుద్ధివై పరమాత్మను బాఱవిడిచి అనామకులనుగూడ కొలుచుచున్నావు ఆశతో గంగలో మునుగనెంచి దరి దరిసియూ ప్రవహించుచున్న బావినీటిని త్రాగుచున్నావు అనగా గంగవలె పవిత్రమూర్తి శ్రీనివాసుని సేవింపగోరి చెంతకు జేరియు, చేరువనే గల సామాన్యదేవతల కొల్చుచున్నావనుట శ. శరీరము, ఉః వయస్సు శాశ్వత మనుకొని దానధర్మాలు చేయక మూర్ఖుడవై పాపపుపనులు చేయుదువు ఆకాశము లోని మబ్బును చూచి కొండమీదినీటిపల్లములోని నీళ్ళను వెలికి పారజల్లుచున్నావు అనగా కలియుగప్రత్యక్షదైవమై శ్రీనివాసు డుండగా ఎక్కడో వుండే ఏ దేవుడో ఏదో గొప్పఫల మిచ్చునని ఆశించి నశించుచున్నావనుట అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడైన వేంకటాధిపతిని తెలియలేక భూస్వాములవెంటబడుచున్నావు అనగా అఖండానందమును కాదని అల్పసుఖాన్ని కోరుతున్నావనుట చిలుకకు ఎన్నిబుద్ధులు చెప్పినను ఏమి ప్రయోజనము? అనగా అది నేర్చినపదములను తిరిగి పల్లించునే గాని వానియర్థ మెఱిగి ప్రవర్తింపదుగదా! అటులే మానవుడు ఎంత నేర్చినను ఆచరణ లేకున్నచో నిరుపయోగ మనుట ఓయీ! కాముతురుడవై ఎల్లప్పుడు మన్మథునికి వంతపాట పాడుచునేయుందువు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| కటకట జీవుఁడా! | 87 | 350 | 1 | 284 |

## 269

అవ : భగవన్నామము తఱుగని ధనమని, దానిమహిమను వర్ణించుచున్నాడు.

సీ. ఇచ్చలోఁ గోరిన వెల్లఁ దీర్చు ధనమ్ము
గోవిందునామమే గొప్పధనము,
నారదాదులజిహ్వ నర్తించెడు ధనమ్ము
సకలాగమమ్ములు చాటు ధనము,
కూర్మి మౌనులు దాచుకొనెడు ధనమ్ము మో
క్షానకు సంబళమైన ధనము,
ఇరవైన భక్తుల కెల్ల నింటిధనమ్ము
తిరముగా నాత్మఁ బాతిన ధనమ్ము,
గీ. పరమశివుఁడు కాశీపురిఁ బంచు ధనము
పూజ్యులైన యాచార్యుల మూలధనము,
మించి వేంకటవిభుఁడు పాలించు ధనము
అరయ హరినామమే నిత్యమైన ధనము.

గోవిందుని తిరునామము చాల గొప్పది మనసులోని కోరికలెల్ల తీర్చగల్గినది ధనమున్నచో అన్నిటిని పొందవచ్చును. 'ధనమూల మిదం జగ' త్తనికదా పెద్దలనుడి. ఈ హరినామధనమే నారదుడు మున్నుగా గల పరమర్షుల జిహ్వాగ్రములో నాట్యం చేయుచుండెడిది ఈ ధనమహిమనే అన్ని వేదశాస్త్రాలు చాటిచెప్పునది. మునులు ప్రీతితో దాచుకొనేది ఈ నామధనమునే మోక్షమార్గాన పయనించేవారికి ఈ ధనం దారిబత్తెమైనది. మంచిభక్తుల కెల్లరకు ఇంటనుండే ధన మీ భగవన్నామమే ఇదే ఆత్మలో స్థిరముగా పూడ్చిపెట్టిన ధనము. పరమేశ్వరుడు కాశీపట్టణములో అందరికి ఈ నామధనమునే పంచిపెట్టుచుండును అనగా ముముక్షువుల కుడిచెవిలో పరమేశ్వరుడు రామమంత్రాన్ని ఉపదేశించునని. పూజ్యులైన ఆచార్యుల మూలధనం ఈ భగవన్నామమే అతిశయముగా వేంకటాద్రినాథుడు రక్షించేది ఈ నామమునే ఆలోచించగా తఱుగనిధనం హరినామమొక్కటే.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇచ్చలోఁ గోరేవల్లా | 205 | 27 | 3 | 19 |

## 270

అవ వేంకటేశ్వరునికృప కలిగినప్పుడు సకలదోషములు నశించి నరుడు ముక్తిని పొందు ననుచున్నాడు

సీ. దైవము కృపయున్న తనకర్మ మెక్కడా ?
ఆ వేళ ఘనపుణ్యుఁ డగును గాక
గోవిందుఁ డొప్పిన కొంచెము దొడ్డమి ?
కొనకెక్కుఁ గాక మిక్కుటపుసిరుల ?
పరమాత్ముఁ జేలిన బంధముల్ గలుగునా ?
తెరదీసినట్లుగ తెగును గాక
శ్రీశుండు విజ్ఞాన మిడ నడ్డముండునా ?
పొరలిన మాయలు తొలఁగుఁ గాక

గీ. చిత్తమున శ్రీనివాసుండు చిక్కె నపుడు
చావుపుట్టువు లున్నవా జయమె గాక,
కడమ లున్నవె కైవల్య మిడఁగ నితఁడు
మించి జగమెల్ల నిట్లె గెల్పించుఁ గాక!

దైవకృప కలుగగా తన పాపకర్మ లడ్డపడవు దైవకృప కలిగినవాడు గొప్ప పుణ్యాత్ముడే అగునుగదా. గోవిందునిదయ ఉండగా కొద్దిగొప్పలచేదా లేక అతిశయమైన ఎరులు పైయించు లందుకొనునుగదా ; అ పరమాత్మ రక్షకుడు కాగా పశి తగులము లెక్కడివి ? అవి తెరతీసినట్లు జారిపోవునుగదా. ఆ లక్ష్మీపతియై విజ్ఞానమును అనుగ్రహింపగా ఇక అడ్డేమిటి? పైకొన్న మాయలు పటమాయ మగునుగదా. శ్రీనివాసుడు మనసులో గోచరింపగా మరి చావుపుట్టువు లెక్కడివి? అంతటా జయమేగదా. ఈ శ్రీశుడు మోక్ష మొసగగా కొఱవ లేమి? లోకమునే అతడు జయింపజేయ గల్గును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నేమెంతమాధులమైనా | 428 | 285 | 3 | 285 |

# 271

అవ  జీవుడు ఐహికభోగాలతో విసిగి వేసారి చివరకు వృషాద్రినాథుని సేవించి తరించునని అనుభవపూర్వకముగా నుడువుచున్నాడు

సీ. ఎన్నినాళ్ళులకేని యీ యర్థమే కల
దింతెకోనని హరి నెఱుఁగవలయు
ఎంచ నూతేఁడులకేని చావు నిజమ్ము
ముంచి యిట్టే మోయు ముఱికిడొక్కఁ,
ఇందుకుగా సుఖమ్మెంత కోరెదము ? యె
వ్వరికై గడింతుమో పైఁడిముద్ద,
కలిగినదినములు కాఁపురానకె సెల,
కాసకు లేదాయె హద్దు పద్దు,
ఫలమేమిగల దిందు? ప్రాణి యేమిటివాఁడొ
తీరని దీచిక్కు తెలిసి పావ,

గీ. ఇంద్రియమ్ముల రవమాయె నెల్లప్రొద్దు
మొనసి చేసినకర్మముల్ మోపులాయె,
ఇన్నిటికి వేసరి వృషాచలేంద్రుఁ గొలువ
మాసినదె మడుగాయె, జన్మములు తొలఁగె.

ఆలోచింపగా నూరేండ్లకైనను మరణం తప్పదు ఛీ ముఱికి దేహాన్ని అందాకా ఈ జీవుడు మోయుచుండును. ఇంతభాగ్యానికి ఎందులకు సుఖాన్ని కోరుదుమో? మనం సంపాదించే బంగారం (ధనం) ఎవరికొరకమోగదా! మరణానంతరం ఆ సొమ్మంతా పరులపాలవు భావం బ్రతికిన దినాలన్నీ కుటుంబపోషణకే సరిపోయినవి ఆశకు హద్దుపద్దులు లేవుగదా! పైకార్యాలలో ఫల మేమున్నది? ప్రాణి ఏపాటివాడు? అనే చిక్కుసమస్య ఏనాటికీ తీరునది కాదు. దీని నెఱిగి చూసి ప్రచ్ఛణాలను క్రమంగా ఇంద్రియాలపటుత్వం తగ్గిపోవును కర్మబంధములు పెను మోపు (అధికము) లగుచున్నవి. ఎంతకాలానికైనా ఈసమస్య ఇట్లే ఉండును చిక్కు వీడదు బ్రతికియుండగనే భక్తితో భగవంతుని తెలియవలెను పైవాని సేవ గింపకొని వేంకటేశ్వరుని కొలువగా హేయములైన పని యన్నియు పూతములై జన్మరాహిత్యము కలుగును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎంతకాలమునకైనా | 215 | 86 | 8 | 68 |

# 272

అప హరినామసంకీర్తనమే జీవనముగా గలిగి పలువురు తరించిరని పలుకు చున్నాడు

సీ చాలదా హరినామసంకీర్తనం గల
మేలు దీనవ బుధుల్ మెఱసినారు,
వేదశాస్త్రమ్ముల వినుల నెఱుంగక
ప్రాచేతసాగుణా పరమమునులు
సమకొని హరిమంత్రజపపరాయణు లౌచు
నఖిలలోకమ్ముల నధికు లైరి
ఇతరదైవతముల నించుక యెఱుఁగక
ప్రీతి లేనిమహిమ పర్వతతనూజ
హరిమంత్ర మొక్కండె యాత్మలోఁ దలఁచుచు
హరునిలో సగమయి యర్థి నిలిచె,

గీ. చదువ నోపక పలుమరు చదువు లెల్ల
నారదాదులు వేంకటనగవిహారి
యైన శ్రీహరినామమే యనవరతము
వదల కది జీవనం బయి వఱలినారు

హరినామసంకీర్తనములోగల మేలు ఒక్కటే చాలదా ? చాలా మనుట ం। నామసంకీర్తనంతోనే పండితులు (దేవతలు) పెంపు గడించారు. వాల్మీకి మున్నగు పరమర్షు లెందరో వేదములయొక్కయు, శాస్త్రములయొక్కయు విధులను తెలియజాలక ప్రయత్నంతో హరినామజపంలో ఆసక్తులై అన్నిలోకాలలో అధికులైరి పార్వతీదేవి వేఱుదేవతలను అనుకొనక ఒక్క హరిమంత్రజపముచేతనే ఈశ్వరుని సగంశరీరంలో నిలిచినది. పలుమారు వేదశాస్త్రాలు చదువలేక నారదుడు మున్నగు పరమభాగవతులు వేంకటగిరిపై విహరించే శ్రీహరినామమునే అనవరతం వదలిపెట్టక జపిస్తూ అదే జీవనంగా కల్గియున్నారు.

కనుక హరినామజపముతంపె అన్యతరణోపాయం లేదని తాత్పర్యము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| చాలదా హరిసంకీర్తన | 33 | 205 | 1 | 136 |

# 273

ఆ: ఏ కొండలవానిపై భక్తి లేనివానిపుట్టుక మిక్కిలి దండుగ యని వక్కాణించు చున్నాడు

సీ. తపయాత్ర చేసిన దానమ్ము లవి వృథ
యెంత నెంత నెఱిఁగిన యెఱుకయు వృథ,
ఒడలింకోపలి వారి నొనరంగ మతిలోనఁ
దలఁచని జీవిక తనకును వృథ,
జగమునఁ బడసిన సంతాన మది వృథ
తగిలి గడించిన ద్రవ్యము వృథ,
జగదేకనాథుండు సర్వాత్ముఁ డౌ హరి
పూనిక గొలువని బుద్ధియు వృథ,

గీ. ఆయుకవి సకు బహుపరిణామము వృథ
సెరవు లో రవులు నిన్నియు వృథ వృథ వృథ,
పరముఁడగు తిరువేంకటగిరిహరిఁ గని
మనఁగ నేరని జన్మముల్ మఱి మఱి వృథ.

తలసింపక చేసినదానములు, అటనట నెఱింగిన ఎఱుకలు వ్యర్థములు* శరీరములో నున్న హరిని మనసా ఎఱుగనివానిబ్రతుకు దండుగ. ఈ లోకములో కలిగిన సంతానము, సంపాదించిన ధనము వ్యర్థములే. జగత్తుల కన్నింటికి ప్రభువు, సర్వాత్ముడు అగు హరిని పూనికతో సేవించనిబుద్ధియు [illegible]గే పైపయి తిరిగే తిరుగుడులున్నూ వృథయే. భయాభయములును వ్యర్థ[illegible]చే. పరాత్పరుడైన శ్రీవేంకటేశ్వరుని దర్శించి తరించకపోతే జన్మలు ఎన్ని [illegible] దండుగే. కనుక ఎన్నికైన తరించవలసినదే జన్మ సఫలమగునని తాత్పర్యము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పెరఁగులు నొరఁగులు | 35 | 217 | 1 | 146 |

# 274

అవ : మనసునకు కర్త మంగాప్రియుడు. అతనిని సేవించుటకు కర్త మానవుని నిశ్చయించి పలుకుచున్నాడు

సీ. దురితమ్ములకు నెల్లఁ దొడవగు మమకార
        మరుదైన మమతల కాస తొడవు,
గుఱుతైన యాసకు కోరికల్ జీవన
        మింతకు లంపట హేతు వగును,
తుదలేని లంపట దుఃఖబీజము దుఃఖ
        ముదుటుతాపమ్మున కుండఁ జోటు,
పదిలపు తాపంబు ప్రాణసంకటమె యీ
        మదము పెంపున కెల్లఁ గుదురు మనసు,
గీ. మనసునకుఁ గర్త మంగాంబ మగఁడు, వానిఁ
దలఁచుపని కెల్ల మనుజుఁడు తాను కర్త,
తలఁపు లివి దైవమానుషమ్ములుగఁ దెలిసి
నళినలోచను నాత్మేశుఁ దలఁప వలదె ?

పాపములను ప్రోత్సహించునట్టిది మమకారము (నాది అనుభావము) ఆ మమకారాన్ని పెంపొందించునది ఆశ. కోరికలు ఆశకు జీవనమువంటివి. ఆ అన్నింటికి తగిన (లంపట) కారణము అంతుపొంతులేని లంపట దుఃఖమునకు హేతువు ఆ దుఃఖము ఉద్ధతమైన తాపానికి స్థావరము నిలుకడైన తాపము ప్రాణసంకటమును గల్గించును వీనిమదపుచేష్టలకు మనస్సు మూలము మనస్సునకు కర్త మంగాధిపతి, అనగా భగవంతునిపై లగ్నంచేయబడిన మనస్సు నిశ్చలంగా నిర్మలంగా నుండు ననుట మానవుడే తలంపులకు కర్త యనగా మనుజునిబుద్ధిలో ఏవేవో ఆలోచనలు పుట్టుచుండు ననుట ఆ తలంపులలో దైవసంబంధమునైన తలంపులను వృద్ధినొందించుకొనుచు లౌకికములగు తలంపులను వదలుచు ఆత్మవ్యాపకుని, తామరలబోలిన కన్నులుగల శ్రీవేంకటేశ్వరుని ధ్యానింప వలదా ? ధ్యానింపవలె ననుట.

| సంకీర్తన : | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కడునడను పరనేం | 41 | 251 | 1 | 188 |

## 275

అవ : హరియు, ఆతనిశరణాగతియు కామనిధానములని చాటుచున్నాడు.

సీ. కలవు రెండే రెండు కామనిధానముల్
హరియు నాతనిశరణాగతియును,
నరులు లేరా ? భూమి నానాదిశలయందు
హరిదాసుఁ డొక్కఁడే యరుదుగాక!
సురలు లేరా మింట సోదించ ? ఘనుఁ డొకం
డల వికుంఠంబేలు నతఁడు గాక!
మాటలు మంత్రాలు మహిని లేవా ? విష్ణు
నామమే పరసాధనమ్ము గాక !
పూజలు సల్పడివి లేవా ? కోటిపూజలు
తులదూఁచ భక్తియే దొడ్డగాక !
విశ్వమున లేవె భోగించ వేలసుఖము ?
గీ. లత్తులకైవల్యసుఖమె సౌఖ్యమ్ము గాక !
ఇహమునం దిందఱకు లేఁడ ? వృషగిరీంద్రుఁ
డవని వైష్ణవులకె మని కాయెఁ గాక !

ఐహిక పారలౌకిక కామములకు రెండే పెన్నిధులు. ఒకడు శ్రీనివాసుడు. రెండవది వారిశరణాగతి ఒక్క హరిదాసుడుమాత్రమే అరుదుగా వుంటాడుకాని ఈ భూమిలో అన్నిదిక్కులలో మనుష్యులు లేరా ? ఉన్నను నిరుపయోగ మనుట. వైకుంఠమేలే విష్ణుడే గొప్పవాడుగాని వెదకితే స్వర్గములో దేవత లెందరో లేరా, ఉన్నను ఉపయోగం లేదనుట. విష్ణునామమే పరము సాధించునట్టిదిగాని, అందుకు గాని మాటలు మంత్రాలు ఎన్నో పుడమిపై లేవా? ఉన్నను దండుగనుట. తులదూచితే భక్తియే యెక్కుడుగాని మానవులుచేసే పూజలు కోట్లు లేవా? ఉన్నను అవి భక్తికన్న మిన్న గావనుట. సాటిలేని సుఖమంటే మోక్షసుఖమేగాని ఈ లోకంలో అనుభవించుట కెన్నియో సుఖము లున్నవిగదా। అవి క్షణికము లన్నమాట ఈ లోకంలో వృషాద్రినాథుడు సర్వజనసులభుడై యున్నను విష్ణుభక్తులకే ఆతడు జీవనమై యున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కలవి రెండే భూమి | 272 | 412 | 3 | 277 |

# 276

అవ: తిరుమలప్పను పూజించనివాడు జ్ఞానహీనుడై మాయలో మునకలు
వేయుచుండు ననుచున్నాడు

సీ. కడనుండు జ్ఞానికిఁ గాఁ దిటువలెఁ దన
యొడలిరోఁతలు చూచి యరక నవ్వ
పాముకాటందినవానికిఁ దినఁ బోవ
వేఁపచేఁ దైనఁ జప్పిడిగఁ దోఁచు
సంసారవిషము శీర్షమున కెక్కినవాని
కతినీచకాంతయు నప్సరసయె,
కాటివానికిఁ దన వెకిలిచేష్టలు తెల్వి
గలవానిపనులుగఁ దలఁపుఁ గూర్చు,
మొదలి కర్మపునామ మేయు సంసారికిఁ
గర్మమే బ్రహ్మమై కానిపించు,

గీ. విశ్వ మొక్కటియే చవుల్ వేలు వేలు,
మఱపు కప్పిన దెలుకను, మాయలందుఁ
దేలియాడఁగ వలసెను దిరుమలేశు
నంఘ్రినీరేజములఁ గొల్వనట్టివాఁడు.

జ్ఞాని అజ్ఞానివలెగాక తనశరీరసంబంధములైన మూత్రపురీషాది జుగుప్సాకరములైన వాటినిజూచి నవ్వుకొనును. అనగా శరీరముయొక్క హేయభావమును తలపోయు ననుట పాముకాటుకు గురియైనవానికి వేపాకు దిన్నను అది చప్పిడిగా అనిపించును. అలాగే సంసారవిషం బాగా తలకెక్కినవానికి పరమనీచురాలైన స్త్రీకూడ అప్సరసగా అనిపించును. అదేమాదిరి వెఱ్ఱివాడు తనుచేసే పిచ్చిపనులు జ్ఞానిచేసే గొప్పకార్యాలుగా భావించును. పూర్వజన్మల కర్మఫలములనే నామముపైరు ననుభవించేవాడు కర్మమే బ్రహ్మ మని భావించును. ప్రపంచ మొక్కటే అయినప్పటికీ లోకులఅభిరుచులు వేలువేలుగా నుండును. జ్ఞానమును విస్మృతి కప్పివేసినది. తిరుమలేశుని అడుగుదామరల నర్చింపనివాడు మాయలోబడి తట్టుమిట్టాడవలసియుండును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| కడనుండే విజ్ఞానికి | 283 | 367 | 3 | 247 |

# 277

అవ. జగమే మాయ బ్రతుకేమాయ శాశ్వతమైనది వైకుంఠమే అని ఉపదేశించు చున్నాడు

సీ. కానక కన్నది కైవల్యపద మది
నానాటిబ్రదు కిది నాటకము,
పుట్టుటయు నిజము పోవుటయు నిజము
నట్టనడిమి పని నాటకము,
ఎట్టయెదుటఁ గల దీప్రపంచ మింక
కైవల్యపద మది కట్టకడది
కుడిచెడి దన్నంబు కోకచుట్టెడి దింక
నడుమంతరపుపని నాటకము
ఒడిగట్టుకొన్నట్టి యుభయకర్మముల
వడఁదాక నపుడె కైవల్యపదము,

గీ. తెగదు పాపము పుణ్యము తీరిపోదు
నగుచు నడచెడి కాలము నాటకము,
ఏడుకొండలనాయకుం డేలు గగన
పథము మీఁదిది పరమకైవల్యపదము

ఆ మోక్షస్థానం లేకలేక దొరకునట్టిది నానాటగడిచే ఈ బ్రతుకే ఒకనాటకము చావుపుట్టుకలు నిజము. వీనినడుమ నడిచే పనియే నాటకము. కన్నులయెదుట కనిపించే ఈ ప్రపంచం నిజమని భ్రమింపజేస్తుంది ఎక్కడో అగోచరంగా వుండే కైవల్యమే జీవికి చరమస్థానము పొట్టకు పెట్టెడుకూడు, కట్టుటకు మూరెడుగుడ్డ- ఈ రెంటినిసంపాదనకేగదా మానవుడాడే ఈ నాటకమంతా ? పుణ్యపాపకర్మల నెగ కోసినపుడే కైవల్య మబ్బుట నిష్కామకర్మాచరణ మోక్షసాధన మనుట పాపముగాని, పుణ్యముగాని పూర్తిగా శూన్యము కావప్పుడే జీవి అనుభవించే కాలమే ఈ నాటకము ఏడుకొండలవిభుడు వేంకటేశ్వరుడు ఏలిఏగా, వియత్తలానికి పైనున్నట్టిదే పరమకైవల్యస్థానము.

దానికే యత్నించాలి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| నానాటి బదుకు నాటకము | 280 | 578 | 3 | 387 |

# 278

అవ శ్రీజయంతిమహిమ నుగ్గడించుచున్నాడు.

సీ. శిష్టరక్షణమును దుష్టనిగ్రహమును
సృష్టించె నొకమారె శ్రీజయంతి
హరి కృష్ణమూర్తియై యవతరించినయంతి
పరమమునుల కెల్ల భయము లుడిగె,
అసురులగుండెలో నడలు గదలించె
సిరులమించినయట్టి శ్రీజయంతి,
తగ శౌరి వసుదేవతనయుఁడై యప్పుడే
గోపులయంకెలు గుబ్బతిల్లె,
మామయా కంసరాజునకు నాయువు నిండె
చేవమీరినయట్టి శ్రీజయంతి,

గీ. అవనినారాయణుండను నరుఁడైన యతని
మేనవావిని పాండవుల్ మేలు గనిరి,
కౌరవులపని దీఱె వేంకటవిభుండు
శేషగిరి చెల్వుగులుకంగ శ్రీజయంతి.

శ్రీజయంతి అనగా శ్రీకృష్ణజననము రోహిణీ నక్షత్రయుక్తమైన శ్రావణ బహుళ అష్టమినాడు జరిగినది అది ఒకేమారుగా శిష్టరక్షణమును, దుష్టశిక్షణమును చేసినది శ్రీమన్నారాయణునికే శ్రీకృష్ణావతారమనుట

కృష్ణావతారమువల్ల మునిపుంగవుల కందరకు రాక్షసభయము తొలగిన ది. పరమశోభాయమానమైన శ్రీజయంతి రాక్షసులగుండెలలో హడలు పుట్టించినది. అనగా తమ్ము సంహరించునని యెంచి రనుట విష్ణువు వసుదేవపుత్రుడై యవతరింపగా గోపులు (తమకు రక్ష కల్గెనని) ఆనందముతో టంకెలు వైచిరి. శ్రీకృష్ణావతారముతో కంసునికి నూరేండ్లు నిండినవి అనగా అతనికి మరణము దాపైనదనుట శ్రీమన్నారాయణుడు నరుడుగా పుట్టగా మేనరికంతో పాండవులు మేలును, వారి శత్రువులైన కౌరవులు హానిని పొందిరి. ఆ కృష్ణుడే శ్రీ వేంకటేశ్వరుడై యిప్పుడు శేషాద్రిపై అందాలు చిందుచున్నాడు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| శిష్టరక్షణమును | 245 | 258 | 3 | 174 |

# 279

ఉ. దాయుడు దృఢభక్తితో వేంకటాచలపతి పాదపద్మదాస్యం చేసినపుడు శ్రీహరికృపకు పాత్రు డగునని విశ్వాసముతో పలుకుతున్నాడు

సీ. కలసినగర్భంబు నిలువదే కామ్యక
 ర్మములకుఁ బూన జన్మము లుడుగునె ?
బ్రహ్మాస్త్రమునఁ గట్టి పయి మోకులంజుట్ట
 నయ్యది నిలిచదే యాంజనేయు ?
నట్టులె హరిశరణార్థి కర్మపథాను
 వర్తిగాఁ దన దయ వదలు శౌరి,
సంసారమును రోసి జడభరతుం డిట్టిఁ
 దలఁపఁ దా నొందఁడే దానిపాపు?
వివిధలంపటములు విడు ముముక్షునకు దు
 స్సంగతిన్ మలినవాసనలు చనునె?
తాను నైకొన్న మతంబుంతఁ గాదని
 పరులమతమ్ము చేపట్టు నరుఁడు

గీ. నను రెంటికిఁ జెడ్డ రేవడియు కాఁడె?
వలనుగా వేంకటాచలపతిపదాబ్జ
దాస్యము భజించువాఁడు తత్పరమకృపకుఁ
గలితసద్భక్తి పాత్రుండు గాక పోఁడు.

పురుషసంగమంచేత స్త్రీకి గర్భం కల్గుతుంది. అట్లే కామ్యకర్మలచేత జన్మలు తప్పక కలుగుతాయి. ఆంజనేయుని మొదట బ్రహ్మాస్త్రముతో బంధించి అపైన తాళ్ళుచుట్టగా ఆ బ్రహ్మాస్త్రం తనపట్టు వదలిపెట్టింది. అ మాదిరి హరిశరణు పొందినవాడైనను కర్మమార్గాన్ని అనుసరించినచో వానివిషయములో పరమాత్మ తన దయను వీడును. అనగా కర్మాచరణపరాయణుని విషయములో భగవంతుడు కృప చూపడనుట. జడభరతుడు సంసారాన్ని ఏవగించి విరక్తుడైనను చరమకాలములో లేడిని స్మరించి తత్ఫలముగా తానూ జింకయై పుట్టినాడు. ఆ చందముగా మోక్షాపేక్షగలవాడు నానావిధలంపటముల వదలిపెట్టినను దుర్మార్గుల సాహచర్యంవల్ల సంక్రమించిన పాపవాసనలను వదలలేడు. దుష్టసాంగత్యం మోక్షమార్గమును చెడగొట్టును అనుట. భక్తుడు తాను మొదట ఒక మతాన్ని అవలంబించి పిదప వేరొకమతములో చేరితే అట్టివాడు ఈ రెంటికినీ చెడు ననుట. కనుక వేంకటాచలపతి దాస్యము చేసే వారి అపారకృపకు పాత్రుడై యొప్పును.

| రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|
| 104 | 22 | 2 | 15 |

## 280

అవ జీవేశ్వరులను చక్కగా ఎరిగి శేషాచలపతిని కలనైన మఱవకుండని హితవు గఱపుచున్నాడు.

సీ. పుట్టినవానికి భువి మరణము తథ్య,
మట్టె చచ్చినవాని కగును పుట్టు,
పోఁకగానఁగా రాదు బొంది పుట్టిననాఁడు,
కోసలేదు నడుమనే కొన్ని నాళ్ళు,
జీవుండు నిత్యుండు చెఱుపఁగరాని వాఁ,
డీ వివేకము పొంది యెల్లవారు
తమ ధర్మముల మాయఁ దగదు, దైవము నమ్మి
సంసారయోగమ్ము జరపవలయు,

గీ. చిత్తమా! హరి నీలోనఁ జెందియున్న
వాఁడు పాయకుమీ, దేహభావ బుద్ధి
జీవగుణ మిద్ది యని చక్కఁ దెలిసి శేష
మహీధరాధీశుఁ గలనైన మఱవ వలదు.

'జాతస్య హి ధ్రువో మృత్యుః, ధ్రువం జన్మ మృతస్య చ' అన్నట్లు పుట్టినవాడు చచ్చుట, చచ్చినవాడు పుట్టుట నిజము. ఈ చావుపుట్టుకల ఆద్యంతములు అంతుపట్టవు బ్రతుకన్నది జననమరణముల మధ్యకాలమున సాగే కొన్నాళ్ళ ముచ్చట జీవుడు నిత్యుడు నశింపచేయరాని వాడు అనే జ్ఞానమును పొంది అందరును దైవాయత్త చిత్తులై సంసారమును సాగించుకొనవలెను ఓ మనసా! శ్రీహరి నీలోనున్నాడు వానిని వదలకుము. జీవదేహభావముల భేదమును లెస్సగా గుర్తించి, శ్రీశేషాచలాధిపతిని స్వప్నమందైనను మఱవకుము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇది యెరుఁగదనొకఁడిది | 183 | 421 | 2 | 284 |

# 281

అప: దేవు డిచ్చిన దానితో తృప్తిపడడం మంచి దనుచున్నాడు

సీ. దక్కనట్టివి కోరి తట్టువడఁగ నేల
చిక్కినంతకె సంతసించరాదె?
యుప్పనంతయుఁ దిని యుపతపింపఁగ నేల
కొలఁదిపాటియ చవిగొనఁగ రాదె,
పాత్రి వేఁడఁగ నేల? బడలంగనేల? వాఁ
డిచ్చినంతకె మది మెచ్చరాదె?
వెఱ్ఱియై పొడసెక్కి విఱుగఁ బడఁగ నేల?
సాగినంతకె చేయి సాచరాదె?

ఆ. జీవులను భజించి సిలుగులఁ బడనేల?
శ్రీనివాసుఁ డాత్మఁ జిక్కియుండ,
నీఁత లేల? మ్రోఁత లేల? తిప్పలయందుఁ
బొరల నేల? తృప్తిఁ బొరయ రాదె?

అందరానివాటి నాశించి బాధపడే దెందుకు? ప్రాప్తించిన దానితో తృప్తి పడరాదా! ఉప్పంతటిని ఆరాటపడట మెందుకు? కొద్దిపాటిలో రుచిని అనుభవింప రాదా! పరుగులుదీసి యాచించే దెందుకు? అలసటజెందే దెందుకు? ఆ శ్రీనివాసు డిచ్చిన సంపదనే తృప్తితో అనుభవించరాదా! వెఱ్ఱిగా నిక్కినిక్కి విఱుగబడే దెందుకు? అందినంతవఱకే చెయ్యి సాచరాదా! అనగా మెరమెచ్చులకై హెచ్చుగా పెచ్చించి కూలిపోవడానికంటే ఉన్నంతలో సర్దుకోవడం మంచి దన్నమాట. ప్రాణి మాత్రులను సేవించి కష్టాలపాలు కావడ మెందుకు? శ్రీవేంకటేశ్వరస్వామి ఆత్మలో వెలుగుతుండగా ప్రాకులాడడ మెందుకు? అఱపులు ఆర్భాటా లెందుకు? అపమార్గాలలో ఎడడం దేనికి? సంతృప్తితో ఉండరాదా! ఉండవలెననుట

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎంతలేదుచిత్తమా | 272 | 131 | 11-1భా | 88 |

# 282

అవ వరదుడే చేజిక్కి మిక్కిలిగ నిచ్చుచుండగా అన్యుల జేరుటవలన ఫలమేమని ప్రశ్నించుచున్నాడు.

సీ. ఓడ విడిచి వదరు నూరకేటికిఁ బట్టఁ
గురియుఁగాదె యుడుసు గోఁకగాఁగ?
చిత్తమ్ములో నున్న చింతామణి మురారి
యిమ్ముగఁ గోరికె లెల్లఁ దీర్పఁ
దలఁపక దవ్వేగి తారుచుఁ బరులకు
దీనత నోళులు దెఱవ నేల?
కనులయెదుట నున్న కల్పవృక్షము శౌరి
మన్నించి జగములు మనుపుచుండ
నెన్ని కావలసిన నితనినే యడుగక
కన్నవారి నడుగు కర్మ మేల?

గీ. ఉంగి మానచేతి పరుసమై కొండలయ్య
యిహపరసుఖమ్ము లన్నియు నిట్టి యొసఁగ
భక్తి నెవ్వేళ నీతని పాదములకు
నక్కఱగ మ్రొక్క కొరులకు మ్రొక్క నేల?

అన్ని కోరికల నీడేర్చు చింతామణి శ్రీధరుడే చిత్తములో నుండగా ఒట్టి వానిని దలంచక బహుదూరం పయనించి ఇతరులకై తారాడుచు, దీనముగా నోళ్ళు తెఱచుట ఎందులకు? వ్యర్థ మనుట. కల్పవృక్షమువలె శౌరి ప్రత్యక్షముగా లోకములను సంరక్షించుచుండగా, ఎన్ని కావలసినను ఇతనినే యడిగి పొందక కని పెంచినవారి నందరినీ అడుగు కర్మ మెందులకు? అక్కర లేదనుట. ఈ పంక్తిలో మొదటిది సముద్రమందాటుటకు స్థిరముగానున్న ఓడను విడిచి సొరకాయబుఱ్ఱతో దాటదలచుట వంటిది. సొరకాయబుఱ్ఱ సాగరమును దాటించలేదు సరికదా, ముంచివేయును. అట్లే మనస్సులో మురారి యుండగా కాదని ఎదుల నాశ్రయించుట మానహానికర మనుట రెండవది. గోడను నీట గడిగినచో అది బురదనే కురియును అనగా మాలిన్యమునే ఇచ్చును అట్లే కల్పవృక్షమువంటి హరిని వదలి పరుల నాశ్రయించినచో వారు మనకు మాలిన్యమునే ఎసగూర్తురు. ఇటులా పరుసవేదివలె కొండలప్ప యుండి ఇహపరము లిచ్చుచుండగా భక్తితో నవనీతము ఆయనచరణములకు మ్రొక్కక ఇతరులకు మ్రొక్కు టెందులకు? అనవసరమని భావము.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
| --- | --- | --- | --- | --- |
| ఓడవిడిచి వదర | 234 | 196 | 3 | 131 |

# 283

అవ జీవికి కర్మానుసారంగా మంచిచెడ్డలు భగవత్ప్రసాదంగా లభ్యమగును.
ఆశతో అందనివాటికై ప్రాకులాడ వద్దని హితము బోధిస్తున్నాడు.

సీ. మన చింతయేమో యంతె మంగళమ్ము తనువు
కొలఁదియే సత్త్వమ్ము తలఁచినంత
తన కల్మి సెంచగ తగనట్టి మురిపాల
పెనఁగఁ బోయిన తీపి పిప్పిఁ గలదె ?
విత్తినకొలఁదియే వెడలు పైరులు గూడ
నాఁకటి కొలఁది యాహార మెల్ల,
ముందు వెన్క గనక ముకుకోసిన పరుగేల ?
అందనిపండ్లకై యాస యేల ?

ఆ కొండలప్ప సేవ కొలఁదియే మేలు, వాఁ
డిచ్చినంతవఱకె యొసఁగు సిరులు,
వెన్నుఁడేని తొల్లి వెలకుఁగొన్నది గాక
వేఱుగలదె ? చండిపోరు లేల ?

'పతిచెంతో గతియంత' అన్నట్లు మనస్సు మంచిదైతే సర్వశుభాలు సమకూడుతాయి మనోనైర్మల్య మవసర మన్నమాట ఆలోచించగా శరీరాన్ని అనుసరించియే సత్తువ ఉంటుంది పిప్పిలో తీపి యుండునా ? తనకుగల సంపదతో తృప్తిచెందక తగని ఆశలకు లోనైతే ప్రయోజన ముండునా ? పైరు విత్తనము ననుసరించి మొలచును ఆకటికొలది అన్నమన్నట్లు కడచినజన్మలో తానుచేసిన కర్మల కనుగుణముగానే ఈ జన్మలో కలిమి కలుగును గాని అధికముగా రాదు అట్లు దురాశతో ప్రవర్తించడం ముకుకోసుకొని పరుగు లిడుట, అందనిపండ్లకు అఱ్ఱులు చాచుట వలె వ్యర్థం శ్రీశుని ఎంతగా కొలుతుమో అంతకు తగినంత మేలు అత డిచ్చును భగవంతు డెంత అనుగ్రహించునో అంతే సంపద కలిగి మనె దము వెట్టిప్రాణి పూర్వజన్మలో తన కర్మలనెడి వెలకు కొన్నట్టివే యిప్పుడు తా ననుభవించే ఈ ఆపత్సంపదలు, జయసత్త్వాలు, శుభాశుభములు మొదలైనవి. ఇట్లుగాదు అట్లుగాదు అని ఇందుకు సంబంధించిన మొండిచర్చలు చేయడం దండుగ.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| వివరము పూరినట్టి | 216 | 96 | 8 | 86 |

# 284

అవ : మనసులో సంకుచితభావంలేని ఒప్పుకొన్నచో అన్నీ ఇంపుగానే ఉండు
ననుచున్నాడు

సీ. కాయధారణ మింపు కామినీసుఖ మింపు
వారికి వారి యాహార మింపు,
సోయగంపుఁగనులఁ జూచు వేడుక లింపు
స్వాంతమ్ము సమ్మతింపవలెఁ గాని-
పలుకు లన్నియు నింపు భావమ్ములవి యింపు
చెలరేఁగు తమ తమ చేఁత లింపు,
జలమలసంగతుల్ సహజమ్ము లవి యింపు
స్వాంతమ్ము సమ్మతింపవలెఁ గాని-

గీ. తమ జననములు తమ చక్కఁదనము లింపు
జగతివారికి వారల జాతు లింపు,
గరుడగిరినాథు మాయావికారము లివి
ఒపుఁబడన్ వలె మానస మ్మొగరు లేక.

తమచిత్త మంగీకరించినచో అసహ్యమగు ఈ శరీరము, స్త్రీలపొందువల్ల కలిగే సుఖము ఎంతో హితముగా నుండును. అట్లే ఎవరికివారు తినే ఆహారము, అందమైన తమకన్నులతో చూచే ఉత్సవాలు ఇంపుగనే ఉండును. అదియు మనసు ఒప్పుకొన్నచో దుర్భాషలు, వాటిలోని అభిప్రాయాలు, విజృంభించి తాముచేసే దుష్కార్యాలు, సహజముగా ఏర్పడే మలమూత్రాలు ఓమటు ఇంపుగానే తోచును. ఈ జగత్తులోని మానవులకు తమపుట్టుకలు, అందాలు ఇంపుగా అనిపిస్తాయి. అట్లాగే ఏ జాతివారికి ఆ జాతి గొప్ప దనిపించి ఇంపు కూర్చుతుంది. ఇట్లనిపించుట కేవలం ఘణిగిరీంద్రుని మాయవల్లనే. మనసులో క్రిందుపడనంతవరకు వీటిని సమ్మతించవలె.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం 3 | పుట |
|---|---|---|---|---|
| హేయ మేమీలేదు | 381 | 178 | 11-1భా | 130 |

## 285

అవ : పరమపదప్రాప్తికి పరంపరారూపంగా ఉపాయాలను పేర్కొంటున్నాడు.

సీ. అందాఁక వైష్ణవం బక్కడి కక్కడే
నిందకుఁ బాసిన నిర్మలుఁ డగు,
పాపంపురాసులు పరిహార మైనసే
పరమమహా గోవిందభక్తి వొడము,
స్థిరతరపుణ్యమ్ము చేరువయైనసే
శ్రీపతిదాసుల సేవ దొరకు,
కొట్టకొనకు మతి కోరిపాటించనె ని
చ్చలు విష్ణుకథలందు చవి జనించు.
పట్టిన జన్మమ్ము పావన మైనసే
విమలమహా తిరుమంతరము లభించు,

గీ. గురుకటాక్షమ్ము తన కొక కొంత సోఁకి
నప్పుడె ప్రపత్తి నిశ్చలం బగును, శేష
కుధరనాయకు మానక కొలిచినపుడె
పరమపదమునకున్ తాను పాత్రుఁ డగును.

వైష్ణవము అక్కడి కక్కడే ఉండును. నిందలకు పాత్రుఁడు కానివాడు పవిత్రు డగును తన పాపసమూహాలు పరిహారమైనపుడే శ్రేష్ఠమగు గోవిందభక్తి ఏర్పడును. సుస్థిరమైన పుణ్యం దగ్గరైన్నపుడే శ్రీనివాసదాసులసేవ సమకూడును చిట్టచివరకుబుద్ధి ఉత్సహించినపుడే వైష్ణవకథాశ్రవణమందు రుచి తెలియును. తనకు వచ్చిన జన్మము పవిత్రమైనసే పావనమగు తిరుమంత్రంలభించును. గురుకటాక్షమునకు పాత్రు డయితే నిశ్చలప్రపత్తి అనకు కుదురును శేషాచలాధిపతిని వదలక సేవించినపుడే తాను (భక్తుడు) పరమపదాన్ని పొందుటకు అర్హు డగును.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అందాకా వైష్ణవ | 254 | 310 | 8 | 209 |

# 286

అవ : విష్ణుభక్తులయొక్క భగవత్సేవాప్రకారమును అభివర్ణించుచున్నాడు

సీ. వినియెడు వీనుల వనజాక్షుకథలకే
పనిగొందు రెపుడు ప్రపన్నజనులు,
కనియెడు కన్నులు కైటభాంతకునియం
దనువుపఱతురు మురారిబంట్లు,
పలికెడి పలుకులు పరమపూరుషునికై
యలవఱతురు శరణాగతులును,
తలఁచెడి తలఁపులు ధరణీధరునిమీఁదఁ
బాయంగనీరు తదీయు లెపుడు,

గీ. కలియుగమ్మున శ్రీశుకైంకర్యములనె
మురియుచుం జేయుచుందురు ముముక్షువులును,
వేంకటేశ్వరు మతమునే విశ్వసింత్రు
వైష్ణవులు విష్ణుకీర్తనపరులు గురులు.

ప్రపన్నులగువారు వినెడిశక్తిగల శ్రవణేంద్రియమును ఎప్పుడు భగవంతుని కథలు వినుటకే వినియోగింతురు చెవులు భగవత్కథలు వినుటచే సార్థకములగు నసుట మురుడనేరాక్షసుని హతమార్చిన విష్ణునియొక్కదాసులు చూచేశక్తిగల కన్నులను కైటభరాక్షస సంహర్తయగు మురారిమూర్తిని తిలకించుటయందే లగ్న మొనర్తురు. కనులు గలిగినందుకు ఫలము దైవమును సందర్శించుటయే యనుట. శరణాగతినందినవారు తమమాటలను పరాత్పరుని స్తోత్రములకు, నామపారాయణా ములకు అలవడజేతురు. ఆ భక్తులు తమ మనసులలోని కోరికలను వరాహావతారుడై భూమినెత్తిన నాగనగవిరాజమానునుండి మరలింపరు. మోక్షమందు అపేక్ష గలవారు ఈ కలియుగములో లక్ష్మీవల్లభుని కైంకర్యం చేస్తూ మురిసిపోవుచుందురు విష్ణు భక్తులు విష్ణునికీర్తనలందు ఆసక్తికలిగిన గురుమహారాజులు వారు శ్రీస్వామి వారికి అభిమతమగు రీతి యేదో దానినే నమ్మి నడతురు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మరిగి వీరేభి | 83 | 402 | 1 | 268 |

# 287

[illegible]వ్వడని పెరుటను పాతురిలకాని అజ్ఞానుల అవస్థను తెలు[illegible]

౨.

[illegible]శాస్త్రములందు సందేహమే గాని
యంగీకరింప రజ్ఞాత్మమహిమ,
[illegible] శాస్త్ర నన్య నసియైన నమ్మరు
విజ్ఞానగర్వమ్మున వికలమతులు,
కర్మముల్ గావించి కడు నలయుదురుగాని
[illegible] కమాటు హరిగాథ నొప్పుకొనరు;
[illegible] పైస్థలై తల వంచుదురుగాని
పూజింప నొల్లరు భుజగశయను,

[illegible] చింత తీరలుగాని నిశ్చింతు లగుచు
[illegible]గించరు తమభార మచ్యుతునకు,
[illegible] సంకరుణ నజ్ఞాన మెడలc
[illegible] పెరిపన్ను లగుచు స్వధర్మనిష్ఠ

[illegible]సులు అన్నిశాస్త్రములు నేర్చియు సందేహప్రాణులై యుందురే కాని [illegible] అంటినట్టుండగల ఆ స్వామిమహిమను తెలియ లేరు "సకృదేవ ప్రప [illegible] తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదా మ్యేతద్వ్రతం [illegible] అని శ్రీరామచంద్రప్రభువు ప్రతిన చేసియుండగా కొందరు బహుశృతులు [illegible] తన్నుద్ధరించుటకు ఆ హరిగ్రత్యమును విశ్వసించరు. కర్మల నాచరించి మిక్కిలి శ్రమ [illegible] పారిపైనను హరినామసంకీర్తన గావించుట ఎంగిలించరు [illegible] దాపురించినప్పటికినీ, శేషశాయిని పూజించుట [illegible] [illegible] లగుదురేగాని చింతలేనివారై "అనన్యా శ్చింతయంతో మాం [illegible] పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహా మ్యహమ్" [illegible] ని మాట మన్నించి 'శరణాగతిం' చేయరు సప్తగిరినాథుని కరుణకు [illegible] నరింపగా ప్రపన్నులై తమ ధర్మనిష్ఠను వదలరు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| [illegible] శ్రీపెంచిబేట | 248 | 282 | 3 | 177 |

## 288

అవ: క్షమించి రక్షించే పుండరీకాక్షుని రక్షణ కోరని పురుషప్రయత్నాలు నిష్ఫలము లగునని ఉపదేశించుచున్నాడు

సీ. కన్నవారల వేఁడ కస్తి దక్కెనె గాక
ఈశుఁ డీయని దొరు లీయఁ గలరె?
ఎన్నికఁ దను విచ్చె నిహముఁ బెంపఁగ నిచ్చె
నున్నవా రీ పని కోపఁ గలరె?
తాఁ బట్టపా టెందుఁ దినుట దక్కెనె గాక
రానిది తే నొక్కరకు వశంబె?
తనువులో నుండ గాఁ గలవి నుదుట వ్రాసె
తనవి దైవముచేత దాఁటఁ దరమె?

గీ. అక్కజపుసంపదకు శ్రమ దక్కుఁ గాక
ఏడుకొండలవిభుఁ డొప్ప నీకపోఁడు,
సతత మతనికె శరణన్నఁ జాలుఁగాక
తప్పు లొప్పులు దేవుఁ డాతనివె గావె!

అగపడ్డవారినంతా అడిగితే కష్టం దక్కుతుందేగాని పరాత్పరు డీయలేని దానిని అల్పు లీయగలరా? ఈయలేరనుట. ఆ దేవుడే ఈ శరీరాన్ని ఇచ్చాడు ఇహలోకానుభవాలను గూడ కల్గించినాడు. తక్కినవారీపని చేయగలరా? చేయలేరనుట. తన శ్రమకు తగినంతగానే ఫల మబ్బుతుంది గాని అంతకు మించి సంపాదించుటకు ఏ ఒక్కరికైన సాధ్యమా? కాదనుట. తాను గర్భస్థుడైనప్పుడే పూర్వకర్మానుసారంగా పుణ్యపాపాలను దైవం నొసట వ్రాసినాడు. ఆ దైవనిర్ణయాన్ని దాటడానికి ఎవరికినీ శక్యము గాదు. అందరాని సంపదలకు అర్రులు చాచితే శ్రమ మాత్రమే మిగులుతుంది. ఏడుకొండలరాయని ఆశ్రయిస్తే అతడెప్పుడుగాని మన కోరికల నీడేర్చక పోడు. ఎల్లప్పుడు ఆ దేవుని శరణు వేడితే చాలును. తమ తప్పులొప్పులు అతనివే

అనగా క్షమించి అన్నిటిని ఒప్పులుగానే గ్రహించు ననుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పని మాలినట్టి | 81 | 380 | 1 | 280 |

## 289

అవ. శ్రీనివాసునిసేవ సంపత్ప్రదమని, హరినామస్మరణం అమృతపానమే యని చెప్పుచున్నాడు

సీ. ఆత్మలోనుండి దేహంబు నోమెడి హరి
నొల్లమి తన్నుఁ దా నొల్లకుంట;
అతని బల్లిదు మాని యన్యుల వేఁడుట
పొల్లకట్టును దంచి పొగు లిడుట,
ఎట్టిపుణ్యఫలమ్ము లేమిగల్గిన హరి
కీకున్న నది దైవ మీయకుంట,
వాని తప్పన మొసర్పని భోగము లవెల్ల
తవిలి చెఱకు పిప్పి చవులు గొంట,
గీ. శ్రీవధూటీవిభుండైన శ్రీనివాసుఁ
జేకొనుట సిరు లన్నిటిఁ గైకొనుటయె,
నోర శ్రీహరినామమ్ము నుగువు జెల్ల
జుఱ్ఱుజుఱ్ఱున నమృతంబు జుఱ్ఱుకొనుట.

ఆత్మలో నివసిస్తూ శరీరాన్ని రక్షించే హరిని అంగీకరింపకుండుట తన్ను దా నొప్పుకొనక పోవుటే. బలవంతుడగు శ్రీహరిని వదలిపెట్టి ఇతరులను వేడుట గల్ల పొట్టును దంచి పొగు పోయుటయే. అనగా నిష్ఫల మనుట. ఎట్టిపుణ్యఫలములు తనకు లభించినను వాటిని భగవదర్పణ చేయకుండుట తనకు ఇమ్మందు కరుణతో భగవంతు డనుగ్రహింప కుండుటే అగును. దేవునికి సమర్పింపక భోగ్యవస్తువు లనుభవించుట రసహీనమైన చెఱకు పిప్పిని చప్పరించుటయే యగును రమానాయకుని గ్రహించి సేవించుట సకలసంపదలనుపొందుటయే అగును. నోరార గోవిందనామమును పలుకుట జుఱ్ఱుజుఱ్ఱు మని సుధారసమును జుఱ్ఱుకొనుటయే యగును

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతే మతేమిలేదు | 82 | 398 | 1 | 267 |

## 290

అవ కష్టములు, పాపములు పోగొట్ట సమర్థుడు శ్రీవేంకటేశ్వరు డుండగా ఇతరుల వేరుట విన్నపల మనుచున్నాడు.

సీ. తెగనియాపదలకు దేవుఁ డుండెను గాక
ఎగ లుడుపంగ నెవ్వరి వశమ్ము ?
నొగిలి యన్యులకుఁ దా నోళులు దెఱచిన
నగుబాటుగాక మాన్పంగఁ గలరె ?
అగ్గలపుటఘమ్ము హరియె మానుపుఁ గాక
పరులు చెచ్చెర వచ్చి పాపఁ గలరె ?
తగ్గుమొగ్గులవేళ తలఁచినవా రెల్లఁ
జేర వత్తురె ? సిగ్గుచేటుగాక,

గీ. ఎట్టుసేయంగ వలెనొ వాఁ డెఱుఁగుఁ గాక
కట్టకడవారు కరుణింపఁ గలరె ? వేంక
టేశ్వరుం జేమి యడిగిన నిచ్చుఁగాక
యొరడింతురె త మ్మొరు లుట్టిపడుచు.

అంతంలేని ఆపదలను అంతం చేయడానికి ఆ ఏడుకొండలవా డున్నాడు కాని కష్టములు తొలగించుటకు ఇతరు లెవ్వరికి సాధ్యము? పరులసాయమునకై నోళ్ళు తెరచుకుంటే నగుబా టగునే గాని వారు తమ కష్టాలు తీర్చగలరా ? అధికపాపములను హరి హరించునే గాని ఇతరులు వేవేగ వచ్చి మాన్పగలరా ? కష్టములు దుఃఖాలు కలిగినప్పుడు సిగ్గుచేటుగాక అనుకొన్నవా రందరూ ఆదుకొందురా? అవసరములు గుర్తించేవాడు శ్రీవేంకటేశ్వరుడే ఇతరులు దయ చూపగలరా? దేని నడిగినను ఇచ్చువాడు ఆ కొండలరాయడే. ఎవరైనను వేరే వారు ఉట్టిపడి ఊరడింతురా ? ఊరడింప రనుట.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇన్నిచేఁతలును | 34 | 210 | 1 | 140 |

## 291

అవ వేదాంత సారమంతా తొమ్మిదిమాటలలో ఉన్నదనుచున్నాడు

సీ. మూఁడుమాటలు మూఁడుమూళ్లు తొమ్మిది సర్వ
వేదాంతిమర్మ మిూ విధము గనుఁడు
జీవస్వరూపమ్ముఁ జింతించి యామీఁద
భగవంతు దివ్యవైభవము దెలిసి
భావించి ప్రకృతిసంపదనెల్ల నెఱుఁగుటే
యఖిలవేదాంతరహస్య మగు
తనలోని జ్ఞానమ్ము తప్పక తలపోసి
తిన్మూల మగు భక్తి తనర నిల్పి
మదిని వైరాగ్యమ్ము మఱవక యుంచు
సకలవేదాంతమ్ము సార మగు
గీ అతులితాచార్యవిశ్వాస మాత్మ గలిగి
చక్కనౌ శరణాగతి సాధనముగ
వాసిగా వేంకటేశ్వరుదాసుఁ డగుట
అన్వయానందకందవేదాంత మగును.

వేదాంతములో గ్రహింపదగిన మాటలు మూడుమూండ్లు తొమ్మిది ఆ తొమ్మిదిమాటలలో వేదాంత మంతా ఇమిడి ఉంది. జీవుడు, దేవుడు, ప్రకృతి, జ్ఞానము, భక్తి, వైరాగ్యము, ఆచార్యవిశ్వాసము, శరణాగతి, భగవద్దాస్యము లనేవే ఆ తొమ్మిదిమాటలు.

ప్రకృతి, జీవుడు, ఈశ్వరుడు అని తత్త్వములు మూడు జీవునిస్వరూప మెట్టిదో బాగుగా మొదట తెలుసుకోవలె అటుపై ఈశ్వరుని దివ్యవైభవాన్ని తెన్నుగా అర్థం చేసుకోవలె ప్రకృతిసంపత్తిని పరిపూర్ణంగా అలోచించి తెలుసు కొనడమే వేదాంతములోని రహస్యము తనలోనుండే జ్ఞానాన్ని ఎఱిగి ఆ జ్ఞాన మునకు కారణమైన భక్తిని చక్కగా స్థిరపరచుకొని, వైరాగ్యమును మనస్సు నందు వదలకుండుటే వేదాంత మంతటియొక్క సారము ఇక గురువుపై సాటిలేని విశ్వాసం కలిగి శరణాగతిని మోక్షసాధనంగా గ్రహించి ఏడుకొండలవానికి దాసు డుగా ప్రసిద్ధి చెందడమే నిరతిశయానందానికి మూలభూతమైన వేదాంతముగా చెప్పవచ్చును

| వంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| మూఁడేమాటలు | 160 | 283 | 2 | 158 |

# 292

అవ దైవ మానుష కృత్యములకు గల తారతమ్యమును వర్ణించుచున్నాడు.

సీ. గాలిఁబోయెడిని లోకములోని మాటలు
గాలిఁబో వెపుడు శ్రీకాంతు నుతులు,
సంసారభోగముల్ జాలిఁ బడెడిసేఁత
లసురాంతకుని పూజ లట్లుగావు,
మానుషకృత్యముల్ మాయమౌ గొన్నాళ్ళ
కఖిలేశు మహిమమ్ము లట్లుగావు,
కాయికమ్ములె తమ కల్పితా లన్నియు
నచ్యుతు మన్నన లట్లుగావు,
గీ. క్రమముగా నుడివోవును కర్మఫలము
లంబుజాక్షునిపై భక్తి యట్లుగాదు,
పదు లాసంగెడి వరము లస్థిరము లరయ
శ్రీనివాసుని వరములు చెడవు చెడవు.

లౌకికములగు పాట లన్నియు గాలిలో కలసిపోవునట్టివే లక్ష్మీభర్తను గూర్చిన స్తోత్రములు ఆ విధముగాపోక గట్టిగా నిలచి ఉపయోగపడును. సంసారికములైన భోగములన్నియు చివరకు జాలిని గల్గించు నట్టివే రాక్షసాంతకుడైన శ్రీహరి కైంకర్య మట్లుగాక ఆనందమును సమకూర్చును మానవులు చేసే పనులు కొంత కాలానికి రూపుమాసి పోవు నట్టివే. అఖిలమునకు అధిపతియైన అచ్యుతుని మహిమలు అట్లుపోక కలకాల ముండును. తాము కల్పించున వన్నియు కేవల శారీరకములే అందుచే వని క్షణికములు నాశరహితుడైన భగవానుని మన్ననలు చిరస్థాయులు కర్మఫలములు అనుభుక్తములై క్రమముగా నశించిపోవును తామరలబోలిన కన్నులుగల శ్రీహరియొక్క భక్తి మాత్రం ఎన్నటికినీ తరుగదు ఇతరు లిచ్చు వరములు ఆలోచించగా అస్థిరములు శ్రీనివాసు డిచ్చే వరాలు ఎన్నటికినీ చెడవు

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| తలఁచుకోవో మనసా | 152 | 242 | 2 | 182 |

## 293

ఉ. సాధారణసుఖములను పేర్కొంటి, దివ్యసుఖ మెట్టిదో వెల్లడించుచున్నాడు.

సీ. ఎఱుఁగుటకంటెను నెఱుఁగమియే మేలు
మఱి తెల్విగంటెను మఱపె సుఖము,
లంపటా లెఱుఁగము లవలవ లెఱుఁగము,
పసిబిన బాల్యమే పరమసుఖము,
ఇంపు లేవో యెఱుంగ మెగ్గుల నెఱుఁగము,
బంపుల నిదురరోసే సకలసుఖము,
ఆస లేవో యెఱుంగ మలమట లెఱుఁగము,
మూసిన గర్భమే మును సుఖమ్ము,
వాసుల నెఱుఁగము, వంతుల నెఱుఁగము
వేసట పుట్టని విధమె సుఖము,

ఆ. పాపముల నెఱుఁగము, బంధమ్ము లెఱుఁగము
శ్రీనివాస్య మొకటె శేఖరమ్ము,
సపుఁడీలు వేంకటేశ్వరు శరణమే
తీపు మఱపునట్టి దివ్యసుఖము.

జ్ఞానముకన్నను అజ్ఞానము, స్మృతికంటె విస్మృతి, కష్టములూ వాటివల్ల గాని – తెలియని ఒప్పిదమగు బాల్యావస్థయే సుఖము హర్ష మేదో, హాని యేదో తెలియనిబాలని గాఢనిద్రయు, ఆశలు, చింతలు లేని మాతృగర్భస్థితియు, భేదభావములు, స్పర్థలు, అలసటలేనివిధము, పాపములు వానివలనిబంధములు లేకుండుటచే సుఖము, శ్రీనివాస్య మొక్కటియే ఈ సుఖములలో తలమానికము. సప్తగిరిశిఖరాగ్రో విరాజిల్లే శ్రీవేంకటగిరీంద్రుని శరణుపొందుట, మధురమగు దివ్యసుఖమును మరపు నటువంటిది

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎఱుఁగుటకంటె | 191 | 485 | 2 | 313 |

## 294

అవ. ప్రతివస్తువునందును తారతమ్య మనివార్య మని సోదాహరణముగా సూచిం
చున్నాడు

సీ. అందఱిలో దేవుఁ డలరు, నం దధికులు
కొందఱు, హీనులై కొంద ఱుందు(రు),
పొలయు గాలి యొకండె పొలముపంట యొకండె
మేలుగింజలు నిల్చు తాలు తొలఁగు,
జన్మ మందఱికును సమమె, బంటులు కొంద
ఱేలికల్ కొందఱై యెసఁగుచుందు(రు),
వరిగులుములతోడ సరితూఁగినను జొన్న
లొకటికి మేలు తీ లొకటి తాయె,

గీ. భుజగనగనాథు గర్భస్థములె జగాలు
కొన్ని క్రిందివి మీఁదివై కొన్ని యున్న,
విటులె తద్దాసు లున్నతి కెక్క నసురు
లగుచుఁ గొందఱు క్రిందికి దిగిరి కడకు.

సకలప్రాణులలో దేవుడు సమానముగనే ఉన్నాడు అయినను వారిలో కొందఱు గొప్పవారు, మఱికొందఱు హీనులు. వీచేగాలి, పండించే పొలం ఒకటే అయినప్పటికి గట్టిగింజలు కళ్ళములో నిలువగా, తాలుగింజలు దూర మగును మానవజన్మ యొక్కటేగాని అందులో కొందఱు బంట్లు, మఱికొందఱు ప్రభువులు వరిధాన్యంతో జొన్నలు సరితూగినను విలువలో వడ్లు మేలుగా, జొన్నలు కీతగా పరిగణింపబడుచున్నవి. ఫణిగిరీంద్రుని కుక్షిలో పదునాల్గులోకా లున్నను వాటిలో కొన్ని పైన, మఱికొన్ని క్రింద నున్నవి పైతిరుగానే వేంకటాచలాధీశువిదాసులు పైకెక్కఁగా (శ్రీవైకుంఠము చేరగా), మఱికొందఱు రాక్షసులై పతితులు (అధోలోకగతులు) అగుచున్నారు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఇంతేసి వారివారి | 203 | 14 | 3 | 10 |

## 295

ఉప. పూర్వజన్మఫలము అనుభవింపక తప్పదని గట్టిగా నొక్కి చెప్పుచున్నారు.

సీ. ఎన్నాళ్ళదాఁకఁ దా నిట్లుంట ? మతి బుద్ధి
గనక పోవుట పూర్వకర్మఫలము
కలకాల మెల్ల దుఃఖమె కాఁగఁ బ్రాణికి
వలదా సుఖము కొంతవడికి నైన ?
కలుషచింతలతోఁ గల ప్రజ్ఞ యంతలోఁ
గలసిపోవుట పూర్వకర్మఫలము
కొల్లఁ బడిన జాలి మళ్ళి నేఁగును గాక
మేఁగొంద వలదె యేమిటను దాను ?
తాలిమి లోహరిఁ దలఁపక యెఱు కెల్ల
గాలిఁ బోవుట పూర్వకర్మఫలము

గీ. పొరలుటయు గాదె నేఁకును నిరయమందుఁ
వెదకులఁ బాసి యిఁక దరిఁ జేర వలదె ?
శేషగిరీంద్రమునిమీఁది దేవుని గొలువక
కష్టపా లగు టిది పూర్వకర్మఫలము.

ఇది తా నెన్నాళ్ళు ఈ సంసారజంజాలంలో పడియుండుట ? ఇంతకాలం గిలగిల తన్నుకొనిపోవుట పూర్వజన్మలలో తాను చేసుకున్న కర్మల ఫలమేగదా। ఎంతకాలం కష్టమేగాని కొంతకాలం గడిచిన పిమ్మట నైనను ప్రాణికి సుఖ మక్కరలేదా ? పాపపుటాలోచనలవలన తెలివి మంటగలసి పోవుట పూర్వకర్మ ఫలమె గతజన్మలలో వలెనే మరల ఇప్పుడుగూడ దీనావస్థలో పడక అన్నిటికి మెరుగు ఉన్నస్థితిని చేరవలదా ? ఓర్పుతో తనలోగల భగవంతునిగూర్చి ఆలోచించక తన జ్ఞాన మంతయు గాలిలో కొట్టుకొని పోవుట పూర్వకర్మఫలము. ఇప్పటికిని పాపపంకిలంలో పొరలుటయే గదా। కష్టములు గడచి యికనైన సుఖపడవలదా ? శేషశైలంమీది శ్రీవేంకటేశ్వరుని కొలువక కష్టాలపా లగుట పూర్వకర్మలఫలమే

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| ఎన్నాళ్ళదాఁకఁ దానిట్టు | 19 | 113 | 1 | 78 |

# 296

అవ దైవమాయావిలాసమును వర్ణించుచున్నాడు.

సీ. కొలఁదిబ్రహ్మాండంపుఁ గుండెనలోపలఁ
గులికి జీవు లనెడి కొలుచు నించి
దుర్మోహ మనియెడి దొడ్డరోఁకలి వేసి
తలకొని తనువుల దంచు మాయ
తొంగలిరెప్పలఁ దులకించు పవలు రే
లనెడు కన్నుంగవ నల్లలార్చి
కడలను నిఁగుడలౌ కరముల నూఁచుచు
దంగుడు ప్రాలుగా దంచు మాయ

గీ. ఇరుదరుల కూడఁద్రోయుచు వృషగిరీంద్రు
జానుమీఁఱఁ బాడుచును విన్నాణిజీవు
లనెడి బియ్యము స్వామికి ననవరతము
సంచులం బోసి యొసఁగంగ దంచు మాయ.

మాయయనెడు వనిత కొద్దిదైన బ్రహ్మాండమనే కుందెనలో జీవులనే ధాన్యాన్ని పోసి మోహమనే రోకలితో దంచుచున్నది తన వాలురెప్పలతో ప్రకాశించే రాత్రింబవళ్ళు అనే కన్నులజతను అల్లార్చుచు దిక్కులనే తన పొడవైన చేతుల నూపుచు, పాపపుణ్యములనే ఇరుదరులనుండి చెదరే బియ్యమును కుదుట లోనికి నెట్టుచు వృషభాచలేశ్వరునిమీద సువ్విపాటలు పాడుచు జీవులను ఆ మాయ దంగుడుబియ్యముగా దంచుచున్నది. ఇట్లు దంచి విజ్ఞానస్వరూపులైన జీవు లనెడి ఆ బియ్యమును పంచుల నెత్తి మాయ ఎల్లప్పుడు స్వామికి సమర్పించును

మాయకు వశుడై జీవుడు కష్టసుఖము లనుభవించి భక్తి ప్రపత్తులచే భగవత్కృపకు పాత్రుడై తుదకు పరమాత్మునిసన్నిధికి చేర గలడని తాత్పర్యము

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| పరమాత్ముని నోరఁ బాడుచను | 21 | 130 | 1 | 30 |

## 297

ఉ: సర్వము పరమాత్మస్వరూపమే యనీ, అన్నియు పవిత్రములే యని పలుకుచున్నాడు

సీ. పరమాత్ముఁ డొకఁడే పరమపవిత్రుండు
 పరిపూర్ణుఁ డనెడు భావంబె చాలు
హేయమిం దేదుపాదేయ మిందేది? శ్రీ
 హరి సర్వపరిపూర్ణుఁ డయి చెలంగు,
గుణభావజీవకల్పనలు సేసెడునెడ
 పమ్మిన తనదు కాయమ్మె రోఁత,
జాతియిం దే దంత్యజాతి యిందేది? యీ
 జాతు లన్నిట నాత్మ శార్ఙ్గధన్వి
అతల నంటు ముట్టను భావనలు తన
 తెలియంగఁ జాలని వెలితి యగును,

గీ. తెలివిగలదాఁక నియ్యది తెగని మఱుఁగు,
తెలిసినంతటఁ దీఱు సందియము లన్ని
ధరణి శ్రీవేంకటేశ్వరుకరుణవలన
వెలయు నీ జ్ఞానమున్ మది విడువరాదు.

పరమాత్ముఁ డొక్కఁడే పరమపవిత్రుఁడు, పరిపూర్ణుడ అనే భావము జీవునికి కలిగిన చాలును శ్రీహరి అంతట నిండి నిలిచియుండగా ఇందులో గ్రహింప దగిన దేది. విడువ దగిన దేది? అన్నియు గ్రాహ్యములే యని భావము. గుణములయు భావములయు జీవులయు కల్పనములను చేయబూనినప్పుడు వర్ధిల్లిన తన శరీరమే తనకు రోత యగును. అన్ని జాతుల వారిలోను శార్ఙ్గమనే ధనుస్సును ధరించిన శ్రీనివాసు డుండగా మఱి యీ జాతులందు హెచ్చుతగ్గు లెక్కడివి. జాతులలో హీనాధికతలు లేవనుట. అటుపై అంటుముట్టు లను భేదభావము వహించుట తన తెలివితక్కువతనమే యగును. జ్ఞానోదయమగు వరకివి చాలని తెరగా నుండును. జ్ఞానియైనచో సందేహము లన్నియు సమసి పోవును. భూమిపై శ్రీవేంకటేశ్వరునిదయవల్ల కలిగే ఈ భేదరహితజ్ఞానమును ఎన్నడు విడువరాదు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సం॥ | పుట |
|---|---|---|---|---|
| పరమాత్ముఁ డొక్కఁడే | 133 | 136 | 2 | 81 |

# 293

అవ స్వామివారి బ్రహ్మోత్సవం చూస్తూ, పఱుండి చూస్తూ ఆనందిస్తున్నారు

సీ. దిక్కులు సాధించి దేవదుందుభి రవం
బొరఁగంగ వీసుల నేగువెంచె
నదిగో గోవిందుతే, రదె గరుడపతాక,
కదలెడి ఘనతురంగమ్ము లవివొ,
అవివొ పూదండ, లల్లవె వాఁగు ఘంటలు,
వారె యప్సరస, లవ్వారె ఋషులు
వారే యనంత విష్వక్సేన గరుడాదు,
లవ్వారె కొలుచు బ్రహ్మాదిసురులు

గీ. వాఁడె పద్మావతీమనోవల్లభుండు
శంఖచక్రాదులం బొల్చు సప్తశైల
వాసుఁడు వరమ్ము లొసఁగెడు వాఁడు వీని
తమిని సేవింపుఁ డేడుఁ తప్పకుండ.

అదిగో! గోవిందుని రథం దిగ్విజయంచేసి దేవవాద్యాలు మోగుతుండగా తిరువీథులవెంట ఊరేగుతున్నది అల్లదిగో గరుడధ్వజం అవే ఉడుపు ఉత్తమాశ్వాలు అవే పూలమాలలు అల్లవే వాగునట్టి గంటలు అ నాట్య మాడేవారు అప్సరసలు వారే ఋషులు. అనంతుడు, గరుత్మంతుడు, విష్వక్సేనుడు మొదలైనవారు అ కనపడుతున్నవారే స్వామిని సేవిస్తున్న బ్రహ్మాదిదేవతలు కూడ వారే. పద్మావతీహృదయమునకు ప్రియుడైన శ్రీవేంకటేశ్వరు డిదిగో శంఖచక్రాలు ధరించినవాడు, వరాలిచ్చేవాడు, ఏడుకొండలపైనుండేవా డితడే ప్రతిసంవత్సరం జరిగే ఈ బ్రహ్మోత్సవములో ప్రీతితో పాల్గొని నారాయణుని సేవించి తరించండి.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| దిక్కు లెల్లాసాధించి | 287 | 601 | 8 | 337 |

## 299

ఉ. శ్రీవేంకటేశ్వరుని అప్రాకృతదివ్యాయుధాలు భక్తునకు రక్ష యనుచున్నాడు.

సీ. సతతమ్ము హరిచేతిశంఖచక్రమ్ములు
గతి యయి మమ్ములఁ గాచుఁగాత!
కమలేశుకరములఁ గల గదాపద్మముల్
మమ్ములు గావుత మమతతోడ
సమరజయము నిచ్చు శార్ఙ్గాదిశస్త్రముల్
మా కంపదండయై మనుపుగాత!
మోహనరూపుండు మొలగట్టినకటారి
యంచెల రక్షయై యమరుఁగాత!

గీ. సారె శ్రీవేంకటేశు డాగులు భుజాల
దాల్చియున్నార మిలలోన దయ దలిర్ప
శౌరికైదువు లొప్పు హస్తములు మాకు
సర్వవేళల వజ్రపంజరము లవుత!

హరి చేతులనుండు శంఖచక్రములు మాకు దిక్కై ఎప్పుడు కాపాడుగాక. లక్ష్మీప్రియుని చేతులందుగల గదయు పద్మమును అభిమానముతో మమ్ముల నేలుగాక. యుద్ధములో జయమునిచ్చు శార్ఙ్గాద్యాయుధములు మాకు రాడసీడగా నిలచి మముబ్రోచుగాత. జగములను మోహింపజేసే రూపంగల శ్రీనివాసుడు మొలలో గట్టుకొన్న కటారి అడుగడుగున మాకు రక్షయై యుండుగాక. అపేక్షపడి నారాయణుని శంఖచక్రముద్రలను మేము భుజములందు ధరించి యున్నారము. అతిశయమైన దయగా ఈ లోకంలో ఆయుధాలతో నొప్పిన ఆ శ్రీహరిబాహువులు అన్ని యవస్థలందును మాకు వజ్రపంజరము లగుగాక.

| సంకీర్తన . | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| సారె శ్రీభుజముల | 117 | 101 | 2 | 88 |

## 300

అవ  శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళనీరాజన మిచ్చుచున్నాడు.

సీ. శ్రీదేవితోడుతఁ జెలఁగుచు నవ్వేడి
యాదిమపురుషున కారతు లివె
మేదినీరమణితో మేలమ్ము లాడెడి
యాదిత్యతేజున కారతు లివె
సురలకు నమృతమ్ము పరువడి నొసఁగిన
క్షీరసాగరశాయి కారతు లివె
తరమిడి దుష్టుల దనుజుల నడఁచిన
యరిభయంకరునకు నారతు లివె

గీ. అతుల కల్యాణనిధియౌ యనంగగురున
కచ్యుతున కివె యారతు లంజనాద్రి
మందిరములోన నలమేలుమంగఁ గూడి
యలరు శ్రీవేంకటేశున కారతు లివె.

శ్రీమహాలక్ష్మితో సంతోషముగా నవ్వుతున్న ఆదినారాయణుడును, భూదేవితో పరియాచకములాడు సూర్యతేజస్కుడును, దేవతలకు అమృతము క్రమముగా పంచి పెట్టిన పాల్కడలిలో పవళించు వాడును, వరుసగా దుర్మార్గులైన రాక్షసులను దును మాడి శత్రువులకు భీతిగొలుపువాడును, నిత్యమంగళములకు నిధానమైనవాడును, మన్మథునకు జనకుడును, అంజనగిరిమందిరములో అలమేలుమంగాసమేతుడై అలరుచున్న శ్రీవేంకటేశ్వరస్వామివారికి ఇవే మంగళనీరాజనాలు.

| సంకీర్తన | రేకు | సంఖ్య | సంపు | పుట |
|---|---|---|---|---|
| అంగన లివే యారతులు | 060 | 346 | 25 | 231 |

| సంకీర్తన మొదలు | పద్యసంఖ్య | సంకీర్తన మొదలు | పద్యసంఖ్య |
|---|---|---|---|
| ఇట్టివివో హరికృప | 22 | ఎ | |
| ఇటుగన సకలోపాయములు | 281 | ఎంతకాలమున కైనా | 271 |
| ఇటువంటి పెల్లా | 66 | ఎంతచదివి చూచిన | 3 |
| ఇట్టె మమ్ము రక్షించుట | 144 | ఎంతధర్మ కర్మలుఁడ | 75 |
| ఇట్టె సంసారి కేదియు | 238 | ఎంతలేదు చిత్తమా | 281 |
| ఇతఁడు చేసినచేఁత | 14 | ఎంతశోధించి చూచినా | 83 |
| ఇతఁడే పరబ్రహ్మ | 7 | ఎందుఁ జూచినా | 189 |
| ఇతనికంటే సహాయ మిఁక | 39 | ఎక్కడి మరపిడ్డలు | 241 |
| ఇతని కితఁడే కాక | 41 | ఎచ్చోటి కేగిన | 186 |
| ఇది యరుదను నొకఁ డిది | 280 | ఎట్టయినఁ జేసుకో | 126 |
| ఇదియే బుద్ధినాకు | 167 | ఎట్టు మోసపోయితి నేను | 198 |
| ఇదియే మర్మము | 49 | ఎటువంటి రౌద్రమో | 17 |
| ఇదివో తెరమరుగు | 211 | ఎదిరించి బోట్లాడ | 54 |
| ఇదివో నాసంపద | 84 | ఎదురుమాట లాడితి | 165 |
| ఇన్నాళ్ళు నెఱుఁగక | 70 | ఎన్నడు దెలిసే మెచ్చితి కెప్పుడో | 157 |
| ఇన్నిచేఁతలును | 200 | ఎన్నాళ్ళదాఁకఁ దా విట్టె | 295 |
| ఇన్నిజన్మము లేటికి | 205 | ఎన్నికై శ్రీవేంకటేశు | 287 |
| ఇన్నివిధాలు యిఁకనేల | 223 | ఎన్నిపాట్లఁ బడ్డాను | 152 |
| ఇప్పుడే నే నొరఁబడ | 87 | ఎవ్వరి నేర్పులు | 73 |
| ఇహపరములు గొవ | 15 | ఎఱుఁగుట కింతే | 293 |
| ఈ | | ఏ | |
| ఈతని నెఱుఁగ కుంటె | 32 | ఏకులజుఁ డేమి | 292 |
| ఈతని మరి వంటి | 199 | ఏగతి నుద్ధరించేవో | 175 |
| ఈతనిమూలాలనేపో | 188 | ఏటిమాట లివి | 258 |
| ఈమాటవిని విన్న | 120 | ఏటి విచారము | 268 |
| ఈరూపమై వున్నాఁడు | 4 | ఏదధర్మ మేదకర్మ | 169 |
| | | ఏదసుజ్ఞాన మేద తెలివి | 182 |
| ఉ | | ఏదిశద దీని కేదిమొదలు | 244 |
| ఉన్న విచారము లేల | 43 | ఏదిచూచినఁ దమకు | 250 |
| ఊ | | ఏదితుద | 242 |
| ఊరకే కలుగునా | 237 | ఏదియుఁ గానఁడు | 80 |

| సంకీర్తన మొదలు | పద్యసంఖ్య |
|---|---|
| చూచి మోహించ కుందురా | 148 |
| చూచే చూపొకటి | 205 |
| చూడ నరుదాయె నమ్మ | 18 |
| చెలఁగి నా కిందుకే | 60 |
| చేకొన్న తత్తులపాలి | 20 |
| **జ** | |
| జీవుఁ డెంతటివాఁడు | 228 |
| జీవునికి నిటుబుద్ధి | 178 |
| **త** | |
| తనసొమ్మే దేరించక | 183 |
| తప్పదు యీయర్థము | 119 |
| తమయెఱుక తమకు | 158 |
| తలఁచుకో వోమనస | 292 |
| తలమోలా నొక్కసరా | 30 |
| తాము స్వతంత్రులుగారు | 140 |
| తాము స్వతంత్రులుగారు తమ | 199 |
| త్రైగక వరమునకు | 265 |
| త్రిలియఁడు గాక | 240 |
| **ద** | |
| దానవర్గముల కెల్ల | 58 |
| దిక్కులెల్లా సాధించి | 298 |
| దిక్కులేనివారు | 173 |
| దేవదేవోత్తమ | 179 |
| దేవ నీ మాయాతిమిర | 182 |
| దేవ యీతగవు | 102 |
| దేవశిఖామణి | 24 |
| దేవునికి దేవికిని | 69 |
| దైవమ నీవేగతి | 104 |
| దైవమా నీపెరరేఁవణ | 190 |

| సంకీర్తన మొదలు | పద్యసంఖ్య |
|---|---|
| దైవమా నీవే మమ్ము | 174 |
| దైవమా వరదైవమా | 140 |
| దైవము పుట్టించినట్టి | 208 |
| దొంతివిషయము లాల | 65 |
| **ధ** | |
| ధ్రువవరదునివలె | 210 |
| **న** | |
| నన్ను నెవ్వరు గాచేరు | 133 |
| నన్నెంచఁ బనిలేదు | 112 |
| నన్నెరగలెనయ్యో | 184 |
| నమో నారాయణాయ | 36 |
| నరహరి నీదయమీఁదట | 117 |
| నవనాక్ష నీకు నమస్కరించిన | 191 |
| నాటక మింతా | 252 |
| నాటికినాఁడే నాచదువు | 225 |
| నానాటిబ్రదుకు నాటకము | 277 |
| నారాయణాచ్యుత | 90 |
| నాలో నున్నాఁడవు | 181 |
| నిన్నూ నన్నూ నెంచుకోని | 103 |
| నీకు సహజ మిది | 98 |
| నీచమైన నాపల్ల | 106 |
| నీ కెటువలనె | 88 |
| నీ మహాత్త్వంబు | 127 |
| నీమహిమది యెంత | 138 |
| నీమాయ చిల్లగాదు | 94 |
| నీమాయ లింతే కాక | 92 |
| నీ వెంత నే నెంత | 141 |
| నీవే నేరవుగాని | 125 |
| నీవేమి సేతువయ్య | 84 |
| నీవేసేసిన చేఁత | 96 |
| నీ వొక్కఁడవే సర్వాధారము | 97 |

| సంకీర్తన మొదలు | పద్యసంఖ్య | సంకీర్తన మొదలు | పద్యసంఖ్య |
|---|---|---|---|
| [illegible] విడుపు పెద్ద | 228 | మదించిన యేనుఁగను | 134 |
| నీవింత సేయఁగ పైపై | 270 | మరిగి పీరేపో | 286 |
| నెంగిల చొక్కెడి | 202 | మాకెల్ల రాజానుపలోధర్మ | 137 |
| నేనైతి నింతే కాక | 73 | మాదు దురితములు వాం | 91 |
| ప | | మానదు మతి నులువును | 171 |
| పంటపెంట కానే వారి భాగ్యము | 2)7 | ముందటిజన్మము లెల్ల | 207 |
| పరిపూర్ణ బలము | 235 | సుందరఁ గలదని | 102 |
| ప్రొద్దోనే చెంతి | 241 | మూఁడే మాటలు | 201 |
| పగవాలిపట్టి | 288 | మొదలనే చెచ్చరికతో | 229 |
| పండేటి పట్టుపుప | 118 | మొదలుంతఁ గొసలకు | 82 |
| పరము వి పకులాల | 45 | మోసమున మాయా | 249 |
| పరిపాట్లఁ పౌర్కఁదే | 297 | ర | |
| పుణ్యాత్ముని నోర | 208 | రాచాజ్ఞ మరలించ | 98 |
| పోటించు నమ్మనవారి | 132 | రుచుల నే నిటుగొంని | 89 |
| ప్రాణంబు నేరుపు | 232 | వ | |
| ప్రత్యక్షముప సన్నుఁ గాది | 118 | వాఁడె వేంకటాద్రిమీఁద | 1 |
| పెనుగఁ బెరుగ | 258 | వారిధిశయన | 60 |
| పేరు నారాయణుఁడవు | 168 | వింటిమి నీకతలు | 122 |
| పోరాకిపోయి | 104 | విచార మెన్నఁడు లేదు | 217 |
| బ | | విడువరా దెంతైనా | 150 |
| బహుకుటుంబివి నీవు | 113 | విధినిషేధములకు | 104 |
| బోధించరే చెలిఁగిన | 106 | వినుఁడిదె రఘుపతి | 8 |
| భ | | వివరము మాలినట్టి | 288 |
| భక్తి కొలఁది వాఁడే | 28 | వివేక మెఱుఁగని | 260 |
| భావములోనా బాహ్యము | 44 | విశ్వాత్మ నీకింతె | 121 |
| భావించి నేనైతి | 111 | విష్ణుఁ డచ్యుతుఁడవు | 114 |
| భోగమునేను నీకు | 77 | వీఁడివో కొలువున్నాఁడు | 11 |
| మ | | వెన్నచేతఁ బట్టి | 128 |
| మగఁడు విడిచినా | 90 | వెరగుతో మరచితే | 221 |

| సంకీర్తన మొదలు | పద్యసంఖ్య | సంకీర్తన మొదలు | పద్యసంఖ్య |
|---|---|---|---|
| వెలుతు వెలుతు | 187 | సత్యము ేయఁగ వచ్చు | 148 |
| వెట్టివాఁడు వెట్టిగాఁడు | 208 | సముఖా ెచ్చరిక | 175 |
| వెరఁపులు వొరఁపులు | 273 | సర్వరక్షకుఁడైన | 9 |
| వేవేలచందాలవాఁడు | 13 | స్వతంత్రుఁడవు నీవు | 105 |
| వైష్ణవులు గానివార | 180 | సహజాచారము లెల్లా | 233 |
| శ | | పిచ్చితివడఁగ నేల | 183 |
| | | సులభమా యిందరికి | 283 |
| శతాపరాధములు | 142 | సేవించరో జనులాల | 6 |
| శరణం బితఁడే | 18 | సేవించి చేకొన్న | 38 |
| శరణు కపీశ్వర | 48 | సొరిది మమ్మిట్టె | 88 |
| శరణు శరణు రామచంద్ర | 115 | సొరిది సంసారము | 248 |
| శిష్టరక్షణమును | 278 | హ | |
| ష | | హరికృష్ణ మేలుకొను | 123 |
| షోడశకళానిధికి | 37 | హరి నారాయణ కృష్ణ | 155 |
| | | హరి నీవే బుద్ధిచెప్పి | 86 |
| స | | హరియిచ్చిన వరము | 48 |
| సకలశాంతికరము | 95 | హేయ మేమి లేదు | 284 |
| సతతవిరక్తుఁడు | 20 | అంగనలీరే యారతులు | 300 |


## సవరణలు

[అవతారికనుండి పంక్తుల లెక్క]

| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 5 | 3 | పక్షుల | ఏన్గుల |
| 8 | 18 | (బలరామావతారం) | (కృష్ణావతారం) |
| 12 | 18 | (క్రొత్తలిచ్చి) | (క్రొత్తలిప్పి) |
| 27 | 8 | మఱుఁగక | మరగక |
| 33 | 15 | నామయే | నామమే |
| 37 | 18 | గలవాడు | గలవాడు, |
| 45 | 3 | వెదుకరయ్య | వెదకరయ్య |
| 49 | 15 | గడవ | గడమ |
| 51 | 8 | నెరపేర | నెరవెర |

| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 62 | 3 | పాలఖలనిధి | పాలజలధి |
| 67 | 10 | పెరిగినది | పెరిగినది. |
| 69 | 28 | నీషతే | నీకథలే |
| 75 | 18 | చీరె | చీర |
| 78 | 11 | ఋత్విఁడపు | ఋత్విఁడవు |
| 78 | 20 | పరాధిను | పరాకీను |
| 78 | 21 | కావి. | కావి, |
| 80 | 4 | కదదార | కదదాఁక |
| 81 | 10 | నఘేదత | నథిన్నత |
| 85 | 18 | చరమశ్లోకం | శ్రీకృష్ణచరమశ్లోకం |
| 88 | 2 | వెదుక | వెదక |
| 86 | 4 | పెదుక | వెరక |
| 121 | 6 | కమలాపు | కమలాప్తు |
| 124 | 10 | కి | గి |
| 124 | 22 | తుంబరు | తుంబురు |
| 121 | 23 | ఎంలదుకు | ఎందులకు |
| 135 | 20 | మరిలించును | మరలించుము |
| 149 | 18 | జ్ఞానమతు | జ్ఞానవంతు |
| 150 | 10 | లెదపెట్ట | వెదపెట్ట |
| 151 | 6 | మేమిటే | మేమిటో |
| 154 | 8 | యూసంపారి | సంసార |
| 1 3 | 2 | పేంటనే | వెంటనే |
| 173 | 18 | వ్రైరాగ్యం | వైరాగ్యం |
| 177 | 22 | గాజుపెంకును | గాజుపూసఁను |
| 224 | 14 | గాధ | గాథ |
| 231 | 1 | గుర్రైఋంగ | గుర్రెఋంగ |
| 234 | 10 | దాగు | దాఁగు |
| 237 | 24 | అన్వేంషివ | అన్వేషింవ |
| 239 | 18 | తీపినితిప | తీపినితిన |
| 239 | 20 | ఎక్కడ | ఎక్కడా |
| 249 | 1 | రెఋఁగ | నెఋఁగ |

| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 249 | 24 | ఇతనీ్ని | ఇతరులకు |
| 251 | 4 | వేధు | వేదు |
| 251 | 5 | పైబడు | పైఁబడు |
| 252 | 13 | తనకు | తనకుఁ |
| 252 | 20 | దాతి | దారి |
| 254 | 7 | మఱుగాయె | మఱుఁగాయె |
| 260 | 8 | విరాదారి | విరాజారి |
| 261 | 9 | గడువంగ | గడవంగ |
| 267 | 14 | క్మర | కర్మ |
| 268 | 11 | కోరికలను | కోరికలకు |
| 268 | 24 | వశ్వటము | వశ్వరము |
| 269 | 17 | గడుఁపుతున్నాము | గడుపుతున్నావు |
| 271 | 18 | పతియై | పతియే |
| 272 | 6 | దొక్కు | దొక్క |
| 272 | 22 | అనే | ఈ |
| 286 | 18 | చపలబుద్ధులు | చపలబుద్ధులు, |
| 293 | 15 | పంసారిక | సాంసారిక |
| 295 | 11 | గర్భస్థ | గర్భస్థ |
| 297 | 17 | కుదుట | కుదుటి |
| 200 | 1 | పరున | పరన |
| 298 | 14 | దేదేదు | దేఁదేఁడు |
| 300 | 7 | మనుప్ప | మనుప్పుఁ |

78వ పుట 23వ పంక్తి మొదటనున్న 'నీవు' తొలగింపవలెను.

182వ పుట 20వ పంక్తిలోని "ఈనాడు" తొలగింపవలెను.

210వ పుటలోని పద్యతాత్పర్యము—"వైరాగ్యమునకు తగులము లన్నింటికి పంసారము" అన్నంతవరకు "వైరాగ్యము మోక్షమునకు, సౌఖ్యానికి శాంతం, దుఃఖాలకు క్రోధం, జన్మలకు కర్మలు, జ్ఞానము ఎడతెఱపిలేని విష్ణుభక్తికి, సద్భావము అలముకొన్న ధ్యానమునకు, సంసారలంపటత్వమునకు శరీరము, ఆచార్యుడు సుజ్ఞానానికి, జగత్తునకు ధనము, తగులములన్నింటికి పంసారము" అని చదువుకొనవలెను.

దేశిచ్ఛందంలో మీరు అన్నమయ్యను అమృతస్రోతస్విని చేసి తెలుగు నేల మీద పారించారు తెలుగుప్రజలంతా మీకు ఋణపడ్డారు — శేషేంద్ర.

ఆనాడు అన్నమయ్య కీర్తనరూపంగా భక్తిరసామృతాన్ని పంచిపెట్టాడు. ఈనాడు మీరు ఆ అమృతసారాన్ని మధురమైన పద్యములలో అందించారు కమల సరళసుందరభావబంధురం — జానమద్ది హనుమచ్ఛాస్త్రి.

"అన్నమాచార్యులే యిట్టు లవతరించి
వ్రాసెనేమొ కీర్తన లన్ని పద్యములుగ"
'దాసత్వము భక్తియు పెం
పేసిన సుపద్యరచన ప్రీతియొనర్చెన్ —యిల్లంరాజు శ్రీనివాసరావు

వెదకితివా పాటలలో
పదములు ! తమయంత వచ్చిపడి పద్యములో
నొదిగినవి, కొండదేవర
పదములు మది గునిసినట్లు పండితవర్యా !
మీ యమృతసారసంగత
పీయూషఝరీ ప్రసారపేశలపద వి
న్యాసనవ భారతీ గైరి
వేయటులను గాంచినారల విబుధస్తుత్యా ! —కుంటిమద్ది శేషశర్మ.

అన్నమాచార్యులు కొండన్నపై చెప్పిన వేలకీర్తనల్లో సారాన్ని నేటి కొండ మయ్య పద్యాల్లో భద్రంచేయటం చాలా ఆనందదాయకమైన విషయం మీపద్యం గురించి క్రొత్తగా చెప్పేదేముంది, శేషేంద్ర ఏనాడో చెప్పినారు
—డా॥ తుమ్మపూడి కోటేశ్వరరావు

అన్నమాచార్యులవారి మూడువందల ఆధ్యాత్మసంకీర్తనలకు మీరిచ్చిన పద్యాలరూపం ఎంతో మధురంగా ఉన్నది మూలంలోని తెలుగుదనాన్ని, పదలాలిత్యాన్ని, వ్యంగ్యవైభవాన్ని, అలంకారసౌకుమార్యాన్ని తెలుగుపద్యాల్లోకి తీసుకొని రాగలిగినందులకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అనువాదమైన, స్వతంత్రరచనలాగా మీపద్యాలు జాలువారేటట్లు వ్రాశారు. అన్నమయ్య సంకీర్తనల్లాగానే మీపద్యాలుకూడ తెలుగువారి ఆదరాభిమానాలను పొందగలవని ఆశిస్తున్నాను అన్నమయ్యరచన అమృతం మీరచన అమృతసారం

—డా॥ జి వి సుబ్రహ్మణ్యం.

NR 44 I24'8
35 M88



పదకవితపై చిన్నచూపు ఉన్న ఆంధ్రదేశంలో పద్యకవితాశిల్పంలో సిద్ధహస్తుడైన ముదివర్తి కొండన్న అన్నమయ్యసంకీర్తనలు పుచ్చుకొని మూడు వందలు సీసాలలో సాహితీద్రాక్షాసవంచేసి అందించడం గొప్పవిశేషం. మీరు ఇన్ని సీసాలు గుండెలో పండించుకొన్న భక్తిపరిణతితో వ్రాయటం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఇంతభక్తి కుదరటం కేవలం పూర్వజన్మపుణ్యపరిపాకం. అన్నమాచార్యులతో పోటీపడితే భక్తిపరుగుపందెంలో కొండయాచార్యులు కొంత వెనుకపడవచ్చునేమోగాని పౌష్కలికపితాపాటవంలో ముందంజలోనే ఉంటాడని మీసీసపద్యాలు తీర్పుచెపుతున్నాయి. మీరు అన్నమయ్యసంకీర్తనలు సీసాలలోకి అనువదించుటం కేవలం నిరహంకారపూరితమైన "దాసోఽహం" భావమే.

—డా। నందూరి రామకృష్ణమాచార్య

ఓరిమైన నాకు వర్తిగ
పదమలకావ్యపుగు నమృతసారము నిల్పెన్
పరిః దిరుమలేశు ముక్తి
పర్వదుః గాంచితి, నీ 'గృహాఖ్య' రంతిలె నేస్తా ! — వావిలాల రామమూర్తి.

నమ్మి - నాదుమాట గురునాథ! విజమ్మిది. దివ్యకావ్యనస్యమ్ముల్ ద్రోవసీయు కవిచంద్రులు మీరు, మనోజ్ఞపైఖరిన్ శమ్మని తేటతెన్గునుడికారపు సొంపులుగుల్క సీసపద్యమ్ముల నన్నమార్యకవితాసుధనింపి తెలుంగువారి హస్తమ్ములం దెత్తినా రమృతసారము ముక్తిరమావిహారమున్
కొమ్మల డాగి కోయిలలు కోటిగళమ్ముల పాడినట్లు పువ్వుమ్ముల మాగి తుమ్మెదలు శ్రావ్యముగా వినపించినట్లు కిరిమ్ములు పేదపారిపు స్వరమ్మును దప్పక పల్కినట్లు మేఘమ్ముల పందిటన్ నెమలిగండులు నాట్యము చేసినట్లు పాత్రిమ్ముల దుగ్ధమున్ విడుకు చంటుల గాజులు మ్రోగినట్లు వాటమ్ముగ నొడ్డి పేర కెరటమ్ములు నవ్వది సేసినట్లు భారమ్ముగ వీణియల్ మొరసి రాగసుధల్ కురియించినట్లు నాకమ్మున దేవతానవనికాయము బల్ తల లూచినట్లు మోదమ్మున యోగిపుంగవులు ధ్యానసమాధి మునింగినట్లు చిత్రమ్ముగ [illegible] పలువిధమ్ముల మానసవీథి దోచె మి కవ్యమున్ [illegible] । కవివర్యు లటన్న మీరెగా । — పిల్లర కృష్ణమూర్తి.

TIRUPATI.
24323